వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

VEEKSHANAM, TELUGU MONTHLY

సంపుటి : 17 సంచిక : 2 హైదరాబాద్ 211 ఫిబ్రవరి 2019 పేజీలు : 68 రు. 25

* కొత్త రిజర్వేషన్లు - సంఘ్ పరివార్ కుట్ర
* రియల్ ఎస్టేట్ కోసమే రీజినల్ రింగ్ రోడ్డు
* ఫలించిన పోరాటం-ఆంధ్రప్రదేశ్ హైకోర్టు
* సందేహాలు మిగిల్చిన రాఫెల్ తీర్పు
* పంజాబ్ యవనికపై ఊచకోత రాజకీయాలు
* సైన్స్ కాంగ్రెస్‌లో మూఢత్వ ప్రచారం
* మార్క్స్ వలసవాద వ్యతిరేకత మూలాలు

వీక్షణం విడిప్రతి కొనుగోలు కోసం

మీ సమీపంలోని ఈ కింది న్యూస్‌స్టాల్స్‌లో వీక్షణం విడిప్రతి కొనుక్కోవచ్చు

రైజింగ్ సన్ న్యూస్ ఏజెన్సీ (సోల్ డిస్ట్రిబ్యూటర్)	అబిడ్స్, హైదరాబాద్	96666 80857
నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ	హైదరాబాద్	90004 13413
సహచర బుక్‌మార్క్	బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్	98483 48173
బాల రాజేశ్వర బుక్ డిపో	నల్లకుంట బస్ స్టాప్	9705055738
వెంకటేశ్వర బుక్ స్టాల్, స్టేషనరీ	నల్లకుంట, శంకర్‌మఠ్	040-66131071
పస్ట్ లక్కీ పాన్ షాప్	విద్యానగర్ సిగ్నల్స్	9848672831
సుధాకర్ బుక్ స్టాల్	సన్‌మాన్ హోటల్ పక్కన, తార్నాక	9949337605
వెంకటేశ్వర బుక్ స్టాల్	రామ్‌నగర్ గుండు	9502964995
భవాని బుక్ స్టాల్	శివం రోడ్	9849836996
శ్రీభవాని బుక్ స్టాల్	శివం రోడ్ (ఇండియన్ బ్యాంక్ దగ్గర)	9640712555
ఓరియన్ బుక్ స్టాల్	అంబర్‌పేట్ (శ్రీరమణ టాకీస్ దగ్గర)	7702535137
అరవింద్ బుక్ స్టాల్	రామంతాపూర్ (టివి స్టూడియో ఎదురుగా)	8977995537
రెడ్డి బుక్‌స్టాల్	అశోక్‌నగర్, హైదరాబాద్	
నేషనల్ బుక్‌హౌస్	అబిడ్స్, హైదరాబాద్	9394495189
దుర్గా భవన్ బుక్‌స్టాల్	నాంపలి, హైదరాబాద్	9030656640
డైమాండ్ బుక్‌స్టాల్	నాంపలి, హైదరాబాద్	9885127491
రాజు రామ్‌దాస్ బుక్‌స్టాల్	మెహిదీపట్నం, హైదరాబాద్	7799244409
రిలెబుల్ బుక్ సెంటర్	నానల్‌గూడ, హైదరాబాద్	040-23512447
ఇస్పెక్ట్రం బుక్‌హౌస్	లంగర్‌హౌజ్, హైదరాబాద్	98486 68354
శ్రీలక్ష్మి బుక్‌స్టాల్	హైదర్‌గూడ, హైదరాబాద్	98855 81249
లక్ష్మణ్	చిక్కడపల్లి, హైదరాబాద్	93910 12051
మల్లిఖార్జున్ బుక్‌స్టాల్	దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్	90594 40756
సుధీర్ బుక్‌స్టాల్	తార్నాక, హైదరాబాద్	95426 04166
లడ్డు బుక్‌స్టాల్	పంజగుట్ట, హైదరాబాద్	99492 15135
వినోద్ బుక్‌స్టాల్	సరూర్‌నగర్, హైదరాబాద్	95536 03603
రాజ్ బుక్స్ స్టేషనరీ	ఓల్డ్ బస్‌స్టాండ్ దగ్గర, మెదక్ రోడ్, సిద్దిపేట్	87905 60097
బాల్‌రెడ్డి బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, మహబూబ్‌నగర్	98660 18829
శ్రీ స్వయం రాజరాజేశ్వర బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, హుస్నాబాద్	90592 85948
భాస్కర్ పాన్ షాప్ & జనరల్ స్టోర్	కోహెడ	95021 82545
భండారి కిష్టయ్య బుక్‌స్టాల్	ఫైర్‌స్టేషన్ దగ్గర, గోదావరిఖని	98497 93836
గణేష్ బుక్‌స్టాల్	కళాభారతి ఎదురుగా, కరీంనగర్	97019 99007
మహాలక్ష్మి బుక్‌స్టాల్	సిటీ బస్‌స్టాండ్, హన్మకొండ చౌరస్తా, వరంగల్	99893 30297
వినయ్ బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, మంచిర్యాల	94407 57503
పాండు బుక్ స్టాల్, కూల్ డ్రింక్స్	ఆర్‌టిసి కాంప్లెక్స్, మిర్యాలగూడ	98857 38144
శరత్ బుక్ స్టాల్	షాప్ నం. 3, ఆర్‌టిసి బస్‌స్టాండ్, హుజూరాబాద్	98662 73720
సత్యసాయి బుక్‌స్టాల్	ఖమ్మం	
మహాకవి శ్రీశ్రీ బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, పార్వతీపురం	73825 60366
మణి బుక్‌స్టాల్	సండేమార్కెట్, నెల్లూరు	73862 23538
సురేష్ బుక్ స్టాల్	శివాలయం వీధి, ప్రొద్దటూరు	81210 02112
పద్మావతి బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, అనంతపూర్	73965 09767
అనేక బుక్‌స్టాల్	ఏలూరు రోడ్డు, విజయవాడ	92472 53884
మైత్రీ బుక్‌హౌస్	మజీద్ వీధి, అరండల్‌పేట, విజయవాడ	98486 31604
రాజేశ్ బుక్ సర్వీస్	ఆర్‌టిసి బస్‌స్టేషన్ కాంప్లెక్స్, విశాఖపట్నం	99483 19842
వి. భాస్కర్ న్యూస్‌పేపర్ ఏజెన్సీ	డాబా గార్డెన్, విశాఖపట్నం	99482 90318
రాఘవేంద్ర బుక్‌స్టాల్	ఆర్‌టిసి బస్‌స్టాండ్, ఒంగోల్	90595 23091

211

ISSN 2231-6892

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

ఫిబ్రవరి 2019
సంపుటి : 17
సంచిక : 2

'వీక్షణం' పేరిట రచనలు, ఎం.ఓలు, చెక్కులు,డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం VEEKSHANAM

మైత్రీ రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029. ఫాక్స్, ఫోన్ : 040-66843495

Email : veekshanam2003@gmail.com
www.veekshanam.wordpress.com

ప్రింటర్స్ : **చరితా ఇంప్రెషన్స్**
ఆజామాబాద్, హైదరాబాద్. ఫోన్ : 040 - 27678411

వీక్షణం చందా వివరాలు

	సంస్థలకు / లైబ్రరీలకు	వ్యక్తులకు
విడి ప్రతి	రు. 25	రు. 25
సంవత్సరం	రు. 300	రు. 250
మూడు సంవత్సరాలు	రు. 900	రు. 650
ఐదు సంవత్సరాలు	రు. 1500	రు. 1100
పది సంవత్సరాలు	రు. 3000	రు. 2000

ఆన్‌లైన్ ఆంధ్రబ్యాంక్ ద్వారా డబ్బులు పంపేవారు బ్యాంక్ స్లిప్‌లపై '**VEEKSHANAM**' అని రాసి తమ పేరు కూడా రాయాలి. వీక్షణం అకౌంట్ నెంబర్ – **013911011002175** ఆంధ్రాబ్యాంక్, గగన్‌మహల్ బ్రాంచ్, హైదరాబాద్ పేరు మీద వేయాలి. ఇతర బ్యాంకులలో వేసేవారు **ANDB 0000139** నెంబర్‌తో పాటు తమ పేరు కూడా రాసి వేయాలి.

వీక్షణం జనవరి సంచిక ఆకట్టుకున్నది. విభిన్నమైన అంశాలపై విస్తృత సమాచారంతో వచ్చిన వ్యాసాలు చదివించాయి. ముఖ్యంగా ప్రత్యేక సంచికలో వచ్చిన వ్యాసాలు చాలా బాగున్నాయి. ఈ సంచికలో వచ్చిన ఫీల్డ్ రిపోర్టింగ్‌కు సంబంధించిన 'లేబర్ అడ్డాలో మా అనుభవాలు' వ్యాసం కొత్త ప్రయోగం కావచ్చు.. బాగుంది. ఎప్పుడూ రాజకీయ కథనాలు, ఏ పార్టీ గెలుస్తుంది? ఏ అభ్యర్థికి ఏ వర్గ బలముంది? లాంటి కథనాలే ప్రముఖంగా ప్రచురిస్తున్న వార్తా దినపత్రికలు.. మానవాళికి ప్రమాదకరంగా పరిణమిస్తున్న పర్యావరణ మార్పులకు సంబంధించిన అంశాలను స్పృశిస్తున్నవి తక్కువే. ఈ అంశంపై సంతోష్ గారు రాసిన వ్యాసం చాలా బాగుంది. చాలా వివరంగా రాశారు. సాంకేతిక వృద్ధితో మంచితో పాటు చెడు ఉంది. మంచి కంటే చెడునే ఎక్కువగా ఉన్నదేమోనని అనిపిస్తోంది. కొంగొత్త ఆవిష్కరణలతో అబ్బుర పడుతున్న మనం అవి విడుదల చేసే విషవాయువులపైనా దృష్టి సారించాల్సిందే. క్లోరో ఫ్లోరో కార్బన్లు, మీథేన్, కర్బన ఉద్గారాలతో భూతాపం వేడెక్కి ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్న వైనంపై అగ్రదేశాలు సానుకూలంగా వ్యవహరించి భూతాపాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. 10 శాతం మంది సంపన్నులు 50 శాతం కర్బన ఉద్గారాలకు కారణమవుతున్నారన్న అంశం ఆలోచనార్హం.

– మహేశ్
కరీంనగర్

వీక్షణం జనవరి సంచికలో 'పటేల్ విగ్రహ రాజకీయాలు' వ్యాసం గురించి త్రిపురనేని హనుమాన్ చౌదరి రాసిన ఉత్తరం చదివాను. చౌదరి గారు ఆ వ్యాసంలోని విషయాలలో తప్పొప్పులను ఎత్తిచూపి ప్రశ్నలు లేవనెత్తడం ద్వారా ప్రజాస్వామ్య చర్చా పద్ధతిలో పాఠకులను మరింత జ్ఞానవంతులు గాను, చైతన్యవంతులు గాను చేసి ఉండవలసింది. కాని ఆ వ్యాసంలోని ఏ అంశాన్ని ఆయన ప్రస్తావించలేదు. దీన్నిబట్టి ఆ వ్యాసానికి సంబంధించినంతవరకు హనుమాన్ చౌదరిగారికి తప్పులేం కనిపించలేదని అనుకుంటున్నాను.

అయితే చౌదరిగారు కమ్యూనిస్టు నాయకుల విగ్రహాలు, కుల నిర్మూలన అనే అంశాలకు సంబంధించి ప్రశ్నలు లేవనెత్తారు. అయితే చౌదరిగారి లాంటి మేధావి ఆ అంశాలపై తన అభిప్రాయాలను తెలియజేస్తూ కమ్యూనిస్టుల వైఖరులు ఏ రకంగా తప్పో వివరిస్తే బావుండేది. నిజానికి నిజాయితీపరులైన మేధావి అనుసరించవలసిన ప్రక్రియ ఇది. కాని దానికి భిన్నంగా 'పటేల్ విగ్రహ రాజకీయాలు' వ్యాసాన్ని ఉటంకిస్తూ, ఆ వ్యాసానికి సంబంధంలేని ప్రశ్నలు లేవనెత్తడం ఆయనలోని ఉక్రోషాన్ని వెళ్లగక్కడం కొరకే అని అనుకోవాల్సి వస్తుంది.

త్రిపురనేని హనుమాన్ చౌదరిగారు తెలుగునాట ప్రచారంలోకి తెచ్చిన కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారి కుటుంబాలకు చెందినవారు, టెలికాం రంగంలో నిపుణులు. విఎస్ఎన్ఎల్ వ్యవస్థాపక చైర్మన్‌గా పనిచేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సలహాదారుగా పనిచేశారు. సాంకేతిక, సామాజిక విషయాలపైన వందలకొద్ది వ్యాసాలు, పుస్తకాలు రాశారు. ప్రజ్ఞాభారతి చైర్మన్, ప్రజ్ఞ అనే ఆంగ్ల పత్రికను స్థాపించి నడిపారు. ఇవి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు. మోదీ ప్రభుత్వం నుంచి 'పద్మశ్రీ' అందుకున్నారు. అటువంటి బహుముఖ ప్రజ్ఞాశాలి నుండి ఈ వైఖరితో ఉన్న ఉత్తరం నిరాశ కల్గించింది. అందువలన ఈ సందర్భంగా హనుమాన్ చౌదరి గారికి నా ఈ బహిరంగ లేఖను రాస్తున్నాను.

వీక్షణం జనవరి సంచికలో మీ ఉత్తరం చదివాను. 1997లో బోర్డ్ ఆఫ్ అడ్వయిజర్స్‌కి చైర్మన్‌గా మీరూ, ఎడిటోరియల్ కన్వీనర్‌గా రామ్ మాధవ్ గారి సారథ్యంలో ప్రారంభించిన 'ప్రజ్ఞ' అనే ఆంగ్ల పత్రికను 1999 వరకు చదివిన వాడిని. మీ ద్వారా పంచబడిన 'కంబ్యాట్ సోషలిజం' కరపత్రం చదివిన వాడిని. మీరు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆర్ఎస్ఎస్‌కు సిద్ధాంత గ్రంథమైన 'బంచ్ ఆఫ్ థాట్స్' చదివిన వాడిని. సంఘపరివార్ అనే ఆక్టోపస్‌కు ఒక అంగంగా కృషిచేసి నందుకు మోదీ గారి నుండి 'పద్మశ్రీ' అందుకున్న మేధావి మీరు అని తెలిసినవాడిని. ఇవన్నీ తెలిసిన వాడిగా నేను మీకు చెప్పదల్చుకున్నదేమంటే విశ్వాసాలు, పురాణాలు, వాటి ఆధారంగా నిర్మించిన చరిత్రను, మూఢ విశ్వాసాలను పునాదిగా చేసుకుని, వ్యక్తిగత పరిధిలో ఉండవలసిన దైవానికి సంబంధించిన ఆచరణను, ఈ కాలానికి చెల్లని చాణక్య నీతిని సామాజిక వ్యవహారాలలో చొప్పించి, ద్వేశాన్ని రగిల్చి, మారణ కాండలను నిర్వహించి సమాజంలో అజ్ఞానపు చీకటిని, ద్వేశాన్ని, భయాన్ని పురిగొల్పి రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకునే లక్ష్యంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ రాజకీయ అంగమైన బిజెపిని మోదీ నాయకత్వాన అధికారంలోకి తీసుకురావడంలో మీరు కృషిచేశారు. విజయ సాధనలో మీ పాత్రకు 'పద్మశ్రీ' అందుకున్నారు. మీరు చేసిన, చేస్తున్న ఈ ప్రయాణంలో మీరు సృష్టిస్తున్న 'అజ్ఞానపు చీకటిని' పారదోలి 'జ్ఞానం అనే వెలుగు' వైపుకు పాఠకులను నడిపించడమే 'వీక్షణం' ప్రస్తుతం చేస్తున్న కృషి. సాంస్కృతిక సంస్థ ముసుగు వేసుకొని 'హిందూ రాష్ట్ర స్థాపన' అనే రాజకీయ లక్ష్యానికై కృషి చేస్తున్న, మానవత్వ స్పృహలేని ఆర్ఎస్ఎస్ సామాజిక దృక్పథానికి భిన్నంగా, 'సర్వేజనా సుఖినోభవంతు' అనే సమాజ నిర్మాణం కొరకు సామాజిక చైతన్యాన్ని కలుగజేస్తున్నది 'వీక్షణం' పత్రిక. కనుక మీరు నిజంగా కుల, మత, వర్ణ, లింగ, భాషా వివక్ష లేకుండా భారత ప్రజలను ప్రేమించేవారయితే, మీరు చదువుకున్న సైన్స్ పద్ధతిలో ఆలోచించే వారయితే, మీరు నిజంగా భారతదేశపు సగటు ప్రజల పక్షపాతి అయితే, నిజాయితీగా ఆత్మ విమర్శ చేసుకోండి. అంతేకాని, ఇటువంటి అహంభావపూరిత పెత్తందారీ బెదిరింపులతో సలహాలు ఇవ్వవద్దు.

– రావి సుబ్బారావు
హైదరాబాద్

వీక్షణం జనవరి సంచికలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ వ్యవస్థలను ఎలా విధ్వంసం చేస్తుందో రచయితలు చాలా వివరంగా చెప్పారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను వాస్తవ దృష్టితో ప్రజల ముందుంచడంలో మిగతా దినపత్రికల కన్నా వీక్షణం కృషి బాగుంది. తెలంగాణ ఉద్యమంలో 'మేధావులు'గా చెలామణి అయిన వారు పాలకపక్షంలో చేరిపోయిన పరిస్థితిలో వీక్షణం పత్రికను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉంది.

– ఎం. సంతోష
కరీంనగర్

అసహజ మరణాల సూచి జిల్లాల కరస్పాండెంట్లు

తెలంగాణ : ఆదిలాబాద్ – సి.ఎచ్. శ్రీమన్నారాయణ మూర్తి; ఖమ్మం – సి.ఎచ్. గిరిజ; మెదక్ – ముత్తన్నగారి రాజేందర్‌రెడ్డి; మహబూబ్‌నగర్ – మహమ్మద్ ఇక్బాల్; వరంగల్ – ఓరగంటి ఎల్లయ్య

ఆంధ్రప్రదేశ్ : అనంతపూర్ – కె. నాగేశ్వరాచారి; చిత్తూరు – పలమనేరు బాలాజి; కడప – కొండ్రాయుడు; కర్నూలు – జి.వి. సుధాకర్ రెడ్డి; తూర్పు గోదావరి – కె.ఎస్. ప్రకాష్‌రావు; శ్రీకాకుళం – ఆర్. శ్రీలత; విశాఖపట్నం – పి.వి. రమణ

(ఈ సంచికలోని హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, నల్గొండ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, విజయనగరం, ప. గోదావరి జిల్లాల అసహజ మరణాల వివరాలు అందిస్తున్నవారు ఎస్. వెంకటేశ్)

యుద్ధ విమానాల బాంబు దాడులు ప్రజల మీదనే

వీక్షణం

అబద్ధాలు, తప్పుడు కథనాలు, తలకిందుల దృశ్యాలు ప్రదర్శించడాలు, ప్రశ్నించినవారిమీద నిందలు, తమ గురించి నిజాలు తెలిసినవారి నోరు మూయించడాలు వంటి ప్రక్రియల్లో ఆరితేరిన నిపుణులు సంఘ్ పరివార్ అధినేతలు. అతి కిందిస్థాయి శాఖ నిర్వాహకుల నుంచి అత్యున్నత స్థాయి సర్ సంఘ్ చాలక్ దాకా, పరమ పూజ్య గురూజీల దాకా దశాబ్దాలుగా ఒక కళగా అభ్యసించిన, అభివృద్ధి చేసిన విద్య అది. ఆ విద్యనే చట్టసభల సాక్షిగా, దేశ అత్యున్నత న్యాయస్థానం సాక్షిగా, రాజ్యాంగ బద్ధ సంస్థల సాక్షిగా ఇవాళ నరేంద్ర మోడీ నాయకత్వం లోని ఎన్‌డిఎ ప్రభుత్వాధికారులు, మంత్రులు, స్వయంగా ప్రధానమంత్రి ప్రదర్శిస్తున్నారు.

రాఫేల్ అనే ఫ్రెంచి యుద్ధ విమానపు కొనుగోళ్ల ఒప్పందంలో జరిగిన అక్రమాలు, వేల కోట్ల రూపాయల అవినీతి, ఆశ్రిత పక్షపాతం, ప్రభుత్వ రంగ సంస్థను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టడం ఒక్కొక్కటీ బైటపడుతున్న సందర్భంగా సంఘ్ పరివార్ అబద్ధాల, నిందల, దౌర్జన్యాల, ఎదురుసవాళ్ల విద్యాప్రదర్శన రోజురోజుకూ రసవత్తరంగా సాగుతున్నది. సుప్రీం కోర్టును తప్పుదారి పట్టించో, న్యాయమూర్తులను బెదిరించో, పదవీ విరమణానంతర ఆశలు చూపించో రాఫేల్ కొనుగోళ్లలో అక్రమాలు జరగలేదనీ, సంయుక్త పార్లమెంటరీ సంఘపు విచారణ అవసరం లేదనీ తీర్పు చెప్పించుకున్న తర్వాత సంఘ్ పరివార్ దూకుడు మరింత పెరిగింది. సరిగ్గా పార్లమెంటు సమావేశాలు ఆ సమయంలోనే జరుగుతుండడం, ఎన్నికలకు ముందు మరొక సమావేశాలు ఉండకపోతే ఇవే చివరి సమావేశాలు కావడం, ఆ సమయంలోనే జరిగిన రాష్ట్ర శాసనసభల ఎన్నికల్లో పరాజయం ఎదుర్కోవడం వంటి ఎన్నో కారణాల వల్ల రాఫేల్ కుంభకోణం విషయంలో ఇంకా ఎక్కువ అబద్ధాలు ఆడడానికే, మొండి వైఖరిని అవలంబించడానికే సంఘ్ పరివార్ నిర్ణయించుకున్నది. ఎట్లాగూ ప్రతిపక్ష కాంగ్రెస్ ఖాతాలో కూడ ఇటువంటివీ, ఇంతకు మించినవీ ఎన్నో కుంభకోణాలు ఉన్నాయి గనుక 'నువ్వు దొంగ' అంటే 'నువ్వు దొంగ' అని వాదనలు జరిపి ఒకరి నిజాలు మరొకరు బైటపెట్టడానికి ఇద్దరికీ చాల అవకాశం ఉంది.

తాను అధికారంలోకి వస్తే రాఫేల్ కొనుగోళ్ల ఒప్పందాన్ని ఏకంగా రద్దు చేస్తానని కాంగ్రెస్ ఒక బూటకపు వాగ్దానాన్ని విసిరితే, తాము చట్టసభల వేదిక మీద కూలంకషమైన చర్చకు సిద్ధమేనని భారతీయ జనతా పార్టీ ప్రతి సవాల్ విసిరింది. ఒకవైపు ఏ పార్లమెంటులో చర్చకు సిద్ధమేనని అంగీకరిస్తున్నారో, అదే పార్లమెంటు సభ్యులతో ఒక సంయుక్త పార్లమెంటరీ సంఘం ఏర్పాటు చేసి విచారణ జరుపుదామంటే మాత్రం కుదరదని అనడం భాజపా వంచనా శిల్పానికి ఉదాహరణ. మాటల్లో చర్చ జరుపుదామని అంటూనే ఆ చర్చా విషయాన్ని పకడ్బందీగా విచారణ జరుపుదామని అంటే వెనక్కి పోతున్నారు. మాటల చర్చల్లోనైతే చర్చను రచ్చగా మార్చవచ్చు. అడిగినదానికి జవాబు చెప్పకుండా మరొక మాట మాట్లాడి దారి తప్పించవచ్చు. పిల్లికూతలూ అరుపులూ బల్లలు బాదడాలు మైకులు విసరడాలూవాయిదాలూ సాగించి చర్చ జరగకుండా, అసలు విషయాలు బైటికి రాకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకోవచ్చు. కాని జెపిసిని నియమిస్తే దానికి చట్టబద్ధ అధికారాలుంటాయి. దానికి ఎవరినైనా పిలిపించి విచారించే అధికారం వస్తుంది, అది సంబంధిత అధికారులందరి సాక్ష్యాలూ వాంగ్మూలాలూ సేకరిస్తుంది. చివరికి తాము సంఖ్యాబలంతో జెపిసి నివేదికను తారుమారు చేయగలిగినా, తొక్కిపట్టినా సరే, ఒక అల్పసంఖ్యాకుల నివేదిక అయినా నలుపుతెలుపుల్లో వాస్తవాలను బైటపెడుతుంది. దేశ జ్ఞాపకాల కవిలెకట్టలో భవిష్యత్తు కోసమైనా మిగిలి పోతుంది. ఆ పని జరగడం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి ఇష్టం లేదు. అందుకే దాదాపు నెలరోజులు చర్చ జరిగినా పార్లమెంటులో ఆరోపణలూ ప్రత్యారోపణలూ సాగాయి గాని వాస్తవాలు బైటికి రాలేదు. అసలు విషయాలు వదిలి కొసరు విషయాల మీద అటూ ఇటూ కూడ సాగలాగారు.

ఒకవైపు ఇది జరుగుతుండగానే, రాఫేల్ కుంభకోణంలో దర్యాప్తుకు ఆదేశించాడనే కోపంతో సిబిఐ డైరెక్టర్ ఆలోక్ వర్మను తొలగించారు. ఆ స్థానంలో సంఘ్ పరివార్ సన్నిహితుడైన ఎం నాగేశ్వర రావుకు ఆ పదవి కట్టబెట్టారు. వర్మను తొలగించడం తగదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది గాని అదే సుప్రీం కోర్టు న్యాయమూర్తే నిర్ణయాత్మక స్థానంలో కూచుని ఆ మర్నాడే వర్మను తొలగించవచ్చునన్నాడు. ఈ రెండో తీర్పు చెప్పిన న్యాయమూర్తికి ప్రభుత్వం తక్షణ ఫలితంగా అంతర్జాతీయ పదవి ఇవ్వజూపింది. – ఈ పరిణామాలన్నీ జాగ్రత్తగా గమనించిన తర్వాత కూడ ఇంకా ఈ దేశంలో ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలన, ప్రజా ప్రాతినిధ్య రాజకీయాలు, నిజాయితీ, విలువలు ఉన్నాయని ఎవరైనా భ్రమ పడితే వారికన్న అమాయకులూ, అజ్ఞానులూ ఉండరు.

ఒక్క రాఫేల్ కుంభకోణమూ, దాని నేపథ్యంలో ప్రభుత్వ స్థాయిలో జరుగుతున్న తారుమారు ప్రయత్నాలూ చాలు ఈ దేశాన్ని అక్షరాలా ఒక దొంగల ముఠా ఏలుతున్నదని చూపడానికి. ప్రతిపక్షం అని చెప్పుకుంటున్నది కూడ మరొక దొంగల ముఠానేగాని ప్రజల పక్షమేమీ కాదు. ఈ రెండు దొంగల ముఠాలనూ కీలుబొమ్మల్లా పైనుంచి ఆడించేది సామ్రాజ్యవాదం, ఈ కీలుబొమ్మల ఆటకు కింద వేదిక కల్పిస్తున్నది భూస్వామ్య హిందూ బ్రాహ్మణీయ రాజకీయార్థిక వ్యవస్థ, భావజాలం. ఈ వాస్తవాన్ని గుర్తించి ఈ పాలక దొంగల ముఠాలను తొలగించేదాకా ఈ దేశ ప్రజలకు విముక్తి లేదు. అప్పటివరకూ అటు బోఫోర్స్ శతఘ్నుల, వెస్ట్‌లాండ్ హెలికాప్టర్ల దాడులైనా, ఇటు అబద్ధపు కార్గిల్ యుద్ధాల, రాఫేల్ యుద్ధ విమానాల దాడులైనా ఎక్కుపెట్టేది ఈ దేశ ప్రజల మీదనే. ఈ దొంగల ముఠాల విధానాలన్నీ ఈ దేశ ప్రజలు నెత్తుటిని చెమటగా, సంపదగా మార్చి పోగుచేసిన ప్రజాధనపు ఖజానాలను దేశవిదేశ సంపన్నులకు దోచిపెట్టేవే. ఈ రాఫేల్ యుద్ధ విమానమే చూస్తే ఇప్పటికే అది వేల కోట్ల రూపాయల ప్రజాధనం మీద దాడి చేసింది. ప్రజల నమ్మకాల మీద దాడి చేసింది. నోరుతిరగని అబద్ధాలను కుమ్మరించింది. విచారణ జరుపుతామన్న అధికారులను ఎగరగొట్టింది. ప్రశ్నలు అడిగినవాళ్ల మీదనల్లా బురద చిమ్మింది. అబ్బ ఎంత శక్తిమంతమైన యుద్ధ విమానం! సరిగ్గా సంఘ్ పరివార్‌కు సరిపోయే యుద్ధ విమానం! ప్రజల మీద యుద్ధానికే ఈ యుద్ధ విమానం! ఇద వీ

సంపాదకీయ వ్యాఖ్య - తెలంగాణ

నవ్వులాటల తెలంగాణ అయితున్నదా ఏంది?

బంగారు తెలంగాణ జెయ్యనీకి కొలిమి రాజేస్తుండంటె నిజమేనను కుంటిమి గాని అది కొలిమి గాదు, యాగహోమం అంటరని తెల్వకపాయె. మళ్ల ధర్మాన్ని నాలుగు పాదాల మీద నడిపించుటానికి అంటె నాలుగు పడగల హైందవ నాగరాజును జనం మెదళ్లల్ల నింపుటానికి ఇంత పెద్ద ఎత్తున పనులు సాగుతున్నయని తెల్వకపాయె. ఇగ బంగారం వస్తది, అగ బంగారం వస్తదని మురిసిపోతిమి గాని, జమ్మి ఆకులు పట్టుకోని దాన్నే బంగారం అనుకున్నట్టు, సమ్మక్క సారలక్క గద్దెమీద బెల్లం జోకి దాన్నే బంగారం అనుకున్నట్టు, ఇట్ల ఉల్లెక్కల బతుకు అయితదని తెల్వకపాయె. అనుకున్నదొకటి అయినదొకటి. ఉన్నదొకటి చెప్పేదొకటి. ఎనుకట ఉమ్మడి రాష్ట్రంల మమ్ముల అరిగోస బెట్టిన మారాజు గురించి ఆయినె చెప్పేది చెయ్యడు, చేసేది చెప్పడు అనుకుంటుంటిమి. ఇప్పుడు ఆయన దగ్గర చదువుకున్న మారాజు, ఆయన కంటె రెండాకులు ఎక్కువ చదువుకున్న మారాజు చెప్పేది చస్తె చెయ్యడు, చేసేది చస్తె చెప్పడు అనెటట్టున్నది. చెప్పింది చెయ్యకపోతె తలయిన నరుక్కుంట అని ఊకె అనెటోడు, మరాయినెకు రావణాసురుని తీర్గ ఎన్ని తలలున్నయో ఎర్కలేదు గని అబ్బో ఎయ్యి తలలైన సరిపోవు! ఇప్పుడు జూడరాదు, తెలంగాణను ఏ హాలత్ కు దెచ్చిండో? మన తెలంగాణోళ్లం గుండె దైర్నం ఉన్నోళ్లం, ఎవరికి భయపడం, ఎవరినైనా ఎదుర్కుంటం, నిలదీస్తం అనుకునెటోల్లం గద. మారె, కండ్లముంగట అన్నాలం జరుగుతాంటె మాట్లాడకుండ పక్కకు చూసుడు అలవాటు జేస్కున్నం. నిజాంను ఎదిరించినం, ఢిల్లీని ఎదిరించినం, పోలీసు మిల్ట్రీలను రజాకార్లను తరిమినం అని పెగ్గెలు చెప్పుకుంటం గద, పోలీసు రాజ్జెమైపోతాంటె నోరు మూసుకుని కూసుంటానం. మాకు కులం లేదు, మతం లేదు, సబ్బండవర్నాలం కలిసి నిజాం మీద కొట్లాడినం, జగిత్యాల సిరిసిల్లల కొట్లాడినం, ఆంధ్ర సర్కారు తోటి కొట్లాడినం, ఒక్కనాడు కులం లెక్కబెట్టలె అని గర్వంగ జెప్పుకుంటంగద. ఐదేండ్లల్ల కుల తెలంగాణమైపాయె. కులమే రాజ్జెం జెయ్యవట్టె. అన్ని తప్పులకు, మన భూములు జాగలు పోవుటానికి, మనకు నీళ్లు రాకపోవుటానికి, మన పిల్లలకు కొలువులు రాకపోవుటానికి, మన బాసను ఎక్కిరించుటానికి, అన్నిటికి ఆంధ్రోడే కారణం అంటిమి గద. ఒక్కనాడా రెండొద్దులా యాబై ఏండ్లంటిమి, మరి ఐదేండ్ల నుంచి మళ్ల వాడో, వాని దోస్తాని బట్టిన మనోడో భూములు జాగలు కబ్జా చెయ్యబట్టె, నీళ్ల పేరు జెప్పి కాంట్రాక్టులు దొబ్బబట్టె, కొలువులు దిక్కే లేకపాయె, ఇగ మన బాసను ఎక్కిరించెటోడె మన దొరకు బెల్లమైపాయె. చెప్పింది చేసుడు బంద్. చెప్పేది చేసుడు బంద్. గంతేనా? ఇగ అన్ని బోనీగని, తెలంగాణ ఏమైనా గని, ఎప్పుడు ఇగిలిచ్చెటోని ముందట పలుచన గాలె. నవ్వులాటల తెలంగాణ గాలె. ఇప్పుడు అది గుడ గాబట్టె. ఎమ్మెల్యేలు గెలుస్తరట. వాండ్లు ఎమ్మెల్యేలైనమని ప్రమాణం చెయ్యనీకి మూర్తం బాగలేదని నెలరోజులు ఊకె కూచోబెడ్తరట. సర్కారు పొందిస్తరట, మంత్రులు కావుటానికి మూర్తం లేదట. అసెంబ్లీ గుడ కూచుంటదట. మంత్రే లేకపోతె ప్రశ్నలు ఎవరినడుగాలె? జవాబులు ఎవరు జెప్పాలె? ఇగ బూమి పుట్టినకాడి నుంచి రాజులు తప్ప ఎవ్వరు చెయ్యని యాగాలన్ని దొర చేస్తడట. ఇవి రాజుల రోజులు గావు, నువ్వు రాజువు గాదు, నువ్వు మేం చేస్తె ఎమ్మెల్లేవు అయినవు. ముక్కెమంత్రివైనవు నాయినా, కాళన్న అన్నట్టు వోటుకు పుట్టినవు బిడ్డా, రాజ్యాంగం అని ఓ వొయ్యి ఉంటది దాని లెక్క ప్రకారమే నువ్వు నడువాలె నాయినా అని ఎవరు జెప్పాలె. ఆఖరికి బంగారు తెలంగాణ చెయ్యబొయ్యి మూఢనమ్మకాల తెలంగాణ, నవ్వులాటల తెలంగాణ చేస్తున్నరా ఏంది? వీ

సంపాదకీయ వ్యాఖ్య - ఆంధ్రప్రదేశ్

ఢిల్లీతో యుద్ధం సరే, అది ప్రజల కోసమేనా?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరొకసారి ఢిల్లీ మీద, కేంద్రప్రభుత్వం మీద, ప్రత్యేకంగా నరేంద్ర మోడీ పాలన మీద యుద్ధం ప్రకటించారు. ఒకవైపు కాంగ్రెస్ తో సఖ్యత నెరపుతూ, మరొకవైపు భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రారంభించిన సమీకరణ లో భాగమయ్యారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఒక రోజు దీక్ష చేయాలని సంకల్పించారని వార్తలు వస్తున్నాయి. ఈవీఎంలపై వస్తున్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, రాజకీయ ప్రత్యర్థులపై సిబిఐ, ఇడిల ద్వారా దాడులు చేయిస్తుండడం, బ్యాంకులను దివాలా తీయించడం, దేశాన్ని ఆర్థిక సంక్షోభం లోకి నెట్టడం వంటి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ దీక్ష అని చెపుతున్నారు. ప్రధాని ఒంటెత్తుపోకడలను ఈ దీక్ష ద్వారా ఖండిస్తామని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా చెందిన సమస్యలు – విభజన చట్టంలోని హామీలను అమలు చేయకపోవడం, వెనుకబడిన జిల్లాలకు రు. 24,350 కోట్లు కోరితే నాలుగున్నరేళ్లలో రు. 1050 కోట్లు మాత్రమే ఇవ్వడం, ఈ ఏడాది రు. 700 కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పిన మాటను ఖాతరు చేయకపోవడం, అమరావతి నిర్మాణానికి రు. 1.09 లక్షల కోట్లు కావలసి ఉండగా రు. 1500 కోట్లే సమకూర్చడం, జి ఎస్ టి, ఆదాయపు పన్ను రాయితీలు – వంటి ఎన్నో సమస్యలు ఈ దీక్ష సందర్భంగా లేవనెత్తనున్నారు. నిజంగా దేశం సమాఖ్యగా అభివృద్ధి చెందాలంటే ఇటువంటి ప్రాంతీయ ప్రయోజనాల పరిరక్షణ చాల అవసరమే, ఆహ్వానించదగినదే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించ వలసిందే. కాని అటువంటి ప్రశ్నలు లేవనెత్తడానికి, వీరాలాపాలు చేయడానికి చంద్రబాబునాయుడికి అర్హత ఉన్నదా అనేది అసలు ప్రశ్న. ఆయన మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో, ఇరవై సంవత్సరాలకు పైగా నిర్ణయాత్మక స్థానాల్లో ఉన్నరోజుల్లో ఆయన ఎప్పుడైనా ఈ ఫెడరల్ ఆలోచనలను ప్రకటించారా? కనీసం ఎన్‌టి రామారావు కొద్దికాలానికైనా తీసుకున్న కేంద్రం మిథ్య అనే వైఖరిని తీసుకున్నారా? ఆ గత చరిత్ర అంతా వదిలేసినా గత నాలుగున్నరేళ్లలో దాదాపు నాలుగేళ్ల పాటు కేంద్రంలో అధికారాన్ని పంచుకున్న సందర్భంలో, ఎన్‌డిఎతో అంటకాగిన సందర్భంలో ఏ ఒక్క రోజూ ఆయనకు ఈ ఫిర్యాదులు గుర్తు రాలేదు. ఇప్పుడు కేవలం ఎన్నికల రాజకీయాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీకి ఎదురుగాలి ఉన్నదని గుర్తించి ఆయన ఆ ఎదురుగాలితో పాటు నడవదలచుకున్నారు గనుక భాజపా వ్యతిరేక వైఖరి వీరోచితంగా ప్రకటిస్తున్నారు. ఈ ఫిర్యాదులన్నీ చేస్తున్నప్పుడైనా తాను ఏ వికేంద్రీకృత నిధుల పంపిణీ గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారో అవే ప్రశ్నలు తన రాష్ట్రంలోని విభిన్న ప్రాంతాలకు కూడ వర్తిస్తాయని, అక్కడ తనది కూడ తాను ప్రశ్నిస్తున్న వైఖరేనని మరచిపోతున్నారు. ఇప్పుడు కేంద్రాన్ని అడుగుతున్న నిధులన్నీ అందినా అవన్నీ నిజాయితీగా ప్రజలకు అందుతాయని నమ్మకం కలిగించని, ఆశ్రితుల, కాంట్రాక్టర్లకు బొక్కసాలకు మాత్రమే చేరుతాయనే నమ్మకాన్ని కలిగించే పాలననే ఆయన అందిస్తున్నారు. ఫెడరలిజం, ప్రాంతీయాకాంక్షల ప్రకటన సామంతరాజుల నిరంకుశత్వం కోసం కాదని, ప్రజలకోసం మాత్రమేనని ఆయన చేత, ఆయన వంటి పాలకుల చేత గుర్తింపజేయడం పౌరసమాజ బాధ్యత. వీ

ఎన్నికల ప్రక్రియను పరిహసించిన హసీనా

- రాజేంద్రబాబు అర్విణి


బంగ్లాదేశ్‌లో గత సంవత్సరం చివర్లో జరిగిన ఎన్నికలలో పాత ప్రభుత్వమే ప్రతిపక్షాల కళ్లు చెదిరేలా భారీ మెజారిటీతో గెలుపొందింది. షేక్ హసీనా నాయకత్వంలోని అవామీలీగ్ చిన్నా చితకా పార్టీలతో కలిసి బంగ్లాదేశ్ పార్లమెంటులో 299 స్థానాలలో పోటీచేసి 288 నియోజకవర్గాలలో గెలుపొంది రికార్డ్ సృష్టించింది. ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలోని 20 రాజకీయ పార్టీలతో కూడిన జాతీయ ఐక్య ఫ్రంట్‌కు కేవలం 7 సీట్లు మాత్రమే వచ్చాయి. ఎన్నికలలో పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని, యథేచ్ఛగా రిగ్గింగ్ జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికలకు ముందే నేషనలిస్ట్ పార్టీ అధినేత ఖలెదా జియాతో సహా పలువురు ప్రతిపక్ష నేతలను, కార్యకర్తలను అరెస్ట్ చేసి జైళ్లల్లో బంధించారు. ప్రతిపక్షాలకు ప్రచారం చేసుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందని విమర్శలు వెల్లువెత్తాయి. 40 కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోలింగ్ జరుగుతుండగానే నిరసన ప్రకటిస్తూ పోటీ నుండి వైదొలిగారు. ప్రతిపక్ష నాయకుడు కమల్ హస్సేన్ జరిగినవి బూటకపు ఎన్నికలని, వాటిని రద్దు చేసి తాజాగా మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశాడు.

భారత్ సహాయంతో ప్రత్యేక దేశంగా 1971లో అవతరించిన బంగ్లాదేశ్ ఐక్యరాజ్యసమితి ప్రమాణాల ప్రకారం ఒకప్పుడు 'బాగా వెనుకబడిన దేశం'. కానీ, ఈ అయిదు దశాబ్దాల కాలంలో ఆశ్చర్యకరమైన ఆర్థికప్రగతి సాధించి 2017-18 సంవత్సరంలో 7.8 శాతం జిడిపి వృద్ధిని నమోదు చేసుకుంది. 'వర్ధమాన దేశం'గా ఇప్పుడు గుర్తించబడుతున్న బంగ్లాదేశ్‌లో ప్రతియేటా తలసరి ఆదాయం పెరుగుతూ ఉన్నది. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో ఇండియాను దాటిపోయే అవకాశాలు ఉన్నాయని గణాంకాలు చెపుతున్నాయి. దుస్తుల అమ్మకానికి బంగ్లాదేశ్ ప్రసిద్ధి. ప్రపంచ మార్కెట్‌లో చైనా తరువాతి స్థానం బంగ్లాదేశ్‌దే. అనుకూలాంశాలు ఇన్ని ఉన్నా రాజకీయ రంగంలో అస్థిరత ఎక్కువ. అంతర్గత కుమ్ములాటలతో అంతా గందరగోళమే! బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాట అగ్రనాయకుణ్ణి స్వాతంత్ర్యం వచ్చిన కొంతకాలానికే హతమార్చారు. చాలాకాలం మిలిటరీ పరిపాలనలోనే ప్రభుత్వం నడిచింది. 2014లో జరిగిన ఎన్నికలను ప్రతిపక్షపార్టీ బహిష్కరించింది. ప్రధానంగా ఉన్న రెండు రాజకీయ పక్షాల మధ్య వైరుధ్యాలు తీవ్రంగా ఉన్నాయి.

చాలానాళ్ల నుంచి అధికారం చలాయిస్తున్న అవామీలీగ్ భారత్ పక్షమయితే, ప్రతిపక్ష నేషనలిస్ట్ పార్టీ పాకిస్తాన్ వైపు. భారత్ పరోక్షంగా, ప్రత్యక్షంగా అవామీలీగ్ వైపే. భారతదేశానికి బంగ్లాదేశ్‌కు ఉన్న భౌగోళిక, సాంస్కృతిక సన్నిహితత్వం, సారూప్యం దృష్ట్యా ఆ దేశ ఎన్నికలలో సహజంగానే భారత్‌కు ఆసక్తి ఉంటుంది. భారతదేశానికి బంగ్లాదేశ్‌కు మధ్య సరిహద్దు 4000 కిలోమీటర్ల పొడుగునా పరుచుకొని ఉంటుంది.

దేశంలో న్యాయవ్యవస్థను, ఇతర పౌర, రక్షణ వ్యవస్థలన్నింటిని తన అదుపాజ్ఞలలోకి తెచ్చుకుంది హసీనా ప్రభుత్వం. ఎన్నికల కమిషన్ నామ మాత్రంగా మిగిలిపోయింది. అస్సాం వేర్పాటువాదులను బహు ఇబ్బందులకు గురిచేసి భారత్‌కు తన మిత్రుత్వాన్ని ప్రదర్శించుకుంది బంగ్లాదేశ్. అటు చైనాకు, ఇటు భారత్‌కు మధ్య వ్యూహాత్మక మైత్రి నెరుపుతూ అంతర్జాతీయంగా తనకు ఇబ్బందులు లేకుండా గడుపుకోవాలనుకుంది.

కానీ, ఇప్పుడు పరిస్థితి అడ్డం తిరిగింది. ఎన్నికలు జరిగిన తీరుతో ప్రపంచ దేశాలు బంగ్లాదేశ్ పట్ల అసంతృప్తితో ఉన్నాయి. ఒక్క భారత్, చైనా దేశాలు తప్ప ప్రపంచదేశాలేవీ హసీనా ప్రభుత్వాన్ని ఆదరించే పరిస్థితి లేదు. ప్రజాస్వామిక విలువలు, సంస్థలు అన్నీ నాశనమై ఉన్న ఈ దశలో ప్రపంచ సభ్య దేశాలు కలుగచేసుకుంటే తప్ప బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగే అవకాశాలు కనిపించడంలేదు. వీ







❖ **రాజకీయాలు** – ప్రజా పరిపాలనా ప్రణాళిక – యక్కలూరి వై శ్రీరాములు – కౌండిన్య ప్రచురణలు – 403 పేజీలు, 1/8 డెమీ, రు. 220, ప్రతులకు: కౌండిన్య పబ్లిషర్స్, ఇ.నెం. 15/140, పి అండ్ టి కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500060 ఫోన్ : 9866171648




❖ **ఆవాజ్** – బండి చంద్రశేఖర్ – కోటిలింగాల ప్రచురణలు – 123 పేజీలు, 1/8 డెమీ, రు. 100, ప్రతులకు: బండి చంద్రశేఖర్, ఇ. నెం. 7-2-904/1, మంకమ్మతోట, కరీంనగర్ – 505001, తెలంగాణ ఫోన్ : 94400 87930




❖ **నా ప్రయాణం** – మార్క్సిజం–లెనినిజం–నెహ్రూవాద సోషలిజం–సమ్మిళిత వృద్ధి – కొన్ని అనుభవాలు, జ్ఞాపకాలు – చెన్నమనేని హనుమంతరావు – నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురణలు – 284 పేజీలు, 1/8 డెమీ, రు. 210




❖ **మట్టి రంగును ఎంచుకున్న కుంచె** – తెలంగాణ సాయుధ పోరాట వీరుడు ఫణిహారం రంగాచారి జీవన రేఖ – నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురణలు – 62 పేజీలు, 1/8 డెమీ, రు. 50




❖ **హవ్ హమ్ హైద్రాబాదీ!** – (నరేంద్ర లూథర్‌తో ఇంటర్వ్యూలు) – పున్నా కృష్ణమూర్తి – నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురణలు – 152 పేజీలు, 1/8 డెమీ, రు. 120




❖ **సూఫీ కథలు** – కథనం కె.బి. గోపాలం – నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురణలు – 134 పేజీలు, 1/8 డెమీ, రు. 100




❖ **తొలి మానవులు** – ఇర్వింగ్–హన్నా గోల్డ్‌మాన్ – అనువాదం వేమరాజు భానుమూర్తి – నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురణలు – 170 పేజీలు, 1/8 డెమీ, రు. 120




❖ **సైన్స్ చరిత్ర** – కె.బి. గోపాలం – నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురణలు – 64 పేజీలు, 1/8 డెమీ, రు. 80, పై ఆరు ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), జిఎస్ఐ పోస్ట్, హైదరాబాద్ – 500068, ఫోన్ : 29884453/54




❖ **అంతరంగం** – ఆధునిక కవిత్వ విమర్శ – డా. ఏనుగు నరసింహారెడ్డి – సి. కాశీం పాలపిట్ట బుక్స్ ప్రచురణ – 200 పేజీలు, 1/8 డెమీ, రు. 150




❖ **భరోసా** – కథలు – జి. ఉమామహేశ్వర్ – పాలపిట్ట బుక్స్ ప్రచురణ – 168 పేజీలు, 1/8 డెమీ, రు. 120



❖ **జ్ఞాపకాల తడి** – కవిత్వం – వైద్యం భాస్కర్ – పాలపిట్ట బుక్స్ ప్రచురణ – 88 పేజీలు, 1/8 డెమీ, రు. 50




❖ **దేహనది** – బుర్రా లక్ష్మీనారాయణ కథలు – పాలపిట్ట బుక్స్ ప్రచురణ – 152 పేజీలు, 1/8 డెమీ, రు. 100, పై నాలుగు ప్రతులకు: పాలపిట్ట బుక్స్, ఇ.నెం. 16-11-20/6/1/1, 403, విజయసాయి రెసిడెన్సీ, సలీమ్‌నగర్, మలక్‌పేట్, హైదరాబాద్ – 500036, ఫోన్ : 040-27678430



❖ **ఉపాధ్యాయ దర్శిని (5)** – 2018లో జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులు – తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రచురణ – 203 పేజీలు, 1/8 డెమీ, రు. 60, ప్రతులకు: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, ఇ. నెం. 5-9-839, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్ – 500001, ఫోన్ : 9866514905, 9866921866



❖ **నీరు – నిప్పు** – ఆచార్య కె.ఎస్. చలం – ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ప్రచురణ – 60 పేజీలు, 1/8 డెమీ, రు. 50, ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, విశాఖ, డో.నెం. 128, సెక్టార్-8, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం – 530 017



❖ **చేను చెక్కిన శిల్పాలు** – సోమేపల్లి వెంకట సుబ్బయ్య – క్రిసెంట్ పబ్లికేషన్స్ – 34 పేజీలు, 1/8 డెమీ, రు. 60, ప్రతులకు: క్రిసెంట్ పబ్లికేషన్స్, 29-25-43ఎ, వేమూరి వారి వీధి, సూర్యారావు పేట, విజయవాడ-520 002;



❖ **సీమ బొగ్గులు** – కథలు – దేవిరెడ్డి వెంకటరెడ్డి – విరసం ప్రచురణ – 108 పేజీలు, 1/8 డెమీ, రు. 60 పై రెండు ప్రతులకు: డి.వి. రామక్రిష్ణారావు, ఎం.ఐ.జి–14, ఏ.పి.ఐ.ఐ.సి. కాలనీ, కార్బైడ్ కంపెనీ ఎదురుగా, మౌలాలి, హైదరాబాద్ – 500 040, ఫోన్: 9989189250

కొత్త రిజర్వేషన్లు సంఘ్ పరివార్ కుట్ర

ఆర్థికంగా బలహీన బృందాలకు చెందినవారికి పది శాతం రిజర్వేషన్ కల్పించడానికనే పేరుతో సంఘ్ పరివార్ పాలకవర్గాలు ప్రారంభించిన రాజకీయ ఎత్తుగడ పూర్వాపరాలను, ఉద్దేశాలను చర్చిస్తున్నారు **ఎన్. వేణుగోపాల్**

వర్ణాశ్రమ ధర్మాన్ని, కుల వ్యవస్థను, ఆధిపత్య వర్గాల అధికారాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్న సంఘ పరివార్ లోని వివిధ విభాగాలు ఎంతో కాలంగా రిజర్వేషన్ విధానం పట్ల తమ అసంతృప్తిని ప్రకటిస్తూ ఉన్నాయి. వేరువేరు రూపాలలో ఆ విధానాన్ని విమర్శిస్తూ ఉన్నాయి. నిచ్చెనమెట్ల వ్యవస్థలో తాము అట్టడుగుకు పరిమితం చేసి, అణచిపెట్టిన కులాలు రిజర్వేషన్ వల్ల ఏ కొద్దిగానో అవకాశాలు పొందుతూ ఉండడం ఆధిపత్య కులాలకూ, వారి ప్రతినిధి అయిన సంఘ పరివారానికీ ఎప్పటి నుంచో కంటగింపుగా ఉంది. ఆధిపత్య శక్తులకు చెందిన మేధావులూ, సంఘ్ పరివార్ నాయకులూ కొన్ని సందర్భాలలో రిజర్వేషన్లను నేరుగానే వ్యతిరేకించారు. కొన్ని సందర్భాలలో అసలు కులం ఎక్కడుంది అనీ, కుల ప్రాతిపదిక మీద రిజర్వేషన్లను తొలగించాలనీ, అగ్రవర్ణాలలో పేదలు లేరా అనీ, రిజర్వేషన్లను ఆయా కులాలలోని ధనికులే ఆక్రమించడం లేదా అనీ ప్రశ్నిస్తూ వచ్చారు. ఏడు దశాబ్దాల రిజర్వేషన్లు సక్రమంగా అమలు జరగలేదనీ, ఆయా కులాల ఆర్థిక సమస్యలను తీర్చలేదని తేలిందనీ, కనుక రిజర్వేషన్లను తొలగించాలనీ డొంక తిరుగుడు వాదనలతో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈ వ్యతిరేకతలకూ, ప్రశ్నలకూ, డొంక తిరుగుడు వాదనలకూ కొనసాగింపుగా ప్రస్తుతం ఆధిపత్య కులాల పేదలకు రిజర్వేషన్ కల్పించే పేరుతో తయారైన, రిజర్వేషన్ల స్ఫూర్తినే భంగపరిచే కొత్త రిజర్వేషన్ విధానం తీసుకువచ్చారు.

ఈ కొత్త రిజర్వేషన్ విధానం కోసం రాజ్యాంగ సవరణ చేయవలసి ఉంటుంది గనుక, భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ప్రభుత్వం ఒక రాజ్యాంగ సవరణ బిల్లును తయారు చేసింది. ఎన్నికలకు ముందరి ఆఖరి సమావేశమైన శీతాకాలం సమావేశాలు మర్నాడు ముగుస్తాయనగా, జనవరి 8న ఆ బిల్లును కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. నూట ఇరవై నాలుగవ రాజ్యాంగ సవరణ బిల్లు, 2019 అనే పేరుగల ఆ బిల్లును కేంద్ర సామాజిక న్యాయ, సాధికార శాఖ మంత్రి డా. థావర్ చంద్ గెహ్లోట్ జనవరి 9న లోకసభలో ప్రవేశపెట్టాడు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చలో అధికారపక్షపు వంచనాశిల్పం సంపూర్ణంగా బైటపడింది. మిగిలిన చోట్ల అధికారపక్షాన్ని వ్యతిరేకించే, తమను తాము ప్రతిపక్షంగా పిలుచుకునే ఇతర పాలకవర్గ ముఠాల అవకాశవాదాన్ని కూడ ఈ చర్చ బహిర్గతం చేసింది. అధికార, ప్రతిపక్ష తేడా లేకుండా 323 మంది సభ్యులు ఈ బిల్లుకు అనుకూలంగా వోట్లు వేయగా, కేవల ముగ్గురు సభ్యులు మాత్రమే వ్యతిరేక వోట్లు వేశారు. అలా లోకసభలో బిల్లు నెగ్గింది. అదే బిల్లు ఆ మర్నాడు రాజ్యసభలో చర్చకు రాగా ఎనిమిది గంటలపాటు చర్చించి, 165 మంది అనుకూలంగా, ఏడుగురు వ్యతిరేకంగా వోటు వేశారు. అంటే కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన సమయం నుంచి మొత్తంగా 48 గంటల లోపలే, అసాధారణ స్థాయిలో, అసాధారణ వేగంతో ఈ బిల్లు ఆమోదం పొంది, రాజ్యాంగ 103వ సవరణ చట్టంగా మారి, జనవరి 12న రాష్ట్రపతి ఆమోదం కూడ పొంది, జనవరి 14 నుంచి అమల్లోకి వచ్చింది. అంతే వేగంతో కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఈ పది శాతం రిజర్వేషన్ ను రానున్న రెండు సంవత్సరాలలో సంపూర్ణంగా అమలు చేయాలనీ, అలా అమలు చేయడానికి ప్రణాళికను ఈ మార్చ్ 31కల్లా రూపొందించాలనీ దేశంలోని ఉన్నత విద్యా సంస్థలన్నిటినీ ఆదేశించింది. గత ఏడు దశాబ్దాలలో తీవ్రమైన ప్రజల ఒత్తిడి తర్వాత తయారు చేయక తప్పని బిల్లులెన్నిటి విషయంలోనో సంవత్సరాలూ దశాబ్దాలూ గడిచినా అంగుళం ముందుకు కదలని నేపథ్యంలో ఈ బిల్లు చట్టమైన వేగం, అమలులోకి వస్తున్న వేగం చూస్తే దీని వెనుక పాలకవర్గ, పాలకపక్ష ప్రయోజనాలేవో ఉన్నాయని అనుమానించక తప్పదు.

ఆధిపత్య కులాలకు రిజర్వేషన్ ఇవ్వాలనే ఆలోచనను ఎన్నో రాజకీయ పార్టీలు, మేధావులు ఎప్పటి నుంచో వ్యక్తీకరిస్తున్నారు. చివరికి బహుజన సమాజ్ పార్టీ నాయకురాలు మాయావతి కూడ ఉత్తర ప్రదేశ్ లో 2007 ఎన్నికల నినాదంగా అగ్రకులాల పేదలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడం గురించి మాట్లాడారు. తామెక్కడ వెనుకబడిపోతామో అని కాంగ్రెస్, భాజపా కూడ ఈ డిమాండ్ ను అప్పుడే అంగీకరించాయి. కాని అది అమలులోకి రాలేదు. అగ్రకుల పేదలకు ఆర్థిక కారణాలతో రిజర్వేషన్లు కల్పించడాన్ని రాజ్యాంగం తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని, తద్వారా ఆ రిజర్వేషన్లను న్యాయస్థానంలో సవాల్ చేయడానికి వీలు లేకుండా చేయాలని మాయావతి 2011లోనే ప్రధాని మన్మోహన్ సింగ్ కు లేఖ రాశారు. ఆమె ఆ డిమాండ్ ను 2015లో, 2017లో కూడ లేవనెత్తారు. కనుక ఆధిపత్యకులాల పేదలకు రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచన కొత్తదేమీ కాదు. అలాగే అది తక్షణమే చాల అభ్యంతరాలను రేకెత్తించగలంత వివాదాస్పదమైనది కూడ.

సహజంగానే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ కొత్త రిజర్వేషన్ విధానం దేశవ్యాప్తంగా చర్చల కందిరీగల తుట్టెను కదిల్చింది. విభిన్న రాజకీయ పక్షాలు పార్లమెంటు చర్చలో అనుకూలంగా వోటు వేసినప్పటికీ, బైట ఈ విధానం మీద విమర్శలు ప్రారంభించాయి. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తే అగ్రవర్ణ పేదలను దూరం చేసుకుంటామనే అనుమానంతో ఏ ఒక్క పక్షమూ విధానాన్ని నిర్ద్వంద్వంగా వ్యతిరేకించ లేదు గాని, ఈ విధానాన్ని ప్రవేశపెట్టడంలో భాజపా అత్యుత్సాహాన్నీ తొందరపాటునూ ప్రదర్శించిందనీ, ఇది కేవలం ఎన్నికల ఎత్తుగడ అనీ, ఈ విధానం అమలుకు విధించిన నిబంధనలు సరిగా లేవనీ అనేక సొన్నాయి నొక్కులు

నొక్కాయి. ఈ విధానాన్ని ఎట్లాగూ సుప్రీం కోర్టు కొట్టివేస్తుందనీ, కనుక వ్యతిరేకించామనే అప్రతిష్ట తమకు రాకుండానే సుప్రీం కోర్టు తమకు కావలసిన పని చేసిపెడుతుందనీ ఆశించాయి. ఈ కొత్త రిజర్వేషన్ విధానం రిజర్వేషన్ భావనకే తూట్లు పొడుస్తున్నదనీ, చివరికి షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన కులాల రిజర్వేషన్లకే ఎసరు వస్తుందనీ స్పష్టంగా కనబడుతున్నప్పటికీ తమను తాము దళిత, ఆదివాసి, వెనుకబడిన కులాల పార్టీలుగా చెప్పుకునే పార్టీలు కూడ తమ వ్యతిరేకతను సూటిగా ప్రకటించకుండా అవకాశవాద వైఖరి తీసుకున్నాయి.

రాజకీయ పక్షాల అవకాశవాదం ఇలా ఉండగా, ఈ విధానం వల్ల తీవ్రంగా నష్టపోనున్న దళిత, ఆదివాసి, శ్రామిక కులాలకు ప్రాతినిధ్యం వహించే సంఘాల్లో, వారి పక్షాన నిలబడే ప్రగతిశీల, విప్లవ సంస్థల్లో, మేధావుల్లో ఎక్కువమంది ఎటువంటి వైఖరి తీసుకోవాలో తెలియని గందరగోళంలో పడిపోయారు. 'ఈ బిల్లును వ్యతిరేకించి అగ్రవర్ణ పేదల నిరసనను మూటగట్టుకుంటారా, ఆమోదిస్తారా' అని పాలకపక్షం విసిరిన అపసవ్యపు సవాలుకు లొంగిపోయారు. ఈ బిల్లును వ్యతిరేకించడమంటే ఆధిపత్యకులాల్లోని పేదలను వ్యతిరేకించడం కాదనీ, బిల్లులో, బిల్లును ఆమోదించిన పద్ధతిలో, చట్టం అమలయ్యే తీరులో అనేక లొసుగులు ఉన్నాయనీ, ఆ లొసుగుల మీద చర్చ జరపవలసి ఉందనీ గ్రహించలేకపోయారు. ఈ కొత్త రిజర్వేషన్ విధానానికి 'అవును, కాదు అనే రెండు జవాబుల్లో ఏదో ఒక జవాబును మాత్రమే ఎంచుకోవాల'నే పాలకపక్ష బెదిరింపుకు చాలమంది లొంగిపోయారు. అవునో కాదో తేల్చుకోవడం కన్న ముఖ్యంగా ఈ విధానాన్ని చారిత్రక, రాజకీయార్థిక సామాజిక దృక్పథం నుంచి విశ్లేషించవలసి ఉందని నొక్కి చెప్పలేకపోయారు. అతికొద్ది సంస్థలు, కొద్ది మంది వ్యక్తులు మాత్రమే నిర్ద్వంద్వంగా ఈ విధానాన్ని ఖండించి, చర్చకు సిద్ధపడగా, అత్యధికులు దీన్ని ఆమోదించారు.

ఈ కొత్త రిజర్వేషన్ విధానం చట్టపరమైన లొసుగుల పుట్ట అనీ, అందువల్ల తాము కోరుకున్న పని సుప్రీంకోర్టు చేసి పెడుతుందనీ అవకాశవాద రాజకీయ పక్షాలు అనుకున్నట్టుగానే, ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. ఎప్పటినుంచో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న యూత్ ఫర్ ఈక్వాలిటీ అనే స్వచ్ఛంద సంస్థ ఈ విధానాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గతంలో ఇందిరా సాహ్నీ వర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో, 1992లో, ఇదే సుప్రీంకోర్టులో తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం ఆర్థిక ప్రాతిపదిక మీద రిజర్వేషన్ ఇవ్వడానికి వీలులేదని చెప్పింది గనుక కొత్త విధానం చెల్లదని ఈ పిటిషన్ లో వాదించారు. అలాగే, గతంలో సుప్రీం కోర్టు రిజర్వేషన్లకు విధించిన 50 శాతం గరిష్ట పరిమితిని కూడ ఈ కొత్త విధానం ఉల్లంఘిస్తున్నది గనుక ఇది చెల్లదని వాదించారు. ఈ విధానం అమలు మీద స్టే విధించాలనే కోరికను తిరస్కరించిన సుప్రీంకోర్టు ఈ పిటిషన్ ను విచారణకు స్వీకరించింది.

ఇక్కడ సమస్య కొత్త రిజర్వేషన్ విధానాన్ని కేవలం ఆమోదించడం లేదా తిరస్కరించడం అనే ద్వంద్వంలో ఏదో ఒకటి మాత్రమే ఎంచుకోవడం కాదు. ఈ వ్యవహారాన్ని మొత్తంగా అనేక కోణాల నుంచి విశ్లేషించి అర్థం చేసుకోవలసి ఉంది. ఆధిపత్య కులాలలో పేదలు ఉన్నారనేది ఒక వాస్తవమేనని అంగీకరిస్తూనే, వారి ఆర్థిక వెనుకబాటుతనాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం ఏవైనా ప్రత్యేక సదుపాయాలు కల్పించవచ్చునని అంటూనే ఈ కొత్త రిజర్వేషన్ విధానం పట్ల విమర్శనాత్మక వైఖరి తీసుకోవలసి ఉంది. ఎందుకంటే ఈ కొత్త రిజర్వేషన్ విధానం ప్రధానంగా పాత రిజర్వేషన్లను పలుచబార్చే, అంతిమంగా రద్దు చేసే దారిలో ఒక ఈలకమైన అడుగుగా వస్తున్నది. అందువల్ల దీన్ని తీవ్రంగా ఖండించవలసి ఉంది. సామాజిక వివక్ష ప్రాతిపదిక మీద చారిత్రకంగా రూపొందిన రిజర్వేషన్లను ఆర్థిక వెనుకబాటుతనం అనే తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల ప్రాతిపదికతో సమానం చేయడం ఎంతటి ప్రమాదకరమైన ఫలితాలకు దారితీసే ఎత్తుగడో వివరించవలసి ఉంది. ఈ కొత్త రిజర్వేషన్ విధానం వాస్తవంగా ఆధిపత్య కులాలలోని పేదలకు కూడ ఒనగూర్చే ప్రయోజనాలు ఏమీ ఉండబోవని, ఇది కేవలం వారిలో భ్రమలు కల్పించే ఎన్నికల ఎత్తుగడగా వస్తున్నదని ఆధిపత్య కులాల యువతకు తెలియజెప్పవలసి ఉంది. విద్యా, ఉద్యోగావకాశాలు కోల్పోతున్నామని వారిలో ఉన్న ఆందోళన నిజంగా ఎవరి మీద ఎక్కుపెట్టవలసి ఉన్నదో వారికి గుర్తింపజేసి, ఉమ్మడి పోరాటానికి వారిని ఆహ్వానించవలసి ఉంది. ఈ కొత్త రిజర్వేషన్ విధానాన్ని ఖండిస్తే ఆధిపత్య కులాల పేదలను దూరం చేసుకుంటామనే అనవసరమైన భయంతో ఈ విధానాన్ని ఆమోదించనవసరం లేదు. సమాజంలో వాస్తవంగా ఉన్న ఒక సమస్యను పరిష్కరిస్తాననే తప్పుడు వాగ్దానంతో వస్తున్న ఈ విధానాన్ని మొత్తంగా ఆమోదించడమో తిరస్కరించడమో కాక, ఆ సమస్యను అంగీకరించి, దానికి పరిష్కార మార్గాలు సూచిస్తూనే, ఈ విధానం వెనుక ఉన్న దురాలోచన గురించి ప్రజల్లో అవగాహన పెంచుతూ ఆ విధానాన్ని ఖండించవలసి ఉంది.

ఈ రాజ్యాంగ (నూట మూడో సవరణ) చట్టం, 2019 అనే చట్టం రాజ్యాంగంలోని 15, 16 అధికరణాలలో కొన్ని మార్పులు చేస్తున్నది. ప్రధానంగా అధికరణం 15లో (6) అనే నిబంధనను, అధికరణం 16లో (6) అనే నిబంధనను కొత్తగా ప్రవేశపెడుతున్నది. కొత్తగా ప్రవేశపెట్టిన అధికరణం 15(6) అంతకు ముందు 15(4) లో, 15(5) లో ప్రస్తావించిన వర్గాలకు అదనంగా "పౌరులలోని ఆర్థికంగా బలహీన బృందాల" అభివృద్ధి కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తున్నది. ఈ కొత్త నిబంధనలో (ఎ) అనే ఉప నిబంధన "ప్రత్యేక సదుపాయం" అని మాత్రమే అన్నప్పటికీ, (బి) అనే ఉపనిబంధన "ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లకు అదనంగా కొత్త రిజర్వేషన్ కల్పించడం" గురించి చెప్పింది. అలాగే, "16(4) లో ప్రస్తావించిన వర్గాలకు తోడుగా, పౌరులలో ఆర్థికంగా బలహీన బృందాలకు చెందినవారికి'' ప్రభుత్వోద్యోగాల నియామకాల విషయంలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ కు అదనంగా, పది శాతం మించకుండా, ప్రత్యేక సదుపాయం కల్పించడానికి అధికరణం 16(6) ప్రభుత్వానికి అధికారం ఇస్తున్నది. ఈ రెండు అధికరణాలలోను "ఆర్థికంగా బలహీన బృందాలు" అనే మాటను "కుటుంబ ఆదాయం", "ఇతర ఆర్థిక అనుకూలతా సూచికల" ఆధారంగా ప్రభుత్వం నిర్ధారిస్తుందని ఈ చట్టం చెపుతుంది.

బిల్లుతో పాటు ప్రవేశపెట్టిన 'ఉద్దేశాల, కారణాల ప్రకటన'లో, రాజ్యాంగ అధికరణం 46 ప్రకారం ప్రజలలో బలహీన వర్గాల విద్యా, ఆర్థిక ప్రయోజనాలను ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహించే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని, ఆ బాధ్యతా నిర్వహణలో భాగంగానే ఈ బిల్లు తయారు చేశామని ప్రభుత్వం చెప్పుకుంది. ఆర్థికంగా బలహీన వర్గాల పౌరులు వారి ఆర్థిక అశక్తత వల్ల ఆర్థికంగా అవకాశాలున్న వ్యక్తులతో పోటీ పడలేక పోయారని, అందువల్ల ఉన్నత విద్యాసంస్థలలో, ప్రభుత్వోద్యోగా

లలో అవకాశాలు పోగొట్టుకున్నారనీ, ప్రస్తుత బిల్లు వారికి అవకాశాలు కల్పించడానికేననీ ప్రభుత్వం చెప్పింది.

బిల్లులోనూ, చట్టంలోనూ ఎక్కడా సూటిగా "అగ్రవర్ణాలు" "అగ్రకులాలు" అనే మాట లేనప్పటికీ, "ఇప్పటివరకూ రిజర్వేషన్ అందని బృందాలలోని ఆర్థికంగా బలహీనులకు" అనడం ద్వారా, ఇప్పటివరకూ రిజర్వేషన్ అనుభవించిన "షెడ్యూల్డ్ కులాలు", "షెడ్యూల్డ్ తెగలు", "వెనుకబడిన కులాలు" సమూహాలకు కాకుండా మిగిలిన వారికి మాత్రమే ఈ కొత్త రిజర్వేషన్ అని తేటతెల్లమవుతున్నది. భారత సామాజిక వ్యవస్థలో తరతరాలుగా అస్పృశ్యతకు గురైన సమూహాలను "షెడ్యూల్డ్ కులాలు" (ఎస్‌సి) అని, ఆదివాసులను, లోతట్టు అరణ్యాలలో ఉన్న సమూహాలను, కొన్ని సంచార తెగలను "షెడ్యూల్డ్ తెగలు" (ఎస్‌టి) అని, శూద్ర, శ్రామిక, ఉత్పత్తి కులాలను "ఇతర వెనుకబడిన తరగతులు" (ఒబిసి) అని పిలుస్తున్నారు. మిగిలిన కులాలను అగ్రవర్ణాలు, అగ్రకులాలు అని పిలుస్తున్నారు గాని ఆ పిలుపు సరైనది కాదు. సమాజంలో కొందరు అగ్ర స్థానంలో, కొందరు నిమ్న స్థానంలో ఉన్నారని అనడమే తప్పు. సాంప్రదాయక చాతుర్వర్ణ వ్యవస్థ ప్రకారం చూసినప్పుడు ఈ కులాలు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య సమూహాలు. ఉపనయనం చేసుకుని జంధ్యం ధరిస్తారు గనుక, అంటే రెండో జన్మ ఎత్తుతారు గనుక వీరిని మతగ్రంథాలు ద్విజులు అని కూడ పిలిచాయి. కాని వాస్తవికతలో ఇవి గ్రామసీమలలోనూ, మొత్తంగా దేశ సామాజిక, రాజకీయార్థిక, సాంస్కృతిక వ్యవస్థలలోనూ ఆధిపత్యం నెరపుతున్న కులాలు. చారిత్రకంగా దైనందిన మతాచారాలలో, విద్యలలో బ్రాహ్మణులు, పాలనలో క్షత్రియులు, వ్యాపారంలో వైశ్యులు కుల వ్యవస్థ నిచ్చెనమెట్లలో పై స్థానంలో ఉన్నారు. వారిని పై కులాలు అనో, అగ్రకులాలు అనో అనడం కన్న ఆధిపత్య కులాలు అనడం సరైనది. కాలక్రమంలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ ఇచ్చిన వెసులుబాటు వల్ల కొన్ని కులాలు సైద్ధాంతికంగా శూద్రకులాలే అయినప్పటికీ, గ్రామసీమల్లో ఆధిపత్యం చలాయిస్తూ ఆధిపత్య, అగ్రకులాలుగా మారాయి. వలసపాలన కాలంలో కొన్ని శూద్ర కులాల్లో మొదలైన ఈ ఊర్ధ్వచలనం 1947 తర్వాత రాజకీయార్థిక కారణాల వల్ల మరింత బలపడి ఒక్కొక్క రాష్ట్రంలో ఒకటో రెండో శూద్రకులాలు కూడ ఆధిపత్య స్థానానికి చేరాయి. అవి కూడ ప్రస్తుతం "అగ్రవర్ణాలు"గానో, "అగ్రకులాలు"గానో, "అభివృద్ధి చెందిన కులాలు"గానో పిలవబడుతున్నాయి.

నిజానికి భారత సామాజిక వ్యవస్థ శూద్రులకు విద్యను, సంపదను, అధికారాన్ని నిషేధించింది. తండ్రి వృత్తిని మినహా ఇతర వృత్తిని, ఇష్టమూ అభిరుచీ ఉన్న వృత్తినైనా సరే చేపట్టటాన్ని నిషేధించింది. బహుశా ప్రపంచంలో అన్ని సమాజాలలోనూ అసమానతలు ఉన్నాయి గాని ఇలా విద్య మీద, సంపద మీద, అధికారం మీద, వృత్తి మీద కొన్ని సమూహాలకు నిషేధాలు విధించి, తద్వారా చారిత్రకంగా అసమానతను, వివక్షను పెంచి పోషించిన సమాజాలు లేవు. మరింత దుర్మార్గంగా ఆ అసమానతకు మత, ధార్మిక గ్రంథాల, స్మృతుల సమ్మతి ఇచ్చిన సమాజాలు లేవు. ఇదే భారత సామాజిక వ్యవస్థ దళితులనైతే అమానుషంగా అస్పృశ్యతకు గురిచేసి ఊరికి దూరంగా ఉండాలని కూడ శాసించింది. అంటే వారికి కూడ విద్య, సంపద, అధికారం, ఇష్టపూర్వక వృత్తి చేపట్టగూడనివయ్యాయి. ఇక ఆదివాసులనైతే సమాజానికే దూరంగా ఉంచారు గనుక వారికి కూడ విద్య, సంపద, అధికారం, వృత్తి అందకుండా పోయాయి.

ఆ కారణం వల్లనే, విద్యా, అధికార రంగాలలో ఇలా ఉద్దేశ పూర్వకంగా, ఆధిపత్యంతో, హింసతో వెనుకబాటుతనంలోకి తోయబడిన సమూహాలకు విద్యా, అధికార రంగాలలో ప్రత్యేక సదుపాయాలు, ప్రోత్సాహాలు కల్పించి వారిని ఆ చారిత్రక సామాజిక అసమానత నుంచి తప్పించాలని రిజర్వేషన్ ఆలోచన మొదలయింది. మరొక రకంగా చెప్పాలంటే వేల సంవత్సరాలుగా విద్య, అధికారం, సంపద, వృత్తుల మీద నూటికి నూరు శాతం రిజర్వేషన్ ద్విజ కులాలకే ఇచ్చిన, ఇతర కులాలన్నిటికీ అవి నిషేధించిన హిందూ బ్రాహ్మణీయ వ్యవస్థ పద్ధతిలో వెసులుబాటు తేవడానికే రిజర్వేషన్ విధానం వచ్చింది. నిజం చెప్పాలంటే అది వేల సంవత్సరాలుగా ఆధిపత్య కులాలు తమకు తాము ఇచ్చుకున్న రిజర్వేషన్ విధానాన్ని తగ్గించే ఒకానొక డిరిజర్వేషన్ పద్ధతి మాత్రమే. అది తరతరాలుగా అసమానతకూ వివక్షకూ గురైన సమూహాలకు కాస్త వెసులుబాటు ఇచ్చే సాధనమే గాని సంపూర్ణంగా వ్యవస్థను మార్చే సాధనమేమీ కాదు. అలా భారత సమాజంలో అనివార్యంగా ప్రవేశించిన "రక్షణాత్మక, విచక్షణాత్మక వివక్ష" ఆధిపత్యకులాల గుత్తాధిపత్యంలో ఉన్న విద్యలో, అధికారంలో ఇంతకాలమూ అవి అందనివారికి కొంత భాగాన్ని రిజర్వ్ చేయడంగా కొనసాగుతున్నది. కాలక్రమంలో ఆధిపత్య వర్గాలుగా మారిన ఒకటి రెండు శూద్ర కులాలు కూడ సహజంగానే ఈ రిజర్వేషన్ పరిధిలోకి రాలేదు.

భారత సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్ అవసరం గురించి విస్తారంగా చర్చ జరిగింది. ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటం నాటి నుంచీ వలసవాదులు, ఇరవయో శతాబ్ది ప్రారంభం నుంచి కొన్ని దేశీయ సంస్థానాలు ప్రారంభించిన ఈ విధానం గురించి రాజ్యాంగ నిర్ణయ సభ వివరంగా చర్చించింది. అధికరణం 16 గురించి చర్చ జరుగుతున్నప్పుడు, ఒకవైపు అందరికీ సమానావకాశాలు అంటూనే కొందరికి రిజర్వేషన్లు అనడం వైరుధ్యం కాదా అనే సమస్య మీద మాట్లాడుతూ, ఈ అధికరణం 'లాంఛనప్రాయమైన సమానావకాశాలు', 'ప్రభుత్వోద్యోగాలలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడానికి నష్టపరిహారం' అనే రెండు పరస్పర విరుద్ధ సూత్రాల మధ్య సమతుల్యత కుదర్చడానికి చేసిన ప్రయత్నం అని డా. బి ఆర్ అంబేడ్కర్ అన్నారు. "ఇప్పటివరకూ అధికారాన్ని 'లోపలి నుంచి చూడలేకపోయిన' కొన్ని ప్రత్యేక సమూహాలకు అనుకూలంగా రిజర్వేషన్లు కల్పించవలసి ఉంది" అని ఆయన అన్నారు. అలా 1948లో రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రారంభమైన ఈ చర్చ ఆ తర్వాత దశాబ్దాలుగా సుప్రీం కోర్టు తీర్పులలో కూడ కొనసాగుతున్నది.

ఇందిరా సాహ్నీ (1992) కేసులో జస్టిస్ సావంత్, జస్టిస్ సహాయ్ లు "రిజర్వేషన్లు ఆర్థిక పురోగతికో, పేదరిక నిర్మూలనకో ఉద్దేశించినవి కావు. వారి సామాజిక వెనుకబాటుతనం వల్ల, తత్పర్యవసానమైన విద్యా, ఆర్థిక వెనుకబాటుతనం వల్ల రాజ్యాధికారానికి బైట ఉండిపోయిన వారికి తగిన వాటా ఇవ్వడం కోసం ఉద్దేశించినవి" అన్నారు. అలాగే, వివిధ వర్గాల ప్రజల పట్ల గతంలో అమలయిన వివక్షాపూరిత ఆచారాల వల్ల తలెత్తిన అసమానతల దుష్ప్రభావాలు ఇప్పటికీ కొనసాగుతూ వారి సామాజిక, విద్యా, ఆర్థిక వెనుకబాటుతనంలో కనబడుతున్నప్పుడు ఆ వెనుకబాటుతనాన్ని పరిష్కరించే సాధనాల్లో రిజర్వేషన్ ఒకటని జస్టిస్ థామెన్ అన్నారు. రిజర్వేషన్ విధానం సమాజంలో వ్యక్తమవుతున్న అసమానతను, అసమతుల్యతను తొలగించడానికి రూపొందించిన విధానమని, ఆ అసమానత, అసమతుల్యతల వల్ల తరతరాలుగా వెనుకబడిన ప్రజల కోసం ప్రత్యేక ప్రాధాన్యతతో, వ్యూహాలతో సమానత్వం

సాధించాలని జస్టిస్ పాండియన్ అన్నారు. చట్టపరమైన, తులనాత్మకమైన, చారిత్రకమైన, సమాజపరిణామశాస్త్ర పరమైన పరిస్థితులన్నిటినీ మిళితం చేసిన సమగ్ర సంవిధాన వైఖరి అవసరమని ఆయన అన్నారు. రిజర్వేషన్లను "పరిహార వివక్ష"గా చూడాలనీ, "అతి తక్కువ అవకాశాలు పొందిన వారికి వనరులనూ అవకాశాలనూ పునఃపంపిణీ చేసే" లక్ష్యంతో వచ్చిన సాధనంగా చూడాలనీ రచయిత మార్క్ గాలంటర్ అన్నారు.

ఈ చర్చంతా కూడ కొనసాగుతున్న రిజర్వేషన్ విధానం ఎందువల్ల వచ్చిందో, దాని లక్ష్యమేమిటో వివరిస్తుంది. సమాజంలో ఇతర అసమానతలు, వ్యక్తిగత, కుటుంబ అననుకూలతలు, వెనుకబాటుతనాలు ఎన్నో ఉండవచ్చు, ఉన్నాయి. కాని రిజర్వేషన్ విధానం అనేది వాటన్నిటినీ ఉద్దేశించలేదు. కుల వివక్ష, కులం కారణంగా అసమానత, ఒక కులంలో పుట్టారనే మచ్చ, ఒక కులంలో పుట్టినందువల్ల వనరులు అందుబాటులో లేకపోవడం, వంశపారంపర్య కుల విధానం వల్ల తరతరాలుగా ఆర్థిక అశక్తత, వనరుల పంపిణీలో నిర్ణయాధికారం లేకపోవడం వంటి కులపరమైన అననుకూలతలను సవరించడానికే భారతదేశంలో రిజర్వేషన్ విధానం మొదలయింది. కులం మాత్రమే కాక, స్త్రీపురుష భేదం, మతం, జాతి, రంగు, ప్రాంతం, వర్గం వంటి మరెన్నో ప్రాతిపదికలు కూడ ఒక వ్యక్తి అననుకూలతకు ప్రాతిపదికలు అవుతాయి. కుల ప్రాతిపదిక మీద మాత్రమే రిజర్వేషన్ విధానం తయారు చేసి, ఇతర ప్రాతిపదికల సామాజిక, విద్యాపరమైన వెనుకబాటుతనాన్ని సవరించడానికి ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకోవచ్చునని రాజ్యాంగం సూచించింది. ఈ అర్థంలో ఆర్థిక అననుకూలత అనే ప్రాతిపదిక మీద రిజర్వేషన్ల కల్పన చెల్లదు.

ఇంతకాలమూ రిజర్వేషన్ విధానానికి లక్ష్యంగా చెప్పుకుంటున్నది ఈ కొత్త రిజర్వేషన్ విధానంతో మారిపోతుంది. ఇక నుంచి రిజర్వేషన్లను చారిత్రక అసమానతనూ, సామాజిక వివక్షనూ నిర్మూలించే మార్గంగా చూడకుండా, కేవలం ఒక కుటుంబం, ఒక వ్యక్తి ఆర్థిక సమస్యల నుంచి బైటపడే మార్గంగా చూస్తుంది. అంటే రిజర్వేషన్లకు ఉన్న చారిత్రక, సామాజిక ప్రమాణాలను తొలగించి, తాత్కాలిక, ఆర్థిక ప్రమాణాలను ప్రధానం చేస్తుంది.

కొత్త రిజర్వేషన్ విధానం కుటుంబ ఆదాయం అనే ప్రాతిపదికను గుర్తిస్తున్నదంటే అది కేవలం కుటుంబ అననుకూలతను, తద్వారా వ్యక్తిగత అననుకూలతను మాత్రమే గుర్తిస్తున్నదన్నమాట. కాని అధికరణం 14, 15, 16లు ఇటువంటి కుటుంబ అననుకూలతలను గమనంలోకి తీసుకోలేదు. అవి చారిత్రకంగా కులం అనే సమూహంలో భాగమైనందువల్ల ఒక మనిషికి, ఒక కుటుంబానికి వస్తున్న అననుకూలతలను పరిగణనలోకి తీసుకున్నాయి. అంటే రాజ్యాంగం దృష్టిలో అననుకూలత వ్యవస్థాగతమైనది, నిర్మాణపరమైనది, చారిత్రకమైనది. ఒక వ్యక్తి సామాజిక ఆర్థిక ఊర్ధ్వచలనానికి దొరికే అవకాశాలను కులమే శాసిస్తున్నప్పుడు ఆ కులం ప్రాతిపదికగా రిజర్వేషన్ విధానం తయారయింది. ప్రతి మనిషీ సమానం అనే సమానత్వ హక్కు వ్యక్తిగతమైనదే కావచ్చు గాని, ఆ హక్కును సాధించాలంటే కులం కల్పించిన అవరోధాలను పరిగణనలోకి తీసుకోకతప్పదు.

ఇప్పుడు కొత్త రిజర్వేషన్ విధానం గతంలో రిజర్వేషన్ పరిధి నుంచి మినహాయించబడిన వారందరినీ రిజర్వేషన్ పరిధిలోకి తీసుకువస్తున్నది. ఈ చట్టం వల్ల బ్రాహ్మణులు, రాజపుత్రులు, వ్యాపార కులాలు, వారితో పాటు సైద్ధాంతికంగా శూద్రులుగానే లెక్కించబడినా ఆయా రాష్ట్రాలలో, ప్రాంతాలలో ఆధిపత్య శక్తులుగా ఎదిగిన జాట్, మరాఠా, పాటిదార్, కమ్మ, రెడ్డి, కాపు వంటి కులాలలోని పేదలకు మేలు జరుగుతుందని పాలకులు అంటున్నారు. ఆయా కులాలలో విద్యా ఉద్యోగావకాశాలు రాక అసంతృప్తికి గురవుతున్న పేద యువకులను, ధనవంతులే అయినా అవకాశాలు రాని వారిని ఆకర్షించడానికి, భ్రమల్లో ముంచడానికి పాలకులు వేసిన ఎత్తుగడ ఇది.

పాత రిజర్వేషన్ విధానం ఆర్థిక పురోభివృద్ధికో, దారిద్ర్య నిర్మూలనకో కాదనే నేపథ్యంలో కేవలం ఆర్థిక పురోగతిని మాత్రమే ప్రాతిపదికగా పెట్టుకున్న కొత్త రిజర్వేషన్ బిల్లుకు అర్థం లేదు. ఈ బిల్లు ఉద్దేశించిన బృందాలు నిజంగానే ఆర్థిక వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నప్పటికీ, సామాజిక అసమానతనో, వివక్షనో అనుభవించడం లేదు. 'కూటికి పేదనైనా, కులానికి పేదనా' అనే తప్పుడు భావజాలంతోనే ఉన్నారు. వారి ఆర్థిక సమస్యలను, అవకాశాల సమస్యను తీర్చడానికి ప్రత్యేక ఆర్థికసహాయ చర్యలు చేపట్టవచ్చు గాని, చారిత్రక, సామాజిక వెనుకబాటు తనం కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ ను వర్తింపజేయడానికి వీలులేదు.

రాజ్యాధికారంలో, ప్రభుత్వోద్యోగాలలో ఇంతకాలమూ భాగస్వామ్యం దక్కని వర్గాలకు తగిన వాటా ఇవ్వడం అనేది పాత రిజర్వేషన్లు కల్పించడంలో మరొక ముఖ్యమైన ప్రాతిపదిక. రాజ్యాంగ నిర్ణయ సభలో ఆ ప్రాతిపదిక కూడ వివరంగానే చర్చకు వచ్చింది. అందువల్లనే, కేవలం విద్యలోనే గాక, ప్రభుత్వోద్యోగాలలో, చట్టసభల్లో కూడ రిజర్వేషన్ పద్ధతి వచ్చింది. ఇప్పుడు కొత్త రిజర్వేషన్ చట్టసభల సంగతి ప్రస్తావించలేదు గాని ప్రభుత్వోద్యోగాల సంగతి ప్రస్తావించింది. అటువంటి రిజర్వేషన్ కల్పించాలంటే, ఇప్పటివరకూ ఆధిపత్యకులాల పేదలకు ప్రభుత్వోద్యోగాలలో, చట్టసభల్లో తగిన అవకాశాలు రాలేదనే కచ్చితమైన, నిస్సందేహమైన గణాంక వివరాలు ప్రభుత్వం దగ్గర ఉండాలి. ఆర్థిక బలహీనతకూ ప్రభుత్వోద్యోగ, రాజ్యాధికార లేమికీ మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్నదని నిర్ధారించే అధ్యయనాలేవైనా ప్రభుత్వం చూపించగలగాలి. పాత రిజర్వేషన్లను సమర్థించడానికి అటువంటి గణాంకాలు, అధ్యయనాలు, నిర్ధారణలు, వివరణలు, చారిత్రక జీవితచిత్రాలు కుప్పలుతెప్పలుగా ఉన్నాయి. ఆధిపత్య కులాల్లో ఆర్థిక వెసులుబాటు లేని కుటుంబాలు, అందువల్ల అవకాశాలు కోల్పోయిన, కోల్పోతున్న వ్యక్తులు ఉన్నారని జీవిత చిత్రాలు చూపవచ్చు గాని అవి వ్యక్తిగత, కుటుంబ స్థాయిలో ఒక తరానికి, ఎక్కువలో ఎక్కువ రెండు తరాలకు చెందినవై ఉంటాయి గాని వందల, వేల ఏళ్ల వివరణలు ఉండవు.

ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం ఆర్థిక అననుకూలతను ఏవైనా ప్రత్యేక సదుపాయాలతో, రాయితీలతో, పథకాలతో, ప్రోత్సాహకాలతో మెరుగు పరచడం సాధ్యం కావచ్చు గాని, కుల వివక్ష వంటి చారిత్రక, సామాజిక, మత మూలాలు ఉన్న అననుకూలతను కేవలం ఆర్థిక స్థాయి పెరుగుదలతో పోగొట్టడం సాధ్యం కాదు. అత్యున్నత అధికారాలూ, గణనీయమైన సంపదా సాధించినవారు కూడ కుల వివక్షనూ అసమానతనూ ఎదుర్కొన్న, ఎదుర్కొంటున్న ఉదాహరణలు అనేకం ఉన్నాయి. కేవలం ఆర్థిక అనుకూల స్థితి సాధించడంతో కుల వివక్షా స్థితి రద్దు కాదు. కుల ఆధారిత వివక్ష, దాని ఫలితమైన సామాజికార్థిక

అననుకూలత ఆర్థిక అననుకూలతను మించిన మౌలికమైన స్థాయిది. దాన్ని పరిష్కరించడానికే రాజ్యాంగం ప్రయత్నించింది. వివక్ష రూపుమాసి పోయేవరకూ భారతదేశంలో కుల సమస్యను పరిష్కరించడంలో రిజర్వేషన్లు తగినంత కృషి చేశాయని అనలేం.

అందువల్ల ఆర్థిక బలహీనతను పరిష్కరించే చర్యలకూ సామాజిక అసమానతను తగ్గించే రిజర్వేషన్లకూ మధ్య తప్పనిసరిగా తేడా చూడవలసి ఉంది. ఆర్థిక బలహీనత, అననుకూలత ఉన్నవారికి ప్రభుత్వం ఎన్నయినా ప్రత్యేక పథకాలు, రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించవచ్చు. విద్యారంగ అభివృద్ధికి ఇతోధికంగా నిధులు కేటాయించి, విస్తృతమైన పారిశ్రామికీకరణ ద్వారా ఉద్యోగకల్పన సాగించి, స్వయం ఉపాధి అవకాశాల కోసం రుణ సదుపాయాలు కలిగించి ఆర్థిక అననుకూలత ఉన్నవారిని ఆదుకోవచ్చు. అటువంటి ప్రత్యేక పథకాలను రిజర్వేషన్‌తో సమానం చేసి గందరగోళం చేయడమే అసలు సమస్య.

నిజానికి పాత రిజర్వేషన్లకు సంబంధించినవే తక్షణమే పరిష్కరించ వలసిన నాలుగైదు వివాదాలు, సమస్యలు ఉన్నాయి. అవేవీ పరిష్కరించకుండా, పరిష్కరించే ప్రయత్నం కూడ చేయకుండా, ఒక కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి, వివాదాన్ని సృష్టించి పబ్బం గడుపుకోవడానికి పాలకవర్గాలు ప్రయత్నిస్తున్న ఫలితమే కొత్త రిజర్వేషన్లు. ఎప్పటికప్పుడు ఎన్నో కుల సమూహాలు తమ గుర్తింపును మార్చమని కోరుతున్నాయి. ఆ గుర్తింపు మార్చడం ద్వారా తాము ఎక్కువ అవకాశాలు పొందగలమని భావిస్తున్నాయి. ఈ సమస్య రేకెత్తి, ఆందోళన స్థాయికి చేరినప్పుడల్లా పాలక పార్టీలు తమ రాజకీయ ప్రయోజనం కోసమో ఏదో తాత్కాలిక చర్య తీసుకోవడం మినహా సమగ్ర పరిష్కారాల దిశగా ఆలోచించడం లేదు. అలాగే, ఒకే కులం కొన్ని రాష్ట్రాలలో వెనుకబడిన కులంగా, మరి కొన్ని రాష్ట్రాలలో షెడ్యూల్డ్ కులంగా, లేదా షెడ్యూల్డ్ తెగగా ఉన్న అవకతవకల స్థితి దేశవ్యాప్తంగా ఉంది. ఆయా రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో ఆయా కుల సమూహాలు సాగించిన జీవనసరళి వల్ల ఈ విచిత్ర స్థితి ఏర్పడింది. అందువల్ల ఆయాకులాలు తక్కువ అవకాశాలు ఉన్న ప్రాంతాల నుంచి ఎక్కువ అవకాశాలున్న ప్రాంతాలకు వలసలు సాగిస్తున్నాయి. ఈ సమస్యను ఎప్పటికైనా సమన్వయం చేయవలసిందే. అలా చేయనంతకాలం రాజస్తాన్ లో గుజ్జర్ల ఆందోళన, తెలంగాణలో లంబాడీలను ఎస్ టి జాబితా నుంచి తొలగించాలనే ఆందోళన వంటి హింసాత్మకంగా కూడ మారిన ఆందోళనలు జరుగుతూనే ఉంటాయి.

అలాగే, ఎస్ సి, ఎస్ టి లకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించిన రాజ్యాంగం వెనుకబడిన కులాలకు (వాటిని కులాలు కూడ అనకుండా "వర్గాలు" లేదా "తరగతులు" అంటూ) నిర్దిష్టమైన రిజర్వేషన్ కల్పించలేదు. కులాలను బట్టి జనగణన 1931 తర్వాత జరగలేదు గనుక వారి జనాభా ఎంతో కూడ స్పష్టంగా తెలియదు. ఒక ఉజ్జాయింపు లెక్క ప్రకారం వారి జనాభా 50-60 శాతం ఉండవచ్చునని అంచనాలున్నాయి. కాని, రిజర్వేషన్ 50 శాతానికి మించగూడదని సుప్రీం కోర్టు ఇచ్చిన ఒక తీర్పును ఆధారం చేసుకుని, ఒబిసి కోటాను 27 శాతానికి పరిమితం చేశారు. ఈ కోటాను తమ జనాభా ప్రకారం 50-60 శాతానికి పెంచాలని వెనుకబడిన కులాల సంస్థలు సుదీర్ఘకాలంగా కోరుతున్నాయి.

సుప్రీంకోర్టు 1992లో ఇచ్చిన ఒక తీర్పులో రిజర్వేషన్ 50 శాతానికి మించగూడదనే ఆంక్ష విధించారు. ఈ 50 శాతం పరిమితి అనేది శిలాశాసనమేమీ కాదు. అధికరణం 16 (1)లో చెప్పిన సమానావకాశాలకు 16(4) రిజర్వేషన్లు మినహాయింపు అనే వైఖరి తీసుకుని, మినహాయింపు అసలును మింగేయగూడదని అందువల్ల 50 శాతానికి మించగూడదని తీర్పు చెప్పారు. ఆ తర్వాత మరికొన్ని తీర్పులలో కూడ ఈ పరిమితిని నిర్ధారించారు. కాని మరొక కేసులో ఏడుగురు న్యాయమూర్తుల బృందంలో నలుగురు న్యాయమూర్తులు 16(4) అనే నిబంధన 16(1) కి మినహాయింపు కాదని, అవి రెండూ ఒకే అంశానికి రెండు వేరు వేరు కోణాలని అన్నారు. అంటే 16(1) చెప్పిన సమానతా సూత్రాన్నే 16(4) మరొక రూపంలో సామాజిక న్యాయ పరిభాషలో చెప్పిందని అన్నారు. ఆ లెక్కన 50 శాతానికి మించగూడదనే వాదన అర్థరహితమైపోతుంది. ఇప్పుడు కొత్త రిజర్వేషన్ విధానం రిజర్వేషన్లు 50 శాతానికి మించగూడదనే తీర్పుతో విభేస్తుంది. అలాగే పౌరుల వెనుకబాటుతనాన్ని నిర్ణయించడానికి ఆర్థిక ప్రాతిపదిక ఏకైక ప్రమాణం కాజాలదు అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో కూడ విభేదిస్తుంది.

అదేవిధంగా రిజర్వేషన్ పద్ధతి ఉద్యోగ నియామకాలకు వర్తించి నట్టుగా పదోన్నతులకు వర్తిస్తుందా లేదా అనే వివాదం ఎడతెగకుండా సాగుతున్నది. వచ్చిన రిజర్వేషన్లు కూడ కొన్ని కులాలే సాధించాయని, కనుక ఇప్పటివరకూ రిజర్వేషన్ ఫలాలు అందుకోలేకపోయిన కులాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వర్గీకరణ చేయాలనే డిమాండ్లు కూడ ఉన్నాయి. అనేక ప్రభుత్వ సంస్థలలో రిజర్వేషన్ మేరకు బిసిలు మాత్రమే కాక, ఎస్‌సి లు, ఎస్‌టి లు కూడ లేరని, చాల రిజర్వ్‌డ్ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయలేదని ఆరోపణలు ఉన్నాయి.

అంతేకాదు, ఎంతోకాలంగా రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ ఆ రిజర్వేషన్లు దక్కుతున్న వర్గాల జీవన పరిస్థితులు, గణాంకాలు పరిశీలిస్తే ఎస్ సి, ఎస్ టి, ఒబిసి వర్గాలు అనేక ప్రభుత్వ సంస్థలలో ఉండవలసిన నిష్పత్తిలో లేరని, ఉన్నతోద్యోగాలలోనైతే వారి ప్రాతినిధ్యం చాల తక్కువగా ఉందనీ గణాంకాలు చూపుతున్నాయి. అలాగే ఈ వర్గాలకు ఇప్పటికీ ప్రధాన ఆదాయ వనరుగా వ్యవసాయ రంగమే ఉన్నదని, ఉద్యోగ రంగం చూస్తే మలమూత్రాల ఎత్తిపోత, పారిశుధ్యం వంటి నిషేధించవలసిన, ప్రాణాంతకమైన పనులతో సహా కష్టభరితమైన, ప్రమాదకరమైన, శారీరక శ్రమ అవసరమైన ఉద్యోగాలలో ఈ వర్గాల వారే ఉన్నారనీ ఎన్నో అధ్యయనాలు చూపుతున్నాయి.

అంటే, చారిత్రక సామాజిక అననుకూలతను పరిష్కరించడానికి విద్యలో, ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఇవ్వడంతో పాటుగా, అదే సమయంలో, విస్తృతమైన, సమన్వయంతో కూడిన సామాజిక, రాజకీయ చైతన్యీకరణ కార్యక్రమాలు జరగవలసి ఉంటుంది. తద్వారానే కేవలం కులం వల్ల మాత్రమే అసంఖ్యాక ప్రజానీకాన్ని వివక్షకు గురిచేసే భారత సామాజిక వ్యవస్థను పునర్నిర్మించడం సాధ్యమవుతుంది.

రిజర్వేషన్ విధానంపై సమగ్ర, శాస్త్రీయ పద్ధతిలో స్పందించదలచుకుంటే ప్రభుత్వం తక్షణమే చేపట్టవలసిన సమస్యలు ఇవి. కాని వీటన్నిటినీ అలాగే ఉంచి ఆర్థికంగా బలహీన వర్గాల రిజర్వేషన్ అనే సమస్యను ఎత్తుకోవడం పాలకపక్షపు రాజకీయ, సైద్ధాంతిక ఎజెండాలో భాగమే.

వాస్తవం చెప్పాలంటే, ఆధిపత్య కులాల లోని పేద యువతీయువకులు

పంచాయతీ ఎన్నికలు - బి.సి. రిజర్వేషన్లు

దేశ వ్యాప్తంగా విద్యా, ఉద్యోగ రంగాలతోపాటు రాజకీయ రంగంలో కూడా వివిధ సామాజిక వర్గాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని అంటున్నారు బి. రామకృష్ణ

ఆగస్టు 2018లో కాల పరిమితి ముగిసిన సందర్భంగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉండింది. సెప్టెంబర్ 2018లో అసెంబ్లీ అర్థాంతరంగా రద్దు చేసి తిరిగి ఎన్నికలకు పోవడం, డిసెంబర్ 2018లో కేవలం ముఖ్యమంత్రి, హోంమంత్రుల ప్రమాణ స్వీకారంతో తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్దపడ్డది. అక్టోబర్ 2018లో రాబోయే 3 నెలల్లోగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఐదు నెలల కాలయాపన తరువాత జనవరి 2019లో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. 1992లో 73, 74వ రాజ్యాంగ సవరణలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 రూపొందించబడింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(డి) ప్రకారం మొత్తం ఎస్సి, ఎస్టిలకు పంచాయతీలలో కేటాయించు స్థానాలు పంచాయితీలోని ఎస్సి, ఎస్టిల జనాభా నిష్పత్తిలో ఉండాలి. ప్రత్యక్ష ఎన్నికలలో పోటీచేసే వారందరిలో (షెడ్యూల్ తరగతులు, షెడ్యూల్ తెగలవారితో సహా) మూడింట ఒకవంతు మహిళలకు కేటాయించాలి. షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగలకు అన్ని పంచాయితీల అధ్యక్ష పదవులలో కేటాయించు స్థానాలు రాష్ట్ర జనాభాలో షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగల జనాభాకు మధ్య ఉన్న నిష్పత్తిని అనుసరించి ఉండవలెను. అన్ని స్థాయిలలోని పంచాయతీల అధ్యక్ష పదవులలో స్త్రీలకు కేటాయించు పదవులు మూడింట ఒక వంతు సంఖ్యకు తగ్గరాదు. దీనిని రాష్ట్ర శాసనసభ ఒక చట్టం ద్వారా స్థిరపరచవలెను. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం. ఎస్సి, ఎస్టి, బిసి, జనరల్ కేటగిరిలలో ప్రతి దాంట్లోనూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఆర్టికల్ 243(డి)(6) ప్రకారం రాష్ట్ర శాసనసభకు పంచాయతీ సభ్యత్వంలోనూ, పంచాయతీ అధ్యక్ష పదవులలోనూ వెనుకబడిన తరగతుల వారికి స్థానాలను కేటాయించే అధికారమున్నది.

ఈ కొత్త రిజర్వేషన్ విధానం వల్ల తమకేదో మేలు జరుగుతుందని ఆశించడానికి కూడ ఏమీ లేదు. అసలు ప్రభుత్వోద్యోగాలే లేనప్పుడు, తగ్గిపోతున్నప్పుడు ఉద్యోగాలలో కొత్తగా మరికొన్ని రిజర్వేషన్లు కల్పిస్తామని వాగ్దానం చేయడం ఉద్యోగార్థులలో, నిరుద్యోగులలో ఆశలు, భ్రమలు పెంచడానికే తప్ప మరొకందుకు ఉపయోగపడదు. ఇప్పటివరకూ దళితులకు, వెనుకబడిన కులాలకు రిజర్వ్ చేయబడిన ఉద్యోగాల ఖాళీలే పూర్తిగా నింపనప్పుడు, రిజర్వేషన్ కోటాలో నింపని లక్షలాది ఉద్యోగాల బాక్ లాగ్ ఉన్నప్పుడు, కొత్త రిజర్వేషన్ ఇస్తానని వాగ్దానం చేయడం ఆధిపత్య కులాల నిరుద్యోగులను వంచించడానికి తప్ప ఎందుకూ పనికి రాదు. ఇంతకాలం పేదరికం వల్ల ఉన్నత విద్యలో అవకాశాలు పొందలేక పోయినవారికి ఈ కొత్త రిజర్వేషన్ విధానం ద్వారా అవకాశాలు ఇస్తామని ప్రభుత్వం నమ్మబలుకుతున్నది.

కాని మొత్తంగా విద్యారంగమే దయనీయ స్థితిలో ఉన్నప్పుడు, నిధుల కొరతతో విద్యా సంస్థలు కొట్టుమిట్టాడు తున్నప్పుడు, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏ విద్యా సంస్థలు ఎప్పుడు మూతపడతాయో తెలియని స్థితి ఉన్నప్పుడు, ప్రైవేటు విద్యావ్యవస్థ నానాటికీ లాభార్జనే లక్ష్యంగా విద్యావ్యాపారం సాగిస్తున్నప్పుడు ఈ కొత్త రిజర్వేషన్ విద్యారంగంలో సక్రమంగా అమలు లోకి రావడానికి గాని, ఆధిపత్యకులాల పేద విద్యార్థులకు అవకాశాలు ఇవ్వడానికి గాని వీలే లేదు.

అంటే అటు ఎదుగూ బొదుగూ లేకుండా ఉన్న ఉద్యోగ రంగంలోనూ, ఇటు నానాటికీ కుంచించుకుపోతున్న విద్యా రంగంలోనూ కొత్తగా వస్తున్న పది శాతం రిజర్వేషన్ ఆధిపత్యకులాల పేదలకు చేయబోయే మేలు ఏమీ లేదు. తమకు దక్కవలసినది మరొకరు ఆక్రమిస్తున్నారని ఒకరి మీద ఒకరు అనుమానపడుతూ, కత్తులు దూస్తూ విభిన్న ప్రజా సమూహాలు తమ ఉమ్మడి శత్రువును వదిలేసి, తమ మధ్య తాము వైరుధ్యాలు పెంచుకోవడానికి మాత్రమే ఈ విధానం దారి తీస్తుంది.

ఆర్థికంగా బలహీన బృందాలు అనే మాటకు ప్రభుత్వం ఇస్తున్న నిర్వచనం చూస్తే కూడ ఇది ఎంత హాస్యాస్పదమైన విధానమో తేటతెల్లమవుతుంది. ఎనిమిది లక్షల రూపాయల వార్షికాదాయం, ఐదు ఎకరాల భూమి కన్న తక్కువ ఉన్నవారు ఆర్థికంగా బలహీనులని ప్రభుత్వం ప్రకటించింది. రెండున్నర లక్షల రూపాయల వార్షికాదాయం ఉన్నవారు ఆదాయపన్ను పరిధిలోకి వచ్చినప్పుడు, ఎనిమిది లక్షల దాకా బలహీనులు ఎలా అవుతారో ఈ విధాన రూపకర్తలకే తెలియాలి.

ఆర్ ఎస్ ఎస్ నాయకుడు మోహన్ భగవత్ 2015 బీహార్ శాసనసభ ఎన్నికలకు ముందు ప్రచారంలో రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించాలని అన్నాడు. రిజర్వేషన్ విధానాన్ని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే వాడుతున్నారని, అసలు ఈ రిజర్వేషన్లు అవసరమా, ఎంతకాలం అవసరం అని విచారించడానికి రాజకీయేతర నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నాడు. సంఘ పరివార్ అసలు ఉద్దేశం అది. ఆ ఉద్దేశాన్ని ఆచరణలో పెట్టడానికే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పుడీ కొత్త రిజర్వేషన్ విధానాన్ని తీసుకువచ్చింది.

(రచయిత వీక్షణం సంపాదకుడు) వీ

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం వెనుకబడిన తరగతుల వారికి 34 శాతం రిజర్వేషన్ కల్పించబడింది. ఈ చట్టం ప్రకారం బిసిలకు రిజర్వేషన్లను కేటాయించడాన్ని సవాల్ చేయగా 2012లోనే పంచాయతీ ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు కలిపి మొత్తంగా 50 శాతానికి లోబడే రిజర్వేషన్లు ఉండాలని కోర్టు ఉత్తర్వులు వచ్చాయి. అయినప్పటికీ 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 34 శాతంతో బిసి రిజర్వేషన్లు అమలు చేశారు. అలాంటి పిటిషనే 2018లో కూడా దాఖలయ్యింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని హైకోర్టు తిరిగి చెప్పింది. ఈ తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళితే హైకోర్టు తీర్పునే సమర్థిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఈ తీర్పును అనుసరించి టిఆర్‌ఎస్ ప్రభుత్వం బిసిల రిజర్వేషన్లను 34 శాతం నుండి 22 శాతానికి కుదిస్తూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 2018 సవరణ, ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. 1962, 1992లలో సుప్రీంకోర్టు విద్యా, ఉద్యోగాలలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు మొత్తం కలిపి 50 శాతానికి మించి రిజర్వేషన్లు కేటాయించరాదని చెప్పింది. కాని రాజకీయ రంగాలైన స్థానిక సంస్థలు, చట్టసభల్లో అని చెప్పలేదు. గతంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల విషయంలో కూడా ఇటువంటి తీర్పునే సుప్రీంకోర్టు ఇచ్చింది.

ఆర్టికల్ 15(4) ప్రకారం షెడ్యూల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ తెగల వారికి, సాంఘికంగా, విద్యా పరంగా వెనుకబడిన ఇతర తరగతుల వారికి ప్రత్యేక రక్షణలను ఏర్పరుచుటకు రాజ్యానికి అధికారం ఉన్నదని ఇది మత, జాతి, కుల, లింగ, జన్మస్థానం కారణంగా వివక్షత చూపరాదనే రాజ్యాంగ నిబంధనకు విరుద్ధం కాదనేది స్పష్టం చేయబడింది. ఆర్టికల్ 16(4) ప్రకారం వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వ ఉద్యోగాలలోనూ, అవకాశాలలోనూ ప్రత్యేక కేటాయింపులు ఏర్పరిచే అధికారం రాజ్యానికి ఉన్నది. ఆర్టికల్ 340 ప్రకారం దేశంలో సాంఘికంగాను, విద్యలోను వెనుకబడిన తరగతుల వారి స్థితిగతుల పైన వారు అనుభవిస్తున్న ఇక్కట్లపై విచారణ జరిపే నిమిత్తం వెనుకబడిన తరగతుల సంక్షేమం కొరకు వారి ఇబ్బందులను తొలగించేందుకు యూనియన్, రాష్ట్రాలు చేపట్టవలస్సిన చర్యలను సూచించే నిమిత్తం కమిషన్‌ను రాష్ట్రపతి నియమించాలి.

ఇవన్నీ కూడా వెనుకబడిన తరగతులకు కల్పించే ప్రత్యేక రక్షణలు, రిజర్వేషన్లకు పునాదిగా రాజ్యాంగంలో కనిపిస్తాయి. అయితే ఎక్కడ కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండరాదని చెప్పలేదు. అలాగని బిసిలకు వారి జనాభా నిష్పత్తిలో ఎస్‌సి, ఎస్‌టిలలో వలె కోటా నిర్ణయించమని కూడా చెప్పలేదు. ఎస్‌సి, ఎస్‌టిలకు వారి జనాభానుసరించి ఇవ్వమని సూచించినప్పుడు అది బిసిలకు కూడా వర్తింపచేయడం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైనదవుతుందని అనుకోలేం. దేశ జనాభాలో 15 శాతానికి మించని అగ్రకులాలు విద్య, ఉద్యోగ, ఉపాధి అలాగే రాజకీయ రంగాలలో ఆధిపత్య స్థానాలలో ఉన్నారనేది ఏ లెక్కలు తీసినా అర్థమవుతుంది. చట్ట సభల్లో బిసిలు వారి జనాభా దామాషాకు అనుగుణంగా లేరని అధికారిక లెక్కలే చెబుతున్నాయి.

బిసిలకు రిజర్వేషన్లు జనాభా దామాషాలో కాకుండా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు మొత్తం కలిపి రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనేది ఎక్కడ మొదలైందని అన్నప్పుడు మనం 1962లోని సుప్రీంకోర్టు తీర్పు దగ్గరకు వెళ్లవల్సి ఉంటుంది. ఎంఆర్ బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ కేసులో రిజర్వేషన్లు మొత్తంగా 50 శాతానికి మించవద్దని, రిజర్వేషన్లకు కులం మాత్రమే ఆధారం కావద్దని సుప్రీం కోర్టు తీర్పిచ్చింది. అంతకంటే ముందు 1951లో చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ కేసులో అప్పటి మద్రాస్ రాష్ట్రంలో బిసిలకు విద్యా సంస్థల్లో రిజర్వేషన్లను అమలు చేయడాన్ని సవాల్ చేయగా ఇవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 29(2)కు వ్యతిరేకమైనవని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీన్ని అధిగమించేందుకు మొట్టమొదటి సారిగా రాజ్యాంగ సవరణ చేస్తూ ఆర్టికల్ 15(4)ను చేర్చడం ద్వారా బిసిలకు రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధం చేయడం జరిగింది.

1976లో ఎన్‌ఎం థామస్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసుకు సంబంధించిన తీర్పులో ఒబిసిల జనాభా ఎక్కువగా ఉన్న పక్షంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతంకు మించి కూడా ఉండవచ్చని తీర్పు వచ్చింది. 1979లో ఇందిరాగాంధీ ఓడిపోయాక మొరార్జీదేశాయ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మొరార్జీదేశాయ్ ప్రభుత్వం రెండవ బిసి కమిషన్ అయిన మండల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 1979లో నియమించబడి 1980లో సమర్పించబడిన మండల్ కమిషన్ రిపోర్టును గాని, దాని సిఫార్సులను గాని 10 సంవత్సరాల వరకు ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. ఈ సిఫార్సులను ఆమోదిస్తూ ఉద్యోగాల్లో 27 శాతం బిసిలకు రిజర్వేషన్లను అమలు చేస్తామని వి.పి. సింగ్ ప్రభుత్వం 1990లో ప్రకటించింది. దాంతో రిజర్వేషన్, మండల్ కమిషన్ వ్యతిరేక ఆందోళనలు వచ్చాయి. అప్పటికే ఎస్‌సి, ఎస్‌టిలకు మొత్తంగా 22.5 శాతం రిజర్వేషన్‌లు అమల్లో ఉన్నాయి. మొత్తం రిజర్వేషన్లు 50 శాతంకు మించరాదన్న దానితో బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు నిర్ణయించడం జరిగింది. 1992లో సుప్రీంకోర్టు ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పు చెబుతూ విద్యా, ఉద్యోగాల్లో ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్‌ను సమర్థించడం జరిగింది. అలాగే మొత్తం రిజర్వేషన్లు 50 శాతంకి మించకుండా ఉండాలని చెబుతూ ఒబిసిల రిజర్వేషన్ల విషయంలో క్రీమీలేయర్ విధానాన్ని ముందుకు తెచ్చింది. అలా రిజర్వేషన్లు 50 శాతంకు మించరాదనే పరిమితి కోర్టు విధించినదే గాని రాజ్యాంగంలో రాయబడింది మాత్రం కాదనేది గుర్తించాలి. మళ్లీ, మళ్లీ అదేపనిగా పునరావృతం చేస్తున్నందువల్ల 50 శాతం పరిమితి అనేది రాజ్యాంగ నిబంధన కాకపోయినప్పటికీ దేశవ్యాప్తంగా ఇదొక ప్రమాణంగా మారిపోయింది. ప్రతికోర్టు దీనిని రెఫరల్‌గా చూపిస్తున్నది. మొదట్లో విద్యా, ఉద్యోగ రంగంలోనే ఉన్న 50 శాతం పరిమితి అనేది రానురాను స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తప్పుడు ప్రమాణంగా తీసుకునే పరిస్థితి వచ్చింది.

వేల ఏండ్లుగా కులవివక్షతల దోపిడీ, పీడనలకు గురైన వర్గాలవారికి జరిగిన చారిత్రక అన్యాయాలు, అవమానాలకు పరిహారం, సామాజిక, విద్యాపరంగా వెనుకబాటుతనం అనేవి రిజర్వేషన్లకు ప్రాతిపదికలుగా ఉన్నాయి. అట్టడుగు సామాజిక వర్గాలుగా ఆత్మగౌరవా నికి, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో దూరంలో ఉంటూ అవమానాలకు, ఛీత్కారాలకు గురవుతూ వస్తున్న నేపథ్యంలో రిజర్వేషన్లు ఒకానొక పరిష్కారంగా

వచ్చాయి. దేశ సంపదను అందరూ సమానంగా అనుభవించగలిగే రాజకీయ, ఆర్థిక వాతావరణం ఉండి వర్గ రహిత, కులరహిత సమాజం ఏర్పడినప్పుడు రిజర్వేషన్ల అవసరం ఉండదు.

1882లోనే కొల్హాపూర్ సంస్థానాధీశుడైన ఛత్రపతి సాహు సామాజిక న్యాయాన్ని అందించడం కోసం రిజర్వేషన్లను అమలు చేసాడు. జ్యోతి భాపూలే జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్లను ప్రతిపాదించాడు. అటు పిమ్మట అంబేద్కర్ రాజ్యాంగ రచనలో వీటిని ముందుకు తెచ్చాడు. స్వాతంత్ర పోరాట సందర్భంగా పలు సందర్భాలలో షెడ్యూల్డ్ కులాలకు ప్రత్యేక నియోజక వర్గాలను ప్రతిపాదించాడు. దాన్ని వ్యతిరేకిస్తూ గాంధీ నిరాహార దీక్ష చేసిన చరిత్ర తెలిసిందే. ఆ సందర్భంలో వచ్చిందే పూనా ఒడంబడిక. కులసమాజం కులరహితం కావడానికి సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలన్నింటిలో పోరాటాలు చేయాల్సి ఉంటుంది. ఆ పోరాటాలే అంతిమంగా పరిష్కారాలను చూపించగల్గుతాయి.

భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో కులాలుగా సమాజం చీలిపోయి ఉన్నది. కులాల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యత్యాసాలు ఉన్నాయి. ఇవి అసమానత్వాలకు దారితీయడంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి. రాజ్యాంగ విలువలను సాధించడంలో భాగంగా కుల నిర్మూలన జరిగేటంతవరకు కులం ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండాల్సి ఉంటుంది. అందులో భాగంగానే పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లను చూడాలి. స్థానిక సంస్థల పాలనా యంత్రాంగంలో నిర్ణయాలు తీసుకోవడం వాటిని అమలు చేయడంలో భాగంగా రిజర్వేషన్ల ద్వారా లభించే రాజకీయాధికారం నిమ్న వర్గాలలో కొంతమేరకు ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మ గౌరవాన్ని కలిగిస్తాయి. అందుకోసం 73, 74వ రాజ్యాంగ సవరణలు స్థానిక సంస్థలు ఎన్నికల్లో వాటి సభ్యులు, అధ్యక్షుల్లో తప్పనిసరిగా ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. దాదాపుగా 52 శాతంగా ఉన్నవారికి 34 శాతం రిజర్వేషన్లే తక్కువగా ఉన్నాయని అనుకుంటుంటే 34 శాతం నుండి 22 శాతంకు కుదించడం మరింత దారుణం కాకుండా పోతుందా? కోర్టు తీర్పులకు రాజ్యాంగంలోని 15(4), 16(4), 243డి(6), 340లు అగుపించడం లేదా. లేదంటే వాటికేమైనా పక్షపాత ధోరణులు, కులతత్వం వంటబట్టాయా అని అనుమానం ఎవరికైనా వస్తే తప్పెవరిదవుతుంది.

1962లో వచ్చిన ఎంఆర్ బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ అనే తీర్పును బుట్టదాఖలు చేయాల్సి ఉన్నది. దీనికి రాజ్యాంగ బద్దత లేదని ప్రభుత్వాలు స్పష్టం చేయాల్సి ఉన్నది. ఈ తీర్పేదో అంతిమం అనేలా తయారవ్వడాన్ని నిరసించాల్సి ఉన్నది. దీన్ని అధిగమించే మార్గం ప్రభుత్వాల చేతుల్లోనే ఉన్నది. దీనికొక ఉదహరణగా ఇప్పటికంటే ముందు జరిగిన పంచాయతీ రాజ్ ఎన్నికలప్పుడు కూడా కోర్టు ఇలాంటి ఉత్తర్వులను ఇచ్చింది. అయినా ఆ తీర్పులను పట్టించుకోకుండా బిసిలకు 34 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరిపారు. మొన్నటికి మొన్న కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలనుద్దేశించి 10 శాతం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ రాజ్యాంగ సవరణ తెచ్చింది. దీనికి పార్లమెంటులో ఉన్న రాజకీయ పార్టీలు మద్దతును ఇచ్చాయి. వెంటవెంటనే చట్టంగా మారింది. ఒబిసిలతో పాటుగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలని వి.పి. సింగ్ ప్రభుత్వం అటు తరువాత వచ్చిన పి.వి. నర్సింహారావు ప్రభుత్వాలు ఆలోచనలు చేశాయి. అయితే 1992లో ఇందిరా సహానీ కేసులో కోర్టు తీర్పు చెబుతూ ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు సరైనవి కావని, అలా రాజ్యాంగంలో లేదని, సామాజికంగా విద్యాపరంగా వెనుకబాటు తనమే రిజర్వేషన్లకు రాజ్యాంగ ప్రాతిపదికలని చెప్పింది. ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వమని రాజ్యాంగంలో లేదు కాబట్టి అందుకోసం రాజ్యాంగ సవరణ కూడా జరిగిపోయింది. ఇదంతా కూడా రెండు మూడు రోజుల్లోనే జాతీయ స్థాయిలో జరిగింది.

అసెంబ్లీ, పార్లమెంటులలో ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు ఉన్నందు వల్ల వారు చట్ట సభల్లోకి అడుగు పెట్టగలుగుతున్నారు. విధాన నిర్ణయాల్లో వీరి పాత్ర ఎంతనేది వేరే విషయం కాని, వారి ప్రాతినిధ్యం అయినా ఉంటుంది. బిసిల విషయంలో ఇదికూడా లేదు. విద్యా, ఉద్యోగ, ఉపాధి, చట్టసభలు, పాలనా యంత్రాంగాలలో సామాజికంగా వెనుకబడిన నిమ్నకులాల, వర్గాల ప్రాతినిధ్యం భాగస్వామ్యం లేకుండా సమాజం అభివృద్ధి సాధించదు. రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సమానత్వం, సామ్యవాదం సాధించబడవు. అవి లేని సమాజం దుర్భరమైనదిగానే మిగిలిపోతున్నది. దీని నుండి బయట పడడానికి వందల, వేల ఏళ్లుగా పోరాటాలు, సంఘర్షణలు వివిధ రూపాల్లో వెలుగు చూస్తూనే ఉన్నాయి. వాటి ఫలితంగానే రిజర్వేషన్ల వంటివి కొన్నైనా ప్రజలు సాధించుకోగలిగారు. అగ్రకుల ఆధిపత్యం నుండి ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు వెసులుబాటు కోసం విద్యా, ఉద్యోగాల్లో అవకాశాలను, రాజకీయ అధికారంను అందిపుచ్చుకోవడానికి పనికివచ్చేవిగా రిజర్వేషన్లు సహకరిస్తాయి. అయితే ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలలో అంతర్గతంగా అసమానతలున్నాయనేది మరిచి పోకూడదు. ప్రతి సామాజిక వర్గంలోనూ అనేక కులాలు ఉన్నాయి. ఈ కులాలు ఒకే రీతిగా లేకుండా వాటి మధ్య కూడా అసమానతలున్నాయి. అందుకే ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలలో అంతరంగ విభజన, వర్గీకరణల అవసరమెంతో ఉంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్‌సిల వర్గీకరణ కోసం ఉద్యమం ముందుకొచ్చింది. దాని ఫలితంగా విద్యా, ఉద్యోగ రంగాలలో ఎస్‌సి వర్గీకరణ చట్టం వచ్చి కొంతకాలం అమలయ్యింది. తరువాత కోర్టుల జోక్యం వల్ల ఈ వర్గీకరణ మళ్లీ వెనక్కి వెళ్లింది. దీన్ని అధిగమించడం కోసం పార్లమెంటులో చట్టం చేయడం గురించి పాలకవర్గాల ప్రయత్నాలు లేవు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యా, ఉద్యోగ రంగాల కోసం బిసిలను ఎ, బి, సి, డి, ఇ అనే గ్రూపులుగా వర్గీకరించారు. ఎ గ్రూపుకు 7 శాతం, బి గ్రూపుకు 10 శాతం, సికు 1 శాతం, డికు 7 శాతం, ఇకు 4 శాతం మొత్తంగా బిసిలకు 29 శాతం రిజర్వేషన్లు కేటాయించారు. పలు రాష్ట్రాల్లో బిసిలకు రకరకాలుగా రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలల్లో సహితం అంతర్గత వర్గీకరణ ద్వారా ఆయా వర్గాల్లోని నిమ్నస్థాయి వారికి అవకాశాలు దక్కే పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని కేవలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా విద్యా, ఉద్యోగ రంగాలతో పాటుగా అన్ని రకాల రాజకీయాధికార స్థాయిల్లో వివిధ సామాజిక వర్గాల జనాభా దామాషాలో వారికి అవకాశాలు దక్కేలా రాజ్యాంగ పర చర్యలు తీసుకోవాల్సి ఉన్నది.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

రియల్ ఎస్టేట్ కోసమే రీజినల్ రింగ్ రోడ్

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్ నిజంగా తెలంగాణ ప్రజల అవసరం కోసమేమీ కాదనీ, అది కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమేననీ అంటున్నారు రాజవరం పార్థసారథి

పోరాటాల తెలంగాణ చైతన్యపు తెలంగాణగా, చైతన్యపు తెలంగాణ ఉదాత్త తెలంగాణగా, త్యాగాల తెలంగాణ ఫలితాల తెలంగాణగా మారని ఒక విచిత్ర స్థితి, బంగారు తెలంగాణ పేరుతో మాయల, యాగాల, బుకాయింపుల, దౌర్జన్యాల తెలంగాణ రూపొందుతున్న స్థితి చూస్తున్నాం. ఈ స్థితిలో ఉన్నదేదీ ఉన్నట్టుగా ఉండదు. అవునంటే కాదని, కాదంటే అవునని తలకిందుల వాస్తవమే రాజ్యం చేస్తుంది. ఒక తలకిందుల హాస్యాస్పద తెలంగాణ కొనసాగుతుంటుంది. ఇక్కడ అభివృద్ధి అంటే మనిషి అభివృద్ధి కాదు, మనిషి చైతన్య వికాసం కాదు, విద్యాభివృద్ధి కాదు, పరిశ్రమల విస్తరణ కాదు, ఉద్యోగకల్పన కాదు. రోడ్డు, రోడ్డు మాత్రమే ఏకైక అభివృద్ధి సూచిక. తెలంగాణ రాజధాని హైదరాబాదు చుట్టూ కమ్ముకునే సర్పం లాగ, తెలంగాణనంతా మింగేసి మత్తుగా పడుకున్న మహా కొండచిలువలాగ మరొక రోడ్డు రాబోతున్నది.

రహదారులు, ఫ్లైఓవర్లు, విమానాశ్రయాలు, బహు అంతస్తుల భవనాలు, భారీనిర్మాణాలు, భారీ పెట్టుబడులు, కళ్లు మిరుమిట్లు గొలిపే అంకెలు మాత్రమే అభివృద్ధి అనే భావజాలం దేశంలో చాల కాలంగా ప్రచారమవుతున్నది. ఈ భావజాలంలో మనిషి, మనుషుల నిత్యజీవితావసరాలు తీరడం, ఆహ్లాదకరమైన వాతావరణం, సుఖశాంతులు అనేవాటికి స్థానం లేదు. ఇది ప్రధానంగా సరుకు భావజాలం. మనిషి భావజాలం కాదు. ఈ సరుకు భావజాలం ఎప్పటినుంచో ఉన్నప్పటికీ గత రెండున్నర దశాబ్దాల ప్రపంచీకరణ వెల్లువలో మరింతగా విస్తరిస్తున్నది. ఈ భావజాలాన్ని ఇబ్బడి ముబ్బడిగా ప్రచారం చేసే కొత్త తరం పాలకులు, ఈ భావజాలం వల్ల లాభపడే బహుళజాతి సంస్థలు, ఈ భావజాలపు మైమరపుతో కళ్లు మూసుకుపోయే మధ్యతరగతి ఈ భావజాలాన్ని విపరీతంగా పెంచి పోషిస్తున్నారు.

తెలుగు సమాజంలోకి ఈ అభివృద్ధి మాయాజాల భావజాలాన్ని బలంగా తీసుకువచ్చినదీ, ప్రచారం చేసినదీ ఉమ్మడి రాష్ట్రపు గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాజకీయాల్లో ఆయన శిష్యుడుగా ప్రారంభమై, ఆ భావజాలాన్ని సంపూర్ణంగా నమ్మే, పాటించే, ప్రచారం చేసే, అమలు చేసే చంద్రశేఖర రావు పాలనలో తెలంగాణలో కూడ ఆ భావజాలానికే ప్రాధాన్యత దక్కుతున్నది.

ఈ భావజాలం ప్రకారమే, తెలంగాణలో అవసరం ఉన్నా లేకపోయినా, లేని అవసరాన్ని కల్పించి, ఉన్నదని నమ్మించి, స్వల్పంగా ఉన్న అవసరాన్ని భూతద్దంలో పెట్టి చూపి, అదే తప్పనిసరి అవసరం అని ప్రజల్లో కూడ విశ్వాసం కల్పించి విపరీతంగా రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు. రోడ్ల నిర్మాణం వల్ల ఈ పాలకులకు మూడు ప్రయోజనాలున్నాయి. ఒకటి, రోడ్లే అభివృద్ధి అనే తప్పుడు ఆలోచనలతో ప్రజలను, ముఖ్యంగా మాట్లాడే, రాసే, అభిప్రాయాలు నిర్మించే మధ్యతరగతిని భ్రమల్లో ముంచి, తమకు నిత్యజీవితావసరాలు అందకపోయినా, ఉద్యోగాలు రాకపోయినా, ఆత్మగౌరవం లేకపోయినా రోడ్డును చూసి మురిసిపోయే అమాయక ప్రజా సమూహాన్ని నిర్మించడం. అవసరమైతే, వీలైతే ఆ అమాయకత్వాన్ని వోట్లుగా మార్చుకోవడం. అంటే పైకి రోడ్ల నిర్మాణంగా కనబడేది చివరికి తమను చూసి మైమరిచిపోయే, తమ మాయలో మునిగిపోయిన సమూహ నిర్మాణంగా మిగులుతుంది. రెండు, రోడ్ల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఆశ్రితులైన కాంట్రాక్టర్లకు అందజేయడం. అంటే రోడ్ల నిర్మాణం అనేది చివరికి తమ బంధువుల, మిత్రుల, అనుచరుల ఖజానాల నిర్మాణంగా ముగుస్తుంది. ఆ ఖజానాల నుంచి కొంత తమ వాటాగా ముడుపులు సంపాదించుకునే అదనపు ప్రయోజనం ఉండనే ఉంటుంది. మూడు, రోడ్డు పడిన చోటల్లా రోడ్డుకు అటూ ఇటూ రెండు మూడు కిలోమీటర్ల దాకా వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా, రియల్ ఎస్టేట్ గా మారిపోతుంది. పంట పొలాల స్థానంలో సరిహద్దు రాళ్లూ రియల్ ఎస్టేట్ జెండాలూ లేచి నిలుస్తాయి. అంటే రోడ్ల నిర్మాణ పథకం అంతిమంగా రియల్ ఎస్టేట్ పథకంగా మారిపోతుంది. పాలకుల ఆశ్రితులైన రియల్ ఎస్టేట్ డెవలపర్లు, కాంట్రాక్టర్లు, బ్రోకర్లతో కూడిన ఒక మాఫియా రాజ్యం ప్రారంభమవుతుంది.

ప్రజల వద్దకు పాలన, వికేంద్రీకరణ అనే ఆకర్షణీయమైన మాటలతో పది జిల్లాలను 31 జిల్లాలుగా మార్చి కనీసం 21 పట్టణాలలో, అంతకు రెట్టింపు చిన్న పట్టణాలలో రియల్ ఎస్టేట్ ధరలను కొండెక్కించిన రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు అదే రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం ఇప్పుడు ఈ రీజినల్ రింగ్ రోడ్ పథకాన్ని అతి వేగంగా ముందుకు తీసుకుపోతున్నది.

హైదరాబాద్ చుట్టూ ఒక రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించాలని 2016లో ముఖ్యమంత్రికి ఆలోచన వచ్చిందని, దాని ప్రణాళిక సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపగా కేంద్రం ఆమోదం తెలిపిందని పత్రికలు రాస్తున్నాయి. నగరంనుంచి జాతీయ రహదారులపై వాహనాల ఒత్తిడి తగ్గించేందుకు నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు మీద కూడ ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని, జాతీయ రహదారులపై నిరాటంకమైన రవాణా కోసం మరొక రింగ్ రోడ్డు అవసరమయిందని ప్రభుత్వం చెపుతున్నది. ఈ రోడ్డు సంగారెడ్డి, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్ పూర్, భోనగిరి, చౌటుప్పల, ఇబ్రహీం పట్నం, చేవెళ్ల, శంకర్ పల్లిల మీదుగా వలయాన్ని నిర్మిస్తుంది.

అభివృద్ధికి తప్పుడు నిర్వచనం ఇచ్చుకునే అమాయకులకు, రోడ్ల కంట్రాక్టర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఈ కొండచిలువ సంతోషాన్ని కలిగించవచ్చుగాని వాస్తవంగా ఇది తెలంగాణ ప్రజలను, తెలంగాణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను మింగేసే భయంకర సర్పం. ఈ రీజినల్

రింగ్ రోడ్డు రాజకీయ నాయకులకు, రోడ్డు నిర్మాణ సంస్థలకు, రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థలకు నిస్సందేహంగా ప్రయోజనకరమైనదే. కాని అదే స్థాయిలో, బహుశా అంతకన్న ఎక్కువ స్థాయిలో తెలంగాణ వ్యవసాయాన్ని దెబ్బ తీస్తుంది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా, రియల్ ఎస్టేట్ గా మారుస్తుంది. వ్యవసాయం మీద ఆధారపడిన రైతులకు ఎంతో కొంత తాత్కాలిక తాయిలం చేతిలో పెట్టి వాళ్ల శాశ్వత జీవనాధారమైన భూమిని లాక్కుంటుంది. వ్యవసాయం మీద ఆధారపడిన లక్షలాది ప్రజానీకపు ఉపాధి పోగొట్టి బిచ్చగాళ్లుగా, వలస కార్మికులుగా మారుస్తుంది.

హైదరాబాద్ కు యాభై, అరవై కిలోమీటర్ల దూరంలో సర్పంలా చుట్టుకునే ఈ రీజినల్ రింగ్ రోడ్డు పొడవు 338 కిలోమీటర్లు. పదకొండు వేల కోట్ల రూపాయల ప్రాథమిక వ్యయ అంచనాలతో మొదలవుతున్న ఈ రహదారి ముగిసేసరికి ఆ వ్యయం ఎంత పెరుగుతుందో, ఎంత ప్రజాధనాన్ని మింగేస్తుందో గాని, తక్షణమే 4,922 హెక్టార్ల (12,163 ఎకరాల) భూమిని ఆ భూమి యజమానుల నుంచి లాగేసి, మింగేస్తుంది. ఈ పన్నెండు వేల ఎకరాలు రహదారి నిర్మాణానికే అవసరం కాగా, తెలంగాణలో అత్యధిక భాగం, కొన్ని లక్షల ఎకరాల విస్తీర్ణం రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ క్రీడాస్థలిగా మారిపోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాల్లో 24 మండలాలు ఈ రింగ్ రోడ్ పరిధిలోకి వస్తాయి. కేవలం ఈ రహదారికి ఆనుకుని ఉండే గ్రామాలు, పట్టణాలు మాత్రమే కాక రహదారి నుంచి అటూ ఇటూ రెండుమూడు కిలోమీటర్ల మేరనో, ఇంకా ఎక్కువగానో అత్యధిక భాగం భూములు ఈ రోడ్డు పడగనీడలోకి వస్తాయి. ఇక అక్కడి వ్యవసాయ భూములు వ్యవసాయానికి మిగలవు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్కడ గద్దల లాగ వాలి, ఆ గ్రామాల్లో ఎకరమో రెండెకరాలో ఉన్న రైతులను నయానో భయానో, కోట్లు వస్తాయనే ఆశచూపో, చుట్టూ ఉన్నవారు అమ్మేశారని బెదిరించో ఆక్రమిస్తారు. రియల్ ఎస్టేట్ జండాలు ఎగరేస్తారు. ఆ భూముల్లో వెంచర్లు ప్రారంభించి, రోడ్లు వేసి, రాతి కణీలు పాతి, "రీజినల్ రింగ్ రోడ్డుకు ఒక కిమీ దూరంలో, రెండు కిమీ దూరంలో" అని ఆకర్షణీయమైన బ్రోచర్లు తయారు చేసి ఎకరాల్లో కొన్న భూమిని గజాల్లో అమ్మడం మొదలుపెడతారు.

ఇప్పటికే తెలంగాణ వచ్చినప్పటి నుంచీ పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణ, ఉద్యోగకల్పన జరగక, ఇతర ఉపాధి అవకాశాలన్నీ తరిగిపోతూ ఎక్కువమంది రియల్ ఎస్టేట్ వైపు చూస్తున్నారు. వందలాది ఎకరాలను ఆక్రమిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డెవలపర్లు వాస్తవంగా లాభపడుతుండగా, బ్రోకర్లు, ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు లాంటి చిల్లర వృత్తులు ఎన్నో పుట్టుకొచ్చాయి. మాఫియా లాంటి ఈ వ్యవస్థను నిలబెట్టి ఉంచడానికి రియల్ ఎస్టేట్ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ పెరుగుతున్న ధరలు పెట్టి ఇళ్లస్థలాలు, ఇళ్లు కొనుక్కోవడం విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ డాలర్లు సంపాదిస్తున్నవారికి, ఇక్కడ పెద్ద ఉద్యోగాలు ఉండి భారీ రుణాలు సంపాదించగలిగిన వారికి తప్ప ఇతరులకు అందుబాటులో లేని స్థితి ఏర్పడుతున్నది. తత్ఫలితంగా నగరానికి దూరంగానైనా, ఓ వంద గజాలైనా సొంత ఇంటిస్థలం సంపాదించాలనీ, సొంత ఇల్లు కట్టుకోవాలనీ ఆశపడుతున్న మధ్యతరగతి ఆశలు అడియాసలవుతున్నాయి.

ఈ పరిణామానికి మరెన్నో దుష్ఫలితాలు కూడ ఉన్నాయి. మొట్టమొదటిది, ఈ రింగ్ రోడ్ ప్రభావంతో ఈ గ్రామాల వ్యవసాయ జీవనం అతలాకుతలమవుతుంది. ఇప్పటికే ఆహారభద్రతలో తెలంగాణ ప్రమాదకర స్థితిలో ఉంది. ఈ రింగ్ రోడ్ తో మరింత వ్యవసాయ భూమి వ్యవసాయేతరంగా, రియల్ ఎస్టేట్ గా మారి వ్యవసాయోత్పత్తి తగ్గిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారమే రాష్ట్రంలో తిండిగింజలు పండించే ప్రాంతం 2013-14లో 34.31 లక్షల హెక్టార్లు ఉన్నదల్లా, 2014-15కు 26.13 లక్షల హెక్టార్లకు, 2015-16కు 21.80 లక్షల హెక్టార్లకు దిగజారి, 2016-17లో 27.44 లక్షల హెక్టార్లకు పెరిగింది. మరొకరకంగా చెప్పాలంటే ఉమ్మడి పాలనలో తెలంగాణ రాష్ట్రం మొత్తం విస్తీర్ణంలో 2010-11లో 34.13 శాతం, 2013-14లో 34.77 శాతంగా ఉన్న తిండిగింజల సాగుభూమి, రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014-15లో 27.37 శాతానికి, 2015-16లో 23.36 శాతానికి పడిపోయింది. ఈ గణాంకాలను కూడ యథాతథంగా నమ్మడానికి వీలులేదు గాని ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో ఆహారధాన్యాల విస్తీర్ణం కన్న ప్రత్యేక రాష్ట్రంలో కనీసం ఆరేడు లక్షల ఎకరాల తరుగుదల ఉందనేది మాత్రం వాస్తవం. ఈ ప్రభుత్వ విధానాల కింద ఒకవైపు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర వినియోగంలోకి మార్చే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతుండడం ఒక కారణం కాగా పత్తి వంటి వాణిజ్య పంటల విస్తీర్ణం పెరిగిపోతుండడం మరొక కారణం. సాగు విస్తీర్ణం తగ్గినా ఉత్పాదకత పెరిగితే ఉత్పత్తిలో తరుగుదల ఉండదు గాని తెలంగాణలో ఉత్పాదకత పెరుగుదల కూడ లేదు. 2010-11 కూ 2015-16కూ మధ్య వరి ఉత్పత్తి సూచి (2007-08 ప్రాతిపదిక సంవత్సరంలో 100 ఉందనుకుంటే), 2010-11లో 98.07 ఉన్నదల్లా 2015-16 నాటికి సగానికి సగం పడిపోయి 45.3 అయింది. ఇదే సమయంలో పత్తి ఉత్పత్తి సూచి 119.59 నుంచి రెట్టింపు కన్న ఎక్కువ అయి 288.12కు చేరింది. రాష్ట్ర వ్యవసాయ రంగం ఇటువంటి డోలాయమాన స్థితిలో ఉన్నది గనుకనే వ్యవసాయ రంగం కూడ కలిసిన ప్రాథమిక రంగపు వృద్ధి రేటు విభజనకు ముందు 2012-3లో 8.6 శాతం, 2013-14లో 1.8 శాతం ఉన్నదల్లా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినాక 2014-15లో మైనస్ 5.8 శాతానికి పడిపోయింది, ఆ తర్వాతి సంవత్సరం 2015-16లో కాస్త మెరుగుపడి మైనస్ 2.9 శాతం దగ్గర ఆగింది. ఆ తర్వాతి సంవత్సరం 2016-17లో మదటి సవరించిన అంచనాలు 12.2 శాతం వృద్ధిని, 2017-18 లో ముందస్తు అంచనాలు 6 శాతం వృద్ధిని చూపుతున్నాయని ప్రభుత్వ గణాంకాలు అంటున్నాయి గాని ఈ ఆశాభావం నిజమవుతుందో లేదో తెలియదు.

రెండు, ప్రస్తుతం అంతగా గిట్టుబాటు కాని వ్యవసాయంలో ఉన్న రైతులు ఈ రియల్ ఎస్టేట్ ఒత్తిడికి లొంగిపోయి తమ భూములు వదులుకోవచ్చు. కాని వారిలో అత్యధికులకు వచ్చే తాత్కాలిక ప్రతిఫలం వారి వ్యవసాదాయం కన్న ఎక్కువ వచ్చినట్టు అనిపించవచ్చు గాని, త్వరలోనే పప్పు పుట్నాలుగా ఖర్చయిపోతుంది. ఒకవైపు శాశ్వత జీవనోపాధి వనరు, గ్రామంలో గౌరవ హేతువు అయిన భూమి శాశ్వతంగా చేజారిపోయి, వచ్చిన నష్టపరిహారమూ ఖర్చయిపోయి, తెలంగాణ సమాజంలోని గణనీయమైన భాగం ఆస్తికీ, ఉపాధికీ, ఆత్మగౌరవానికీ దూరం అవుతుంది.

మూడు, వ్యవసాయం మీద ఆధారపడిన, భూమిలేని కూలీలు, వృత్తి పనివారు ఈ గ్రామాల్లో వ్యవసాయం విధ్వంసం కావడంతో నిర్వాసితులైపోతారు. రోడ్డు నిర్మాణ పనిలో కొన్నాళ్లు కూలి దొరకవచ్చు

ఫలించిన పోరాటం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

రాష్ట్రం విడిపోయిన అయిదు సంవత్సరాల తరువాత ప్రత్యేక హైకోర్టు ఏర్పడడం వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అలసత్వమే కారణమని, రాజధాని ఏర్పాటు విషయంలో శ్రీబాగ్ ఒప్పందాన్ని ఉల్లంఘించారని అంటున్నారు **పిచ్చుక శ్రీనివాస్**

2019 ఆంధ్రప్రదేశ్ న్యాయ చరిత్రలో సువర్ణాధ్యాయం. అనేక అడ్డంకులను దాటుకొని సుప్రీంకోర్టు చొరవతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు కొలువుతీరింది. నూతనంగా ఏర్పాటయిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతో కలుపుకొని దేశంలో హైకోర్టుల సంఖ్య 25కు చేరుకుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జూన్ 4, 2014న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత పరిపాలన మాత్రం హడావుడిగా అమరావతికి మార్చారుకానీ, హైకోర్టు విభజనను మాత్రం మరచిపోయారు. ఈ పరిస్థితులలో హైకోర్టు కార్యకలాపాలు మాత్రం తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నుంచే కొనసాగుతున్నాయి. హైకోర్టు విభజనకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలైన వ్యాజ్యంలో కోర్టు లేవనెత్తిన అభ్యంతరాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్. నారిమన్ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, హైకోర్టు న్యాయమూర్తులకు నివాస యోగ్యమైన అన్ని వసతులతో కూడిన గృహాలు కట్టిస్తామని, కోర్టు కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని నిర్మాణాలను డిసెంబర్ 15వ తేదీలోపు పూర్తిచేస్తామని హామీ ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున అఫిడవిట్ దాఖలు చేశారు.

ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తుల కమిటీ కూడా అమరావతిలోని తాత్కాలిక హైకోర్టు భవన నిర్మాణాలను పరిశీలించి, తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇచ్చిన నివేదికలోని అంశాలను కూడా పరిశీలించిన జస్టిస్ ఎ.కె. సిక్రీ, జస్టిస్ అశోక్ భూషణ్‌ల ఆధ్వర్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటుకు సంబంధించి ఉత్తర్వులను జారీచేసింది. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టు విభజనకు సంబంధించిన ప్రకటనకు ఎటువంటి అడ్డంకులులేవని కూడా సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఒక హైకోర్టు ఉండాలి. అయితే, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014 ననుసరించి హైదరాబాద్ నుంచి పది సంవత్సరాల పాటు రెండు తెలుగు రాష్ట్రాలు సాధారణ, న్యాయ పరిపాలన కొనసాగించవచ్చు. అయితే, రాజకీయ కారణాలతో అమరావతిలో తాత్కాలిక భవనాలను నిర్మించుకొని సాధారణ పరిపాలనను ఇక్కడ నుంచి కొనసాగిస్తున్నారు. హైకోర్టు తరలింపుకు మాత్రం అంత ఆసక్తి కనబరచలేదు. ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వత భవనాలను నిర్మించుకొని తరలే అవకాశం చట్టంలోవున్నా తమకు అనుకూలమైన వాటి పై మాత్రమే శ్రద్ధ చూపి సాధారణ పరిపాలనను మాత్రం హడావుడిగా అమరావతికి మార్చారు.

అయితే విభజన జరిగిన నాటినుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు ప్రత్యేక హైకోర్టు ఉండాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూనే ఉన్నప్పటికీ, ఆంధ్రా ప్రభుత్వం మాత్రం ఓటుకు నోటు కేసుకు భయపడి హైకోర్టు విషయంలో మిన్నకుండిపోయింది.

తెలంగాణ న్యాయవాదులు ప్రత్యేక హైకోర్టు కోసం పెద్దఎత్తున ఆందోళనలు చేయడం, పార్లమెంటులో తెలంగాణ సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు కూడా ఢిల్లీ వెళ్లిన ప్రతి సందర్భంలోను ప్రధానమంత్రి వద్ద ప్రత్యేక తెలంగాణ హైకోర్టు అంశం ప్రస్తావించడం జరిగింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 214 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ఏర్పడే వరకు ఉమ్మడిగా హైదరాబాద్ హైకోర్టును వినియోగించుకోవాలని విభజన చట్టంలోని సెక్షన్ 30(ఎ)లో చెప్పారు. సెక్షన్ 30కు లోబడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటుచేయాలని సెక్షన్ 31(1) కింద పేర్కొన్నారు. ఆనాటి నుంచి హైదరాబాద్‌లోని హైకోర్టు తెలంగాణ హైకోర్టుగా మారుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త హైకోర్టు ఏర్పాటుచేయాలన్న అంశం రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా నోటిఫై చేయాలని విభజన చట్టంలోని సెక్షన్ 31(2)లో స్పష్టంగా పేర్కొన్నారు.

విభజన చట్టంలోని నిబంధనల ప్రకారం హైకోర్టును విభజించాలని కోరుతూ టి. ధనగోపాల్ అనే వ్యక్తి హైదరాబాద్‌లోని ఉమ్మడి హైకోర్టులో రిట్ పిటిషన్ (నెం.59/2015)ను (సెక్షన్ 94 ప్రకారం యూనియన్ గవర్నమెంటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయడానికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ) దాఖలు చేశారు.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఉమ్మడి హైకోర్టును విభజించాలని కోరగా తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడున్న హైకోర్టు భవనాలను ఆంధ్రప్రదేశ్

గాని, ఆ తర్వాత అది కూడ కరువై వారు పొట్టచేతపట్టుకుని పట్నాల్లో కూలీ అడ్డాల్లో పడిగాపులు పడవలసి వస్తుంది. రీజినల్ రింగ్ రోడ్ కొండచిలువ వారిని వారి గ్రామాల్లో మింగి, బిచ్చగాళ్లుగా, పనికోసం వెతుకులాడే కూలీలుగా పట్నంలో జారవిడుస్తుంది.

ఇంతకూ హైదరాబాదులో ప్రవేశించకుండానే జాతీయ రహదారుల మీదుగా అతి వేగంగా వెళ్లగలిగే వాహనాలకు తప్ప హైదరాబాదు ప్రజలకు గానీ, తెలంగాణ ప్రజలకు గానీ ఈ రీజినల్ రింగ్ రోడ్ తో పనేమీ లేదు. ఆ వాహనాలు ఇప్పటికే ఉన్న ఔటర్ రింగ్ రోడ్ మీద వెళ్లినా హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి పెరిగే అవకాశమేమీ ఉండదు. అంటే ఒకరకంగా హైదరాబాద్ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు ఈ రీజినల్ రింగ్ రోడ్ అవసరమేమీ లేదు. అది రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవసరం మాత్రమే. రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి ముడుపులు పొందదలచుకున్న రాజకీయ నేతల అవసరం మాత్రమే.

(రచయిత పాత్రికేయులు) వీ

హైకోర్టుకు ఇచ్చి, తెలంగాణ హైకోర్టును వేరే భవంతిలోకి మార్చడానికి సంసిద్ధతను వ్యక్తం చేసింది. కాని అది 2014 చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధమని కోర్టు కొట్టివేసింది.

అప్పుడు యూనియన్ ఆఫ్ ఇండియా స్పెషల్ లీవ్ పిటిషన్ (సివిల్) నెం. 29890/2018ను సుప్రీంకోర్టులో వేసి ఆంధ్ర ప్రాంతంలో అన్ని వసతులతో కూడిన హైకోర్టు ఏర్పాటయ్యే వరకు హైదరాబాద్‌లోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరింది. ఆ వ్యాజ్యంలో నోటీసులు అందుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టు భవనాల నిర్మాణాన్ని డిసెంబర్ 15, 2018కి పూర్తి చేస్తామని సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను దాఖలు చేసింది. అఫిడవిట్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేయడం, డిసెంబర్ 26న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిపోయింది.

అయితే అసలు కథ ఇక్కడే మొదలైంది. ఇంత తొందరగా హైకోర్టు ఏర్పాటు ఉత్తర్వులు వెలువడతాయని ఊహించని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద దాడి మొదలుపెట్టింది, ఇంత హడావుడిగా హైకోర్టు ఏర్పాటు నోటిఫికేషన్ ఇవ్వడం వెనుక మోదీ ప్రభుత్వం కుట్ర ఉందని, జగన్ కేసుల విచారణలో జాప్యానికే ఇంత హడావుడిగా హైకోర్టును విభజించారని రాజకీయ విమర్శలకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం దిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్ కారణంగానే సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందనే అంశాన్ని కప్పిపుచ్చుకునేందుకు శత విధాలా ప్రయత్నాలు మొదలుపెట్టింది.

ఏది ఏమైనా రాష్ట్రపతి నోటిఫికేషన్ ప్రకారం జనవరి 1, 2019వ తేదీన నవ్యాంధ్రప్రదేశ్‌లో నూతన హైకోర్టు ఏర్పాటయింది. ఆంధ్రప్రదేశ్ నూతన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చాగలి ప్రవీణ్‌కుమార్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ టి. రాధాకృష్ణన్‌తో ఉభయ తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్త సంవత్సరంలో రెండు రాష్ట్రాలు స్వతంత్రంగా హైకోర్టులు పని చేయడం ప్రారంభించడం ముదావహం.

ఆంధ్రా ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటుచేయాలనేది ఈ ప్రాంతవాసుల చిరకాలవాంఛ. ఇందుకోసం 1993, 1994 సంవత్సరాలలో అన్ని జిల్లాల న్యాయవాదులు ఆందోళనలు చేశారు. 1993వ సంవత్సరములో ఆరు నెలలు, 1994వ సంవత్సరములో 3 నెలలు హైకోర్టు సాధనకోసం సమ్మెచేసి కోర్టు కార్యకలాపాలను స్తంభింపచేశారు. హైదరాబాద్‌లో హైకోర్టు ఉండడం వలన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలకు సుదీర్ఘ ప్రయాణం, అనేక వ్యయ ప్రయాసలతో కూడుకోవడం వలన న్యాయం అనేది సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని అప్పటి ముఖ్యమంత్రులు ఎన్.టి. రామారావు, కోట్ల విజయభాస్కరరెడ్డిలను కలిసి ఆంధ్రా ప్రాంతంలో హైకోర్టు బెంచ్ అవశ్యకతను తెలియజేసినారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కొంత సానుకూలత చూపించినా తదుపరి ఎన్‌టిఆర్ ప్రభుత్వ పతనంతో ఆ ప్రయత్నం మరుగునపడిపోయింది. కానీ కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగావున్న సమయంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు పెద్దగా సానుకూలత వ్యక్తం చేయలేదు.

మధ్యప్రదేశ్‌లో 3 చోట్ల, మహారాష్ట్రలో 3 చోట్ల, ఉత్తరప్రదేశ్, తమిళనాడులలో రెండు చోట్ల హైకోర్టు బెంచ్‌లు ఉన్నాయని ఉదాహరణలతో చెప్పినా అప్పటి పాలకులకు చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా మారింది. అంతా మన మంచికే అన్నట్టు రాష్ట్ర విభజన పుణ్యమా అని బెంచ్‌కు బదులు పూర్తిస్థాయి హైకోర్టు ఆంధ్రా ప్రాంతానికి వచ్చింది.

హైకోర్టు అమరావతిలో ఏర్పాటుచేయాలన్న నిర్ణయంపై రాయలసీమ న్యాయవాదులు భగ్గుమన్నారు. పరిపాలన అంతా ఒకేచోట కేంద్రీకృతమైన కారణంగానే తెలుగు రాష్ట్ర విభజన జరిగిందన్న విషయాన్ని ఇక్కడ మర్చిపోరాదు. ఇప్పుడు మరలా అదే పొరపాటు జరగకుండా రాజధాని అమరావతిలో ఏర్పడింది కనుక హైకోర్టు రాయలసీమలో ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు డిమాండ్ చేస్తున్నారు. అప్పట్లో ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూలు కాగా, హైకోర్టు గుంటూరులో ఏర్పడింది. 1937లో సర్కార్ జిల్లాల నాయకుల మధ్య జరిగిన శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టులలో ఏది కావాలో కోరుకునే అవకాశం రాయలసీమకు లభించగా వారు రాజధాని కావాలని కోరుకున్నారు. కాగా, హైకోర్టు సర్కారు జిల్లాలలోని గుంటూరులో 1954 జూలై 5న ప్రారంభించబడింది.

నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భవించిన నాలుగున్నర సంవత్సరాలకు ప్రత్యేక హైకోర్టు ఏర్పడితే, ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి వేరైన ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు తొమ్మిది నెలలకే అవతరించింది. అయితే, కొత్తగా ఏర్పడిన హైకోర్టులో బాలారిష్టాలు తప్పవు, కానీ, ఇప్పటిదాకా హైకోర్టు బెంచ్‌ను రానీయకుండా, హైకోర్టు ఏర్పాటు ఆలస్యం కావడానికి కారణమైన ఆంధ్రా ప్రాంతాల నుంచి ఎన్నో ఏళ్ల క్రితం హైదరాబాద్ వెళ్లి స్థిరపడ్డ హైకోర్టు న్యాయవాదులు ఆఖరి ప్రయత్నంగా నోటిఫికేషన్ వచ్చిన తరువాత కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి మరికొంత జాప్యం చేయడానికి ప్రయత్నం చేశారు. మాకు బ్రీతింగ్ టైం ఇవ్వలేదని వాదిస్తూ మరికొంత సమయం కావాలని కోరారు.

నిజం చెప్పాలంటే సమయం కావాల్సింది న్యాయవాదులకు కాదు, హైకోర్టులో ఉన్న 1600 మంది న్యాయశాఖ ఉద్యోగులకు. సిబ్బందిని 58:42 నిష్పత్తిలో పంచగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు 928 మంది వచ్చారు. సచివాలయ ఉద్యోగులు అంతకు ముందే ఇక్కడకు వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలను సాధ్యమైనంత వరకు ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1న మద్రాసు నుంచి కర్నూలు వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులకు కనీసం నీడకూడా లేని పరిస్థితి. ఆరుబయట గుడారాలు వేసుకొని సెక్రటేరియట్‌ను నడిపారనే వాస్తవం గుర్తు చేసుకుంటే ఈరోజు హైకోర్టు న్యాయవాదులు ఇలా వాదించేవారు కాదు.

న్యాయపరిపాలన అనేది న్యాయవాదులకు, న్యాయమూర్తుల అవసరాలకు, వసతులకు సంబంధించింది కాదు. రాజ్యాంగంలో ఉన్న ప్రాథమిక హక్కులైన జీవించేహక్కు, వాక్‌స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వాలను పరిరక్షించడానికి న్యాయస్థానాలు తోడ్పడాలి. చుండూరు దళితుల ఊచకోతకు సంబంధించి కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీళ్లు ఇంకా హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి.

పోలవరం ప్రాజెక్టు పర్యావరణ అనుమతులకు, రాజధాని పేరుతో రైతుల భూములు కబ్జాలకు, ప్రజలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా జారీచేస్తున్న జిఒలకు సంబంధించి రాష్ట్ర హైకోర్టులో అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంబంధించిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను రాష్ట్ర హైకోర్టులో కేసులు వేసి, సామాన్య ప్రజల హక్కులను రక్షించడానికి నవ్యాంధ్ర నూతన హైకోర్టు న్యాయపరిపాలన సాగిస్తుందని, ప్రజల హక్కులకు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు విలువను ఇస్తూ, హైకోర్టు విభజన న్యాయపాలనకు మరింత ఉపకరిస్తుందని, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలవాలని ఇక్కడి ప్రజలు అకాంక్షిస్తున్నారు.

(రచయిత అఖిల భారత ప్రజా న్యాయవాదుల సంఘం సభ్యులు) వీ

ఆంధ్రప్రదేశ్ నూతన హైకోర్టు - సమస్యలు

ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా హైకోర్టును ఏర్పాటు చేయడంలో ఎన్నో సమస్యలు ఉన్నాయనీ, కేసులు, ఉద్యోగుల విభజన, మౌలిక అవసరాల కల్పన జరగకుండా కోర్టు కార్యకలాపాలు నడపడం కష్టమనీ అంటున్నారు **చిమ్మె జాన్ బర్నబాస్**

ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు హైదరాబాద్ నుండి విడిపోయి, రెండు రాష్ట్రాలలో రెండు ప్రత్యేక హైకోర్టులుగా పనిచేయడం 2019 జనవరి 1 నుంచి ప్రారంభించినాయి. హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ హైకోర్టు, తాత్కాలికంగా విజయవాడ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పనిచేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి ప్రాంతంలోని నేలపాడు గ్రామ పరిధిలో నిర్మితమవుతున్న హైకోర్టు తాత్కాలిక భవనం ఇంకా పూర్తికాలేదు. అందుకు తాత్కాలికంగా విజయవాడలోనే కొన్ని భవనాలలో జనవరి 31 వరకు హైకోర్టు పనిచేస్తుందని ప్రభుత్వం తెలియజేసింది.

2014 జూన్ 2న రెండు రాష్ట్రాలు విడివిడిగా పరిపాలన సాగించడం ప్రారంభించినప్పటికీ ఉన్నత న్యాయస్థానం–హైకోర్టు మాత్రం ఉమ్మడిగానే హైదరాబాద్ కేంద్రంగా సాగింది. 4 1/2 సంవత్సరాల తర్వాత హైకోర్టు విడివిడిగా పనిచేయడం ఆశించదగిన పరిణామం అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవన సముదాయాన్ని ప్రత్యేకంగా కేటాయించక పోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తూ, 2018 డిసెంబర్ 31 కల్లా హైకోర్టు భవన నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. కానీ ఇంతవరకూ భవన నిర్మాణ పనులు పూర్తి కాలేదు. హైకోర్టు అంటే కేవలం కోర్టు హాళ్లు మాత్రమే కాదు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు – కోర్టు కేసుల కోసం న్యాయవాదులను కలుసుకోవ డానికి లేదా కేసులను దాఖలు చేయడానికి, అనువైన పరిస్థితులు అక్కడ ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు న్యాయమూర్తులకు తాత్కాలిక విడిదిగా 'నొవాటెల్' హోటల్‌ను ఏర్పాటు చేసింది. హైకోర్టులో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వ అతిథి గృహాలన్నీ నిండిపోయాయి. కానీ న్యాయవాదులకు, కనీసం కొంతమంతి కక్షిదారులకు హైకోర్టు ప్రారంభ సందర్భంగానైనా విడిది ఏర్పాటు చేయలేకపోయింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఆత్రుతతో, ఏదో విధంగా తంతును ముగించాలనే ప్రక్రియలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవహరించారు గాని, రాష్ట్ర హైకోర్టు ప్రాధాన్యాన్ని, దాని వ్యవస్థను, ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని చేసినట్లు కనబడలేదు. దీనివలన సామాన్య ప్రజలు, హైకోర్టులో గతంలో వ్యాజ్యాలు వేసినవారు చాలా గందరగోళంలో పడ్డారు, భవిష్యత్తులో వారి కేసులు హైదరాబాద్ నుంచి విజయవాడలో (ఏ కోర్టులో) నిర్వహిస్తారనే విషయంలో కొంత సందేహం నెలకొనింది.

మద్రాస్ రాష్ట్రం నుండి విడిపోయి కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పడినప్పుడు (తెలంగాణ కలువక ముందు) 1953 అక్టోబర్ 1న మొట్టమొదట గుంటూరులో ఉన్నత న్యాయస్థానం, హైకోర్టు ఏర్పడింది. అక్కడ దాదాపుగా 3 సంవత్సరాలు హైకోర్టు పనిచేసింది. తెలంగాణ ప్రాంతానికి 1956 అక్టోబర్ 31 వరకు హైదరాబాద్‌కు (గుల్బర్గా, రాయచూర్ తదితర ప్రాంతాలను కలుపుకొని) ప్రత్యేక హైకోర్టు పనిచేసింది. అయితే 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడంతో గుంటూరులోని హైకోర్టు, హైదరాబాద్‌లోని హైకోర్టుతో కలిసిపోయింది. అనగా 1956 అక్టోబర్ 31 నుండి 2018 డిసెంబర్ 31 వరకూ ఉమ్మడి హైకోర్టు గానే పరిగణించాలి.

ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక హైకోర్టు ఉండాలనేది రాజ్యాంగంలోని 214వ అధికరణం తెలియచేస్తుంది. కేంద్ర పాలిత ప్రాంతాలకు మాత్రం ప్రత్యేక హైకోర్టు ఉండవచ్చు లేదా రెండు అంతకంటే ఎక్కువ కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి ఒకే హైకోర్టు కూడా ఉండవచ్చునని 214వ అధికరణం తెలియచేస్తుంది. కానీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఈ నాలుగున్నర ఏళ్ల నుంచి ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.

గతంలో ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాంచల్ రాష్ట్రాలు ఏర్పడినప్పుడు కూడా ప్రత్యేక హైకోర్టులు ఏర్పాటు చేయడానికి ఇంత జాప్యం జరుగలేదు. మద్రాస్ నుంచి కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు కూడా గుంటూరులో ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయబడింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకృత చట్టంలో హైదరాబాద్‌ను 10 ఏళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉండాలని నిర్దేశించారు గానీ, ఉమ్మడి న్యాయస్థానాన్ని మాత్రం చెప్పలేదు.

భారత సుప్రీంకోర్టు 2018 అక్టోబర్ 29న ఆదేశించేంత వరకూ కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి హైకోర్టును రెండు రాష్ట్రాలకు ప్రత్యేకంగా కేటాయించాలని చొరవ చూపకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. గత 4 1/2 ఏళ్లు కేంద్ర ప్రభుత్వం హైకోర్టు విభజనను పెద్దగా పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి – టిడిపి సంయుక్తంగా అధికారంలో ఉన్నప్పటివరకూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగానే పనిచేసింది. అనగా ఉమ్మడి హైకోర్టు విభజన; ఇంతవరకూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం.

2019 జనవరి 1న అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక హైకోర్టు ప్రారంభమయ్యే నాటికి తాత్కాలిక హైకోర్టు భవనాలు నిర్మాణం కాలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం; కొంత సమయం కావాలని సుప్రీంకోర్టుకు మొదటనే విన్నవించి ఉంటే మరికొంత గడువు వచ్చి ఉండేది. దీనికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత. 2018 డిసెంబర్ 15

నాటికే తాత్కాలిక హైకోర్టు భవన సముదాయం పూర్తవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సుప్రీంకోర్టును తప్పుదోవ పట్టించినట్లయింది. ఇప్పుడు మళ్లీ రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాన్ని కేంద్ర ప్రభుత్వం మీదికి నెట్టి, రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ దివాళకోరు తనానికి నిదర్శనం. ఇప్పుడున్న ఉమ్మడి హైకోర్టు ప్రాంగణంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక హైకోర్టు భవనాలను కేటాయించడానికి అవకాశం ఉండేది కొంతకాలం వరకు. కానీ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపని కారణం చేత త్వరత్వరగా విజయవాడకు హైకోర్టు తరలించ బడింది. హైకోర్టు భవనం ఒకచోట, కేసులను నమోదు చేసుకునే బిల్డింగ్ మరొకచోటగా ఉంది. రెండింటికీ దాదాపు ఒక కిలోమీటర్ దూరం ఉంటుంది. అన్నింటికన్నా ముఖ్యంగా హైకోర్టు సముదాయం అంతా ఒకేచోట ఉండాలి. ఒక క్యాంటీన్ (ఫలహారశాల) ఉండాలి. వచ్చిన ప్రజలు ఏదో ఒక రకంగా సేదతీరే విధంగా ఉండాలి. అందరూ కార్లలో వచ్చే పరిస్థితి ఉండదు. అసలు అక్కడ కారు పార్కింగ్ సరిగా లేదు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తితో సహా 14 మంది న్యాయమూర్తులు 2019 జనవరి 1న ప్రమాణ స్వీకారం చేశారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ చాగారి ప్రవీణ్ కుమార్ 1) ను రాష్ట్రపతి నియమించారు, 2) జస్టిస్ ఎస్.వి. నారాయణ భట్, 3) జస్టిస్ ఎ.వి. శేషసాయి, 4) జస్టిస్ ఎం. సీతారామమూర్తి, 5) జస్టిస్ యు. దుర్గా ప్రసాదరావు, 6) జస్టిస్ టి. సునీల్ చౌదరి, 7) జస్టిస్ ఎం. సత్యనారాయణమూర్తి, 8) జస్టిస్ జి. శ్యామ్ ప్రసాద్, 9) జస్టిస్ జె. ఉమాదేవి, 10) జస్టిస్ ఎన్. బాలయోగి, 11) జస్టిస్ టి. రజని, 12) జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, 13) జస్టిస్ కొంగర విజయలక్ష్మి, 14) జస్టిస్ ఎం. గంగారావు. వీరంతా ఉమ్మడి హైకోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించ బడినవారు. వీరందరిచేత రాష్ట్ర గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ 2019 జనవరి 1న ప్రమాణం చేయించారు.

1) ఏ రాష్ట్ర హైకోర్టు అయినా ప్రధానంగా అధికరణం 226 ప్రకారం 'రిట్' (డబ్ల్యుఆర్ఐటి) జురిస్ డిక్షన్ కింద ప్రజల పౌరహక్కులకు భంగం కలిగినప్పుడు, అణచివేతకు గురయినప్పుడు, పౌరుల అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా స్పందిస్తూ పనిచేయాలని, పోలీసులు అక్రమంగా నిర్బంధించి కేసులు నమోదు చేయకుండా హింసిస్తున్నప్పుడు వాటిపై చర్యలు తీసుకునే విధంగా హైకోర్టు ప్రతిస్పందించాలి. ఎందుకనగా ఏ పౌరునికైనా ప్రాణం కన్నా విలువైనది మరొకటి ఉండదు కాబట్టి. తర్వాత హైకోర్టుకున్న మరొక అధికారం.

2) 'అప్పిలేట్ జురిస్ డిక్షన్' (అప్పీలు చేసుకునే అధికారం) అనగా కింది న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను 'అప్పీలు' ద్వారా మరోసారి సమీక్షించే అధికారం ఉంటుంది. అనగా కింది న్యాయస్థానాల న్యాయమూర్తులు తామిచ్చే తీర్పులలో సాక్ష్యాలను సరిగా పరిశీలించ కుండా తీర్పులనిచ్చినప్పుడు వాటిని సరిచేసే అధికారం ఉంటుంది.

3) మూడవ అధికారం ఏమనగా కింది కోర్టుల న్యాయమూర్తులు ఏమైనా అవినీతికి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నట్లయితే వాటిపై రాతమూలకంగా ఎవరైనా ఫిర్యాదు చేసినట్లయితే దానిపై విచారణ జరిపించి, రుజువైనట్లయితే వారిని పదవి నుంచి తొలగించే అధికారం ఉంటుంది. (ఇటీవల ఉమ్మడి హైకోర్టు పరిధిలో దాదాపు 15 మందిని తొలగించారు).

పై మూడు అధికారాలు భారత రాజ్యాంగం ఏ రాష్ట్ర హైకోర్టుకయినా ఇచ్చింది. కానీ ఇప్పుడు మనముందున్న సమస్యంతా అవి అమలవుతు న్నాయా? లేదా? అన్నదే. న్యాయమూర్తులంతా తాము ప్రమాణం చేసే సమయంలో ఎలాంటి పక్షపాతానికి, ప్రలోభాలకు, బంధుప్రీతికి లోనుకాకుండా రాజ్యాంగానికి, చట్ట నిబంధనలకు లోబడి పనిచేస్తామని ప్రమాణం చేస్తారు. కొంత మంది దేవుని మీద, మరికొందరు మనస్సాక్షితో ప్రమాణం చేస్తారు. అన్నింటికన్నా ముఖ్యంగా రాజ్యాంగ మౌలిక సూత్రాలకు భిన్నంగా ప్రవర్తించడానికి వీలులేదు. హైకోర్టు – 'చట్టాన్ని', న్యాయాన్ని వాఖ్యానిస్తూ ప్రజలకు, సామాన్యులకు న్యాయం జరిగేటట్లు, జరుగుతున్నట్లు, పౌరులు దానిని అనుభవించే విధంగా చూసే ప్రధాన కర్తవ్యాన్ని నెరవేర్చాలి. అన్నింటికన్నా హైకోర్టు అంటే పెద్ద పెద్ద భవంతులు ఉండే ప్రాంగణాలు కాదు. న్యాయమూర్తులు, ప్రభుత్వ న్యాయవాదులు, రిజిస్ట్రార్ – జనరల్, అడ్వకేట్ జనరల్, న్యాయవాదులు మాత్రమే కాదు. ఒక సామాన్య పౌరుడు ప్రత్యక్షంగా తనకు జరిగిన అన్యాయాన్ని, తన హక్కులకు విఘాతం జరిగినప్పుడు రాతమూలకంగా లేదా మౌఖికంగా ఫిర్యాదు చేస్తే హైకోర్టు స్పందించే విధంగా ఉండాలి. అసలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు పూర్తికాలపు సిబ్బంది నియమించబడలేదు. 4 రిజిస్ట్రార్‌లలో ఒకరు మాత్రమే పూర్తిగా ఉన్నారు. (రిజిస్ట్రార్– జనరల్–మానవేంద్రనాథ్‌రాయ్) రిజిస్ట్రార్–రిక్రూట్‌మెంట్, రిజిస్ట్రార్–విజిలెన్స్, రిజిస్ట్రార్–ప్రొటోకాల్‌ల నియామకం తాత్కాలికంగా కూడా నియమించ బడలేదు. కేవలం ఇన్‌చార్జీల వ్యవస్థ నడుస్తున్నది.

ఉమ్మడి హైకోర్టు సిబ్బంది రెండు రాష్ట్రాల హైకోర్టులకు పూర్తిగా విభజింపబడలేదు. విభజింపబడినవారు బహుకొద్ది మంది. వారిలో కొందరు మాత్రమే చార్జి తీసుకున్నారు. పూర్తిగా హైకోర్టు సిబ్బంది అంతా పనిచేయడానికి 3–4 నెలల సమయం పట్టేటట్లు ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన హైకోర్టు ప్రజల పౌర, ప్రాథమిక హక్కులను కాపాడడంలో మరింత కృషి చేసే విధంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు అప్రమత్తతతో ఉండాలి.

(రచయిత న్యాయవాది, ఒపిడిఆర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు) వీ

రచయితలకు సూచన : *తక్షణ, సమకాలీన అంశాలపై రచనలు చేసి ఆ సంచికలోనే రావాలనుకొనే రచయితలు 20వ తేదీ లోగా పంపగలిగితేనే మరుసటి నెల సంచిక కోసం పరిశీలించడం సాధ్యమవుతుంది. ఆ తరువాత వచ్చిన రచన, అంశం ఎంత ముఖ్యమైనదైనా పరిశీలించడం, ముద్రణకు సిద్ధం చేయడం అసాధ్యమవుతుంది. రచయితలు గుర్తించగలరు. మరొక పత్రికకు పంపిన, మరొక పత్రిక పరిశీలనలో ఉన్న, మరొక పత్రిక ప్రచురణకు ఆమోదించిన రచనను వీక్షణంకు పంపగూడదు. – సం.*

ఆలోచనల్ని నిర్బంధించగలరా?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హక్కుల, ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయనీ, ప్రజల ఆలోచనలను అవి నిర్బంధించలేవనీ అంటున్నారు ఎన్. నారాయణరావు

సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభ స్థితి పెట్టుబడిదారుల్లా వైరుధ్యాన్ని అదిమిపెట్టి దోపిడీ కోసం ఐక్యమవ్వాలనే ఎత్తుగడ ప్రపంచవ్యాప్తంగానే కాక దేశవ్యాప్తంగా రాష్ట్రాలలో కూడా కన్పిస్తోంది. ప్రత్యర్థి పార్టీలుగా అనుకున్నవి కూడా ప్రాణ స్నేహితులుగా కలిసిపోతున్నాయి. వామపక్షంగా చెప్పుకుంటున్న పార్టీలు స్వార్థపూరితంగా వ్యవస్థలకు ప్రజలను మోసం చేయడానికి బలమైన రాజకీయ పార్టీలకు దళారీలుగా మారుతున్నాయి. ప్రజాబలం ఉంది క్షేత్రస్థాయిలో పనిచేసే వామపక్షాలకే అని కమ్యూనిస్టు యోధుడు గోవింద్ అన్నారు. మతోన్మాద శక్తులు హత్యచేస్తే కూడా ఒక దేశవ్యాప్త బలమైన ఉద్యమాన్ని నిర్వహించలేకపోయింది. అదే తరహాలో జెఎన్‌యు విద్యార్థులపై రాజద్రోహం కేసుపెట్టినా ఆందోళనను ఉధృతం చేయడంలో విఫలమైంది. వనరులను కనిపెట్టుకుని ఉన్న ప్రపంచంలోని ప్రజలందరిపై భయంకరమైన సామ్రాజ్యవాద దాడి కొనసాగుతున్నది. రకరకాల నామకరణాలు ట్రంప్ చేయొచ్చు, మన్మోహన్, మోడీలు చేయొచ్చు కాని 'ఆకలి'ని జయించడం ఎవరివల్ల కాదు కాబట్టి 'ఆకలి పోరాటాలు' అనేక రూపాలను ఎంచుకున్నాయి.

ఆలోచన ఉన్నవారు మాట్లాడతారు, పోరాడేశక్తి ఉన్నవాళ్లు పోరాడుతారు. అది వాళ్ల విద్యుక్త మానవతా ధర్మం. ఆ పోరాట ధర్మాలు వారి ముందు ఎందుకువచ్చాయి అనే చర్చ లేకుండా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో హిందూ మనువాద వ్యతిరేక పోరాటంలో నిలబడ్డ మేధావులందరిని 'అర్బన్ నక్సలైట్లు' అనే పదం మాత్రమే ఉనికిలో ఉంది. కాని నేడు 'అర్బన్ నక్సల్స్' దేశవ్యాప్తంగా వాడుకలోకి తెచ్చిన ఘనత మోడీ గారికే దక్కుతుంది. ఎందుకంటే నక్సల్, నక్సలైట్ అనే పదాలు వాడడం ద్వారా, యువతకు తెలుసుకోవాలనే జిజ్ఞాసతో నక్సలిజం కూడా బలపడుతుందనే వాస్తవాన్ని మోడీ ఒప్పుకోగలడా? అడవికే పరిమితమైన నక్సలైట్లను, ఆలోచనలను, నగరాలకు, పట్టణాలకు పరిచయం చేయడం ద్వారా నక్సల్ ఆలోచనా విధానాన్ని తన ప్రమేయం లేకుండానే పెంచుతున్నాడు. అందుకే గిరీష్ కర్నాడితో పాటు లక్షలాది మంది 'మీ అర్బన్ నక్సల్'గా ప్రకటించుకుంటున్నారు. ఎవరైతే సామ్రాజ్యవాద అనుకూల విధానాలను వ్యతిరేకించడం, ప్రజా అనుకూల విధానాలకు డిమాండ్ చెయ్యడం, సామ్రాజ్యవాదులతో కుదుర్చుకున్న అన్ని ఎంఒయులను, బహిర్గతం చెయ్యాలనే ప్రజాస్వామిక డిమాండ్లన్నీ 'అర్బన్ నక్సల్'గా ముద్ర వేస్తున్నాయి. దీనికి హిందూ ఫాసిస్టు భావజాలంతో మునిగిపోయిన ప్రచార సాధనాలన్నీ మీడియా నైతిక విలువలు లేకుండా ప్రవర్తిస్తున్నాయి.

హైదరాబాద్‌లోని మౌలాలి ప్రాంతంలో ముగ్గురు అక్కాచెల్లెల్లు తమ ఇంట్లో తాము బంధువులతో మాట్లాడుతుండగా విశాఖ పోలీసులు దాడి చేసి, మొత్తంగా 51 మందిపై ఉపా యాక్ట్ కేసులు నమోదు చేయడం, పూర్తి అప్రజాస్వామికం. అందులో ఇద్దరమ్మాయిలలో ఒకరు అమరుల బంధుమిత్రుల సంఘంలో, ఇద్దరు చైతన్య మహిళా సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ముగ్గురిని అరెస్టు చేసి, వారితో పాటు అనేకమందిని జతకలిపి ఉపా కేసు నమోదు చేయడం రాజ్యాంగ విలువలకు విరోధం. ప్రజా ఉద్యమాల్లో పనిచేసే వాళ్ల ప్రజాస్వామిక ఉద్యమాల ఆందోళనలో భాగంగా చట్టాన్ని ఉల్లంఘించడం సహజం, కాని ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం, వారికి కూడా ఉద్యమాలకు రాజ్యాంగ పరిధిలో కొనసాగించాలనే అగాహన కలిగించాలి.

మౌలాలిలోని ముగ్గురు అమ్మాయిల అరెస్టుకు రెండు రోజుల ముందు నేషనల్ జియోలాజికల్ రీసెర్చ్‌కు చెందిన టెక్నికల్ ఆఫీసర్ ఎన్. వెంకట్రావును నాగపూర్‌లోని వారి కంపెనీ గెస్ట్‌హౌస్‌లో అరెస్టుచేసి బంధువులకు తెలియచేశారు. ఈ అరెస్టు వెనుక మహారాష్ట్ర మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి లొంగిపోయిన సీనియర్ నాయకుడు 'పహాడీసింగ్' పాలకులకు పట్టించినట్టుగా వెంకట్రావు వారి బంధువుకు తెలియచేశారు. అతడు వారి కుటుంబ సమస్య పరిష్కారం కోసం గతంలో ఒకటి రెండుసార్లు మిలింద్‌ను కలిశాడని, కలిసినపుడు పహాడీసింగ్ అతని దగ్గర ఉండి తనతో మాట్లాడినాడని వెంకట్రావు తెలియచేశాడు. ప్రభుత్వం ఒకవైపు నాగపూర్‌లో అరెస్టు రాగానంద్‌గాక్‌లో అరెస్టు చూపించి, బిలాస్‌పూర్ జైల్లో నిర్బంధించింది. ప్రభుత్వాలు నిజాయితీని, చట్టబద్ధతను కోల్పోతున్నాయనడానికి 'పహాడీసింగ్' మంచి ఉదాహరణ. మనకు గత కొంతకాలం 'నయీం'ను వాడుకుని ప్రజాసంఘాల న్యాయవాదులపై దాడిచేసి హత్య చేసిన ఘనత మన గత ప్రభుత్వాలది. గత ప్రభుత్వాలు నయీంను వాడుకుంటే, ఈ ప్రభుత్వాలు నయీంను కూడా బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేసింది. మహారాష్ట్రలో మరొక నయీంని పహాడీసింగ్ రూపంలో తయరుచేసుకుంటున్నది.

జనవరి 24న మదనపల్లిలో ప్రజాకళామండలికి చెందిన విజయ్‌ని, ప్రగతిశీల కార్మిక సమాఖ్యకు చెందిన కొండారెడ్డి ఆ రోజు కాలంలోను ఎత్తుకెళ్లి అరెస్టు చూపించారు. వీరిపై సెక్యూరిటీ యాక్ట్ కేసు నమోదుచేసి మదనపల్లి సిటీ జైల్లో నిర్బంధించారు. మూడు రోజుల క్రితం జనగామలో తెలంగాణ ప్రజాఫ్రంట్‌కు చెందిన పాఖల రవీందర్‌ను రెండు రోజులు నిర్బంధించిన తర్వాత కోర్టుకు తరలించారు. 24 గంటల్లో కోర్టు ముందు హాజరుపరచాలి. కాని చట్టబద్ధ హక్కును, న్యాయవ్యవస్థను నీరుగారుస్తున్నారు. రాజ్యాంగ హక్కులను పాలకులు ఉల్లంఘించినా న్యాయ వ్యవస్థ చర్యలు తీసుకునే ఒక రాజ్యాంగ వ్యవస్థ లేకుండా పోతున్నది. న్యాయవ్యవస్థపై పోలీసు వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ బలం సంపాదించుకుంటున్నాయి. అందుకే న్యాయవ్యవస్థ తీర్పులన్నీ రాజకీయ పార్టీలకు అనుకూలంగా వస్తున్నాయి. అసమ సమాజంలో ప్రశ్నించడం,

అర్బన్ నక్సల్స్ - అసమ్మతి

ఒక కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలో రెండు దశాబ్దాలకు పైగా పనిచేస్తున్న సాంకేతిక నిపుణుడిని తప్పుడు ఆరోపణలతో నిర్బంధించారని చూపుతున్నారు **హేమా వెంకట్రావు**

సహచరుడు వెంకట్రావ్ కాదు అర్బన్ నక్సల్స్ దేశ అనుసంధాన కర్తగా రాజ్యంచేత అరెస్టు చేయబడిన ఎన్వీరావ్ నేను రాసే ప్రతి వ్యాసానికి ఇంట్రో ఏమిటి? ఏమి చెప్పదలుచుకున్నావ్ అని ఒక దశాబ్దకాలం ఒక పత్రికకు వర్కింగ్ ఎడిటర్‌గా చేసిన అనుభవంతో వెంటపడేవాడు. సవరణలు సలహాలు సూచిస్తూనే ఉండేవాడు. అణచివేత, అసమానత ఎక్కడున్నా దాన్ని గుర్తించే అతని తాత్విక దృక్పథం గురించి ఇప్పుడు మొదలుపెట్టాలా, లేక సమాజంలో సమూహాల మధ్య భిన్న ప్రయోజనాలు, భిన్న లక్ష్యాల మధ్య ఉన్న వైరుధ్యాలకు మతం మెరుగుదిద్ది మెజారిటీని తమ గుప్పిట్లో పెట్టుకోవాలని హింసాత్మక రూపంతో ప్రశ్నించిన ప్రతి పౌరుణ్ని అర్బన్ నక్సల్‌గా ముద్రిస్తున్న రాజ్యస్వభాగం గురించి రాయాలా? దేని గురించి అన్న ప్రశ్న మొదలై అదే ఇంట్రోగా మారింది. ఇది బాధాకరమే! కానీ ఈనాటి ఈ రాజకీయ సామాజిక సందర్భం ఈ రెంటి ప్రశ్నల మధ్య తచ్చాడుతున్నది అన్నది వాస్తవం.

వ్యక్తి మీద తప్పనిసరిగా తన కుటుంబం కంటే బయట ప్రపంచంలో జరుగుతున్న సామాజిక రాజకీయ నేపథ్య ప్రభావం ఉంటుంది. అది ఏ తాత్విక కోణం నుంచి అన్నది ఆ వ్యక్తి ఉన్న సామాజిక పరిసరాల మీద తాత్విక దృక్పథం మీద ఆధారపడి ఉంటుంది. 80లలో కొత్తగూడెం లో చదువుకున్నపుడు మా నాన్న ఒకటే ప్రశ్న వేసేవాడు 'కాలేజికా లేక మధ్యలో దిగి పాల్వంచ చిట్టడవిలోకా' అనేవాడు. నా తండ్రి ఎప్పుడూ సూటిగానే ప్రశ్నించేవారు. అప్పుడు అతని/అందరి ఉద్దేశంలో ఉద్యమ నిర్మాణానికి అడవులకి పోతారని. నక్సలైట్ రాజకీయాలన్ని అడవితో, అడవిలో, అడవి నుండి ముడిపడి ఉన్నాయన్న ధోరణి పౌరసమాజంలోను ప్రభుత్వానికి ఉండేది.

1970లలో యువతలో తాత్విక దృక్పథం వివిధ సిద్ధాంతాల నుండి ఏర్పడి వారిలో ప్రస్ఫుటంగానే కనిపించేది. ఇందిరాగాంధీ నియంతృత్వ పోకడలను వ్యతిరేకించిన రాజకీయవేత్త జయప్రకాశ్ నారాయణ ఆధ్వర్యంలో బీహార్, గుజరాత్‌లలో బలమైన విద్యార్థి యువజన పోరాటాలు నడిచాయి. అయితే ప్రభుత్వం పారామిలటరీ బలగాలతో అణచివేశారు. కొన్ని వందలమంది యువత చనిపోయింది. దక్షిణాదిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోను, పశ్చిమ బెంగాల్లోను యువతపై నక్సలైట్ ఉద్యమ ప్రభావం పడింది. నక్సలైట్ ఉద్యమాన్ని ఎదుర్కోవడాన్ని ఆ రాష్ట్రాల పాలకులు అనుసరించిన అణచివేతను ఎదురిస్తూ విద్యార్థులు, రచయితలు, సాంస్కృతిక కార్యకర్తలు సమూహాలుగా ముందుకు వచ్చారు. కాలేజీలు, యునివర్సిటీలు ప్రజాపోరాట సంప్రదాయాలకు భూమిక లయ్యాయి. లెఫ్ట్ దృక్పథం ఉన్నవాళ్లనే కాదు చలం అభిమానులను సైతం తమలోకి ఇముడ్చుకోగలిగారు. సాహిత్యాన్ని సాహిత్య ప్రమాణాలతో కొలిచే విధానాన్ని భిన్నంగా వాటిని సామాజిక నేపథ్యాలతో చూసే ప్రక్రియ అప్పుడే మొదలయ్యింది. ఆ కోవకు చెందినవాడే వెంకట్రావ్. తాత్విక పరిపూర్ణతను అలవర్చుకోవడం ప్రత్యేకమైన కర్తవ్యాన్ని నిర్దేశించుకోవడం జరిగింది. తాము నమ్మిన ఉద్యమ నిర్మాణం కోసం వారు చేసిన నిర్విరామ కృషి, సిద్ధాంతాల కార్యరూపంలోకి తీసుకోవడానికి ప్రాణ త్యాగానికి భయపడని వారి ప్రామాణికలు అచంచలమయినది.

ఆధిపత్యం, పెత్తనం అనేవి ఎక్కడో సమాజం పై భాగాలలో మాత్రమే ఉండవని. ఉపరితల సమస్య కాదు అన్ని స్థాయిలలో ఉంటాయని అర్థం చేసుకుని ముందుకు నడుస్తున్న తరమది. ఈ అన్యాయపు ధోరణి వెనుక ఉన్న వ్యవస్థను, దాని నిర్మాణాన్ని భావజాలాన్ని గుర్తించడమే కాదు ఆ నిర్మాణం, భావజాలంను తుదిముట్టందే మనిషిని మనిషి దోచుకోని సమాజం ఏర్పడుతుందని నమ్మకం. అందుకే 1990 లలో వచ్చిన మండల కమిషన్ వ్యతిరేకంగా, ఆర్థిక సంస్కరణలకు, సారా ఉద్యమం లోను బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటలలో పాలుపంచుకోవడమే కాక స్త్రీవాద, అస్తిత్వ వాదులకు అండగా నిలిచారు.

2000 తర్వాత ముప్పేటగా వచ్చిన మైనింగ్, ప్రత్యేక ఆర్థిక

ఉద్యమించడం ఒక ప్రజాస్వామిక హక్కు. ఆ హక్కును గుర్తించకపోతే, ఉద్యమాలన్నీ చట్ట ఉల్లంఘనలుగానే కనబడతాయి. నలుగురు కలవడం, ఆలోచనలు కలబోసుకోవడం నేరమయి పోతున్న ఈ సమాజంలో రాజ్యాంగంలో ఏ హక్కులు ఉన్నాయని అనుమానపడాల్సి వస్తుంది. రాజ్యాంగంలో లేని హక్కుల కొరకు ఏ విధంగా పోరాడాలి అనేది మనందరి ముందున్న మౌలిక ప్రశ్న.

దేశవ్యాప్తంగా కాని, రెండు తెలుగు రాష్ట్రాలలో కాని అక్రమ అరెస్టులు జోరందుకున్నాయి. ప్రజా సంఘాలల్లో ప్రముఖ పాత్ర పోషిస్తే చాలు, మొత్తంగానే ప్రజా సంఘాలను నిశ్శబ్దం చేయడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సీరియస్‌గా పనిచేస్తే న్యాయకత్వంపై అక్రమ కేసులు బనాయించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. కేసుల్లో లేనివారు కాని అక్రమ అరెస్టులకు గురికాబడని వ్యక్తులు సమాజంలో ఉండడం ఆ సమాజంలో అరుదుగా కనిపిచే అంశం. ప్రభుత్వాలు భయపడుతున్న తీవ్రతతోని, సమాజాన్ని భయపెట్టాలని ఆలోచిస్తాయి. ప్రజానీకాన్ని 'భయం'లోకి నెట్టి పరిపాలన చేయాలనుకుంటున్నాయి. దీన్నే ప్రజాస్వామ్యంగా పోతాయి కాని విలువలు లేని సమాజంలో విలువల కోసం పోరాడుతుంది. నిర్బంధం పోరాటాలను నెమ్మదించగలుగుతాయి కాని అసలే పోరాడకుండా ప్రజల్ని ఉంచలేవు. నిర్బంధాలే ప్రత్యామ్నాయ పోరాట రూపాలను వెదుకుతాయి. ఆలోచిస్తాయి.

(రచయిత ప్రధాన కార్యదర్శి, పౌరహక్కుల సంఘం, తెలంగాణ) వీ

మండలాలు వాటి వెనుక ఉన్న సామ్రాజ్యవాదులు వనరుల దాహం, దానికి దళారులుగా పనిచేస్తున్న రాజ్యాంగ యంత్రాంగం, వారి లాభాల వేట దేశాన్ని కుదిపివేసింది. నిర్వాసితులు తిరగబడ్డారు. గోవా, పశ్చిమ బెంగాల్‌లలో వాటిని తరిమికొట్టారు. అప్పటికి రెండు దశాబ్దాలకు పైగా పనిచేస్తున్న విప్లవోద్యమం జనతన సర్కారును ఆదివాసులతో కలిసి ఏర్పాటు చేసింది. జల్ జంగల్, జమీన్ మావే అని ఆదివాసులు ఎలుగెత్తారు.

మనుధర్మం, వలసపాలకుల దుర్నీతితో విభజించు పాలించు అనే సూత్రంతో ఆదివాసులలోని కొంతమంది యువతకు ఆయుధాలు ఇచ్చి రాజ్యం సల్వాజుడం ఏర్పాటు చేసి ఆదివాసులలో అంతర్యుద్ధాన్ని పురిగొల్పింది. పౌరసమాజ స్పందనలతోను, నిరసనలతోను 2011లో సల్వాజుడుం సుప్రీంకోర్టుతో రద్దుచేయబడింది. తర్వాత గ్రీన్‌హంట్ పేరుతో సరికొత్త విధానాన్ని పాతమూసలో పోసి ప్రజల మీద, ఉద్యమ శక్తుల మీద వదిలింది.

మరోవైపు బాబ్రి మసీదుతో మొదలైన మతోన్మాదం రాజకీయ అవతారాన్నే ఎత్తి గుజరాత్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దేశాన్ని మెజార్టీ-మైనార్టీలుగా విభజించి రక్తపుటేర్లు ప్రవహింప చేసింది. హిందూ మతానికి ఆవలనున్న దళితులను 'ఘర్‌వాపసి' పేరుతో బలవంతంగా హిందూ మతంలోకి తీసుకురావడం, కాదన్న వారిని ఆహుతి చేయడం పరిపాటైంది. 'గోసంరక్షణ' పేరిట ముస్లింలు తమకిష్టమైన వాటిని తినే హక్కును కూడా మతోన్మాదులు కాలరాశారు. ఇలా ఎక్కడపడితే అక్కడ హిందూ ఫాసిజాన్ని ప్రజలందరిపై రుద్దడానికి పీఠిక తయారై అమలైంది.

అఖండమైన జాతిగా చేస్తామని హిందూ జాతీయ వాదానికి తెరలేపి మార్కెట్లును తమ గుప్పిట్లో ఉంచుకోవాలని తద్వారా సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తులకు దేశ సార్వభౌమాధికారాన్ని అప్పగించాలని పాలకవర్గం ప్రయత్నం చేస్తున్నది. ఎక్కడికక్కడ సమూహాలను బలవంతంగా కలుపుకోవాలని చూస్తునే వీలుకాని చోట ఉక్కుపాదం మోపుతుంది. దీని ప్రభావం ధనిక, మధ్య తరగతులపైన పడింది. ఈ వర్గంలోని ప్రజలు ఎక్కువగా హిందూమతానికి అధికంగా సమీకరించబడితే వీరిలోని బుద్ధిజీవులు, ఉద్యమ శక్తులకు అండగా నిలిచారు. వీరు ఎక్కడున్నా, జీవనభృతికి ఏపని చేస్తున్న సమాజంలో ఉన్న అసమానతలు తొలగించ డానికి సిద్ధపడ్డారు. గౌరీలంకేశ్, గిరీష్ కర్నాడ్, దభోల్కర్ ఇలా ఎందరో వ్యక్తులుగా కృషిచేశారు. సంఘాలుగా ఐక్యమయ్యారు. అవి పౌరహక్కుల సంఘాలు కావచ్చు, తమ కలంతో భావస్వేచ్ఛను ప్రకటించిన రచయిత లూ న్యాయాన్ని అందిస్తున్న న్యాయవాదులూ, కార్యకర్తలూ కావచ్చు.

ప్రశ్నించిన వారిని కొత్త పదజాలంతో రాజ్యం విషం కక్కుతుంది. మనం గమనిస్తే ఈ పురోగమన అభ్యుదయవాదులు ఏ అస్తిత్వానికో, ప్రాంతానికో చెందినవారు కాదు. పరిమితులకు లోబడినవారు కాదు. అందుకే అ కక్ష. వీరు ప్రజా జీవితంలో ఉంటూనే తమ అనంగీకారాన్ని, నిరసనను తెలియజేసే సామాజిక కార్యకర్తలు లేదా మానవహక్కుల పరిరక్షకులు. భీమా కోరేగావ్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన పిలుపు మేరకు జనవరి 1న పిష్వాల దమన నీతికి వ్యతిరేకంగా పోరాడి ఓడించిన దళితుల శౌర్యాన్ని ఎత్తి చూపే 'దళిత శౌర్య దివస్' కు హాజరవుత్ను ప్రజాస్వామిక శక్తులమీద దాడి జరిగింది. వీరు ఏ ఒక్క అస్తిత్వానికో, ప్రాంతానికో చెందిన వారు కాదు. ఇలా ప్రజా సమూహాల అనంగీకారాన్ని తెలియపరచడాన్ని మద్దతునిచ్చే శక్తులకు సరికొత్త పేరు అవసరమైంది.

1975 నాటి ఎమర్జెన్సీ అప్రకటితంగానే ఫాసిజం రూపంతో అమలవుతుంది. ధనిక పేదలకు సమన్యాయం అంటూ పెద్దనోట్ల రద్దు, భారత్ వెలిగిపోతుందంటూ భారత భూభాగం మీద కంటే విదేశీ పర్యటనలలో మునిగి తేలుతున్న ఛాయ్‌వాలా నడవడిక, వనరుల స్వాహా, నిరుద్యోగం, రైతుల సంక్షోభం, నిత్యావసర సరుకుల ధర ఆకాశాన్ని అంటుకోవడం, నిర్లిప్తత వీడుతున్న యువతను చూసి, ఎలక్షన్ల ఒరవడి చూసిన పాలకవర్గాలు తలపట్టుకున్నాయి. అందుకే ఏ మాత్రం 'నిరసన' 'అనంగీకారం' ఉన్నా ప్రజలు ఉన్నా ప్రజల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై నిర్బంధం, మద్దతు ఇస్తున్న వారిపై కాలం నిండిన వలసపాలకుల చట్టాల సారాన్ని సరికొత్తగా నమూనాలో చేసి ఎలుగెత్తుతున్న గొంతులను బలి చేస్తున్నారు. తద్వారా సమూహాలను, యువతను బెదిరించి నిర్బంధపు దాడికి గురిచేసి ఉద్యమ స్ఫూర్తిని ఉక్కుపాదాలతో నలిపివేయడానికి ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయి.

రాజ్యం దృష్టిలో వీరి ప్రతిరూపాలకు పేరు అర్బన్ నక్సల్స్. పెన్ను పేపరు పట్టుకున్న వారు ఆయుధాలతో రాజ్యంపై తిరుగుబాటు చేస్తున్న సాయుధులయ్యారు. పేలుడు పదార్థాలను ఆఫీసు పని నిమిత్తం ఉపయోగిస్తున్న వెంకట్రావు వాటిని మావోయిస్టులకు అందజేస్తున్న 'అర్బన్ నక్సల్ దేశ అనుసంధానకర్త' అయ్యాడు. అంతమంది డిపార్టుమెంట్‌లో, సంస్థలలో ఉండగా ఇతనే ఎందుకు అయ్యాడు తీవ్రవాదిగా'?

వెంకట్రావ్ మాటల్లోనే చూద్దాం! అతను తాను నిజాయితీగానే విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నానని చెప్పుకున్నాడు. దోచుకునే సమాజాన్ని అసహ్యించుకున్నాడు. కానీ పోలీస్ వారికి అతని వద్ద ఉన్న ఇ.పి.డబ్ల్యు, ఓపెన్ లాంటి మ్యాగజైన్లు విప్లవ సాహిత్యంగాను, రోజువారీ వాడుకునే సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌లు నక్సలిజం వ్యాప్తిచెందించే సాధనాలయ్యాయి. అతను చాలా ఓపెన్‌గానే మిత్రులను కలవడానికి తమ ఆఫీస్ గెస్టుహౌస్‌లోనే దిగాడు. అయినప్పటికీ అతని పోస్టుని అడ్డుపెట్టుకుని చట్టవ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నాడని, మావోయిస్టులకు సహకరిస్తున్నాడని పోలీసులు కథలల్లారు. వివిధ రాష్ట్రాలలో నిర్వాసిత ఉద్యమాలకు అనుబంధం ఉంది అన్నందుకు ఆ రాష్ట్రాలకు నక్సల్ కోఆర్డినేటర్‌ని రాజ్యం చేసింది. డిసెంబర్ 19న అక్రమంగా అరెస్టు చేసి 23న నాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది. అతడు మంచి చదువరి. కాని ఆర్గనైజర్ కాదు. ఆ లక్షణాలు లేవు, లేకపోయినా రాజ్యం అతనికి ఏడు రాష్ట్రాలు రాసిచ్చింది.

పోలీసులతో మొదట వెంకట్రావుని చూసినపుడు ఒకటే అన్నాను. 'ఎంత ఎదిగిపోయావు నాకు తెలియకుండా' అని. అతను కూడా ఓ వెర్రి నవ్వు నవ్వి 'నేను కూడా పోలీసులతో అదే అన్నాను' అన్నాడు. 'నన్ను మీరు అనవసరంగా పెద్ద నాయకుణ్ని చేస్తున్నారు' అని అన్నాడట. ఈ విషయాలు పోలీసువారికి కూడా తెలుసు వారికి కావలసింది వెంకట్రావో, వరవరరావు గారో మరెవరో కాదు. గళం ఎత్తుతున్న నిరసన అనంగీకార గొంతుల్ని కర్కశంగా నులిమివేయడం. ప్రభుత్వం వ్యతిరేక నిర్మాణాలను దెబ్బతీయటం. రాజద్రోహం పేరుమీద పౌరసమాజాన్ని కుట్రలతో భయపెట్టి ఉద్యమ శక్తులతో సంఘీభవించకుండా ఉండడమే రాజ్యం లక్ష్యం.

అభివృద్ధి నిర్వచనానికి పెట్టుబడే ప్రమాణికంగా రూపాయికో పెరుగుదల రేటుని చూపించి ప్రజలను పాలకులు పక్కదోవ పట్టిస్తున్నారు. అభివృద్ధికి బలైన రెండవకోణంలో మిగులు మనుషులు నిర్వాసిత

ఉద్యమాలను నిర్వహిస్తున్నారు. వాటికి నా మద్దతు ఉందని అతను ఎన్నోసార్లు ప్రకటించాడు కూడా. అందుకే మైనింగ్ మాఫియా చేతిలో హత్యకు గురికాబడ్డ గోవా పోరాట యోధుడు బిస్మార్క్ డయాస్ హత్యను వ్యతిరేకించవలసిందిగా కోరాడు. తాను వెళ్లిన ప్రతి రాష్ట్రంలోను నిర్వాసిత సమస్య గురించి అధ్యయనం చేసి వారితో సంభాషణ కొనసాగించాడు. ఇవన్నీ పోలీసులముందు ఒప్పుకున్నవే. ప్రభుత్వం కుట్రతో అతన్నే 'అర్బన్ నక్సల్ దేశ అనుసంధాన కర్తగా' ప్రజాక్షేత్రంలో నిలిపింది.

అసలు మానవ హక్కుల గురించి మాట్లాడే హక్కు వ్యక్తులకు, సంస్థలకు, సమూహాలకు లేదా? తాము ఏది నమ్మితే అదే నిజమనుకునే రాజ్యం రాజ్యేతర శక్తులెన్నో ఈ పరిస్థితిని చట్టబద్ధం చేసి ప్రమాదకరమైన పద్ధతి ఉంచి జాతీయ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అనే నెపంతో న్యాయం కోసం గతంలో ఎన్నో రకాలుగా హింసిస్తున్న వాళ్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న వాళ్లకోసం, జనసముదాయాలు ప్రజలకోసం మద్దతుగా ఏ చట్టాలు లేవా?

మానవ హక్కుల ఉల్లంఘనకు నిరసనగా, అనంగీకారం కూడా ఒక అవసరమే, ఒక హక్కే అని చాటి చెప్తున్న మానవ హక్కుల కార్యకర్తలను ఆమోదించడానికి బదులు వాళ్లపట్ల ఒక శత్రుపూరితమైన వైఖరిని, రాజ్యం రాజ్యేతర శక్తులు పెంచిపోషిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన స్రవంతి నుండి పక్కకు నెట్టివేయబడ్డ ప్రజలకు న్యాయభద్రత కల్పించాల్సిన చట్టాలను పద్ధతి ప్రకారం నీరు కార్చే ప్రక్రియతో ఈ శత్రుపూరిత వైఖరి చేతులు కలిపింది.

మానవ హక్కుల కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు తమ వ్యక్తిగత భౌతిక విషయంలో ప్రమాదం ఎదుర్కొంటున్నారు. ప్రతి కదలికలపై ప్రభుత్వం నిఘా పెడుతుంది. వాటిలో భాగంగానే వరవరరావు, సుధా భరద్వాజ్ , న్యాయవాది గాడ్లింగ్ తదితరుల ఇళ్లు, ఆఫీసులపై దాడులు, వారి కుటుంబ సభ్యులపై దాడులు ప్రణాళికబద్ధంగానే జరుగుతున్నాయి. వెంకట్రావు కేసులో బిలాస్‌పూర్ కోర్టులో వాదిస్తున్నపుడు పోలీసులు కోర్టు ముందే నిర్భయంగా బాహాటంగా మా ఇంటిని, ఆఫీసుని సెర్చ్ చేస్తామని చెప్పారు.

నిరంకుశత్వాన్ని, నియంతృత్వాన్ని అధిక సంఖ్యాక హిందూజాతీయ వాదాన్ని పాలకులు ప్రజలపై రుద్దుతున్నారు. ప్రజా క్షేత్రంలో తమ కార్యకలాపాలు తగ్గించుకునో వదులుకునో పరిస్థితుల్లోకి కార్యకర్తలను నెట్టివేస్తున్నారు. అర్బన్ నక్సల్స్ మావోయిస్టు సానుభూతిపరులు అనే కాదు, దేశంలో ఏ నిరసన గళం వినిపించినా అంతే..... దేశంలో అన్ని చోట్ల ఇదే తంతు. నిన్నగాక మొన్న తూర్పు ఈశాన్య రాష్ట్రాలలో మైనింగ్ మాఫియా చేతిలో దాడికి గురయ్యి చావునుండి తప్పించుకున్న ఆగ్నెస్, మార్క్సిస్టు క్రిటిక్ హిరేన్ గోహైన్ ఇలా ఎందరో.

విచిత్రమేమిటంటే ఐక్యరాజ్యసమితి 1988లోనే మానవ హక్కుల పరిరక్షకుల డిక్లరేషన్‌ను ప్రకటించింది. దీనిలో చెప్పుకోదగినది భావస్వేచ్ఛ తాము నమ్మిన సిద్ధాంతాలకు సంఘాలను ఏర్పాటు చేసుకోవడం, సంబంధాలు ఏర్పరచుకోవడం కూడా ఉన్నాయి. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు కూడా ఇందులో ఉంది. 2000 సంవత్సరంలో ప్రత్యేక సంధాన కర్తను కూడా నియమించారు. మానవహక్కుల పరిరక్షణ బాధ్యతను కూడా ఆయా ప్రభుత్వాల మీద పెట్టింది. దొంగకే తాళం చేతులు ఇచ్చినట్లు అన్నమాట! దాని ఫలితాలను మనం చూస్తూనే ఉన్నాం.

దళారిపాలక వర్గం సామ్రాజ్యవాదులకు సంపదమీద శ్రమశక్తిపైన అధికారాన్ని పూర్తిగా పొందడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. రాజ్యాంగ అంగాలలో ఒకటైన న్యాయవ్యవస్థ ఇచ్చిన ఇస్తున్న తీర్పులు చూస్తే ఈ వర్గప్రయోజనాలు కాపాడుతున్నాయన్నది అక్షర సత్యం. న్యాయ వ్యవస్థ ఎప్పటికీ పేద వర్గాలకు సంపదను పంచి ఇవ్వమని చెప్పదు. అలాగే అర్బన్ నక్సల్స్, ప్రగతిశీల సంఘాలు పోరాడితే, ప్రకటిస్తే కూడా న్యాయవ్యవస్థ శిక్షిస్తుంది.

సమాజంలో ఎన్నో అస్తిత్వ ఉద్యమాలు వివక్ష సమాజంలో అలుముకు పోయిన వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడకుండా వాటి నిర్మూలన జరగకుండా ప్రజాతంత్ర సమాజంగా మార్చలేమని నిర్దిష్టంగా, నిర్ద్వందం గా చాటుకున్నాయి. తమవారి అభివృద్ధికై, అణచివేయుటకు విరుద్ధంగా పోరాడుతామని సంఘాలుగా, సమూహాలుగా ముందుకు వచ్చారు. సామాజిక జీవితంలో స్పందనలలో కులం పాత్ర ఉందని ఎలుగెత్తారు. నిజమే కాని ఈ సంఘాలు, వ్యక్తులు రాజ్యం ఆదివాసుల మీద ఎక్కుపెడుతున్న నిరంకుశ బాణాలను త్రిప్పికొట్టడానికి వారికి ఎందుకు మద్దతు ఇవ్వడం లేదు? ప్రత్యక్షంగా పరోక్షంగా వారి మీద జరుగుతున్న అప్రకటిత యుద్ధం అస్తిత్వ ఉద్యమాల పరిధిలోకి రాదా లేక రాజ్యానికి వ్యతిరేకంగా యుద్ధం అనవసరమనుకున్నారో? వారే చెప్పాలి.

వెంట్రావ్ తాను 'దళిత్' అని చెప్పుకోకపోయినా అతను ఈ నిచ్చెనమెట్ల సమాజం నుండి వచ్చినవాడే. అనేక దళిత బహుజన వాట్సాప్ గ్రూపులలో కూడా ఉన్నాడు. అతని అక్రమ అరెస్టు పరిస్థితి ఈ గ్రూప్స్‌లో కూడా షేర్ చేసిన ఎటువంటి ప్రతిస్పందన లేదు. కనీసం ఖండన కూడా లేదు. అయినా పుట్టుక విషయం మన చేతిలో లేనిది. డా. బాబా సాహెబ్, అంబేద్కర్ కుల నిర్మూలన కోరుకున్నాడే తప్ప. కుల స్థిరత్వం కాదు. స్పందించిన వారిలో ఈ సమాజంలో పుట్టిన కులం లక్షణాలున్న వాటిని పోగొట్టుకుని అధ్యయనం, ఆలోచన, ఆచరణ విలువలతో సామాజిక స్పృహతో స్పందించినవారే ఎక్కువ. ఇది అస్తిత్వ ఉద్యమాలకు చెక్‌గా మారాలి.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 చెప్పినట్లు చట్టం ముందు అందరూ సమానమని కుల, లింగ, బేధ వివక్ష ఉండకూడదని పని కల్పించడం రాజ్యం బాధ్యత అని ఆర్టికల్ 39లో చెప్పినట్లు దేశ సర్వసంపద వనరుల మీద పౌరులందరికీ హక్కు ఉందని, ఆర్టికల్ 25 ప్రకారం తాము నమ్ముకున్న మతాన్ని ఆచరించ వచ్చని నమ్మిన జనసమూహాలకు అండగా ఉండే ఉద్యమ శక్తులు, వ్యక్తులు నేడు సమాజానికి అవసరం. వారిని కాపాడుకోవల్సిన బాధ్యత పురోగమన అస్తిత్వ ఉద్యమాలకు ప్రథమ కర్తవ్యం కావాలి. అప్పుడే అస్తిత్వ ఉద్యమాలకు ఒక అర్థం ప్రామాణికలు ఉంటాయి. అందుకు జె.ఎన్.యు., ఎచ్.సి.యు., భీమా కొరెగావ్ ప్రాతిపదికలు కావాలి.

దేశంలో ఫాసిజం అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తోంది. గొంతెత్తిన ప్రతి వ్యక్తి అర్బన్ నక్సల్స్‌గా ముద్రవేయబడుతున్నాడు. బలవంతులకు వ్యతిరేకంగా బలహీనులు వ్యక్తం చేసే నిరసన అనంగీకారంను అణచివేయడం కూడా రాజ్యపు టెర్రరిజమే. ఇందుకు ఒకటే మార్గం ఉంది. సమాజ క్షేత్రంలో మరింతమంది అర్బన్ నక్సల్స్ తయారు కావల్సిందే. ఆందోళన, అనంగీకారం నేరం కాని సమాజం కోసం ఐఖ్యతగా ప్రతిఘటించవల్సిందే. అందులోని ఓ నాలుపోగే సహచరుడు అర్బన్ నక్సల్స్ వెంకట్రావ్.

(రచయిత న్యాయవాది) వీ

ఆదివాసుల హక్కులు - గిరిజన దర్బారు

***ఆదివాసులు అధికారులకు తమ వినతులు సమర్పించే రోజును కూడా వారికి అనుకూలంగా కాకుండా అధికారులకు వీలుగా చూసుకొని మార్చడం వారి హక్కులను కాలరాయడమే అవుతుందనీ అంటున్నారు* పొరండ్ల శ్రీనివాస్**

పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం కోటరామచంద్ర పురంలోని ఐటిడిఏ కార్యాలయంలో గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం గిరిజనులకు అనుకూలమైన, సౌకర్యమైన గిరిజన దర్బారును ప్రతి బుధవారం ఐటిడిఏలో అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ రోజున అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యి గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయాలి. ఇప్పటివరకు జరిగిన గిరిజన దర్బారుల్లో ఆదివాసుల సమస్యలు ఎన్ని నెరవేరాయనేది పక్కన పెట్టితే వారి సమస్యలను చెప్పుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు గిరిజనులు తమ సమస్యలను అధికారులకు చెప్పుకునే అవకాశాన్ని బుధవారం జరిగే గిరిజన దర్బారును సోమవారం రోజుకు మార్చారు. బుధవారం జరుపుతున్న గిరిజన దర్బారును సోమవారానికి మార్చాల్సిన అవసరం ఏమిటో వివరించలేదు, కారణం చెప్పలేదు. అధికారుల బుర్రలో పుట్టిన ఆలోచనను కాగితాలపైన పెట్టి అమలుకు పూనుకున్నారు. బుధవారం నిర్వహించడం వలన వస్తున్న ఇబ్బందులను వివరిస్తే బాగుండేది. సోమవారానికి మార్చడం వలన కలిగే అదనపు లాభం, ప్రయోజనం ఏమిటో చెప్పితే బాగుండేది.

బుధవారం జరిగే గిరిజన దర్బారును మరో రోజుకు మార్చడమంటే గిరిజన ప్రజలకు అధికారులు దొరకకుండా తప్పుకోవడమే. గిరిజనుల సమస్యల పరిష్కార బాధ్యత నుండి పారిపోవడమే. ఐటిడిఏ చుట్టు పక్కల ఉన్న గిరిజన గ్రామాల ఆదివాసులు బుధవారం కన్నాపురంలో జరిగే వారపు సంతకు వచ్చి వారికి కావాల్సిన వస్తువులను, సరుకులను కొనుకోని గిరిజన దర్బారుకు హాజరయ్యి వారి సమస్యలు తెలిపేవారు. లేదా ముందు గిరిజన దర్బారుకు హాజరయిన తర్వాత సంత చేసుకొని తమ గ్రామాలకు వెళ్లేవారు. రోడ్డు, రవాణా సౌకర్యం లేని, గిరిజన గ్రామాల నుండి కాలి నడకన ప్రైవేట్ వాహనాలపైన ఆధారపడి అధిక రేట్లు చెల్లించి చేరుకుంటారు. ఇప్పుడు ఐటిడిఏ అధికారులు తీసుకున్న నిర్ణయం వలన ప్రత్యేకించి గిరిజనులు సోమవారం రోజున రావాలి. ఈ మార్పు వల్ల ఆదివాసులు అదనంగా ఇబ్బందులు పడుతారు. ఆర్థికంగా నష్టపోతారు. స్థోమతలేని వారు, రాలేక వారి సమస్యలను చెప్పుకునే అవకాశం కోల్పోతారు.

ఐటిడిఏ అధికారులు గిరిజన గ్రామాలకు వెళ్లి ఆదివాసులను నేరుగా కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకొని పరిష్కరించాల్సింది పోయి ఆదివాసులను తమ వద్దకే గిరిజన దర్బారు పేరుతో రప్పించు కుంటున్నారు. గిరిజనులు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించడమే తప్ప తగిన స్థాయిలో సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో దర్బారు కార్యక్రమం నామమాత్రంగా మారిపోయింది. గుడ్డికన్న మెల్ల మేలు అన్న చందంగా తయారైంది. ఈ మధ్య విలీన మండలాల నిర్వాసితుల సమస్యల పేరుతో బుధవారం రోజున అధికారులు ఆదివాసులకు అందుబాటులో ఉండకుండా ఏలూరు, అమరావతికి ఏదో ఒక సాకు చెప్పి వెళ్లుతున్నారు. అసలే అంతంత మాత్రంగా జరుగుతున్న గిరిజన దర్బారులో ఉదయం వచ్చి వనతి పత్రాలు పట్టకోని వరుసలో కాల్లు నొప్పులు పుట్టిన బరించి ఆకలి వేసిన కడుపు మాడ్చుకోని సాయంత్రమైన వరుస తగ్గక అధికారులు కలువక తిరిగి గిరిజనులు వెనక్కి వెల్లుతున్నారు. ఈ పరిస్థితిలో స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం యథాతథంగా బుధవారం రోజుననే దర్బారును నిర్వహించాలని గట్టిగా అడుగుతున్నారు, నినదిస్తున్నారు.

ఆదివాసి గూడాల్లో విద్యుత్ అధికారులు చేసిన మోసం ఈ మధ్యనే వెలుగు చూసింది. ఆదివాసులకు గృహ అవసరాలకు 75 యూనిట్ల వరకు ఉచిత పథకం మొదట్లో ముచ్చటగా ఊరికి ఒకరిద్దరికి అమలు చేసిన తర్వాత యథాతథంగా విద్యుత్ అధికారులు ఆదివాసుల వద్ద కరెంట్ బిల్లులు వసూలు చేస్తూనే వస్తున్నారు. ఎస్టిలకు 75 యూనిట్లు ఉచిత పథకం గురించి అడిగితే ఎస్టి సర్టిఫికెట్లు జతపర్చాలన్నారు. సర్టిఫికెట్లు ఇవ్వమని అధికారులను అడిగితే అనేక నిబంధనలతో ఇబ్బందులు పెడుతుంటే నేటి వరకు గిరిజనులు కరెంట్ బిల్లులు కడుతూనే ఉన్నారు. ఈ మధ్య 100 యూనిట్లు ఉచితం అన్న సందర్భంగా ఐటిడిఏలో జరిగిన కోట్ల రూపాయల కుంభకోణం బైటపడ్డది. ఎస్టి సబ్ ప్లాన్ నిధుల నుండి ఆదివాసుల కరెంట్ బిల్లులు చెల్లించామని తెలిపారు. విద్యుత్ అధికారుల నుండి కంరెంట్ బిల్లుల వసూలు మానలేదు, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు వదలలేదు ఇందులోని మర్మం అధికారులకే తెలియాలి.

అదే విధంగా గిరిజన గ్రామాలకు రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేసి ఆర్‌టిసి ద్వారా రవాణా సౌకర్యం కల్పించాలని డీజిల్ ఖర్చులకు సబ్ ప్లాన్ నిధులు వాడాలని నిర్ణయించారు. గ్రామాలకు రోడ్లు వేయలేదు, రోడ్లు ఉన్న గ్రామాలకు బస్సులు నడపలేదు. రోడ్డు సౌకర్యం ఉన్న జంగారెడ్డిగూడెం నుండి గోగుమిల్లికి కొవ్వూరు నుండి రెడ్డికోపల్లికి ఒక వారం రోజులు బస్సులు నడిపి ఇప్పుడు గోగుమిల్లికి బుధవారం ఒక రోజు మాత్రమే తిప్పుతు రెడ్డికుంకాల బస్సును పూర్తిగా రద్దు చేశారు. రాబడితో ముడిపెట్టకుండా ఏజెన్సీ గ్రామాలకు బస్సులు నడపాలన్న నిర్ణయం నామమాత్రంగానైనా అమలు కాలేదు. ఐటిడిఏ నుండి ఆర్‌టిసికి ఎన్ని కోట్ల రూపాయలు చెల్లించారో ఆదివాసులకు అధికారులు చెప్పాల్సి

సోహ్రాబుద్దీన్ తీర్పు - న్యాయవ్యవస్థ స్వేచ్ఛపై మచ్చ

సోహ్రాబుద్దిన్, కౌసర్ బీల హత్య కేసులో వెలువడిన అన్యాయమైన, చట్ట వ్యతిరేకమైన తీర్పును విశ్లేషిస్తున్నారు

దుష్యంత్ దవే

2018 డిసెంబర్ 12న గ్రేటర్ ముంబయి సిటీ సివిల్, సెషన్స్ కోర్టు అడిషనల్ సెషన్స్ జడ్జి ఎస్.జె. శర్మ (తరవాత పదవీ విరమణ చేశారు) ఇచ్చిన తీర్పు న్యాయాన్ని పరిహాసం చేస్తోంది. దేశంలో న్యాయం వెలువరించడంలో చోటుచేసుకున్న చెడు పరిణామాలను అది ప్రతిఫలిస్తోంది. సోహ్రాబుద్దీన్, అతడి భార్య కౌసర్‌బీ, తులసీరామ్ ప్రజాపతి హత్యలపై రుబాబుద్దీన్, నర్మదా బాయి కేసులను తాను రూపొందించిన న్యాయసూత్రాలపై విచారించమని కేంద్ర విచారణ సంస్థ (సిబిఐ)ని సుప్రీం కోర్టు ఆదేశించింది. సుప్రీం కోర్టుని, అది పొందుపరిచిన న్యాయ సూత్రాలనే కాకుండా, పోలీసులు చేసిన ఎన్‌కౌంటర్ హత్యల విచారణకు ఏర్పడి ఉన్న న్యాయ విధానాన్ని కూడా ఈ తీర్పు అభాసుపాలు చేసింది.

358 పేజీలు ఉన్న ఈ తీర్పుని ఆసాంతం నేను చదివాను. ఇది వాస్తవాలను గుర్తించలేదని, చట్టాన్ని సరిగా అర్థం చేసుకోలేదని, మానవ ప్రాణాలకు ఏపాటి విలువ ఇవ్వలేదని చెప్పగలను.

ఈ తీర్పుని మొత్తంగా చదివితే తన ముందు ఉంచిన లిఖిత, మౌఖిక సాక్ష్యాలన్నింటినీ పట్టించుకోకుండా నిందితులను నిర్దోషులుగా ప్రకటించాలని జడ్జి కంకణం కట్టుకున్నారని స్పష్టంగా అర్థమవుతుంది. ఇబ్బందికరంగా అనిపించినవన్నీ తిరస్కరించి, ఉద్దేశపూర్వక హత్యలకూ, నిందితులకూ ఎటువంటి సంబంధం లేదనే కట్టుకథని అల్లారు. ప్రజాస్వామ్యాన్నీ, చట్టబద్ధ పాలననీ ఈ తీర్పు పరిహాసం చేస్తోందని స్పష్టంగా ఉంది.

ఈ తీర్పు ఎన్నో వైరుధ్యాల పుట్ట. ముందుగా నేర విచారణ స్మృతిలోని సెక్షన్ 197ని బలపరుస్తూ 244-259 పేరాలలో చట్టాన్ని జడ్జి చర్చించారు. కానీ, 260వ పేరాలో అసాధారణమైన అంశాన్ని పేర్కొంటూ – 'పోలీసు అధికారులైన 21 మంది నిందితులు తమ అధికార విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ఆ చర్యకు పాల్పడినట్లు గుర్తించారు, సిఆర్‌పిసి 197 సెక్షన్‌లో పేర్కొన్న ప్రయోజనం వీళ్లకి వర్తింప చేయవచ్చు... నిర్దోషులుగా ప్రకటించడానికి నిందితులు అర్హులు' అని అన్నారు.

ముగ్గురి హత్యలలో ఈ 22 మంది నిందితులు పాలుపంచుకున్నారని సందేహానికి తావులేకుండా నిరూపించే సాక్ష్యం ఏదీ లేదని అంతకు ముందు 1 నుంచి 243 పేరాలలో పేర్కొన్నదానికీ, ఈ వాదనకీ పొంతన లేదు.

'262... ఇంత తీవ్రమైన నేరంలో శిక్ష పడకుండా ఉండడం అటు సమాజంలో, ఇటు హతుల కుటుంబాలలో కలిగించే వ్యథ, అసంతృప్తి నాకు తెలుసు. అయితే, నైతిక నిబద్ధత లేదా అనుమానం కారణంగా నిందితులను న్యాయస్థానం శిక్షించడాన్ని చట్టాలు ఒప్పుకోవు. సోహ్రాబుద్దీన్, తులసీరామ్‌ల హత్యల విషయంలో ఎవరికీ శిక్ష పడలేదన్నది విచారించదగ్గ అంశం. నేర విచారణలో రుజువులు చూపించే బాధ్యత ఎప్పుడూ మారదు. ఆమోదనీయమైన సాక్ష్యాల ద్వారా అనుమానానికి తావులేకుండా తమ వాదనను నిరూపించే బాధ్యత ఎప్పుడూ ప్రాసిక్యూషన్‌దే' అని జడ్జి అన్నారు.

ఉంది. బస్సులపైన ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధపలతో నడుపుతున్న అని రాసి ఉన్నా ఎందుకు బస్సుల సౌకర్యాన్ని నిలిపి వేశారో అధికారులు ఆదివాసులకు సమాధానం చెప్పాల్సి ఉంది.

కరెంట్ మీటర్ల సమస్యపై కరెంట్ బిల్లుల సమస్యపై, రోడ్ల సమస్యపై, బస్సుల సమస్యపై, కాలనీల సమస్యపై, లోన్ల సమస్యపై ఆదివాసులకు ఉన్న అనేక సమస్యలను పరిష్కారం చేయాలని ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు పట్టించుకుని పరిష్కారానికి ఎన్నడు పూనుకోలేదు. విద్యా ఉపాధి అవకాశాలను కల్పించలేదు. 2018లో ఒక్కసారి కూడా పాలకవర్గాన్ని సమావేశం జరపలేదంటే ఐటిడిఎ అధికార్ల నిర్లక్షానికి అద్దం పడుతుంది. ఇప్పటికే ఆదివాసుల సమస్యలు వినతి పత్రాల రూపంలో గిరిజన దర్బారులో గుట్టల తీరు పెరిగి పేరుకుపోయి ఉన్నాయి. ఆదివాసులు, ప్రజాసంఘాలు ఉద్యమాలు చేసినా ఉలుకు పలుకు లేకుండా అధికారులు మొద్దు నిద్రపోతున్నారు. నిద్రలేపే మిలిటెంట్ పోరాటాలకు ఆదివాసులు ముందుకు రావాల్సిన తరునం ఏర్పడ్డది.

ఆదివాసుల హక్కుల హరించివేతలో భాగంగానే ప్రతి బుధవారం జరిగే గిరిజన దర్బారు మార్పు. ఏ విధంగాను గిరిజనులకు అనుకూలం కాని, సౌకర్యంలేని సోమవారం నిర్వహించడమంటే గిరిజన దర్బారుకు గిరిజనులను దూరం చేయడమే. డిసెంబర్ 28న ప్రజాసంఘాల నాయకత్వంలో ఆదివాసులు పెద్దఎత్తున ఐటిడిఎ కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసనను తెలియ చేసిన తమ నిర్ణయం నెగ్గించుకునే పంతంగా డిసెంబర్ 31న గిరిజన దర్బారును నిర్వహించారు. అధికారులకు అనుకూలం, సౌకర్యం చూసుకోవడమే కాని ఆదివాసులకు అనుకూలం, సౌకర్యాన్ని చూడడం లేదనడానికి ఇదే నిదర్శనం. ఆదివాసుల హక్కుల పైన కనపడకుండా జరుగుతున్న దాడీ. అధికారులను పెద్ద ఎత్తున ఆదివాసులు కలువకుండా కట్టడి చేసే కుట్ర. ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఆదివాసులు ఉద్యమాలకు సిద్దమవ్వుతున్నారు. మద్దతు తెలుపవలసిన బాద్యత మన అందరిపైన ఉన్నది.

(రచయిత అఖిల భారత రైతు కూలీ సంఘం
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్)

వీ

చట్టం గురించి విద్వాంసులైన జడ్జి గారికి తెలియదన్నది విశదమవుతోంది. పోలీసుల చేతులలో పౌరులు హతులైనప్పుడు చట్ట పరిస్థితిని సుప్రీంకోర్టు అనేక తీర్పులలో స్పష్టపరిచింది. గౌరిశంకర్ శర్మ వర్సెస్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కేసులో పోలీసు సిబ్బంది నిర్దోషులని హై కోర్టు ఇచ్చిన తీర్పును తిరస్కరిస్తూ 1990లో సుప్రీంకోర్టు వాళ్లను దోషులుగా ప్రకటిస్తూ 'ఇది తీవ్రమైన నేరం, పౌరులను కాపాడవలసిన వ్యక్తి, వాళ్లు తన కస్టడీలో ఉండగా తన యూనిఫారంని, అధికారాన్ని దుర్వినియోగం చెయ్యగూడని వ్యక్తి ఆ నేరానికి పాల్పడినప్పుడు అది మరింత తీవ్రమైన నేరం అవుతుంది. పోలీసు కస్టడీలో చావుని తీవ్రంగా పరిగణించాలి, లేకపోతే పోలీసు రాజ్యం వైపు పయనానికి సహకరించినవాళ్లం అవుతాం.' అని అన్నది.

ప్రకాష్ కదం వర్సెస్ రాంప్రసాద్ విశ్వనాథ్ గుప్తా కేసులో 2011లో ఇచ్చిన తీర్పులో సుప్రీం కోర్టు ఇంకొంచెం ముందుకు వెళ్లి ఇలా ప్రకటించింది – 'విచారణలో పోలీసులు నకిలీ ఎన్‌కౌంటర్‌కి పాల్పడినట్లు రుజువైనప్పుడు దానిని అరుదైన వాటిలో కెల్లా అరుదైన కేసుగా పరిగణించి వాళ్లకి మరణ శిక్ష విధించాలని మా అభిప్రాయం. నకిలీ 'ఎన్‌కౌంటర్లు' అన్నవి చట్టాన్ని కాపాడవలసిన వ్యక్తులు చేసిన దారుణ, ఘాతుక హత్యలు తప్ప మరొకటి కాదు.'

'పై అధికారులు లేదా రాజకీయ నాయకుల ఆదేశాలను పాటిస్తున్నామని చెప్పి 'ఎన్‌కౌంటర్' పేరుతో హత్యలు చేసే పోలీసులని, వాళ్లు ఎంత ఉన్నతస్థానంలో ఉన్నా సరే, క్షమించేది లేదని మేం హెచ్చరిస్తున్నాం. 'ఎన్‌కౌంటర్' పేరుతో ప్రజలను చంపి తప్పించుకోవచ్చు అనుకునే పోలీసులు వాళ్ల కోసం ఉరికంబం వేచి చూస్తోందని తెలుసుకోవాలి' అని కోర్టు గర్జించింది.

ఈ జడ్జిగారు దీన్నంతా పట్టించుకోలేదు, ఈ చట్టం గురించి తెలిసినట్టు కూడా లేదు. అంతేకాదు, భారత రాజ్యాంగంలో 21వ అధికరణం ఉందన్న విషయం జడ్జి గారికి తెలియకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

నిందితులు తమ విధులలో ఉన్నారని, ముగ్గురు వ్యక్తులు హత్యకు గురయ్యారని, కల్పిత ఎన్‌కౌంటర్లలో వాళ్లని చంపిన తరువాత గుజరాత్ పోలీసులు వాటి పూర్తి వివరాలు, అందులో 22 మంది నిందితులు (అంతకుముందే నిర్దోషులని ప్రకటింపబడిన ఇతరులు) నిర్వర్తించిన పాత్ర పేర్కొంటూ నమోదు చేసిన ఎఫ్ఐఆర్/ చార్జిషీట్లను తీర్పు పరిగణనలోకి తీసుకుంది. ఇంతకంటే ఏం కావాలో అంతుపట్టకుండా ఉంది.

ఇటువంటి హత్యలలో సాక్ష్యాలను అర్థం చేసుకోవడానికి సుప్రీం కోర్టు కొన్ని సూత్రాలను నిర్ద్వంద్వంగా ప్రకటించిందన్న విషయం జడ్జి గారికి తెలిసినట్లు లేదు. ఆ సూత్రాలు, పోలీసుల చిత్రహింసలు లేదా కస్టడీలో చావుల విషయంలో చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే పోలీసుల పాత్రకి సంబంధించి ప్రత్యక్ష సాక్షులు ఉంటారు. కేవలం పోలీసులే తమ అదుపులో ఉన్న వ్యక్తి ఎటువంటి పరిస్థితుల్లో చనిపోయాడో చెప్పగలుగుతారు.

అనుమానాలకు తావు ఇవ్వని రుజువులు ఉండాలని ప్రాసిక్యూషన్ అతిగా పట్టుపట్టడం, ప్రాసిక్యూటింగ్ సంస్థలే బోనులో నిలబెట్టబడి ఉన్నప్పుడు, ఒక కేసు వాస్తవ పరిస్థితులు, ప్రత్యేక సందర్భాలు గుర్తించకపోవడం వల్ల ప్రస్తుత కేసులో లాగా న్యాయం గతి తప్పుతుంది, దీనివల్ల న్యాయవ్యవస్థ అనుమానాలకు గురవుతుంది, బలహీనమవుతుంది. కాబట్టి ఇటువంటి కేసులలో న్యాయస్థానాలు వాస్తవిక దృక్పథంతోనూ, సున్నితత్వంతోనూ వ్యవహరించాలి' (మున్ని సింగ్ గౌతమ్ వర్సెస్ మధ్యప్రదేశ్ ప్రభుత్వం, (2005) 9 ఎస్.సి.సి. 631).

తన ముందున్న విషయంలో నిర్ణయం తీసుకోవడానికి కీలకమైన భారత సాక్ష్యాధారాల చట్టం, 1872, అందులోని పలు అంశాల గురించి జడ్జిగారికి ఏమాత్రం తెలిసినట్లు లేదు. దానిలోని సెక్షన్ 106, 'తెలిసిన విషయంలో వాస్తవాన్ని నిరూపించే భారం' గురించి విస్పష్టంగా పేర్కొంది. కొన్ని వాస్తవాలను నిరూపించటం ప్రాసిక్యూషన్‌కి అసాధ్యమైనప్పుడు, ప్రత్యేకించి అది నిందితులకు మాత్రమే తెలిసి ఉన్న సందర్భాలకు సెక్షన్ 106 ఉద్దేశించినదని చట్టంలో నిర్ధారణ అయి ఉంది.

1956లో శంభునాథ్ మెహ్రా వర్సెస్ అజ్మీర్ ప్రభుత్వం నుండి 2012 లోని ప్రీతిపాల్ సింగ్ వర్సెస్ పంజాబ్ ప్రభుత్వం వరకు ఈ విషయంలో చట్టం స్థిరపడి ఉంది. చివరి కేసులో, పంజాబ్‌లో మానవ హక్కుల కార్యకర్త హత్యలో పంజాబ్ పోలీసు అధికారుల శిక్షని ధృవీకరిస్తూ సుప్రీం కోర్టు ఇతర అంశాలతో పాటు ఇలా పేర్కొంది–

1. 'భారత దేశంలో పోలీసుల అకృత్యాలు ఎప్పుడూ వివాదాలకూ, చర్చకూ కారణంగా ఉన్నాయి. రాజ్యాంగంలోని 21వ అధికరణం కారణంగా ఏ రకమైన చిత్రహింస గాని లేదా క్రూరంగా, అమానవీయంగా, అవమానకరంగా ప్రవర్తించడం గాని నిషేధితం.'

2. 'అసాధారణ పరిస్థితులకు అసాధారణ పరిష్కారాలు కావాలి. ఇంతకుముందెన్నడూ రానటువంటి కేసుతో వ్యవహరిస్తున్నప్పుడు కోర్టు చట్టాన్ని వినూత్నంగా ఆవిష్కరించాలి. అసాధారణ వాస్తవిక పరిస్థితులకు అసాధారణ చర్యలు అవసరమని దృష్టిలో పెట్టుకుని సంప్రదాయానికి భిన్నమైన ఆదేశాలను జారీ చెయ్యవచ్చు.'

3. 'పోలీసు కస్టడీలో ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, ఏ రకమైన రుజువు దొరకడం కష్టం అవుతుంది.'

4. 'ప్రస్తుత కేసులో లాగా పోలీసు అకృత్యాలను సహించడం అన్నది చట్టపరిపాలనకు గండి కొట్టడాన్ని, పద్ధతి ప్రకారం దానిని అంతమొందించడాన్ని ఆమోదించడం అవుతుంది.'

స్వతంత్ర సంస్థలకు నేర పరిశోధనను అప్పగిస్తూ జారీచేసే ఆదేశాలను సమర్థిస్తూ, ఇతరాలతో పాటు ఇటువంటి హత్యలను కూడా సుప్రీంకోర్టు పేరా 33లో నమోదు చేసిందనేది ఆసక్తికరమైన విషయం. ఈ విచారణను సిబిఐకి బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలలో పేర్కొన్న తీర్పులను జడ్జి గారు తన తీర్పులో ఎక్కడా పేర్కొనకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. 2010లో రుబాబుద్దిన్ షేక్ కేసులో తీర్పు చెపుతూ సుప్రీం కోర్టు ఈ కింది విషయాన్ని నిర్ద్వందంగా పేర్కొంది.

రాష్ట్ర పోలీసు అధికారులు నేరంలో భాగం అయినప్పుడు, ఆ కేసు పరిశోధనను వాళ్లే చేపట్టినప్పుడు దాని పరిశోధనను చేపట్టమని సిబిఐ అధికారులను ఆదేశించడం సరైనదని, న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నది అందరికీ తెలిసిన విషయమే. ప్రస్తుత పరిస్థితులలో, ఈ నేరంలో రాష్ట్ర పోలీసు అధికారుల భాగస్వామ్యం ఉన్నందున మేం కళ్లు మూసుకుని కేసు పరిశోధన, చార్జిషీటుని కొనసాగించమని రాష్ట్ర పోలీసు అధికారులను ఆదేశించలేం. సరియైన, న్యాయమైన విచారణ జరగాలంటే ఈ కేసును చేపట్టమని సిబిఐని కోరాలని మేం భావిస్తున్నాం'.

నర్మదా బాయి వర్సెస్ గుజరాత్ ప్రభుత్వం కేసులో సుప్రీం కోర్టు

ఇంకా ముందుకు వెళ్లి ఇలా పేర్కొంది– తులసీరామ్ ప్రజాపతి సన్నిహితుడి హత్య విషయంలో సీనియర్ పోలీసు అధికారులు, సీనియర్ రాజకీయ నాయకుడు నిందితులన్న నేపథ్యంలో రాష్ట్ర పోలీసు విచారణ చేపడితే ప్రజలు అందులో నమ్మకం ఉంచకపోవచ్చు. చట్టబద్ధ పాలనను నిలబెట్టాలన్నా, నిందితులకు, వాళ్లు ఎంత ఉన్నత స్థాయి, హోదాలో ఉండి ఉన్నా, శిక్ష పడాలన్నా విచారణను సిబిఐకి అప్పగించడం సరైనది.'

ఉదయపూర్ జైలులో ప్రజాపతి ఉండగా తనపై పెండింగులో ఉన్న ఒక నేర విచారణలో అహ్మదాబాదు తీసుకెళ్లే సమయంలో ఎన్‌కౌంటర్‌లో తనని చంపెయ్యవచ్చని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ఎచ్ఆర్‌సి) కి, అధికారులకి వినతి పత్రం ఇచ్చాడు. అతడి ప్రాణాలను కాపాడమంటూ ఈ ఉత్తర్నాన్ని రాజస్థాన్, గుజరాత్ పోలీసు అధికారులకు ఎన్ఎచ్ఆర్‌సి పంపించింది.

కానీ, 2006 డిసెంబరు 7న, మానవ హక్కుల సంఘం కాపాడమని చెప్పినప్పటికీ, సరిగ్గా అతడు భయపడినట్లే జరిగింది. ఇక్కడ గుర్తించాల్సిన విషయం మరొకటి ఉంది. సోహ్రాబుద్దీన్, కౌసర్‌బీని చంపినప్పుడు ఉగ్రవాదుల వ్యతిరేక దళానికి డిఐజిగా ఉన్న వ్యక్తిని సరిగ్గా ప్రజాపతిని చంపడానికి ముందు సరిహద్దు దళ డిఐజిగా బదిలీ చేశారు. ఆ హత్య జరిగిన ప్రాంతం అతడి పరిధిలోనిదే. అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ దగ్గరే గృహ మంత్రిత్వశాఖ ఉంది. అమిత్ షా అదే శాఖకి రాజ్య మంత్రిగా ఉన్నారు. సోహ్రాబుద్దీన్‌ను తామే చంపామని మోదీ గుజరాత్‌లోని మంగ్రోల్‌లో బహిరంగ సభలో ఇలా అన్నారు. 'షొహ్రాబుద్దీన్‌కి తగిన శాస్తి జరిగింది.' తరవాత ప్రజలను ఇలా అడిగాడు, 'సోహ్రాబుద్దీన్ అంశంపై గుజరాత్‌లోని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. అక్రమ ఆయుధాలను, పేలుడు సామగ్రిని దాచిపెట్టిన వ్యక్తిని ఏం చెయ్యాలో అది ప్రజలకు వివరించాలి. సోహ్రాబుద్దీన్‌ని ఏం చేసి ఉండాలో మీరు చెప్పండి.'

'అతడిని చంపాలి, అతడిని చంపాలి,' అంటూ ప్రజలు అరిచారు. దానికి మోదీ ఇలా స్పందించారు, 'అదే జరిగింది. దీనికి సోనియా గాంధీ అనుమతి తీసుకోవాలా?' తీర్పు వెలువడిన తరవాత పత్రికా సమైవేశంలో వంజారా స్వయంగా ఇలా పేర్కొన్నాడు: 'ఆ ఎన్‌కౌంటర్లు చేసి ఉండకపోతే మోదీజీ భద్రతకి ముప్పు ఏర్పడి ఉండేది. గుజరాత్‌ని ఉగ్రవాద పీడిత మరో కశ్మీర్‌లాగా చేయడంలో పాకిస్తాన్ ఈపాటికి సఫలం అయి ఉండేది.' అంటే, 2002 నుంచి 2014 వరకు ముస్లింల పట్ల విద్వేషాన్ని పెంచి పోషించారు, నకిలీ ఎన్‌కౌంటర్లలో వాళ్లను వరసపెట్టి చంపడమే రాష్ట్ర విధానంగా ఉండింది.

తీర్పు వెలువడిన తరవాత ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో 29వ ప్రశ్నకు మోదీ 'వాళ్లు ఇలా ఎలా అంటున్నారు? ఇటీవల సోహ్రాబుద్దీన్ విషయంలో తీర్పు వెలువడింది. ఆ తీర్పుని చదవండి. వ్యవస్థలను ఎలా దురుపయోగం చేశారో చూడండి' అని బదులిచ్చారు,

జైట్లీ ఒక గొప్ప లాయరు. అతడిని నేను ఎంతో గౌరవిస్తాను. అయితే అతడు, 'సోహ్రాబుద్దీన్ విచారణను ఎవరు ఖూనీ చేశారు,' అంటూ 'ఇప్పుడు గొడవ చేస్తున్న వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు సిబిఐని ఎలా ఉపయోగించుకున్నారో ఒక్కసారి ఆలోచించుకోవాలి' అనడం దురదృష్టకరం. 'ఎవరూ చంపలేదు' అని స్మృతి ఇరానీ అన్నారు. 'అతడు చనిపోయాడు, అంతే,' అంటూ షేక్, 'అమిత్ షా మీద రాజకీయ కుట్రలో భాగంగా సిబిఐ దాడి చేసింది,' అని పేర్కొన్నారు.

అయితే, అధికారంలో ఉన్న వాళ్ల ప్రోద్బలంతో కేసుని పూర్తిగా తిమ్మిని బమ్మిని చేయకున్నా, పక్కదోవ పట్టించారన్నది దేశ ప్రజలకు తెలియాలి. 2012 తీర్పులో అమిత్ షాకి సుప్రీంకోర్టు బెయిల్‌ను ఆమోదిస్తూ, ఆ రెండు కేసులను ముంబయికి బదిలీ చేస్తూ 'పాలక సమితి ఈ కేసుని అప్పగించిన కోర్టు దానిని న్యాయబద్ధంగా పూర్తి చెయ్యాలి. ఈ కేసుని మొదటి నుంచి చివరివరకు ఒకే అధికారి చేపట్టేలా కూడా పాలక సమితి చూడాలి' అని స్పష్టంగా నిర్దేశించింది.

ఇందుకు విరుద్ధంగా జడ్జీల బదిలీ జరిగిందన్నది అందరికీ తెలిసిన విషయమే. అంతే కాకుండా కుటుంబ సభ్యులు సందేహాస్పదం అని పేర్కొన్న పరిస్థితులలో ఒక జడ్జి చనిపోయారు. అయితే, ఇంటర్వ్యూలోని కొన్ని భాగాలనే ఇచ్చారంటూ సుప్రీం కోర్టు దానిని తోసిపారేసింది తప్పించి ఏ దశలోనూ ఇంటర్వ్యూ కల్పితమని శంకించలేదు, అలాగే దానిని పూర్తిగా ఇవ్వమని అడగలేదు.

చివరి జడ్జిగా శర్మను నియమించడం ప్రాముఖ్యతను సంతరించుకుంది. డిసెంబర్ నాటికి పదవీ విరమణ చెయ్యాల్సిన ఆయనకి తీర్పు రాయడానికి కొన్ని వారాల పొడిగింపు ఇచ్చారు. చట్టం అంటే ఏమాత్రం అవగాహన కనబరచని ఈ జడ్జినే ఎందుకు ఎంపిక చేశారో బాంబే హైకోర్టు, పాలక సమితి జాతికి వివరణ ఇవ్వాలి. తాను ఇచ్చిన ఆదేశాలను బాంబే హైకోర్టు ఎందుకు నీరుగార్చిందో ఏదో ఒక రోజు సుప్రీంకోర్టు పరిశీలించాల్సి ఉంటుంది. ఈ తీర్పు ఏమాత్రం చెల్లదని ప్రకటించి సరైన విధంగా పూర్తి విచారణను చేపట్టాలనడానికి ఇది సరిపోదా?

సిబిఐని కాంగ్రెస్ వాడుకోలేదు. సోహ్రాబుద్దీన్ సోదరుడు, ప్రజాపతి తల్లి కోరిన మీదట ఈ కేసులను సుప్రీం కోర్టు సీబిఐకి బదిలీ చేసింది. సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు ఇవ్వాలని రాజకీయ లబ్ధి కోసం కాకుండా మానవ హక్కుల రక్షణ కోసం మాలో కొంతమందిమి కోరాం.

మోదీ ద్వారా నియమితుడైన మధ్యంతర డైరెక్టరు నేతృత్వంలోని సిబిఐ ఈ తీర్పుకి వ్యతిరేకంగా అప్పీలు ఫైలు చేస్తుందనీ, ఈ విషయంలో బాంబే హైకోర్టు న్యాయం చేస్తుందనీ ఆశిద్దాం.

(రచయిత సీనియర్ అడ్వొకేటు, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్‌కి పూర్వ అధ్యక్షులు)

(అనువాదం కె. సురేష్)

వీ

పాఠకులు ఫిర్యాదులు, సమాచారం కోసం వీక్షణం కార్యాలయానికి పనిదినాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 6.00 గంటలలోగా స్వయంగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు. మిగతా సమయాల్లో ఫోన్ చేస్తే అది ఫ్యాక్స్‌లోకి వెళ్లి మీకు జవాబు రాదు. అప్పుడు మీరు ఫోన్ ఎత్తికూడా మాట్లడడంలేదని అనుకునే అవకాశం ఉంది. ఇది గమనించగలరు. – సం.

బడుగు విద్యార్థులపై కుల, మత వివక్ష

సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు కనీస వసతులు కూడా కల్పించని పాలకులు యజ్ఞాలతో, కుల రాజకీయాలతో, అబద్ధపు ప్రచారాలతో రాజ్యమేలుతున్నారని అంటున్నారు **డా. కత్తి పద్మారావు**

రెండు రాష్ట్రాల్లో ఇద్దరు ముఖ్యమంత్రులు సంక్షేమ హాస్టళ్లను గాలికి వదిలేశారు. కెసిఆర్ రాజ్యాంగేతర శక్తిగా మారి యజ్ఞయాగాలకు ధనం ఖర్చు చేస్తూ బ్రాహ్మణులను దక్షిణలతో, దానాలతో ముంచి తేలుస్తున్నాడు. చంద్రబాబు అబద్ధపు ప్రకటనలు చేస్తూ ప్రజలను మోసగించే వ్యూహ ప్రతివ్యూహాల్లో ముందుకు వెళ్తున్నాడు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 5,765 సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి. ఇందులో ఎనిమిది లక్షల డెబ్బైవేల మంది పిల్లలు చేరి చదువుకుంటున్నారు. ఈ పిల్లలకు ఓటు లేకపోవడం వల్ల ఇద్దరు ముఖ్యమంత్రులు ఓట్లు ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందేటట్లు చూడడం వల్ల వీరు నిర్లక్ష్యానికి గురవుతున్నారు.

రెండు రాష్ట్రాల్లో రెండు లక్షలకు పైగా వార్షిక బడ్జెట్ ఉంది. కానీ సంక్షేమ హాస్టళ్లు మాత్రం 42 శాతం అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఒక్కొక్క గదిలో పదిమంది పిల్లల్ని కుక్కారు. ఒక్కొక్క బాత్‌రూమ్‌ను ముప్పై మంది దాకా ఉపయోగిస్తున్నారు. బాత్‌రూమ్‌లు ఎప్పటివో. హాస్టళ్ల క్యాంపస్‌లోకి వెళ్లితే దుర్వాసన. వంటగది అంతా ఈగల మయం. పిల్లల శరీరం నిండా గజ్జి, తామర వంటి చర్మవ్యాధులతో గోళ్లు పెంచుకొని గీకటం వల్ల రక్తపు మరకలు వారి శరీరం మీద కనపడు తున్నాయి. ఇక ఆడపిల్లలు అయితే వారు దువ్విన తల వెంట్రుకలన్నీ చుట్టలు చుట్టలుగా క్యాంపస్ నిండా కనిపిస్తాయి. ఊడ్చేవారు లేరు.

52 మంది ఆడపిల్లలు ఒక బాత్‌రూమ్‌లోనే స్నానం చేయాలి. ఈ ఐదు సంవత్సరాలు పదివేల మంది ఆడపిల్లలు ఈ దుర్భర పరిస్థితులు భరించలేక చదువు కూడా మానుకున్నారు. యాభైశాతం హాస్టళ్లకు మంచి నీళ్లు లేవు. ఇక హాస్టల్లో చదివే ఆడపిల్లలకు అయితే వందకు తొంభైతొమ్మిది మందికి రక్తం లేదు. ఉడికీ ఉడకని అన్నంతో కడుపులో నొప్పి. చింతపండు బాగా పిసికిన చారు పోయిడంతో విపరీతమైన కడుపు మంటలు, అల్సర్లు. పిల్లలకు జీవితం మీద విరక్తి కలుగుతుంది. ఇద్దరు ముఖ్యమంత్రులకు జ్ఞానం లేదు, కరుణలేదు, మానవత్వం లేదు, వాళ్లు అసలు మనుషులే కారని నివేదికలు ఘోషిస్తున్నాయి. హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాలుగు జతల బట్టలు ఇవ్వాలి. వీటిని చేనేత సహకార సంస్థల ద్వారా తీసుకుంటున్నారు. అయితే ఆ సంస్థల దగ్గర విపరీతంగా రాజకీయ లంచాలు తీసుకోవడం వల్ల విద్యార్థులకు సరైన దుస్తులు వారు ఇవ్వలేకపోతున్నారు. పిల్లల పెట్టెలకు, పళ్లాలకు, చెప్పులకు ఇచ్చిన డబ్బులన్నీ అధికారులు, రాజకీయ నాయకులు జతకలిసి కాజేస్తున్నారు. చంద్రబాబు నాయుడు మనవనికి పట్టువస్త్రాలు కట్టి, టోపీలు పెట్టి, రత్నాలతో కూడిన దండలు వేసి తిరుపతి వేంకటేశ్వర స్వామి చుట్టూ ప్రదర్శనలు చేయిస్తున్నారు. నీ పరిపాలనలో ఉన్న పిల్లలకు దుప్పట్లు లేక చలికి గజగజవణుకుతూ ఒక పిల్లవాడు ఇంకో పిల్లవాణ్ని కరుచుకొని పడుకుంటున్నారు అని నీకు తెలియదా! భారత రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తున్న శక్తులు భారతదేశంలో మోడీ, చంద్రబాబు, కెసిఆర్ ఎందుకంటే ఈ హాస్టళ్లల్లో ఎస్.సి., ఎస్.టి. పిల్లలు ఉంటారని వాళ్లకు తెలుసు. ఈ పిల్లలు చదువుకోవడం వారికి ఇష్టం లేదు. ఆరోగ్యంగా ఉండడం ఇష్టం లేదు. వాళ్లు చదువుకు శ్రమకు పనికిరాకుండా పోవాలనే దుర్బుద్ధితో వారి చదువులను ధ్వంసం చేస్తున్నారు. అంటే 2016-17 ఆర్థిక సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల వసతి గృహాలకు వినియోగించాల్సిన డబ్బు 33 శాతం ఖర్చు కాకుండా మిగిలిపోయింది. అంటే వీళ్లకు ఖర్చు పెట్టకూడదు, వీళ్లకు విద్య రాకూడదు, వీళ్లు మెరుగ్గా ఉండకూడదు, వీళ్లు కళగా ఉండకూడదు, వీళ్లు ఆరోగ్యంగా ఉండకూడదనే కులతత్వ పూరిత భావజాలం ముఖ్యమంత్రులిద్దరికి ఉంది.

ఎందుకంటే ఈ సంవత్సరం 2017-18 సంవత్సరాల్లో విషజ్వరాలతో హాస్టళ్ల నుండి పదివేల మంది విద్యార్థుల వరకు ఇళ్లకు వెళ్లిపోయారు. నలభైశాతం మందికి విరోచనాల బారినపడ్డారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్ సంస్థ వారు వసతి గృహాల్లో పిల్లలు దుర్భర దారిద్ర్యంలో మగ్గి పోతున్నారని లెక్కలు తేల్చారు. వార్డన్లు కోటీశ్వరులై పోతున్నారు. మాంసం, సరుకులు, బియ్యం అన్ని దొడ్డిదారిన వారి ఇండ్లకు వెళ్లిపోతున్నాయి. ఒక్కొక్క వార్డెన్‌కు మూడు మూడు హాస్టళ్లు అప్పజెప్పారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లంటే బందెల దొడ్లని కిటికీలు తలుపులు సరిగా లేక కుక్కలు వచ్చి అక్కడ పడుకుంటాయని, మంచాలు దుప్పట్లు లేక గచ్చు బండల మీద ఒట్టి ఒంటితో విద్యార్థులు పడుకుంటారని కాగ్, లోకాయుక్త సంస్థలు తమ రిపోర్టుల్లో పేర్కొన్నాయి. హైకోర్టు ఆరేళ్ల క్రితమే హాస్టళ్ల మీద దాఖలైన పిటీషన్ మీద విచారిస్తూ 'ఈ పిల్లలు మనుషులు కాదా, పాలకులకు మానవత్వం లేదా?' అని వ్యాఖ్యానించింది.

చంద్రబాబు మొదటి నుంచి దళిత విద్యకు సంక్షేమానికి వ్యతిరేకంగా ఉండడానికి కారణం ఆయనలోని కులతత్వమే. కెసిఆర్ కరుడుగట్టిన మతవాది. ప్రజలకు ఇంద్రలోకాలు చూపించి మళ్లీ గెలిచారు. ఇక చంద్రబాబు అన్న క్యాంటిన్లు పెట్టినా, వృద్ధాప్య పెన్షన్ వెయ్యి నుండి రెండు వేలకు పెంచినా, రైతు రక్షణ పేరుతో రైతులకు కౌలుదారులకు లబ్ధి పథకాలు పెట్టినా అవన్నీ కూడా ఓటర్లను ఆకర్షించడానికే అనేది అందరికీ అర్థం అవుతున్న విషయమే. ఓటు లేని వాళ్ల వారికి ఏ పథకం ఆయన అమలు జరపడం లేదు. అంతే కాదు స్కూళ్లు వేలకు వేలు ఎత్తివేశాడు. లైబ్రరీలను పశువుల కొట్టాలు చేశాడు. నీరు-చెట్టు పేరుతో దళితుల భూములు భూస్వాములతో ఆక్రమింప జేశాడు. రాజధానికని దళితుల భూములు అక్రమంగా కాజేశాడు. వందల ఏళ్లనాడు ఇచ్చిన ఎసైన్డ్ భూములను సొంత కులం వారిచే దురాక్రమణ చేయించాడు. ఇతర దేశ సంస్థలకు భూములమ్మి తన చేతిలో వేల కోట్ల రూపాయలు ఎన్నికల కోసం పెట్టుకొన్నాడు. రాష్ట్రంలో శిశువులను కనలేక తల్లులు, తల్లి ప్రసవంలోనే పిల్లలు వేలాది మంది చనిపోతున్నారు. వీరందరూ బడుగు జీవుల పిల్లలే కదా! ఎందుకు ఆయన దళితుల మీద కక్షపూనాడు.

అంతే కాదు కొందరు మరింత కోటీశ్వర్లు కొందరు మరింత పేదలు

అవ్వడానికి చంద్రబాబు కారణం కాదా? చంద్రబాబు పసుపు కుంకుమల పేరుతో డ్వాక్రా మహిళలకు 10 వేల ఫండ్ ఇస్తానంటున్నాడు దాని కంటే మద్యపాన నిషేధం చేస్తే కుటుంబం, ఊళ్లు బాగుపడతాయి కదా! తాను ఎన్నికల్లో గెలవడం కోసమే ఆయన బెల్టు షాపులను ఉధృతంగా పెంచుతున్నాడు. ఈ సంవత్సరంలో ఆరు లక్షల మంది లేత వయస్సులో భర్తలేని వారు కావడానికి చంద్రబాబు కారణం కాదా! రాష్ట్రంలో అపారమైన మానవ వనరులు ఉన్నాయి. 2 కోట్ల ఎకరాల భూమి సేద్యానికి ఎదురు చూస్తుంది. పేదలకు భూమి పంచడం ద్వారా సేద్యాన్ని పెంచవచ్చును. మండలానికొక పరిశ్రమ పెట్టి, చైనా, జపాన్‌లా దేశీయుల వస్తువులు ఇతర దేశాలకు ఎగుమతి చేయవచ్చును. సేవారంగాలను విస్తృతి చేసి బౌద్ధ సంస్కృతిని విస్తరించడం ద్వారా చైనా, టిబెట్, థాయిలెండ్, బర్మా, మలేషియా టూరిస్టులను ఆంధ్రాకు ఆహ్వానించవచ్చు. ప్రభుత్వ సేవా రంగం ద్వారా ఉద్యోగ కల్పన పెంచవచ్చును. గ్రామాల్లో ఉన్న బడుగు జీవులకు సెంటు భూమి లేక రోజుకు వంద రూపాయలకు లోపు ఆదాయంతో బతుకులు ఈడుస్తున్నారు. దీనికి బదులుగా సంక్రాంతి పండుగ రోజు ఆంధ్ర రాష్ట్రాన్ని కోడి పందాలతో నెత్తుటి నేలగా మార్చివేశాడు. బాబు హయాంలో పేకాట, గుండాట, తాగుడు, మత్తు మందులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఆయన బుద్ధి పూర్వకంగానే బౌద్ధ సంస్కృతి విస్తరిల్లిన చోట కుల సంస్కృతిని, కుల కక్షా సంస్కృతిని విస్తరింప చేస్తున్నారు. చంద్రబాబుకు అమరావతి సంస్కృతీ పునాదులు అర్థం కావడం లేదు. ఇది వినోద సంస్కృతి కాదు. ఇది విద్వత్ సంపన్న, సమసామాజిక సంస్కృతీ కేంద్రం. అమరావతిని వినోద వ్యాపార సంస్కృతిగా మార్చే ప్రయత్నం చేస్తున్నాడాయన. చంద్రబాబు హాస్టళ్లను నిర్లక్ష్యం చేయడం వెనుక ఆయన కరుడు గట్టిన కులతత్వం ఉంది. మొదటి నుండి ఆయన కులం పునాదుల మీద ఆయన వ్యక్తిత్వాన్ని నిర్మించుకొన్నాడు. సొంత కులం వారితో తలెత్తి మాట్లాడడం, దళితులతో తలదించి మాట్లాడడం జరుగుతుంటుంది. తన మనవడికి ఇంత ఆస్తి ఉందని ప్రకటించు కొంటున్నాడాయన. మరి బడుగు పిల్లలు దుప్పట్లు లేక చలిజ్వరాలొస్తే నీకు బాధ కలగదా! ఆయనకు హాస్టళ్ల గురించి తెలియదా! చంద్రబాబు తాను ఉదయం లేచిన దగ్గర నుండి గంట గంటకు శక్తి వంతమైన ఆహారాన్ని, ద్రవాల్ని తన మెనూలో చేర్చుకొన్నాడు. మరి రాష్ట్రం 10 లక్షల మంది 10వ తరగతి పిల్లలు ఉదయం పాఠశాలకు వెళ్లితే నీవు పెట్టే మధ్యాహ్న భోజనం తిని, రాత్రి 9 గంటల వరకు స్టడీ అవర్స్‌లో ఏ ఆహారం లేకుండా చదువుకోవడం సాధ్యం అవుతుందా నీకు పదవతరగతి పిల్లలకు పప్పుండలు, గుగ్గిళ్లు పెట్టడానికి డబ్బుల్లేవని నమ్మాలా లేక కుల ద్వేషంతో ఇది జరుగుతుందా! ఆలోచించండి.

కెసిఆర్ విద్యకు చాలా వ్యతిరేకంగా ఉన్నాడు. ఆయన ఈ రోజు చేస్తున్న పుండరీక యాగాలు చూస్తుంటే ఆయన ఈ యుగానికి సంబంధించిన వ్యక్తిగా భావించుకోవడం లేదు. ఆయన బ్రాహ్మణాధీనుడు గా ఉన్నాడు. కులాలు, మతాలు, కుల ద్వేషాలు, మత ద్వేషాలు పెరిగితేనే తనకు మేలని భావించే వ్యక్తి కెసిఆర్. ఆయనకు ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంతవరకు క్యాబినెట్ రూపొందించుకోలేదు. అంటే ఆయన కొడుకు, కూతురు, అల్లుడు తప్ప మరెవరికీ పదవులు ఉండకూడదనే ద్వేషం ఉంది. ఆయనకు విద్య గురించి, జ్ఞానం గురించి, హేతువాదం, గురించి, సాహిత్యం గురించి, అవగాహన లేదు. రాష్ట్రంలో ఉన్నత విద్య పెరిగితేనే విద్య, వైద్యం, జ్ఞానం, సాంకేతిక జ్ఞానం, విద్యుత్తు, జలవనర్లు అభివృద్ధి చెందుతాయి. అయితే దళిత బహుజనులు ఎక్కడ గొప్ప విద్యార్థులు అవుతారని విశ్వవిద్యాలయాలను తొక్కిపట్టాడు. ఆయన విశ్వవిద్యాలయాల బడ్జెట్ల కేటాయింపులు మరింత తక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలోని యూనివర్సిటీలకు కూడా తాజా బడ్జెట్‌లో నిరాశ తప్పలేదు.

ఈనాడు తెలంగాణ పల్లెలు తాగుతూ తూలుతున్నాయి. నిరుద్యోగ యువత నగరాలు, దేశాలు పట్టుకుపోతున్నారు. కెసిఆర్ అన్ని మాటలు చెబుతున్నాడు. మరి పదవ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం పిడికెడు పులిహోర పెట్టలేడా? బ్రాహ్మణులకు పట్టువస్త్రాలు, బంగారపు ఉంగరాలు వెండి గిన్నెలు యాగాల్లో దక్షణలిస్తున్నాడు. పేద విద్యార్థులు చలికి వణికి పోతున్నారు. వారికి కప్పుకోవడానికి రగ్గులు ఇవ్వవచ్చు కదా! ఎందుకు కెసిఆర్ పేద విద్యార్థులను ఆదుకోవడం లేదు. అది కుల కక్ష కాదా అని హేతువాదులు అడుగుతున్నారు. ఇకపోతే "శ్రుతిస్మృత్యుదితం ధర్మమనుతిష్ఠన్ హి మానవ: / ఇహకీర్తి మవాప్నోతి ప్రేత్యచానుత్తమం సుఖమ్" (అ–2–9వ శ్లోకం).

మానవుడు శ్రుతులందు చెప్పబడిన ధర్మము ననుష్ఠిస్తూ ఇహ లోకంబున సుఖమును పరలోకంబున మోక్షమును నొందును. స్వర్గలోకం, పూర్వజన్మ ఈ రెండింటి పునాదుల మీదనే పురోహితవర్గం ఈ అధర్మ శాసనాలను ధర్మాలుగా బోధించగలిగింది. చాతుర్వర్ణాల్లో ఉపనయన సంస్కారం మూడు వర్ణాలకే విధించబడి వారు ద్విజులైనారు. అయితే వాల్మీకి కాలానికి బ్రాహ్మణులే ద్విజులుగా లెక్కించబడి మిగిలిన వర్ణాలు తోసివేయబడినాయి. చరిత్రనొక్కసారి ఆలోచిస్తే ఎందరు శూద్రరాజులు నాశ్రయించి బ్రాహ్మణులు పొట్టపోసుకొన్నారు. ఈనాటికి శూద్రుల దానాలతోనే కదా వీరు జీవిస్తుంది. శూద్రుల దానం గైకొన్న వాడికి బ్రాహ్మణత్వమే మాసిపోతే ఈవేళ బ్రాహ్మణ వ్యవస్థే లేదని చెప్పాలి. వేదవేత్తయగు విప్రుడైనను ఈ శూద్రయాజకునికడ నుండి ఆశచే దానమును గైకొనెనేని, కాని మంటికుండ నీటిలోపడి కరిగినట్లు నశించునట? గర్భదానం, పంసవనం, సీమంతోన్నయనం, నామకరణం, అన్నప్రాసనం మొదలగు సంస్కార కర్మల పేరుతో శూద్రరాజుల దగ్గర జమిందారుల దగ్గర సమస్తదానాలు స్వీకరించినది ఉత్తమ బ్రాహ్మణులే కదా! ఈవేళ బ్రాహ్మణ కులంలో అధికులు. దీనిని బట్టి బ్రాహ్మణ బిరుదు తగిలించుకొన్న వారు తప్ప బ్రాహ్మణులు ఈ రోజున లేరు. అయినా ఊరూరికి బ్రాహ్మణ సంఘాలున్నాయి. బ్రాహ్మణ హోటళ్లు న్నాయి. బ్రాహ్మణ వీధులున్నాయి. స్మృతుల్లో చెప్పిన బ్రాహ్మణత్వం మాత్రం ఎవరిలో మనకు మచ్చుకైనా కనిపించుటలేదు. వీళ్ల బతుకు తెరువు కోసం తరానికొక ధర్మాన్ని వీళ్లు మాత్రం మార్చుకోవచ్చు. మిగిలిన వర్ణాలకు మాత్రం శాశ్వతంగా ధర్మాలు మారవు. ఇదేమీ న్యాయమో అర్థం కావడం లేదు. దుష్టనీతిని దుష్టధర్మాన్ని ప్రవచించి సామాజికాధి పత్యాన్ని వహించిన పురోహితుడు తన ధర్మాన్ని తన జాతిని, తనను ఎదిరించినవాణ్ణి క్రూరంగా శిక్షించమని శాసించాడు. ఎంతమంది విప్లవ వీరులు వీరి కర్కశ శాసన కరాళధారలకు నెత్తురులు ధారవోశారో. (కులం పునాదులు, డా. కత్తి పద్మారావు). బ్రాహ్మణులు మారే కాలాన్ని బట్టి తమ వేష భాషలు, సేవలు మార్చుకొంటూ వచ్చారు. ఇతరులను మాత్రం తమ వృత్తులు మార్చుకోవద్దని చెబుతున్నారు. దళితులు వృత్తికారులు విద్యలో అభివృద్ధి చెందకుండా ఇప్పటికీ శూద్రరాజులను ఆశ్రయించి తొక్కి వేస్తున్నారు. లౌకికవాద ప్రభుత్వంలో ఉన్న ఒక ముఖ్యమంత్రి పిల్లలకు చెందాల్సిన నెయ్యిని ఎందుకు అగ్నిలో పారబోసి వ్యర్థం చేస్తున్నారు. అది రాజ్యాంగం ప్రకారం తప్పు కాదా? ఆ యజ్ఞం మొత్తం ప్రాంతం అంతా రాజ్యాంగ విరుద్ధంగా నడిచింది. అక్కడ దళితులు గాని, స్త్రీలు గాని లేరు.

ఆధునిక యుగంలో కూడా కెసిఆర్ ఇలా యజ్ఞకాండలు నిర్వహించ డానికి రాజ్యాంగం ఒప్పుకొంటుందా? మరి రాజ్యాంగేతర శక్తిగా ఎందుకు కెసిఆర్ వ్యవహరిస్తున్నారు. ఇది తప్పని ఎందుకు లౌకిక హేతువాదులు

అభద్రత పెంచే సమాచార నిఘా

సాంకేతిక నిఘా దేశ భద్రత పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరించి ప్రజల జీవితాలను అభద్రతలోకి నెట్టి పాలకుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనానికే ఉపయోగపడుతుంది తప్ప ఇందులో ప్రజా ప్రయోజనం లేదని అంటున్నారు బైరెడ్డి సతీష్

అలల పైన నిఘా! అలలు కనే కలల పైన నిఘా! అలల పై అనురాగం చూపించే చిరుగాలి సితారా సంగీతం పై నిఘా!

నాలుగున్నర దశాబ్దాల క్రితం ఆనాటి నిఘా నిర్బంధ పరిస్థితులపై శివసాగర్ రాసిన కవిత నేటి నిరంతర రాజ్య డేగ కళ్ల నిఘాను కళ్ల ముందు ఆవిష్కరిస్తున్నది. పౌరుని ప్రతి కదలిక పైన రాజ్యపు నిఘా పరిపూర్ణంగా పరుచుకుంటున్న కాలం ఇది. ఏ నగరమో, పట్టణమో కాదు ప్రతి ఊరు, వాడ, రాస్తాలో 'మీరిప్పుడు కెమెరా నిఘా నీడలో ఉన్నారు' అని దర్శనమిచ్చే సీసీ కెమెరా మనకి కనపడుతూ అనుభవంలోకి వస్తున్నది మాత్రమే. అసలు సిసలు అంతరంగాన్ని పట్టుకునే, ఆలోచనలను నియంత్రించే నిఘాలో నిమగ్నమయినవి రాజ్య సంస్థలు. కొన్ని దశాబ్దాల క్రితం ఉద్యమకారుల పైననో, సంఘాల కార్యకర్తల పైననో నీడలా వెంటాడే నిఘా ఇవ్వాళ ప్రతి పౌరుని ముంగిట్లోకి వచ్చేసింది. అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాల సదుపాయం, వేలితో స్పృశిస్తే కళ్ల ముందు కదలాడే ప్రపంచం, నిరంతర సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు సామాజిక మాధ్యమాలు ఇవన్నీ మనుషుల జీవితాలను ఏ మేరకు సుఖమయం, సౌకర్యవంతం చేశాయో కానీ తనదంటూ ఆంతరంగిక ప్రపంచం లేకుండా బట్టబయలు చేసి బజారున పడేస్తున్నాయి.

నీ ప్రమేయం లేకుండానే నీవెవరో, నీ అలవాట్లు ఏమిటో, ఆలోచన లేమిటో, అభిప్రాయాలేమిటో ఇట్టే ఒక్క క్లిక్‌తో ప్రపంచానికి తెలిసిపోతాయి. సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు వేదిక అయినందుకే సంపదను కూడేసుకుని చిన్న కంపెనీలు కార్పొరేట్ రూపం దాల్చాయి. మరో వైపు రాజ్యాలు 'దారికి రాని' ప్రజల కదలికల్ని కట్టడి చేసే పనిలో పడ్డాయి. సార్వభౌమాధికారం, దేశ భద్రత, శాంతి భద్రతలు, శత్రు దేశాల బూచీ వంటి వాటిని అంది వచ్చిన ఆయుధాలుగా మార్చుకొని శతాబ్దాలుగా రాజ్యం బలపడుతూనే ఉంది. 'నెగెటివ్' గా ఆలోచించేవారిని 'పాజిటివ్'గా మార్చుకునే పనికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను, అన్ని ఆయుధాలను ప్రయోగిస్తూనే ఉంది. ప్రపంచంలో అన్ని దేశాలవి అవే పోకడలు అయినపుడు భారత పాలకులు భిన్నంగా ఎలా ఉంటారు? ఉండగలరు? మరీ ఒకే దేశం ఒకే ప్రజ, అఖండ వాదుల పాలనలో ప్రజలకు మరోలా ఆలోచించుకునే అవకాశం ఎలా ఇస్తారు?

ఐటి యాక్ట్ 2009 అనుసరించి గత సంవత్సరం డిసెంబర్ 20న కేంద్ర ప్రభుత్వం ఒక కార్యనిర్వాహక ఆదేశం ద్వారా10 ప్రభుత్వ ఏజెన్సీలకు పౌరుల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే సాధనాలపై కంప్యూటర్ వంటి వ్యక్తిగత పరికరాలు, మొబైల్స్, ఏ వ్యక్తి నుండి సమాచారం ఏ రూపంలో మొదలయ్యింది, ఎవరెవరికి చేర్చబడింది వంటి వివరాలపై నిరంతర నిఘాను ఏర్పర్చాలని పేర్కొన్నది. ఎక్కడినుంచి సమాచారం మొదలైనా, అది ఏ రూపంలో ఉన్నా డీకోడ్ చేసుకునేలా అనుక్షణం అప్రమత్తంగా ఉండి మూలాలను సేకరించాలని స్పష్టంగా పేర్కొన్నది. నిజానికి ప్రజల కదలికలపై, వారి కార్యాచరణపై, కమ్యూనికేషన్ వ్యవస్థ పైన నిఘా పెట్టడం నిరంతరం కన్నేసి ఉంచడం కొత్తదేమి కాదు. తాజాగా ఇవ్వబడిన అదేశాల్లో ఇంటిలిజెన్స్ బ్యూరో (ఐబి), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్ఎల్‌బి), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిఐ), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ), సిబిఐ, ఎన్ఐఎ, క్యాబినెట్ సెక్రటేరియట్, రీసర్చ్ అనాలిసిస్ వింగ్ (ఆర్ఎడబ్ల్యు), డైరెక్టరేట్ ఆఫ్ సిగ్నల్ ఇంటిలిజెన్స్, ఢిల్లీ పోలీస్ కమిషనర్ వంటి ఏజెన్సీలు ఉన్నాయి. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే హోం శాఖ, మిలిటరీ పరిధిలో లేనటువంటి ఆర్థిక, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో పనిచేసే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు, రెవిన్యూ ఇంటిలిజెన్సీ లాంటివి కూడా ప్రజల్ని నిరంతరం కాపు కాస్తాయన్నమాట. అలా అని ఈ పదిసంస్థలే కాకుండా మిగతా విభాగాలు ఈ కాపు గాసే పని చేయవని కాదు, ఫోన్ ట్యాపింగ్ చేయవని కాదు! వాటికేదో ప్రత్యేక అధికారి అనుమతి తప్పనిసరి అనే వర్తించినట్టు కాదు. అంతా షరామాములుగానే దేశమంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అనేక

మాట్లాడటం లేదు. అక్కడ ప్రజాస్వామ్యానికి విఘాతం కలగడం లేదా? సాంస్కృతిక సాంకేతిక రంగాల అభివృద్ధిలో మనం ఎక్కడున్నాం విద్యకు నిధులు తగ్గించి, పరిశోధనా విద్యార్థులకు, శాస్త్రజ్ఞాన శక్తులైన విద్యార్థులను ఎందుకు అణగదొక్కుతున్నారు. అంబేద్కర్, పూలే, మార్క్సువాదులంతా ఆలోచించవలసిన చారిత్రక అవసరం ఈనాడు ఎంతైనా ఉంది.

అంబేద్కర్ పాలకునికి సామాజిక న్యాయ దృష్టి ఉండాలని చెప్పాడు. రాజ్యాంగం బడుగుల విద్యా వ్యవస్థకు పటిష్టమైన పునాదులు ఏర్పరచింది. సంక్షేమ రాజ్యం అంటే విద్యా, వైద్య రంగాల్ని నిరంతరం ప్రజ్వలింపజేయడం. ఈనాడు కుల ద్వేషంతో లక్షల మంది యువకుల శరీర శక్తిని, మానసిక శక్తిని నిర్వీర్యం చేస్తున్న చంద్రబాబు రాజ్యాంగాన్ని నిర్వంద్వంగా నిరాకరిస్తున్నాడు. ప్రజాస్వామ్య లౌకికవాద, భావజాలంపైన తెలుగు నేలను పాలిస్తున్న ఇద్దరు ముఖ్యమంత్రులు తూట్లు పొడుస్తున్నారు. ఈ సందర్భంగా మహాత్మాపూలే, అంబేద్కర్, మార్క్స్ హేతువాద నాస్తిక వాదులంతా ముందు భావజాల యుద్ధానికి పూనుకోవాల్సి ఉంది. పునర్నిర్మాణ సంస్కృతీ వికాసానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఓటు పునాదిగా ఉన్న రాజకీయాలు, ఓట్లు లేనివారి జీవన విధ్వంసానికి పూనుకుంటున్నారనే చారిత్రక సత్యాన్ని గమనించి నూత్న సామాజిక విప్లవానికి అందరు సన్నద్ధం కావాల్సిన సమయం ఇది. చరిత్ర నియంతలను కూలుస్తుంది. ప్రజాస్వామ్య వాదులకు పట్టం గడుతుంది. వ్యక్తిత్వ నిర్మాణానికి రాజ్యాంగమే గీటురాయి..

(రచయిత సామాజిక తత్వవేత్త, వ్యవస్థాపక అధ్యక్షుడు, నవ్యాంధ్రపార్టీ)

వీ

విభాగాలు ఈ పనిలోనే నిరంతరం నిమగ్నమై ఉన్నాయి. నిఘా, ఫోన్ ట్యాపింగ్, డిజిటల్ డేటా అక్రమంగా సంపాదించడం అనే వాటిని ప్రశ్నించినప్పుడల్లా దేశ భద్రత, సార్వభౌమాధికారం, 'శత్రు' దేశాల ప్రస్తావనను ప్రభుత్వాలు చేస్తున్నాయి. ఎపుడో వలస పాలనా కాలం నాటి 1885 టెలిగ్రాఫ్ చట్టంలోని 5(2) నే ఇప్పటికీ వల్లేవేస్తూ చిన్నపాటి మార్పులతో సార్వభౌమాధికారం, ప్రజాజీవనం ప్రమాదంలో పడడం, విదేశీ సంబంధాలు దెబ్బతినేలా వ్యవహరిస్తే వారిపై చర్యలకు, నిఘా ఉంచేందుకు గానూ 1857 సిపాయి తిరుగుబాటు దరిమిలా ప్రజా ఉద్యమాన్ని అనచడానికి, తమ ఆధిపత్యాన్ని, అధికారాన్ని నిలుపుకోవడానికి బ్రిటిష్ వాళ్లు రూపొందించిన నేటి 'దేశభక్త' 'జాతీయ వాద' పార్టీలు అమలు చేస్తున్నాయి.

అనేక కాలంచెల్లిన చట్టాలను సమాధి చేస్తామని చెప్పిన మోడీ ఇలాంటి చట్టాలకు మరింత పదును పెడుతున్నారు. కనీసం ఆనాటి చట్టానికి ప్రజా అత్యవసర స్థితి, ప్రజాభద్రత వంటి సందర్భాలను చూపెట్టి ఆ చట్టాన్ని ప్రయోగించింది. డిసెంబర్, 20 నాటి ఆర్డర్‌లో అలాంటి ప్రస్తావన ఏమిలేకపోగా సాధారణ సందర్భాల్లో కూడా నిరంతరం నిఘాకు ఆస్కారం కలిగించేలా మరింత విస్తృతం చేసింది. కనీసం ఐటి యాక్ట్ సెక్షన్ 69(1)లో పొందుపర్చబడిన ప్రాతిపదికలను కూడా పొందు పరచలేదు. 1996లో పియుసిఎల్ వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు వ్యక్తిగత హక్కులు ఉల్లంఘించబడేలా నిఘా పెట్టడం కుదరదని స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితియే లేనప్పుడు ఫోన్ ట్యాపింగ్ వంటివి తలెత్తే అవకాశమే ఉండకూడదని కూడా పేర్కొన్నది. అన్నింటికీ మించి 2017 ఆగస్టులో 9 మంది సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం గోప్యత ప్రాథమిక హక్కులో అంతర్భాగం అని విస్పష్టంగా తీర్పు చెప్పింది. ఇవ్వాళ వచ్చిన 'ఆదేశం' ఆ తీర్పును ఉల్లంఘించడమే కాకుండా పౌర స్వేచ్ఛలన్నింటినీ హరించేలా ఉన్నది.

సుప్రీంకోర్టులో గోప్యతపై వాదోపవాదాలు నడుస్తున్న క్రమంలో గోప్యత ప్రాథమిక హక్కు కాదని వాదించిన ప్రభుత్వం నుండి ఇంతకంటే గొప్ప ఆదేశాన్ని ఆశించగలమా! ప్రజల హక్కులు, స్వేచ్ఛల కంటే వారు అమలు పరచాలనుకుంటున్న, నిర్మించాలనుకుంటున్న 'ఏకతా' ఎజెండానే ప్రధానం అయ్యింది. ఆధార్ విషయంలో కూడా సుప్రీంకోర్టు తీర్పుతో కొద్ది ఊరటనే లభించినప్పటికీ ఇప్పటికే ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు ఆధార్ కార్డు నిబంధన పేరుతో కోర్టు తీర్పును భేఖాతరు చేస్తూ ప్రజలను విపరీతమైన ఇక్కట్లకు గురిచేస్తున్నాయి.

పౌరుల వ్యక్తిగత డేటా భద్రత, నిర్వహణ పైన నియమించబడిన జస్టిస్ బి.ఎన్. శ్రీకృష్ణ కమిటీ కూడా ఈ దేశంలో పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని ఇంటిలిజెన్స్ వ్యవహారాల కోసం సేకరించే అధికారాన్ని ఇచ్చే సాధారణ చట్టాలేవీ లేవని స్పష్టంగా పేర్కొన్నది. ఇట్లా కార్యనిర్వాహక ఆదేశం ద్వారా 10 ప్రభుత్వ ఏజెన్సీలు ప్రజల కమ్యూనికేషన్ సాధనాలపైన నిఘా పెట్టేలా చేయడం గోప్యత ప్రాథమిక హక్కని తీర్పు వచ్చిన పుట్టుస్వామి జడ్జిమెంట్ స్ఫూర్తిని పూర్తిగా ఉల్లంఘించడమే. మరోవైపు సమాచార వినిమయానికి వేదికగా ఉన్న, సామాజిక మాధ్యమాలకు కూడలైన అంతర్జాల సర్వర్‌లను నడిపే సంస్థలను కూడా ప్రభుత్వం భయపెట్టి లొంగదీసుకొని ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరిస్తోంది. గూగుల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్ లాంటి సంస్థలు వారి వ్యాపార ప్రయోజనాల కోసం, ప్రభుత్వాల ఒత్తిడికి తలొగ్గి డిజిటల్ డేటాను దొంగచాటుగా అమ్ముకోవడమో, ఇంటిలిజెన్స్ సంస్థలకు అందివ్వడమో చేస్తున్నాయి. కేంబ్రిడ్జ్ ఎనలిటికా లాంటి సంస్థలు ఫేస్‌బుక్ వినియోగదారుల వివరాలను అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కొందరికి ప్రయోజనం కలిగించేలా వాడుకున్న వైనమంతా కూడా పాత చరిత్ర ఏమి కాదు. ఈ దేశంలో కూడా బిజెపి కాంగ్రెస్ పార్టీలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం అదే పని చేస్తున్నాయనడంలో ఎవరికీ అనుమానం ఉండాల్సిన అవసరం లేదు. అందరూ తమ ప్రయోజనాలకు అనుగుణంగా మలుచుకునే ప్రయత్నమే తప్ప కోర్ట్ తీర్పులు, ప్రజల హక్కులేవి వారికి పట్టడం లేదు.

ఈ చట్టాలు, నిఘా అదేశాలన్ని దేశ భద్రత, ప్రజా ప్రయోజనాల కోసమే అనే వాదనంతా శుద్ధ అబద్దం. దేశ భద్రత పేరు చెప్పి ప్రజల జీవితాలను మరింత అభద్రతలోకి నెట్టడమూ, మరింతగా లొంగదీసుకొనే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. ఆధార్‌తో రాజ్యం ముందు మోకరిల్లేలా ఒకవైపు ప్రయత్నం చేస్తూనే దాని అమలులో ఉన్న ఖాళీలను ఇలాంటి నిఘా ఆదేశాల ద్వారా సంపూర్ణంగా సాగిలపడేలా వ్యవహరిస్తోంది ప్రభుత్వం. వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులకు కోర్టుల నుండి భరోసా దొరికినట్టే కనిపిస్తున్న అంతా ఉత్తదనేలా ప్రభుత్వ వ్యవహారశైలి మరోరకంగా ఉన్నది. దేశంలో అరెస్ట్ చేసి అక్రమంగా జైల్లో పెట్టిన అనేక పౌర, ప్రజా ఉద్యమకారుల విషయంలో వ్యక్తిగత లేఖల రూపంలో ఉన్న వాటిలో కూడా లేని అంశాలను సృష్టించి తమ ప్రజాఉద్యమ అణచివేత ఎజెండాను ఎన్‌డిఎ ప్రభుత్వం బలంగా అమలు చేస్తున్నది. భిన్నత్వాన్ని, వైవిధ్యాన్ని, అసమ్మతి తెలిపే కనీస ప్రజాస్వామిక హక్కును గుర్తించని సంఘ్ పరివార్ ఫాసిస్ట్ ఎజెండాలో భాగంగానే ఇటువంటి ఆదేశాలు వెలువడుతున్నాయి.

అంతిమ సత్యాలని స్థిరపర్చుకున్న సనాతన ధర్మాలనే సార్వజనీనమైనవని చెప్పే సంఘ్, ఆలోచనల సంఘర్షణను సహించని అసహన సంస్కృతికి ఇది మరో నిదర్శనం. దీనికి తోడు డిఎన్ఎ ప్రొఫైలింగ్ పేరుతో ప్రజలందరి డిఎన్ఎని సేకరించాలనే చట్టాన్ని రూపొందిస్తు న్నారు. ఈ ప్రాజెక్ట్ వెనుకాల మైనారిటీలను, అనేక జాతుల ఎజెండానే దాగి ఉన్నది. ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో ముస్లింలు తప్ప ఎవరైనా వలస వచ్చినవారు ఉండొచ్చన్న పౌరసత్వ విధానాన్ని మార్చే ప్రయత్నమంతా ముస్లింల పట్ల ద్వేషం తప్ప మరొకటి కాదు.

వ్యక్తిగత సమాచార సేకరణ వ్యక్తిని నిర్దేశించుటకు, నియంత్రించుటకే కాక వ్యక్తుల ప్రవర్తనా రీతుల్ని కూడా తప్పుడు ప్రచారం ద్వారా తమ భావజాలానికి అనుగుణంగా మలచుకోవడం ద్వారా రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునే ప్రయత్నమే బిజెపి చేస్తున్నది. అద్భుతాలేవో చేయబోతున్నట్టు ఉపన్యాసాలతో ఊదరగొట్టి, ఉసూరుమనిపించే పాలన అందించడమే కాకుండా అందివచ్చిన ప్రతి అవకాశాన్ని మళ్లీ అధికార పీఠానికి అంటుకునేలా వినియోగించుకోవాలనే తాపత్రయమే ఇవ్వాళ ప్రజల కమ్యూనికేషన్ వ్యవస్థలపైన, సాధనాలపైన నిఘాను పెంచే ఆదేశాల రూపంలో వచ్చింది.

ప్రజల సాధారణ వివరాలే కాకుండా వారి వ్యక్తిగత అలవాట్లు, అభిప్రాయాలు, రాజకీయ వైఖరులు, ఆలోచనా విధానాలన్ని అంతర్జాలంలో ఏదో ఒక వేదికగా నిక్షిప్తమై ఉన్నాయి. నేడు సమాచారం ఒక సంపద. ఈ సంపదనే రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునేలా ఉపయోగించుకోవాలనేదే మోడీ ప్రభుత్వ ఉద్దేశ్యం. చెప్పుకోదగిన అభివృద్ధి విజయాలేవి లేకపోగా పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టిలతో అసంఘటిత రంగంలో ఉద్యోగాలు కోల్పోవడం, వ్యాపారాలు దెబ్బతినడం, ఉద్యోగ కల్పనలో ఘోర వైఫల్యంతో మూటగట్టుకున్న వ్యతిరేకత నుండి బయటపడే అనేక పన్నాగాల్లో కంప్యూటర్, కమ్యూనికేషన్ వ్యవస్థలపై నిఘా ఆదేశం ఒకటి మాత్రమే. ప్రశ్నిచడం పలచబడితే, తిరగబడే వారు తరిగిపోతే ఇంతకంటే ప్రమాదకర పరిస్థితినే చూస్తాము.

(రచయిత ఆంగ్ల ఉపన్యాసకులు) వీ

సందేహాలు మిగిల్చిన రాఫెల్ తీర్పు

***రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో ధరల మార్పు విషయంలో గాని, రిలయన్స్‌ను చేర్చుకోవడంలో గాని ప్రభుత్వం వ్యవహరించిన తీరు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సందేహాస్పదంగా ఉన్నాయని అంటున్నారు* ఎ.నర్సింహా రెడ్డి**

సహజంగా ఏ వాద వివాదానికైనా సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో ముగింపు రావాలి. కానీ అదేం చిత్రమో గాని నెలల తరబడి రగులుతున్న రాఫెల్ యుద్ధ విమానాల వివాదానికి సంబంధించిన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు డిసెంబర్ 14న ఇచ్చిన తీర్పు కరిమింగిన వెలగపండు సామెతను గుర్తు చేస్తోంది. మొత్తం 126 యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం అమలు త్వరలో మొదలు కాబోతున్న దశలో అర్ధాంతరంగా దాన్ని రద్దు చేసి, రక్షణ సేకరణల నిబంధనల్ని తోసిరాజని, 36 రాఫెల్ విమానాల కోసం మూడింతలకు పైగా ధరలు నిర్ధారించడంపై కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా, మాజీ పత్రిక సంపాదకులు అరుణ్ శౌరి, విఖ్యాత న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో కేసు వేశారు. తాము లేవనెత్తిన కీలక అంశాలపై న్యాయపాలిక దృష్టి సారించనే లేదు. దేశమంతా సాధారణ పరిశీలకులకు కనిపించిన ఉల్లంఘనలు సుప్రీంకోర్టుకు కనిపించలేదా అన్న సందేహం కలుగుతోంది.

ఫ్రాన్స్‌తో మోడీ సర్కార్ కుదుర్చుకున్న రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందానికి సంబంధించి ప్రభుత్వం సమర్పించిన వివరాలను సమర్థిస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు యావత్ దేశాన్ని తీవ్ర విస్మయానికి గురి చేసింది. ఎన్నో సందేహాలకు మరెన్నో ప్రశ్నలకు కేంద్రమైంది. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు సంఘం ఏర్పాటు చేయడానికి నిరాకరించడం ద్వారా సుప్రీం కోర్టు తొందరపాటు నిర్ణయం తీసుకున్నట్టు, అసంపూర్ణంగా నిర్ధారణకు వచ్చినట్టు కనిపిస్తోంది. ఈ తీర్పులోని వాస్తవాల లోపంపై అనేకమంది ఇదివరకే వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు వాస్తవాలను పరిగణలోకి తీసుకోలేదని, న్యాయపరమైన విశ్లేషణ చేయలేదన్న అభిప్రాయం ప్రజలలో బలంగా ఉంది. అత్యున్నత న్యాయస్థానం హడావుడిగా విచారణ తంతు ముగించినట్టు కనిపిస్తోంది.

రాఫెల్ ఒప్పందంలో అవకతవకలు, అక్రమాలు చోటు చేసుకున్నాయని, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తునకు ఆదేశించాలని దాఖలైన పిటిషన్లపై విచారణను ముగించేందుకు సుప్రీం చెప్పిన ఏకైక కారణం దేశ రక్షణ వ్యవస్థ గోప్యత, రాజ్యాంగరీత్యా ఆ రంగానికి ఉన్న ప్రాధాన్యత. సున్నితమైన దేశభద్రతపై రాజీపడబోమని పేర్కొన్న కోర్టు తమ విచారణలో చేసిన పరిశీలనలు, సాగిన వాదనలను బట్టి రాఫెల్ ప్రక్రియలో సందేహించడానికి, కోర్టు జోక్యానికి ఎలాంటి బలమైన కారణాలూ కనిపించలేదని పేర్కొనడం శోచనీయం. వైరుధ్యాలున్నప్పటికీ వాటి ప్రాతిపదికనే మొత్తంగా డీల్‌ను రద్దు చేయజాలమని వ్యాఖ్యానించింది. విమానాల సంఖ్య, వాటి ధర, దేశీయ భాగస్వామి ఎంపిక, సాంకేతికత, వేటిపైనా జోక్యం చేసుకోబోమని కోర్టు తనకు తాను గిరి గీసుకోవడం వెనుక ఔచిత్యమేంటో అర్థం కాదు. ఏతావాతా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారాన్ని అది కూడా సంతకం లేని పత్రాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకొని తీర్పు చెప్పిందని మాత్రం బోధ పడుతుంది.

వివాదాస్పద రాఫెల్ ఒప్పందంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్త చర్చకు దారి తీసింది. 'తప్పుతీర్పు' అన్న వ్యాఖ్యలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పలువురు న్యాయనిపుణులే ఈ రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. న్యాయ విచారణ ప్రక్రియపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా నెలకొన్న ఈ పరిస్థితికి అత్యున్నత న్యాయస్థానం తీసుకున్న వైఖరే కారణమన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 నిర్దేశించిన పరిధి ప్రకారం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేం' అని పేర్కొన్న ధర్మాసనం అదే సమయంలో 'రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు నిర్ణాయక ప్రక్రియలో అనుమానించదగ్గ అంశాలు లేవు' అంటూ మోడీ సర్కార్‌కు క్లీన్‌చిట్ ఇచ్చిన అంశాన్ని నిపుణులు ప్రస్తావిస్తున్నారు. జోక్యం చేసుకోలేమంటూనే క్లీన్‌చిట్ ఎలా ఇస్తారన్నది వారి ప్రశ్న! దీంతో పాటే మరికొన్ని అంశాల్లో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా ధర్మాసనం పేర్కొందని, అదే సమయంలో కీలకమైన కొన్ని అంశాలను విస్మరించిందన్న ఆరోపణలు వస్తున్నాయి.

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) రాఫెల్ విమానాల ధరలపై ఆడిట్ చేయగా పాక్షిక భాగాన్ని పార్లమెంట్ ముందుంచినట్టు, ప్రజా పద్దుల కమిటీ (పిఎసి) దాన్ని పరిశీలించినట్టు మోడీ సర్కార్ ఇచ్చిన తప్పుడు సమాచారమే కోర్టు నిర్ణయానికి ఆధారం కావడం విడ్డూరంగా ఉంది. కోర్టు తన తీర్పులో ప్రముఖంగా ఆధారం చేసుకున్నది కూడా ఈ తప్పుడు వాంగ్మూలమే కావడం విశేషం. అయితే కాగ్ రిపోర్టు పిఎసి, పార్లమెంట్ ముందుకు రానే లేదని స్వయాన పిఎసి చైర్మన్ మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు. అంటే కాగ్ నివేదిక పేరుతో మోడీ ప్రభుత్వం కోర్టును తప్పుదారి పట్టించిందని అర్థమవుతోంది. ఇది కచ్చితంగా మోడీ సర్కార్ కోర్టు ధిక్కారమే. దేశ రక్షణను పటిష్ఠ పర్చేందుకు 126 యుద్ధ విమానాల కొనుగోలు, సాంకేతిక బదలాయింపునకు యుపిఎ హయాంలో కసరత్తు జరగ్గా మోడీ సర్కారు పాత ప్రతిపాదనను తిరగరాసింది. విమానాలను 36కు తగ్గించింది. ఒక్కో విమానం ధర రు. 585 కోట్లు నుంచి అమాంతం రు.1,600 కోట్లకు పెంచింది. మోడీ కుదిర్చిన ఒప్పందంలో 'సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపు' లేదు. అందువలన నిజానికి విమాన ధర బాగా తగ్గి ఉండాలి. కానీ అందుకు విరుద్ధంగా అంతగా రేటు ఎందుకు పెంచారో సమాధానం లేదు.

రాఫెల్ విమానాలను సరఫరా చేసే దస్సాల్ట్ సంస్థ దేశీయ భాగస్వామిగా ఆ రంగంలో ఎలాంటి అనుభవం లేని అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్‌ను ఎంపిక చేయడం అనుమానాలకు తావిస్తోంది. రిలయన్స్‌ను ఫ్రాన్స్ ఎంపిక చేసిందని మోడీ సర్కార్ ఉటంకించగా, లేదు భారత ప్రభుత్వ సూచన మేరకే ఆ ఎంపిక జరిగిందని ఒప్పందం రోజు కీలకపాత్ర వహించిన ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు హాలెండే స్పష్టం చేశారు. ఈ వివాదాంశాలపై కోర్టు ఎందుకు దృష్టి సారించలేదు?

ధర పెంపును, విమానాల కుదింపు, సాంకేతిక బదాలయింపు రద్దు వంటి పలు సందేహాలను, సంశయాలను అలానే వదిలేసింది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (ఎచ్ఎఎల్)తో తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదే అయినా, ఆ సంస్థను కేంద్రం పక్కన పెట్టినా కోర్టు ఆ వైపు ఆలోచించనే లేదు. రక్షణ శాఖ, ఉన్నతాధికారుల అభిప్రాయాలకు కేంద్రం కనీసమాత్రమైనా విలువివ్వలేదని సదరు శాఖ నుంచి విమర్శలు వెల్లువెత్తినా అంతే. ఇలాంటి ఎన్నో ప్రశ్నలను న్యాయస్థానం దాటవేయడం ఆశ్చర్యమే.

విచారణ సమయంలో జరిగిన సంఘటనలు కూడా సర్వోన్నత న్యాయస్థానానికి వన్నె తెచ్చేవిగా లేవు. పిటిషన్ల స్వీకరణ సందర్భంగానే 'ధరలు, సాంకేతిక అంశాల జోలికి వెళ్లం' అని ధర్మాసనం తెలిపింది. అయితే, విచారణ ప్రక్రియలో వీటికి సంబంధించిన వివరాలను స్టీల్‌కవర్ లో అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటిని పరిశీలించామని ఈ కొనుగోళ్ల ప్రక్రియలో వాణిజ్య లాభం ఉందని ప్రభుత్వం తెలిపిందని తీర్పులో పేర్కొంది. ఆ వెంటనే 'ధరల వివరాలను పోల్చిచూడటం కోర్టు పనికాదు' అని వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్య చేసే ముందు ప్రభుత్వ వాదనను వినిపించడం ఎందుకో అర్థం కాదు. మళ్లీ మనసు మార్చుకుని ధరకు సంబంధించిన వివరాలన్నీ 'సీల్డ్ కవర్'లో తమకు అందజేయాలని ఆదేశించింది. తీరా ప్రభుత్వం ఆ పని చేసిన తర్వాత యుద్ధ విమానాల కొనుగోలులోని అవకతవకలను ఎత్తి చూపుతూ పిటిషన్లు దాఖలు చేసిన వారు ప్రభుత్వ వాదనను నిశితంగా ప్రశ్నించడానికి వీలు లేకుండా ప్రభుత్వ వాదనతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా న్యాయస్థానాన్ని పెడదోవ పట్టించిందా? అంటే అవుననే సమాధానం వస్తుంది. సుప్రీంకోర్టు తీర్పులోని మౌలిక వ్యాఖ్యలు గమనిస్తే ఇది కేవలం సుప్రీంకోర్టును ప్రభుత్వం దారి మళ్లించే ప్రయత్నమా లేక కోర్టును అడ్డుపెట్టుకుని దేశాన్ని దారి మళ్లించడానికి ఏకంగా మోడీ ప్రభుత్వం కోర్టును వాడుకున్నదా అన్న సందేహం కలుగకమానదు. ఇక ధరకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం 'సీల్డ్ కవర్'లో అందజేసింది కనక దాని మీద పిటిషనర్లు ప్రశ్నించడానికి అవకాశం ఇవ్వకపోవడం న్యాయస్థానం చేయవలసిన పనికాదు.

ఆయుధ సేకరణ అవసరమా కాదా అనే విషయాన్ని తేల్చడానికి సాంకేతికంగా తాము సమర్థులంకాము అని చెప్పిన న్యాయస్థానమే భారత వైమానిక దళానికి ఈ యుద్ధ విమానాలు అవసరమని వ్యాఖ్యానించడం విచిత్రమే. పేరా 22లో విచారణ సమయంలో వైమానిక దళాధికారులతో అసమగ్రమైన సంప్రదింపులు జరిపిన తర్వాత న్యాయస్థానం ఈ నిర్ధారణకు వచ్చినట్టుంది. వైమానిక దళ అధికారులు నివేదించిన అంశాలు ప్రమాణం చేసి చెప్పినవో లేదా లిఖిత రూపంలో అందజేసినవో కావు. అయినా సుప్రీంకోర్టు ఈ అంశంపై లోతైన దర్యాప్తు అవసరమని భావించలేదు. ఈ మొత్తం వ్యవహారంలో జరిగింది ఏమిటంటే ఈ వివాదం సమసిపోనూ లేదు. సత్యం వెలికి రానూలేదు. ప్రజల అనుమానాలు తీరనూలేదు. అనేక ప్రశ్నలను నివృత్తి చేయకుండానే లోతైన విచారణకు ఆదేశించకుండానే సుప్రీంకోర్టు తీర్పు ముగిసింది. దీంతో న్యాయవ్యవస్థ సామర్థ్యం అనుమానాస్పదంగా మిగిలిపోయింది.

గతంలో కాగ్ రూపొందించిన కొన్ని ముసాయిదా నివేదికలలోని అంశాలను తీవ్రమైనవిగా పరిగణించిన సుప్రీంకోర్టు ఇప్పుడు ఆ పని చేసినట్లు కనిపించలేదు. చట్టం ప్రకారం వివిధ సంస్థలు సవ్యంగా పని చేయని స్థితిలో రాఫెల్ విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయం చీకట్లో కత్తి యుద్ధం చేసినట్టుగానే ఉంటుంది. యుద్ధ విమానాల కొనుగోలులో ఏ లోపమూ లేనట్టు సుప్రీంకోర్టు భావించడమే తీర్పులో స్పష్టంగా కనిపిస్తున్న అంశం. సమగ్రమైన తీర్పు వెలువరించడానికి అవసరమైన సమాచారం అంతటినీ ఉన్నత న్యాయస్థానానికి అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నా అలా జరగలేదు. ఇలాంటి స్థితిలో కోర్టు పూర్తి సమాచారం అందించాలని అడగాల్సింది. ఈ కేసులో మరింత సమగ్రమైన తీర్పు వెలువడవలసిన అవసరం ఉందన్న అభిప్రాయం సర్వత్రా కలుగుతోంది.

పేరా 25లో "వైమానిక దళాల ప్రధానాధికారి రాఫెల్ యుద్ధ విమానాల ధరను బహిర్గతం చేయటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు". అని ప్రస్తావించిన సుప్రీంకోర్టు ముందరి పేరాల్లో ఈ విషయాలు కాగ్ నివేదిక, పిఏసి నివేదికల రూపంలో పార్లమెంట్ ముందున్నాయని చెప్పిన విషయాన్ని మర్చిపోయింది. ఒకసారి ఓ నివేదిక పార్లమెంట్‌కు సమర్పించిన తర్వాత అందులో ఉన్న వివరాలు బహిరంగ వివరాలు అవుతాయి తప్ప రహస్యాలు కావు. ఈ విషయంలో కూడా సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న అంశాలు, ఒకదానితో ఒకటి పొసగటం లేదు. ఇలాంటి పొసగని అంశాలతో ఉన్న సుప్రీం తీర్పు పరిశీలిస్తే ఈ మొత్తం వ్యవహారంలో దేశాన్ని మోసగించే మోడీ ప్రభుత్వ ప్రయత్నంలో సుప్రీంకోర్టు కూడా మోసపోయిందా అన్న ప్రశ్న తలెత్తక మానదు.

ఐఎన్‌టి ఏకగ్రీవ నిర్ణయం ప్రకారమే రాఫెల్ యుద్ధ విమానాల ధరలను నిర్ణయించినట్టు సుప్రీంకోర్టుకు కేంద్రం చెప్పిన మాటల్లో ఏ మాత్రమూ నిజం లేదని తేలింది. రాఫెల్ ఒప్పందం వెనుక దాగి ఉన్న డొల్లతనాన్ని కారవాన్ మ్యాగజైన్ ఒక కథనంలో వెలువరించింది. అందులో వాయుసేన కోసం 36 యుద్ధ విమానాల కొనుగోలు ధరల విషయంలో తొలుత ప్రకటించిన, ఆఖరుకు ఖరారుకు చేసిన ధరలకు పొంతన లేకుండా ఉందని ఐఎన్‌టిలోని కొందరు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు కారవాన్ వెల్లడించింది. 2016లో కుదిరిన ఈ ఒప్పందంలో 36 విమానాలకు బెంచ్‌మార్క్ ధరను దాదాపు రు.41,527 కోట్లుగా చూపించారు. కానీ, తుది ధర దాదాపు రు.63 వేల కోట్లుగా నిర్ణయించడంపై ఐఎన్‌టిలో అభ్యంతరం వెలువడింది. బెంచ్ మార్క్ ధర కన్నా దాదాపు రు.21,500 కోట్లను పెంచడం సమంజసం కాదని కొందరు సభ్యులు తేల్చి చెప్పారు.

ఫ్రాన్స్‌లోని దస్సాల్ట్ కంపెనీతో ఒప్పందానికి సంబంధించి ఐఎన్‌టి లోని ఆరుగురి సభ్యుల్లో నలుగురు సభ్యులు దాదాపు 10 అభ్యంతరాలను లేవనెత్తారు. అవి– 1) రాఫెల్ విమానాల కొనుగోలుకు సంబంధించి బెంచ్ మార్క్ ధరకు, చివరి ధరకు భారీ తేడా ఉంది. 2) దస్సాల్ట్ ఏవియేషన్ కంపెనీ నుంచి, పర్ఫార్మెన్స్ బ్యాంక్ నుంచి గ్యారంటీని తీసుకోలేదు. పైగా విమానాల డెలివరీ కంటే ముందే పెద్ద మొత్తంలో అడ్వాన్స్ ముట్టజెప్పేందుకు భారత ప్రభుత్వం అంగీకరించింది. ఫ్రాన్స్

ప్రభుత్వం నుంచి గానీ, దస్సాల్ట్ నుంచి గానీ ఎలాంటి ఆర్థిక భద్రతా ఒప్పందాన్ని చేసుకోకుండా అడ్వాన్స్‌ను ముట్టజెప్పడం సరైంది కాదు. 3) రాఫెల్ విమానాల డెలివరీ షెడ్యూల్ నిరాశాజనకంగా ఉంది. దీనికంటే యుపిఎ హయాంలో జరిగిన ఒప్పందంలో భాగంగా 126 యుద్ధ విమానాల డెలివరీ షెడ్యూల్ మెరుగ్గా ఉంది. 4) రాఫెల్ ఒప్పందానికి సంబంధించిన నియమ నిబంధనల కంటే 126 యుద్ధ విమానాల ఒప్పంద విధానమే మరింత స్పష్టంగా ఉంది. (పైగా ప్రదర్శన ఆధారిత గ్యారంటీ ఇప్పుడు లేనే లేకపోవడం గమనార్హం) 5) ఒప్పంద ప్రక్రియపై న్యాయమంత్రిత్వ శాఖ లేవనెత్తిన పలు అభ్యంతరాలను పక్కన బెట్టారు. 6) 126 యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంలోని 20 శాతం డిస్కౌంట్ ఆఫర్‌ను సైతం పక్కన బెట్టారు. 7) భారత యుద్ధ విమానాల సగటు ధర కంటే ఎక్కువ విలువతో రాఫెల్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. 8) భారత్‌కు నిర్ణీత సమయంలో రాఫెల్ విమానాలను డెలివరీ చేయడానికి దస్సాల్ట్ సిద్ధంగా లేదు. 9) దస్సాల్ట్ కంపెనీ ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. ఆ కంపెనీ వెల్లడించిన ఆర్థిక ఫలితాలే దీన్ని ధ్రువీకరిస్తున్నాయి. 10) దస్సాల్ట్ కంపెనీ రాఫెల్ విమానాల తయారీ కోసం ఖతార్, ఈజిప్టులతో తక్కువ ధరకే ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. కానీ, భారత్ విషయంలో మాత్రం ఎక్కువ ధరకు తయారు చేయడానికి మొగ్గు చూపడం గమనార్హం.

36 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ధరల బెంచ్‌మార్కును చివరి క్షణంలో మార్చడం ఈ వివాదంలో ఒక ముఖ్యమైన అంశం. రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన సీనియర్ అధికారుల అభిప్రాయాలను తెలుసుకోకుండా మంత్రివర్గ ఉపసంఘం అధిక ధరలను నిర్ణయించింది. బెంచ్‌మార్క్‌ను నిర్ణయించడంలో నిబంధనలను బేఖాతరు చేశారని, రక్షణ శాఖ అధికారుల సిఫార్సులను మంత్రిత్వ అభిప్రాయాలనూ కనీసం వినకుండా మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకోవడం షాక్ కలిగించిందని ఆ శాఖకు చెందిన మాజీ ఉన్నతాధికారి సుధాంశు మహంతే వ్యాఖ్యానించారు. ధరలకు సంబంధించిన మంత్రిత్వశాఖ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోలేదన్న అంశాన్ని సుప్రీంకోర్టు పట్టించుకోకపోగా ఈ విషయాన్ని కనీసం పరిశీలించడానికి కూడా ఎందుకు నిరాకరించిందన్నది చర్చనీయాంశంగా మారింది.

యుపిఎ హయాంలో 126 యుద్ధ విమానాల సంఖ్యను 36కు తగ్గించడంపై మోడీ ప్రభుత్వం ఇచ్చిన సమాచారాన్ని సుప్రీంకోర్టు యథాతథంగా స్వీకరించింది. 126 యుద్ధ విమానాలను 36కు తగ్గించే ప్రక్రియ మార్చి 2015లో ప్రారంభమైందని. ఏప్రిల్ 2015లో నూతన, అంతర్ ప్రభుత్వాల ఒప్పందం (ఐజిఎ) చేసుకున్నామని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు వివరించింది. అయితే, దీనికి సంబంధించిన ఎటువంటి ఆధారాలను ప్రభుత్వం కోర్టుకు సమర్పించలేదు. కోర్టు కూడా వీటిని అడగలేదు. నూతన ఒప్పందానికి రక్షణ మంత్రి మనోహర్ పారికర్‌ను, విదేశీ కార్యదర్శి ఎస్. జయశంకర్‌ను దూరంగా ఎందుకు ఉంచాల్సి వచ్చింది? యుద్ధ విమానాల సంఖ్యను కుదించే ప్రక్రియ ఒకవైపు జరుగుతూ ఉంటే 2015 మార్చి 28న దస్సాల్ట్ సిఇఒ ఎరిక్ ట్రాపర్ 126 యుద్ధ విమానాల సరఫరాకు సంబంధించిన ఒప్పందం 95 శాతం పూర్తయిందని ఎలా ప్రకటించారు? నూతన ఒప్పందానికి సంబంధించి ఏ ప్రక్రియ అనుసరించారు? ఎవరిని సంప్రదించారు? ఈ ప్రశ్నల్లో ఒక్కదానిని కూడా అడిగి వివరణ తీసుకునే ప్రయత్నం ధర్మాసనం చేయకపోవడం గమనార్హం. మరోవైపు 36 యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందం పూర్తిగా కొత్తదని, దీనికి పాత దానితో సబంధం లేదని ప్రశాంత్ భూషణ్, మాజీ మంత్రులు అరుణ్‌శౌరీ, యశ్వంత్‌సిన్హాలు చేసిన వాదనను కోర్టు విస్మరించింది.

వేల కోట్ల రూపాయలతో పాటు, దేశ భద్రతకు సంబంధించి చేసుకునే ఒప్పందంలో విదేశీ ప్రభుత్వ అధికారిక హామీ అత్యంత ముఖ్యమైనది. రాఫెల్ ఒప్పందంలో అటువంటి హామీ ఇవ్వడానికి ఫ్రెంచ్ ప్రభుత్వం తిరస్కరించింది. అతికష్టం మీద 'లెటర్ ఆఫ్ కంఫర్ట్‌'ను మాత్రమే పొందిన భారత ప్రభుత్వం దీనినే అధికారిక హామీగా చూపే ప్రయత్నం చేసింది. దీని ప్రకారం ఒప్పందంలోని అంశాలకు ఎటువంటి చట్టబద్ధత ఉండదు. అంతర్జాతీయ న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశమూ ఉండదు. ఇంత కీలకమైన అంశంపై ప్రభుత్వాన్ని నిలదీయడానికి బదులుగా సుప్రీంకోర్టు పూర్తిగా విస్మరించడం విస్మయం కలిగిస్తోంది. ఈ ఒప్పందం రెండు సార్వభౌమాధికారం కలిగిన ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం కాదు.

రాఫెల్ యుద్ధ విమానాల సరఫరాకు ఫ్రాన్స్ ప్రభుత్వం నుంచి ఎటువంటి హామీ లేదని, అదంతా కేవలం ఓ ప్రయివేటు సరఫరాదారుతో కుదుర్చుకున్న ఒప్పందం మాత్రమేనని స్వయంగా సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు చెప్పారు. అయినా సుప్రీంకోర్టు తీర్పు మూడో పేరాలో '2015 ఏప్రిల్ 10న 36 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు అంగీకరిస్తూ భారత్, ఫ్రాన్స్ ప్రభుత్వాల స్థాయిలో ఒప్పందం కుదుర్చుకున్నాయి. అప్పటి వరకు 36 యుద్ధ విమానాల కొనుగోలుకు భారత ప్రభుత్వం అంగీకరించలేదు. ఆ తర్వాతనే రక్షణ రంగ ఉత్పత్తుల సేకరణ మండలి 2015 మే 13న మాత్రమే 36 యుద్ధ విమానాల ఆవశ్యకతను అంగీకరిస్తూ ఓ అధికారిక ప్రకటన జారీ చేసింది" అని పేర్కొంది. 2015 మే నెలల్లో విడుదలైన ఈ ప్రకటన ఆధారంగా ఏప్రిల్ 2015లోనే ప్రధాని గానీ మరొకరు గానీ ఓ కంపెనీతో కానీ ఓ దేశంతో గానీ ఎలా ఒప్పందం కుదుర్చుకుంటారన్న మౌలిక ప్రశ్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తట్టలేదంటే నమ్మశక్యమేనా?

పేరా 4లో "సెప్టెంబర్ 2018లో ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలాండే చేసిన ప్రకటన అంటూ కొన్ని పత్రికలు వార్తలు ప్రచురించే వరకు వ్యవహారాలు సాదాసీదాగానే జరిగాయి. ఈ ప్రకటన ప్రకారం రిలయన్స్ కంపెనీని ఆఫ్‌సెట్ భాగస్వామిగా ఎంపిక చేసుకోవడంలో ఫ్రాన్స్ ప్రమేయమేమీ లేదు. భారత ప్రభుత్వమే రిలయన్స్‌ను సూచించింది." సుప్రీంకోర్టు తీర్పులో ఇలా పేర్కొనటం అంటే అప్పటి 2017లో రక్షణశాఖ నిర్వహించిన విలేకరుల సమావేశం గానీ, అనిల్ అంబానీ ఫ్రాన్స్‌కు చెందిన ఓ చిత్ర నిర్మాణ సంస్థకు నిధులు పంపటం, దస్సాల్ట్ కంపెనీ నుంచి ఖాయిలా పడిన అనిల్ అంబానీ కంపెనీకి పెట్టుబడులు రావటం వంటి విషయాలేవీ జరగలేదని దేశం నమ్మాలని సుప్రీంకోర్టు కోరుకొంటోందా లేక సుప్రీంకోర్టు నమ్మి దేశాన్ని నమ్మమంటుందా అన్న ప్రశ్నలకు ఈ తీర్పులో సమాధానం లేదు. రెండు సార్వభౌమత్వం కలిగిన ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం కాదన్న న్యాయశాఖ, రక్షణ శాఖ అభ్యంతరాలపై సుప్రీంకోర్టు దృష్టి సారించలేదు.

అనిల్ అంబానికి రాఫెల్ ఒప్పందం దక్కడం వెనుక భారత ప్రభుత్వ ఒత్తిడి ఉందన్న ఫ్రెంచ్ మాజీ అధ్యక్షుడు హోలాండే చేసిన ప్రకటనను ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదు. ఒప్పందం జరిగినప్పుడు అధ్యక్షుడిగా

ఉన్న ఆయన చెప్పిన మాటలకు నిజానికి ఎంతో విలువ ఉంది. అయితే, పత్రికల్లో వార్తలు, వ్యక్తులు చేసే ఆరోపణలను పరిగణలోకి తీసుకోలేం అంటూ ఈ అంశాన్ని ముగించడం పట్ల నిపుణులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పేరా 22లో సుప్రీంకోర్టు ఈ విచారణలో భాగంగా ఉన్నత స్థాయి వైమానిక దళ అధికారుల అభిప్రాయాలు కూడా పరిశీలించామని చెప్పింది. కానీ కోర్టులో వారిని ఎటువంటి ప్రశ్నలు అడగలేదు. వారు చెప్పింది విని పంపేశారు. అసలు ఈ రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో రక్షణశాఖ తరపున చర్చల్లో పాల్గొన్న సీనియర్ అధికారులకు బదులుగా వేరే అధికారుల అభిప్రాయాలకు సుప్రీంకోర్టు పరిమితం కావటం న్యాయవ్యవస్థ పనితీరులో ఉన్న లోపాలను సూచిస్తుంది.

బిజెపి నాయకులతో పాటు దస్సాల్ట్ సిఇఒ కూడా రాఫెల్ వ్యవహారాన్ని ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో 2012లో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా చూపడానికి ప్రయత్నించారు. ఇలా చెప్పడం ద్వారా యుపిఎ ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని కొనసాగిస్తున్నామనే భావన కలిగించడం వారి వ్యూహం. అయితే, ఆ తరువాత వారు విడిపోయారు. ఒకరి వ్యాపారాలతో మరొకరికి సంబంధం లేదు. ఈ వాస్తవాన్ని కూడా విస్మరించి ఆశ్చర్యకరంగా సుప్రీంకోర్టు తీర్పులోని 25,26 పేరాలలో ఇదే రకమైన అభిప్రాయం వ్యక్తమైంది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఏరోస్ట్రక్చర్‌ను ముఖేష్ అంబానికి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో భాగంగా పేర్కొన్నారు. నిజానికి అవి రెండు ఒకటి కావు.

యుద్ధ విమానాల తయారీలో అనుభవం ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ఎఎల్‌ను కాదనడానికి ఎక్కువ పనిగంటలు, ఒప్పంద సమస్యలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ 'దీనికి సంబంధించిన చర్చలు ముగిసి 2015లో హెచ్ఎఎల్‌తో ఒప్పందం రద్దైంది' అని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే హెచ్ఎఎల్‌తో ఉన్న సమస్యలు పరిష్కారమయ్యాయంటూ దస్సాల్ట్ చేసిన బహిరంగ ప్రకటనను కోర్టు పట్టించుకోలేదు. అదేవిధంగా హెచ్ఎఎల్ మాజీ బాస్ టి.సువర్ణరాజు భాగస్వామ్య ఒప్పందాన్ని బహిరంగ పరచాలంటూ చేసిన విజ్ఞప్తిని కోర్టు విస్మరించింది. భారత వైమానిక దళ అధికారులను పిలిపించి, సువర్ణ రాజును కూడా పిలిచి ఉంటే అనేక విషయాలు వెలుగులోకి వచ్చేవన్న వాదన వినిపిస్తోంది. రాఫెల్ ఒప్పందంలో 2013 నాటి రక్షణ రంగ సేకరణ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని పిటిషనర్లు చేసిన వాదనలను 'చిన్న ఉల్లంఘనలుగా' కోర్టు పేర్కొంది. ఇలా చెప్పడం ద్వారా చిన్న ఉల్లంఘనలని తాను పేర్కొన్న అంశాన్నే కోర్టు సందేహాస్పదం చేసిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించి పూర్తి ప్రతి విడుదలైన కాసేపటికే 'ధరల వివరాలను కాగ్‌కు ప్రభుత్వం అందించింది. వాటి ఆధారంగా కాగ్ నివేదిక రూపొందించింది. దీనిని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పరిశీలించింది. పాక్షిక నివేదికను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు' అంటూ పేర్కొన్న అంశాలపై పెద్ద దుమారమే రేగింది. వాస్తవానికి ఏ ఒక్క అంశమూ వాస్తవం కాకపోవడమే దీనికి కారణం. నిజానికి కొద్ది రోజుల కిందట ఉద్యోగవిరమణ చేసిన ఆరుగురు సీనియర్ అధికారులు రాఫెల్ విషయంలో కాగ్ ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తోందని పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే సుప్రీంకోర్టుకు తప్పుడు సమాచారం అందించిదన్నది అక్షర సత్యం.

126 విమానాల కొనుగోలు ఒప్పంద ముసాయిదాలో సాంకేతికత బదలాయింపు ఒక ముఖ్యమైన అంశం. దీనికోసం అదనంగా చెల్లించాల్సింది ఏమిలేదు. మోడీ ప్రభుత్వం కుదుర్చుకున్న 36 విమానాల కొనుగోలు ఒప్పందంలో సాంకేతిక బదలాయింపు లేదు. కానీ, ధర తగ్గకపోగా, 585 కోట్ల రూపాయల నుండి 1600 కోట్లకు పెరిగింది. ఈ విషయాన్ని కూడా కోర్టు పట్టించుకోలేదు. 20 స్క్వాడ్రన్‌లకు పైగా ఐదవ జనరేషన్ యుద్ధ విమానాలను పొరుగుదేశాలు మన సరిహద్దులో ఏర్పాటు చేసుకున్నట్టు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొంది. అయితే, రక్షణ రంగ నిపుణులు అటువంటిదేమీ లేదని స్పష్టం చేస్తున్నారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వ సమాచారంపైనే ఆధారపడి చేసినట్లైతే, ఈ విషయంలోనూ ప్రభుత్వం కోర్టును తప్పుదోవ పట్టించినట్టే అవుతుంది.

రాఫెల్ స్కాంతో ఇంతకాలం కుడితిలోపడ్డ ఎలుకలా గిలగిల్లాడిన బిజెపి కోర్టు తీర్పును ఊతం చేసుకోవచ్చునని ఆశించింది. ఎన్నో సంశయాలున్న తీర్పును తమ ప్రభుత్వానికి కోర్టు ఇచ్చిన క్లీన్‌చిట్‌గా అభివర్ణించి ప్రతిపక్షాలపై చెలరేగిపోవడం ఆత్మ వంచనే. తీర్పును అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాలను నిలువరించాలని, ప్రజలను మభ్యపెట్టాలని అమిత్‌షాతో సహా కేంద్రమంత్రులు, బిజెపి అధినాయకులు ప్రయత్నించడం రాజకీయ దివాళాకోరుతనం. శబరిమల, అయోధ్యపై కోర్టు తీర్పులను ఇదే నాయకులు ధిక్కరించారు. బిజెపి రెండు నాల్కల ధోరణికి, పచ్చి అవకాశవాదానికి ఇదే నిదర్శనం. గతంలో పలు సందర్భాల్లో సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) దర్యాప్తును కోరిన బిజెపి, రాఫెల్ దగ్గరకొచ్చేసరికి వద్దంటోంది. జెపిసి అంటే పార్టీల అభిప్రాయ వేదికగా పేర్కొని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతోంది.

రాఫెల్‌పై సుప్రీం తీర్పునకు ఇరుసుగా మారిన కాగ్ నివేదిక గురించి సుప్రీంకోర్టు తీర్పు పాఠంలో తప్పులు దొర్లాయని కోర్టులో కేంద్రం ప్రత్యేక అఫిడవిట్ వేసింది. ఒకవైపు సుప్రీం తీర్పు తమ నిజాయితీకి రుజువు అని చెప్పుకుంటూనే మరోవైపు ఆ తీర్పు పాఠంలో తప్పులున్నాయని సవరణ కోరడం బిజెపి డబుల్ గేమ్‌కు సంకేతం. రాఫెల్ వ్యవహారం లాంటి విషయాల్లో ఏదో ఒక దశలో సుప్రీంకోర్టు సవ్యమైన ప్రక్రియ అనుసరించాలి. తన పాత్ర ఏమిటో నిర్ధారించుకోవాలి.

సుప్రీంకోర్టు తీర్పులు సమతూకంతో ఉండాలా? లేక వాస్తవం బయటపెట్టేవిగా ఉండాలా? సుప్రీంకోర్టుకు న్యాయం పక్షాన నిలబడే నిబద్ధత గీటురాయి కావాలి. సుప్రీంకోర్టు వ్యవహారాన్నే పలువురు న్యాయమూర్తులు నిశితంగా పరిశీలిస్తున్న దశలో ఆ వ్యవస్థ ఆత్మపరిశీలన చేసుకోవడాన్ని వాయిదా వేయడం కుదరదు. రాఫెల్ స్కాంపై వాస్తవాలు వెలుగు చూడాలంటే జెపిసి దర్యాప్తు ఒక్కటే మార్గం. కేంద్రం అందుకు సిద్ధపడకపోతే అక్రమాలు నిజమేనని ఒప్పుకున్నట్లే ప్రజలు భావిస్తారు. ఈ మొత్తం వ్యవహారంలో లోతుపాతులు, అసలు వాస్తవాలను ప్రజలకు వెల్లడించి, దీనిపై సమగ్ర, స్వతంత్ర విచారణకు ఆదేశించేవరకూ ప్రజాబాహుళ్యంలో ఆందోళన వెల్లువెత్తుతూనే ఉంటుంది. అందువలన సుప్రీంకోర్టు సైతం తానిచ్చిన తీర్పుపై పునఃసమీక్షించాలి. లేకపోతే న్యాయస్థానాల పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది.

(రచయిత ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, రాజనీతిశాస్త్ర విద్యార్థి) వీ

పంజాబ్‌లో ఊచకోతల రాజకీయాలు

***మూడు దశాబ్దాల కింద పంజాబ్‌లోనే కాక దేశవ్యాప్తంగా సిక్కులపై దాడులు, హత్యలు రాజకీయ ప్రేరేపితమైనవేననీ, ఆనాటి ఘటన కేసును కూడా రాజకీయ స్వప్రయోజనాలకే నాయకులు వాడుకుంటున్నారనీ అంటున్నారు* లోకే రాజ్‌పవన్**

భారతదేశ చరిత్రలో పంజాబ్‌ది విలక్షణ చరిత్ర. దేశ విభజనవల్ల రెండుగా వీడిపోయిన పంజాబ్‌లోని తూర్పు భాగం భారతదేశంలో రాష్ట్రంగా ఏర్పడింది. బహుళ భాషా ప్రాంతమైన ఈ తూర్పు పంజాబ్‌లోంచి పంజాబి భాష మాట్లాడే రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని 1947 నుంచి 1966 వరకు పంజాబి సుబా ఉద్యమం జరిగింది. దీన్ని అకాలీదళ్ నడిపించింది. ఫలితంగా 1966లో ఇందిరా గాంధీ ప్రభుత్వం పంజాబ్‌ను పంజాబి భాష మాట్లాడే పంజాబ్, హింది మాట్లాడే హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లుగా విభజించింది. చండిఘడ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసి పంజాబ్, హర్యానాల రాజధానిగా చేసింది.

అయితే పంజాబ్ ఏర్పడ్డాక 1967లో గానీ, 1969లో గానీ అకాలీదళ్ స్వతంత్రంగా అధికారంలోకి రాలేకపోయిందది. పంజాబ్ సుబా ఉద్యమాన్ని బలపరచినట్లు నటించిన జనసంఘ్‌తో కలిసి అధికారాన్ని పంచుకున్నది. పంజాబ్‌లో భావజాల పరంగా, మత పరంగా ఏనాడైనా విరుద్ధంగా ఉండే సిక్కు, హిందూమత భావజాల ప్రతినిధులు అధికారాన్ని పంచుకోవడం పంజాబ్‌లో ఒక విచిత్రమైన ఘటన. 1971లో కాంగ్రెస్ పార్టీ పంజాబ్‌లో అధికారాన్ని చేజిక్కించుకుంది.

ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం: 1973 అక్టోబర్‌లో అకాలీదళ్ వర్కింగ్ కమిటీ ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానం ముఖ్యాంశాలేమిటంటే చండిఘడ్‌ను భారత ప్రభుత్వం పంజాబ్‌కు ఇవ్వాలి. ఇతర రాష్ట్రాలలో ఉన్న పంజాబి భాష మాట్లాడే ప్రాంతాలను పంజాబ్‌కు ఇవ్వాలి. సైన్యంలో సిక్కుల సంఖ్యను పెంచాలి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రక్షణ, విదేశీ వ్యవహారాలు, కరెన్సీ, సాధారణ పరిపాలనలను మాత్రమే చూసుకోవాలని, మిగతా శాఖలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందని, ఆ దిశగా నిజ సమాఖ్య సూత్రాల ఆధారంగా రాజ్యాంగాన్ని సవరించాలనేది తీర్మానంలోని ముఖ్యాంశాలు. ఇవన్నీ కూడా ఖాల్సా (సిక్కు సోదరభావం) పంథ్ (సమాజం) మౌలిక భావనలేనని అకాలీదళ్ చెప్పుకొచ్చింది. అయితే అప్పటికే ఎన్నికలలో గెలిచి ఎకదురులేకుండా మారి, ఎమర్జెన్సీ దిశగా ఏకవ్యక్తి పాలనవైపు నడుస్తున్న ఇందిరా గాంధీ ఈ తీర్మానాన్ని లక్ష్యపెట్టలేదు. పైగా ఎమర్జెన్సీలో వేల మంది అకాళీలను నిర్బంధించింది. ఎమర్జెన్సీ తర్వాత 1977లో అకాలీదళ్ పంజాబ్‌లో అధికారంలోకి రాగానే ఈ తీర్మానంలోని డిమాండ్లకు మరిన్ని కొత్త డిమాండ్‌లు చేర్చింది. ఈ కొత్తవాటిలో ముఖ్యమైనవి – దేశ విభజనలో పాకిస్తాన్ పంజాబ్‌కు జీలం, చినాబ్ నదులను కోల్పోయి మిగిలిన మూడు నదులైన రావి, బియాస్, సట్లెజ్‌లను మూడు రాష్ట్రాలతో కలిసి పంచుకుంటూ వస్తున్నందున నదీ జలాల్లో తమకు పెద్ద వాటా కావాలనేది, సిక్కుల పవిత్ర స్వర్ణ దేవాలయం ఉన్న అమృత్‌సర్‌ను పవిత్ర నగరంగా పేరు మార్చాలనేది.

బింద్రన్ వాలే ప్రాదుర్భావం: నిరంకారిలు సాంప్రదాయక మత భావాలకు వ్యతిరేకులు. జీవించి ఉన్న గురువులో వాళ్లు విశ్వాసముంచుతారు. 1978 ఏప్రిల్‌లో వీళ్లు అమృత్‌సర్‌లో సమావేశం నిర్వహించారు. అయితే దీనివల్ల పవిత్ర నగరం అపవిత్రమైపోతున్నదని కొందరు మత పూజారులు వ్యతిరేకించగా, దానికి నాయకత్వం వహించినవాడు జర్నైయిల్ సింగ్ బింద్రన్ వాలే. ఇతను ఒక మతబోధకుడు. హిందువుల చేతిలో వివక్షకు గురవుతూ బతికే బానిసలుగా సిక్కులను చెప్తూ సిక్కులలో హిందూ వ్యతిరేక ఆగ్రహావేశాలను కలిగించాడు. ఇక నిరంకారి సమావేశం జరుగుతున్నప్పుడు బింద్రన్ వాలే చేసిన రెచ్చగొట్టే ప్రసంగం వల్ల ప్రభావితమైన ఒక సిక్కుల గుంపు నిరంకారి సమావేశంపై దాడి చేసింది. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1920లలో సాగిన బబ్బర్ అకాలీ ఉద్యమం నుంచి పేరును తీసుకుని 1978లో తల్విందర్ సింగ్ సర్మర్, జితేందర్ సుఖ్‌దేవ్ సింగ్ బబ్బర్‌లచే అఖండ క్రాంతి జాత శాఖగా ఏర్పడ్డ బబ్బర్ ఖల్సా, ఈ బింద్రన్ వాలే 'వెళ్లి ముక్కలుగా నరకండి' అని చేసిన ఉపన్యాసంతో నిరంకారిలపై దాడిచేసింది.

నిజానికి బింద్రన్ వాలేను అకాలీదళ్‌కు వ్యతిరేకంగా పోటీగా రంగంలోకి తెచ్చినవాళ్లు సంజయ్‌గాంధీ, జైల్‌సింగ్‌లే. కానీ ఆ తర్వాత బింద్రన్ వాలే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మారిపోయాడు. ఒకవైపు అకాలి నాయకుడు హర్‌చరణ్ సింగ్ లొంగొవాల్ స్వర్ణ దేవాలయంలో చేరి ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం అమలు చేసేలా నిరసనలకు రూపకల్పన చేస్తుండగా, మరోవైపు దేవాలయం మరో భాగం నుంచి బింద్రన్ వాలే మాఫియాను తయారు చేసుకుని ఉన్నాడు.

1983 ఏప్రిల్ 22న సిక్కు పోలీస్ ఉన్నతాధికారి ఎ.ఎస్. అత్వాల్ స్వర్ణ దేవాలయం బయట హ్యాతకు గురికావడం, అక్టోబర్ 5న ఉగ్రవాదులు హైవేపై బస్సును ఆపి హిందువులను చంపడంతో అక్టోబర్ 6న పంజాబ్‌లో తమ స్వంత ప్రభుత్వాన్ని రద్దుపరిచి కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. అయినా హింసాత్మక చర్యలు ఆగలేదు.

బింద్రన్‌వాలే స్వర్ణ దేవాలయం దగ్గర్లోని అంతటి ప్రముఖమైన అఖల్ తక్త్‌కు మకాం మార్చాడు. ఖలిస్తాన్ కోసం అడగను, కానీ వస్తే వద్దనను అనేవాడు. ఇందిరా గాంధీ బ్రాహ్మణ పండితుని కూతురు అని హేళన చేశాడు. తాను ఇందిరను కలవను, కాని ఆమె నన్ను కలవాలంటే ఇక్కడకు రావచ్చును అనేవాడు. హిందువులు వస్తే టి.వి. యాంటెన్నాలతో తలపై బాదమనేవాడు. సిక్కుల వీర చరిత్రలను చెప్పేవాడు. అట్లా బింద్రన్‌వాలే అతివాద సిక్కు భావజాల ప్రచారం చేశాడు.

ఆపరేషన్ బ్లూస్టార్: 1984 ఏప్రిల్‌లో ఒక పోలీస్ అధికారి, మేలో సంపాదకుడు జగత్ నారాయణ్ కుమారుడు రమేశ్ చందర్‌లు హత్యకు గురయ్యారు. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధంలో బంగ్లాదేశ్ ముక్తి వాహినికి శిక్షణనిచ్చిన మేజర్ జనరల్ ఘాబేగ్‌సింగ్ బింద్రన్‌వాలేకు సహాయంగా స్వర్ణ దేవాలయంలో చేరి దాన్ని దుర్గమమైన కోటగా మార్చాడు. ఇక కేంద్ర ప్రభుత్వం ఘాబేగ్ శిష్యుడైన జనరల్ బ్రార్‌ను సన్నద్ధం చేసి 1984 జూన్ 5–6 తేదీలలో స్వర్ణ దేవాలయంపై దాడిని

నిర్వహించింది. సిఆర్‌పిఎఫ్ స్వర్ణ దేవాలయాన్ని స్వాధీనపరుచుకుని జరిపిన కాల్పుల్లో బింద్రన్‌వాలే మరణించాడు. ఈ ఆపరేషన్ బ్లూస్టార్‌లో ప్రభుత్వ గణాంకాల ప్రకారం సైన్యం 79 మంది, ఉగ్రవాదుల వైపు 492 మంది మరణించారు. కానీ సైనికులు 500 మంది, 3 వేల మంది సాధారణ ప్రజలు మరణించి ఉంటారని అంచనా. పవిత్ర మత స్థలంపై దాడి, సాధారణ ప్రజలను చంపడం అనే కారణాలతో ఈ చర్యను నిరసిస్తూ కాంగ్రెస్ అనుకూల వర్గాలలోని వాళ్లే చాలా నిరాశలకు గురయ్యారు. అప్పటికి కాంగ్రెస్ అనుకూలంగా ఉన్న రచయిత కుష్వంత్ సింగ్ తన పద్మవిభూషణ్ అవార్డును వెనక్కి ఇచ్చివేశాడు. కాంగ్రెస్ నాయకుడు అమరీందర్ సింగ్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి శిరోమణి అకాళీదళ్‌లో చేరాడు.

ఇందిరా గాంధీ హత్య: ఆపరేషన్ బ్లూస్టార్‌తో సాధారణ సిక్కులను వేలకొద్దిగా చంపడం, పవిత్ర స్వర్ణ దేవాలయంపై యుద్ధ ట్యాంకులతో దాడి చేయడం వంటి చర్యలు సిక్కు ప్రజలలో ఆగ్రహం తెప్పించాయి. అది సిక్కు మతంపై దాడిగా వాళ్లు భావించారు. ఇందిరా గాంధీ అంగరక్షకులుగా ఉన్న సిక్కులను మార్చమని ఆమెకు చెప్పగా, 'మనం లౌకిక వాదులం' అని జవాబిచ్చిన ఇందిరా గాంధీ తన అంగరక్షకుల చేతిలోనే హత్యకు గురైంది. అంతకుముందే స్వస్థలానికి వెళ్లివచ్చి అక్కడి ప్రజల మానసిక గాయాలను చూసివచ్చిన సత్వంత్‌సింగ్, బియాంత్ సింగ్‌లు ఆపరేషన్ బ్లూస్టార్ జరిపినందుకుగాను 1984 అక్టోబర్ 31న ఇందిరా గాంధీని కాల్చి చంపారు. అందులో బియాంత్ సింగ్‌ను ఇతర అంగరక్షకులే కాల్చి చంపగా, తర్వాత సత్వంత్ సింగ్‌కు ఉరిశిక్ష ఉడ్డది. ఇందిరా గాంధీ మరణవార్త తెలియగానే దేశంలోని కాంగ్రెస్ పెద్దలు, కార్యకర్తలు వాళ్ల కిరాయి సైన్యం విపరీతంగా రెచ్చిపోయి దేశంలో మారణహోమం సృష్టించారు.

కాంగ్రెస్ పాత్ర: ఇందిరా గాంధీ చనిపోగానే ఢిల్లీలో, దేశంలోని ఇతర ప్రాంతాలలో విపరీతమైన హింస చెలరేగింది. ఈ హింసను ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మార్గదర్శకత్వంలో కిరాయి మూకలు నిర్వహించాయి. అక్టోబర్ 31న ఎయిమ్స్ పరిసరాలలో 'రక్తానికి రక్తమే జవాబు' అంటూ నినాదాలిస్తూ మూకలు తయారైనాయి. సాయంత్రం రాష్ట్రపతి జైల్‌సింగ్ అక్కడికి రాగానే అతని కారుపై మూకలు రాళ్లు రువ్వాయి. అది మొదలు సిక్కులను లక్ష్యంగా చేసుకుని దాడులు ప్రారంభించారు. బస్సుల్లోంచి, కార్లలోంచి సిక్కులను బైటకు లాగి దాడులు చేశారు. ఆ రాత్రి కాంగ్రెస్ నాయకులు స్థానిక మూకలకు డబ్బులు, ఆయుధాలు సరఫరా చేశారు. కాంగ్రెస్ నాయకుడు శ్యాంత్యాగి ఇంట్లో సమావేశమై అతని సోదరుడు బూప్ త్యాగికి డబ్బులిస్తూ అప్పటి సమాచార ప్రసార మంత్రి ఎచ్.కె.ఎల్. భగత్ 'ఈ రెండు వేల రూపాయలు మద్యం కోసం తీసుకో. నేను చెప్పింది చేయి. అంతా నేను చూసుకుంటాను' అని హామీ ఇచ్చాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులు బల్వన్‌కోకర్, బ్రహ్మానంద్ గుప్తా, పి.కె. త్రిపాఠి తదితరులు మూకలకు కిరోసిన్ సరఫరా చేశారు. ఎక్కడికక్కడ వాహనాలను, ఆస్తులను దహనం చేయడానికి ఆ కిరోసిన్ ప్రాథమిక ఆయుధమైంది. అయిపోయినకొద్దీ ఆటో రిక్షాలలో కిరోసిన్ సరఫరా జరుగుతూనే వచ్చింది. ఓటర్ లిస్టులు, పాఠశాల పత్రాలు, రేషన్ జాబితాలు అప్పటికప్పుడు సిద్ధం చేసుకుని వాటి ఆధారంగా సిక్కులు నివసించే ప్రాంతాలను గుర్తించి దాడులు కొనసాగించారు. దాడిచేసే మూకలు గుర్తించే వీలుగా సిక్కు నివాసాలను, వ్యాపార సంస్థలను 'ఎస్' అక్షరాలతో మార్క్ చేసి ఆ తర్వాత దాడులు చేశారు. సిక్కు మగవారి సాంప్రదాయిక వేషధారణ అయిన గడ్డం, పాగా ద్వారా, ఆడవారి సల్వార్ కమీజ్ ద్వారా వారిని గుర్తించి దాడులు చేశారు. గురుద్వారాలను ధ్వంసం చేశారు. నవంబర్ 1న త్రిలోక్‌పురి, షహదారా, గీతా, మంగోల్‌పురి, సుల్తాన్‌పురి, పాలంకాలనీ, కరోల్‌బాగ్ ప్రాంతాలలో ఈ దాడులు జరిగాయి. నవంబర్ 2న ఢిల్లీలో కర్ఫ్యూ విధించబడింది. అయినా మూకలు ఏమాత్రం తగ్గలేదు. దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతూనే వచ్చాయి.

దేశవ్యాప్తంగా సిక్కు వ్యతిరేక ప్రచారాలను ముమ్మరం చేశారు. దూరదర్శన్ వంటి ప్రభుత్వ నియంత్రిత మీడియా ద్వారా ఈ ప్రచారాలు చేపట్టారు. ఇందిరా గాంధీ హత్య తర్వాత సిక్కులు సంతోషంతో స్వీట్లు పంచుకున్నారని, సిక్కులు ఢిల్లీ నీళ్ల ట్యాంకులలో విషం కలిపారని, పంజాబ్‌లో హిందువులను నరికేసి రైళ్లలో శవాలను ఢిల్లీకి పంపుతున్నారని అల్లరి మూకలు, పోలీసులు తమ వాహనాలలో లౌడ్ స్పీకర్లలో అబద్ధపు ప్రచారాలు చేశారు. 'ఖూన్‌కా బద్‌లా ఖూన్‌సె లేంగే' అనేది అప్పటి కాంగ్రెస్ శ్రేణుల ప్రముఖ నినాదం. బాధ్యతాయుతమైన ప్రధాని హోదాలో రాజీవ్ గాంధీ 'వటవృక్షం కూలిపోతే భూమి కంపించడం సహజం' అని వ్యాఖ్యానించాడు. కొందరికి బాదుగ చెల్లించి కాంగ్రెస్ నేతలు వారికి ఇనుపరాడ్లు, గ్యాసోలిన్ సమకూర్చి ప్రజల మీదకి వదిలారు. ఢిల్లీ, కాన్పూర్, లక్నో, రాంచి, రూర్కెలాలతో పాటు దేశ వ్యాప్తంగా సిక్కు మతస్థులు అధికంగా ఉండే ప్రాంతాలలో ఈ దాడులు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో హత్యలు, దాడులు జరిగాయి. స్త్రీలపై మూకుమ్మడి అత్యాచారాలు జరిగాయి. సిక్కు మతస్థుడు (జైల్‌సింగ్) రాష్ట్రపతిగా ఉండగానే ఒక పరిశీలన ప్రకారం దాదాపు 15 వేల మంది సిక్కులు ఆ దాడుల్లో మరణించారు. ఇదే పరంపరగా 2002లో ముస్లిం (అబ్దుల్‌కలాం) రాష్ట్రపతిగా ఉండగా గుజరాత్‌లో ముస్లింల ఊచకోత, ఇప్పుడు దళిత (రాంనాథ్ కోవింద్) రాష్ట్రపతి కాలంలో దేశవ్యాప్తంగా దళితులపై దాడులు, హింసలు, హత్యలు జరగడం ఏ మాత్రం యాదృచ్ఛికం కాదు.

ఢిల్లీలో ఏం జరిగింది: ఢిల్లీ నగరంలోని మధ్యతరగతి సిక్కు ప్రజలు నివసించే ప్రాంతాలైన లజపత్‌నగర్, జంగ్‌పురా డిఫెన్స్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, మహారాణిబాగ్, పటేల్‌నగర్, సఫ్దర్‌జంగ్ ఎన్‌క్లేవ్, పంజాబీబాగ్ లలో హత్యలు జరిగాయి. ఇళ్లను, దుకాణాలను లూటీ చేసి కాలబెట్టారు. పెద్ద ఎత్తున బస్సులు, ట్రక్కులు, కార్లు, స్కూటర్లకు నిప్పుపెట్టారు. ఎందరో ప్రజలు గాయాలపాలైనారు. ఈ ప్రాంతాలన్నీ ఢిల్లీలోని మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, అధునాతన సంస్కృతిగల ప్రాంతాలు. ఇక రిసెటిల్ మెంట్ ప్రాంతాలు, మురికివాడలు, ఢిల్లీ పరిసర గ్రామాలలో ప్రణాళిక బద్ధమైన హత్యలు జరిగాయి. త్రిలోక్‌పూరి, మంగోల్‌పురి, సుల్తాన్‌పురి, నంద్‌నగరి, పాలెం, షకుర్‌పుర్, గ్రామీణ ప్రాంతాలలో ఇండ్లు, గుడిసెలు తగులబెట్టారు. సజీవదహనాలు చేశారు. ఎందరో మహిళలపై అత్యాచారం జరిపారు. మిస్సింగ్ సంఘటనలు కోకొల్లలుగా జరిగాయి. గురుద్వారాలకు నిప్పు పెట్టారు. వీధుల్లో, బస్సుల్లో, రైళ్లలో, మార్కెట్లలో, పని ప్రాంతాలలో సిక్కులపై దాడులు జరిపారు. క్రూరంగా చంపారు. నడుస్తున్న రైళ్లలోంచి నిర్దాక్షిణ్యంగా నెట్టివేశారు. సిక్కు వేషధారణలో కనిపిస్తే చాలు దాడిచేసేవారు. మధ్యతరగతి ప్రాంతాలకంటే ఈ పేద ప్రాంతాలలోనే దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా జరిగాయి.

జినోసైడ్ రథసారథులు: ఈ మారణహోమం నిర్వహించిన వాళ్లలో అనేక మంది కాంగ్రెస్ నేతలు ఉన్నారు. కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ నాయకుకడు లలిత్ మకాన్ మద్యంతో పాటు ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున కిరాయి మనుషులకు పంచాడు. కళ్యాణ్‌పురి మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడు అశోక్‌కుమార్, మెట్రో పాలిటన్ కౌన్సిలర్ సుఖల్‌లాల్ సూద్, మునిర్కా మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడు ఇష్వర్‌సింగ్,

ఢిల్లీ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఫయాజ్ అహ్మద్, బల్వంత్ ఖొఖర్‌లు గుంపులను తయారు చేసి లూటీలు చేయడం, హింసను ప్రేరేపించడం చేశారు. వీళ్లంతా కాంగ్రెస్ (ఐ) యొక్క ఏదో ఒక విభాగంలో పనిచేస్తున్నవాళ్లే. ఇక పార్టీలోని పెద్ద స్థాయిలో వాళ్లు కూడా ఈ హింసాకాండకు ప్రధాన బాధ్యులుగా ఉన్నారు. అప్పటి కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి ఎచ్.కె.ఎల్. భగత్, అతని సహాయకుడు, కార్పొరేషన్ సభ్యుడు బాబు రాంశర్మలు అల్లర్లను యమునానది అవతలి ప్రాంతాలలో, తూర్పు ఢిల్లీలలో వ్యాపింపచేశారు. అప్పటి కరోల్‌బాగ్ పార్లమెంట్ సభ్యుడు ధరమ్‌దాస్ శాస్త్రీ, అతని సహాయకులు మహేంద్ర (కౌన్సిలర్), మంగత్‌రామ్ సింఘాల్ (కార్పొరేషన్ సభ్యుడు) ఓటర్ లిస్టులను కిరాయి మనుషులకిచ్చి ఢిల్లీలో సిక్కు కుటుంబాలను గుర్తించే పనిని చేపట్టారు. అప్పటి సదార్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు జగదీశ్ టైట్లర్ పోలీస్ కమిషనర్ ఎస్.పి. టండన్‌ను బెదిరించి మరీ అల్లరి మూకలను ప్రోత్సహించాడు. వీళ్లంతా ఆనాటికి కాంగ్రెస్‌లో పెద్ద తలకాయలు. ఇప్పటికీ కాంగ్రెస్ మనుషులే. వీళ్లలోని సజ్జన్‌సింగ్‌కే సుప్రీంకోర్టు ఇటీవల యావజ్జీవ శిక్ష విధించింది. కమలనాథ్ అయితే సజ్జన్‌కుమార్‌కు కోర్టు శిక్ష విధించిన రోజే మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేశాడు.

కాంగ్రెస్ పార్టీ ఈ విధమైన హింసకు, హత్యలకు, అత్యాచారాలకు, దొమ్మీలకు పాల్పడుతుంటే పోలీసు యంత్రాంగం వారికి పూర్తిగా సహకరించింది. ఈ ఘటనలు జరుగుతున్నంతసేపు అక్కడికి రాకపోవడం, వచ్చినా నిర్లక్ష్యం, మెతక ధోరణి ప్రదర్శించడం, కొన్నిచోట్ల అయితే నేరుగా వాళ్లే దాడులు చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. సిక్కుల ఊచకోత నాటికి ఢిల్లీలో 5000 మంది సైనికులున్నారు. అయినా ఎవ్వరూ దాడులను అదుపుచేసిన దాఖలాలు లేవు. రంగనాథ్ మిశ్రా కమిషన్ ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. 2009లో ఢిల్లీ హైకోర్టు తీర్పులో 'మనది ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ అని గొప్పలు చెప్పుకుంటాం కాని, 1984 ఘటనలు చూస్తే అందులో ఢిల్లీ పోలీసులు, రాజ్య యంత్రాంగ వ్యవస్థల పాత్రను గమనించాక ప్రపంచ రాజనీతి ముందు సిగ్గుతో ఉరివేసుకోవాల్సి వస్తున్నది' అన్నదంటే ఎంత దారుణంగా పోలీసులు వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చు.

కమిటీలు – కమిషన్లు: నవంబర్ 1984లో అడిషనల్ పోలీస్ కమిషనర్ వేద్‌మార్వా నేతృత్వంలో మార్వా కమిషన్ వేయబడింది. సిక్కుల ఊచకోతలో పోలీసుల పాత్రపై ఈ కమిషన్ విచారించింది. అయితే ఎక్కువగా లోతుగా విచారించకూడదంటూ రాజకీయ ఒత్తిళ్లు రావడంతో 1985లోనే కమిషన్ రిపోర్టిచ్చివేసింది. మార్వా స్వదస్తూరి ప్రతులు మినహా మిగిలిన సమాచారన్నంతా ప్రభుత్వం ఆ తర్వాత రంగనాథ్‌మిశ్రా కమిషన్‌కిచ్చింది. తర్వాత 1985లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంగనాథ్ మిశ్రా నేతృత్వంలో ప్రభుత్వం ఒక కమిషన్‌ను వేసింది. 1986 ఆగస్టులో మిశ్రా తన రిపోర్టును సమర్పించాడు. కానీ ఈ కమిషన్ ఎవరి పేరును ప్రస్తావించకుండా ఊచకోతలకు పాల్పడ్డవారిని తెరవెనుకే ఉంచింది. ప్రభుత్వం తదుపరి విచారణలకై మూడు కమిటీలను వేయాలని మిశ్రా కమిషన్ సూచించింది. ఈ సూచన మేరకు ప్రభుత్వం కపూర్ – కుసుమ్ మిట్టల్ కమిటీని 1987లో, జైన్ బెనర్జి కమిటీని, ఎ.కె. అహూజా కమిటీలను నియమించింది.

జస్టిస్ దిలీప్‌కపూర్, ఉత్తరప్రదేశ్ రిటైర్డ్ సెక్రెటరీ కుసుమ్ మిట్టల్‌ల కమిటీ సిక్కుల ఊచకోతలో పోలీసుల పాత్రను పరిశీలించి 72 మంది పోలీసు అధికారులను కారకులుగా పేర్కొన్నది.

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఎంఎల్ జైన్, రిటైర్డ్ ఐ.జి. ఎకె బెనర్జిల కమిటీ ఆగస్టు 1987లో సజ్జన్ కుమార్‌పై కేసు నమోదు చేయమని ప్రభుత్వానికి ప్రతిపాదించింది. కానీ ప్రభుత్వం నమోదు చేయలేదు. పత్రికా ప్రకటనలు, వ్యాసాలు ఈ విషయమై ప్రభుత్వాన్ని దుయ్యబట్టాయి. ఈలోగా సజ్జన్‌కుమార్ తోటి ముద్దాయి అయిన బ్రహ్మానందగుప్తా ఢిల్లీ హైకోర్టులో రిట్ వేసి జైన్ బెనర్జి కమిటీ రిపోర్ట్ అమలుపై స్టే తెచ్చుకున్నాడు. సిక్కు ఊచకోతల్లో బాధితులైన ప్రజల తరపున ఏర్పడ్డ 'ది సిటిజన్స్ జస్టిస్ కమిటీ' ఆ స్టేను తప్పించాలని కోర్టును కోరింది. హైకోర్టు కమిటీని రద్దు పరచగా సిటిజన్స్ జస్టిస్ కమిటీ సుప్రీంకోర్టుకు వెళ్లింది.

అహూజా కమిటీ ఢిల్లీలోని మొత్తం మరణాలను ధృవపరచడానికి వేయబడింది. 1987 ఆగస్టులో కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఢిల్లీ నగరంలో మొత్తం మరణాల సంఖ్య 2,733. 1985లో వేయబడ్డ ధిల్లన్ కమిటీ హత్యలకు గురైనవారికి ఇన్సురెన్స్ కంపెనీలు బీమా చెల్లించకపోవడాన్ని తప్పుపడుతూ వెంటనే బీమా చెల్లించాలని, ప్రభుత్వం నష్టపరిహారమివ్వాలని ప్రతిపాదించింది.

వి.పి. సింగ్ ప్రభుత్వ మార్చ్ 1990లో పొట్టి–రోషా కమిటీ వేసింది. బాధితుల అఫిడవిట్‌ల ఆధారంగా కేసులు నమోదు చేయాలని 1990 ఆగస్టులో ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనల ఆధారంగా సజ్జన్‌కుమార్‌పై కేసు నమోదు చేయడానికి సిబిఐ అతని ఇంటికి వెళ్లగా అతని అనుయాయులు సిబిఐ అధికారులను బంధించారు.

డిసెంబర్ 1990లో జస్టిస్ జె.డి. జైన్, ఉత్తరప్రదేశ్ రిటైర్డ్ డిజిపి డి.కె. అగర్వాల్‌ల నేతృత్వంలో జైన్ అగర్వాల్ కమిటీ వేయబడింది. ఈ కమిటీ ఎచ్‌కెఎల్. భగత్, సజ్జన్ కుమార్, ధరందాస్ శాస్త్రీ, జగదీశ్ టైట్లర్‌లపై కేసులు నమోదు చేయాలని, ఢిల్లీ పోలీస్‌లే రెండు లేదా మూడు ప్రత్యేక సిట్‌లు, మూడు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించింది. అయితే ఆగస్టు 1993లో ఈ కమిటీ కాలం ముగిసినా కూడా కేసులు నమోదు కాలేదు.

డిసెంబర్ 1993లో ఢిల్లీలోని మదన్‌లాల్ ఖురానా (బిజెపి) ప్రభుత్వం నిరూలా కమిటీని వేసింది. ఈ కమిటీ కేంద్ర ప్రభుత్వంతో సయోధ్యతో హంతకులపై కేసులు పెట్టమని ప్రతిపాదించింది. ఈ విషయాన్ని ఖురానా 1994లో ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావుకు విన్నవించినా ఫలితం లేకపోయింది. 1994 జనవరిలో కమిటీ రిపోర్ట్‌ను ఇస్తూ భగత్, సజ్జన్‌కుమార్‌లపై కేసులు నమోదు చేయమని సూచించగా సిబిఐ 1994 డిసెంబర్‌లో చార్జిషీట్ దాఖలు చేసింది.

గత కమిటీల అసంతృప్త పనితీరుతో 2000 సంవత్సరంలో ఎన్‌డిఏ ప్రభుత్వం రాజ్యసభ ఏకగ్రీవ తీర్మానంతో సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జి.టి. నానావతి నేతృత్వంలో కమిషన్ వేయబడింది. 2004 ఫిబ్రవరిలో కమిషన్ రిపోర్టిచ్చింది. కాంగ్రెస్ నాయకులు సిక్కులపై మూకదాడులకు సహాయం చేశారని, జగదీశ్ టైట్లర్ కూడా అలాంటి దాడులు నడిపాడని, సజ్జన్‌కుమార్ పాత్రను కూడా కమిషన్ పరిశీలించింది. పోలీసులు నిస్తేజంగా వ్యవహరించారని, ప్రజలకు భద్రత కల్పించలేకపోయారని కమిషన్ పేర్కొంది.

కేసుల పురోగతి – ప్రస్తుత తీర్పు: 1985 ఫిబ్రవరి 23న జైపాల్ సింగ్‌పై చార్జిషీట్ దాఖలైంది. దక్షిణ ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లో జరిగిన హత్యలకు ఇది దాఖలైంది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో సిక్కు ఊచకోతలపై ఢిల్లీ పోలీసుల అల్లర్ల వ్యతిరేక విభాగం దర్యాప్తు చేపట్టింది. 1986 డిసెంబర్‌లో జైపాల్ సింగ్‌ను నిర్దోషిగా పేర్కొంది. ఈ కేసులో మరణించిన హర్‌దేవ్‌సింగ్ మృతిపై ఎలాంటి ఆధారాలు సేకరించలేక అనుమానితులెవ్వరినీ ప్రశ్నించకుండానే 1994 ఫిబ్రవరిలో కేసు మూసివేశారు. సిక్కులపై దారుణంగా దాడులు చేసి 'త్రిలోక్‌పురి

నరహంతకుడు'గా పేరుపడ్డ కిశోరీలాల్‌కు 1996లో మరణశిక్ష పడింది. ఆ తర్వాత అది జీవిత ఖైదుగా మారింది.

2004లో యుపిఎ ప్రభుత్వం వచ్చాక అది ఎన్‌డిఎ ప్రభుత్వం వేసిన నానావతి కమిషన్ ప్రతిపాదనలను పక్కనపెట్టింది. జగదీశ్ టైట్లర్ హస్తంపై సరైన సాక్ష్యాలు లేవని చెప్తూ అతన్ని ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం నిరాకరించింది. అయితే అభియోగాలు పునరుద్ధరించబడడంతో సోనియా గాంధీ కూడా టైట్లర్, సజ్జన్‌లకు 2009 ఎన్నికలలో టిక్కెట్లివ్వలేదు. రాజకీయంగా ఇబ్బందులు ఎదురవ్వవచ్చని భావించి వారిని దూరం పెట్టింది. టైట్లర్ సన్నిహితులే అతనికి వ్యతిరేక సాక్ష్యులుగా మారారు. ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మ, బాలివుడ్ నటుడు అమితాబ్ బచ్చన్‌లు అతనికి వ్యతిరేక సాక్ష్యమిచ్చారు. ప్రస్తుతం టైట్లర్ కేసు న్యాయస్థానంలో ఉంది.

2014లో నరేంద్రమోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక 2015లో సిట్‌ను ఏర్పాటు చేసింది. అయితే సిట్ దర్యాప్తు న్యాయస్థానం పర్యవేక్షణలో జరగాలని ఢిల్లీ గురుద్వారా నిర్వహణ కమిటీ సభ్యుడు 2016లో సుప్రీంకోర్టును కోరగా దర్యాప్తు కోర్టు ముందుకు చేరింది. 293 కేసులను పరిశీలించి 199 కేసులను మూసివేసినట్లు, మిగతా వాటిలో 59 కేసులపై దర్యాప్తు ప్రారంభించినట్లు సిట్ సుప్రీంకోర్టుకు నివేదించింది. 199 కేసులను మూసివేశారని తెలుసుకున్న సుప్రీంకోర్టు వాటి పరిశీలనకు వెంటనే ఇద్దరు జడ్జీలతో పర్యవేక్షక కమిటీని నియమించింది. 42 ఇతర మూసివేసిన అంశాలను కూడా పరిశీలించమని చెప్పింది. 186 కేసులపై తదుపరి దర్యాప్తు చేయలేదని తెలుసుకున్న న్యాయస్థానం మరో దర్యాప్తు బృందాన్ని నియమించింది. అయితే పాత దర్యాప్తు బృందం కూడా తనపని కొనసాగించవచ్చునని తెలిపింది. ఈ కొనసాగింపుగా ఢిల్లీ దక్షిణ ప్రాంతంలోని మహిపాల్‌పూర్‌లో వెయ్యి మందితో కూడిన గుంపులు ఇనుప సలాకాలు, కట్టెలు, హాకీస్టిక్‌లతో దాడిచేసిన ఘటనలో యశ్‌పాల్‌సింగ్, నరేశ్ సెహ్రావత్‌లకు మరణశిక్ష, జీవిత ఖైదు విధిస్తూ ఢిల్లీ హైకోర్టు గత సంవత్సరం నవంబర్‌లో తీర్పునిచ్చింది.

సజ్జన్‌కుమార్ మరో ఐదుగురితో కలిసి 1984 నవంబర్ 1న ఢిల్లీ శివారు రాజ్‌నగర్ ప్రాంతంలోని కేహార్ సింగ్ కుటుంబాన్ని హతమార్చినట్లు, గురుద్వారాను దగ్ధం చేసినట్లు సిబిఐ చార్జిషీట్ వేయగా సుదీర్ఘ విచారణ తర్వాత 2013 ఏప్రిల్‌లో ఢిల్లీలోని కర్కర్‌దూమా జిల్లా కోర్టు ఐదుగురిని దోషులుగా ప్రకటించి సజ్జన్‌కుమార్‌ను మాత్రం వదిలేసింది. దీనిపై సిబిఐ అప్పీల్ చేయగా ఢిల్లీ హైకోర్టు పునర్విచారణ జరిపింది. చివరకు దాడులకు రెచ్చగొట్టింది సజ్జన్‌కుమారేనని చెప్తూ అతనికి జస్టిస్ మురళీధర్, వినోద్ గోయెల్‌ల హైకోర్టు బెంచ్ యావజ్జీవ శిక్ష విధించింది. అతనిపై ఉన్న ఐదు కేసులలో మరో నాలుగు ఇంకా కోర్టులోనే ఉన్నాయి. ప్రస్తుత గురుద్వారా కూల్చివేత కేసులో నిర్మల్‌సింగ్ కుమార్తె నిర్‌ప్రీత్‌కౌర్, కేహార్‌సింగ్‌ కేసులో అతని భార్య జగదీశ్‌కౌర్ ప్రధాన సాక్షిగా పోరాడిన తీరు ప్రశంసనీయమైంది. వారిపై ఎన్ని కేసులు పెట్టినా, ఎంత బెదిరించినా, వారిపై దాడులు చేసినా ధైర్యంగా వారు కేసును ముందుకు నడిపించారు.

బిజెపి – ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర: 15వ శతాబ్దంలో గురునానక్ స్థాపించిన నాటి నుంచి సిక్కుమతం హిందూ మంతంతో చాలా వైరుధ్యాలున్న మతం. అసలు సిక్కుమతం పుట్టుక నుంచే హిందూమత విశ్వాసాలకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నది. హిందూ మతంలో బహు దేవతారాధన ఉన్నది. కానీ సిక్కుమతం ఏకేశ్వరోపాసనను అవలంబిస్తుంది. దీన్ని ఏక ఓంకార్ అంటారు. సిక్కులు తమ గురువులనే దేవుని సందేశ హరులుగా భావిస్తారు. హిందూమతంలో ఒక్కో దేవుని ఒక్కో మూర్తిత్వం ఆపాదించబడి ఆ దిశగా లెక్కకు మిక్కిలి విగ్రహాల రూపకల్పనతో విగ్రహారాధన జరుగుతుంది. కానీ సిక్కుమతంలో విగ్రహారాధన లేదు. వాళ్లది నిర్గుణోపాసన. హిందువులు మరణానంతరం జీవితాన్ని స్వర్గానికో, నరకానికో బదిలి చేసి ఒక మిథ్యా అధిభౌతిక జీవితాన్ని సృష్టించుకున్నారు. వాటిలో పెద్ద వ్యవస్థలనే తయారు చేశారు. కానీ సిక్కులు స్వర్గ నరకాలను నమ్మరు. హిందువులు మనిషి చేసిన పనికి ఫలితాన్ని జన్మ సిద్ధాంతానికి అన్వయించి జన్మ తర్వాత జన్మకు ఆ ఫలితాన్ని పంపడం లేదా ఆ ఫలితం మూల్యాంకనం స్వర్గంలోనో నరకంలోనో జరిగే విశ్వాసాన్ని నెలకొల్పగా సిక్కులు మాత్రం చేసిన పనికి ప్రతిఫలాన్ని వెంటనే అనుభవించే నమ్మకం కలిగి ఉంటారు. హిందూ మతంలోని కర్మ సిద్ధాంతాన్ని సిక్కుమతం తిరస్కరిస్తుంది. హిందూ మతంలోని చాతుర్వర్ణ వ్యవస్థను సిక్కుమతం అంగీకరించదు. కులాంతరాలను పాటించదు. ఒకసారి ఒక వ్యక్తి ఖల్సా మార్గంలోకి వస్తే అతను ఆ తర్వాత నుంచి ఏ కులానికి చెందని వ్యక్తిగా పరిగణింపబడతాడు. హిందూమతం మాంసాహారాన్ని నిషేధించలేదు. కాని అహింసను మాత్రం ప్రబోధిస్తుంది. కాని సిక్కుమతం మాంసం తినడాన్ని వ్యక్తి వ్యక్తిగత స్వేచ్ఛకు వదిలివేసింది. ఇట్లా ఎన్నో తేడాలతో హిందూ మతంతో సిక్కుమతం విభేదిస్తుంది.

ఇక సిక్కుల ఊచకోత విషయానికి వస్తే బిజెపి అధికారంలో ఉండగా ఏ రోజు సంబంధిత కేసులు పురోగతి సాధించింది లేదు. ఎన్నికల ముందు దోషులను శిక్షిస్తామని హామీ ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం వహించడం జరిగేది. 1973 నుంచి 1985 వరకు జరిగిన చాలా పరిణామాలలో ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్‌లు ద్వంద్వ ప్రమాణాలు పాటించాయి. ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానాన్ని వ్యతిరేకించాయి. ఎమర్జెన్సీలో సిక్కు నాయకుల అరెస్టుకు మద్దతు తెలిపాయి. బింద్రన్ వాలేను వ్యతిరేకించాయి. హిందూ సురక్ష సంఘ్ పేరిట హిందువుల సంఘాన్ని ఏర్పాటు చేసి సిక్కులకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించాయి. స్వర్ణ దేవాలయంపై ప్రభుత్వ దాడిని స్వాగతించాయి. వాజ్‌పేయి అయితే ఇందిరాగాంధీని దుర్గాదేవితో పోల్చాడు. సిక్కులు ప్రత్యేక దేశాన్ని అడిగినందుకే స్వర్ణ దేవాలయంపై దాడి జరిగిందని నానాజీ దేశ్‌ముఖ్ అనే బిజెపి నాయకుడు రాశాడు. సిక్కులపై ఊచకోతలో భాగంగా కాంగ్రెస్ కిరాయి మూకలు గురుద్వారాలపై దాడిచేస్తే మెచ్చుకుంటూ అద్వానీ 'ఈ పని ఎప్పుడో జరగాల్సింది' అన్నాడు.

అంతేగాక అనేక బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్ కార్యకర్తలు ఊచకోతలో పాలు పంచుకున్నారు. 49 మంది బిజెపి కార్యకర్తలు వివిధ కేసుల్లో అరెస్టయి చార్జ్‌షీటు చేయబడ్డారు. ప్రీత్‌సింగ్, రాంకుమార్ జైన్, రాంచందర్‌గుప్తా, రతన్‌లాల్, జ్ఞాన్‌లాల్ జైన్, చందర్‌సెన్, సురేష్‌చంద్ జైన్, బాబులాల్ జైన్, హన్స్‌రాజ్ గుప్తా, వేద్ మహిపాల్ శర్మ, పదం కుమార్ జైన్, ప్రదీప్ కుమార్ జైన్ మొదలైన బిజెపి నేతలెందరో ఈ దాడుల్లో పాల్గొన్నారు. వీళ్లలో రాంకుమార్ జైన్ అయితే 1980 లోక్‌సభ ఎన్నికలలో వాజ్‌పేయి ఎన్నికల కార్యాలయంలోనే నివాసముండేవాడు.

కనుక ఈ సందర్భంగా సిక్కుల ఊచకోతలో బిజెపి – ఆర్‌ఎస్‌ఎస్‌ల పాత్ర గురించి చర్చ జరగాల్సి ఉంది. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలో ఉన్నందున ఈ చర్చ చాలా తక్కువగా జరుగుతున్నది. దర్యాప్తుల సరేసరి. కోర్టులు బిజెపి నేతలపై దాఖలైన, మూసివేయబడ్డ కేసులను తిరిగి తెరిస్తే గాని అసలైన నిజానిజాలు బయటకు రావు. ఇప్పటిదాకా బయటి ప్రజలు అనుకుంటున్నట్లు సిక్కు ఊచకోతల వెనుక కాంగ్రెస్ పాత్ర మాత్రమే ఉందా లేక ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిల హస్తం కూడా ఉందా అనేది తెలుస్తుంది. అప్పుడే అసలు నిజాలు నిగ్గుతేలుతాయి.

(రచయిత సామాజిక విశ్లేషకులు) వీ

రిజర్వ్ బ్యాంక్ నిల్వల స్వాహా దిశగా ప్రభుత్వం

బ్యాంకుల నుంచి తీసుకున్న వేలాది కోట్ల అప్పు తిరిగి ఇవ్వకుండా, విదేశాలకు పారిపోయిన దోషుల నుంచి తిరిగి రాబట్టకుండా కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్‌లో ఉన్న నిల్వలను వాడుకోవడానికి పావులు కదుపుతోందని అంటున్నారు బి.ఎస్.రాజు

రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న ద్రవ్య నిల్వలపై ఈ మధ్య కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర బ్యాంకుకు మధ్య చెలరేగిన దుమారం ఆర్‌బిఐ గవర్నర్ రాజీనామాకు దారితీసింది. ఈ స్పర్థకు కారణాలు చాలానే ఉన్నా, రిజర్వు బ్యాంకు నిల్వ నుండి 1/3వ శాతం అంటే 9.59 లక్షల కోట్ల రూపాయల నిల్వ నిధి నుండి సుమారుగా 3.6 లక్షల కోట్ల సొమ్మును ప్రభుత్వ వాడకానికి బదిలీ చేయాలనే కేంద్ర ఆర్థిక శాఖ ఒత్తిడి ప్రధానమైన అంశంగా కన్పిస్తున్నది.

కేంద్ర ఆర్థిక శాఖ అంటోంది. రిజర్వు బ్యాంకు మూలధనానికి, నిల్వలకు మధ్య నిష్పత్తి 14 నుండి 16 శాతానికి మించి ఉండనవసరం లేదని, ఇంతకు మించి ఉన్న నిధిని ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని వాదిస్తున్నది. అంతేగాక వెంటనే 3.5 లక్షల కోట్ల రూపాయలు రిజర్వు బ్యాంక్ ఖాతా నుండి ప్రభుత్వానికి ఇమ్మని కేంద్ర ఆర్థిక మంత్రి 'ఆర్‌బిఐ'ని నిలదీయడం బహిరంగ రహస్యమే!

అలా చేస్తే గనుక దేశానికి అంతర్గత లేక అంతర్జాతీయ మార్కెట్ల నుండి ఎదురయ్యే ఆర్థికపరమైన ఇబ్బందులను, ఒడిదుడుకులను తట్టుకుని నిలబడడం సాధ్యం కాదని గట్టిగా చెప్పారు రిజర్వ్ బ్యాంకు గవర్నర్, ఆయన డిప్యూటీలు. 2008లో అమెరికాలో చెలరేగిన ఆర్థిక సంక్షోభం ప్రపంచ దేశాలన్నింటినీ చుట్టబెట్టినపుడు, మనదేశం ఈ ఆర్థిక సంకట స్థితి నుండి తట్టుకుని నిలబడడానికి కారణం మన రిజర్వు బ్యాంక్ నిల్వలు, బ్యాంకు నిర్వహణ సామర్థ్యం అని ప్రముఖ ప్రపంచ ఆర్థిక వేత్తలెందరో కొనియాడడం మనకు తెలుసు.

ప్రభుత్వ ఒత్తిడిని, రిజర్వు బ్యాంకు నిర్వహణా వ్యవహారాల్లో పాలక ప్రభుత్వపు శృతిమించిన జోక్యాన్ని చవి చూసిన ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్లలో ఒకరైన విరాల్ ఆచార్య 2018, నవంబర్ మాసంలో, ముంబాయిలో ఎ.డి. ష్రాఫ్ స్మారకోపన్యాసం చేస్తూ 'బ్యాంకు స్వతంత్ర పని విధానాన్ని గౌరవించని ప్రభుత్వాలు కొంచెం అటూ ఇటూగా విత్త మార్కెట్ల క్రోధానికి గురై, ఆర్థికపరమైన మంటలు ఎగసిపడడానికి దారితీస్తాయి. అటువంటి ప్రభుత్వాలు తమ చర్యకు ముమ్ముందు విచారించక తప్పదు' అని నర్మగర్భంగా, ఘాటుగా ప్రభుత్వ ధోరణిపై వ్యాఖ్యానించాడు.

ఇపుడు, అసలు మన రిజర్వు బ్యాంకు నిల్వల స్థితిగతులేమిటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం! 2018 ఆర్థిక సంవత్సరానికి రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న నిల్వ నిధి, ఆదాయ వివరాలు ఈ క్రింది పట్టికల్లో చూడవచ్చు. (ఇచ్చిన సమాచారం ఎకనామిక్ టైమ్స్, ఆర్‌బిఐ ఆర్థిక నివేదికల నుండి సేకరించినది)

పట్టిక-1: ఆర్‌బిఐ నిల్వలు (లక్షల కోట్ల రూపాయల్లో)

వివిధ ఫండ్ ఖాతాల్లో	2018 ఆర్థిక సంవత్సరం
కంటింజెన్సీ ఫండ్	2.32
కరెన్సీ అండ్ గోల్డ్ రీవాల్యుయేషన్ ఎకౌంట్	6.92
ఎస్సెట్ డెవలప్‌మెంట్ ఫండ్	0.23
ఇన్వెస్ట్‌మెంట్ రీవాల్యుయేషన్ ఎకౌంట్-(రూపీ)	0.13
మొత్తం	**9.60**

పై పట్టికలో ఐటం-2, ఐటం-3 ఖాతాల్లోని రీవాల్యుయేషన్ నిధులను పక్కకు పెడితే నికరంగా తేలే రిజర్వ్‌బ్యాంక్ మూలధనానికి, నిల్వలకు మధ్య నిష్పత్తి సుమారుగా 7 శాతం మాత్రమే! ఇదేమంత చెప్పుకోదగ్గ అంకె కాదని, సరిపుష్టి అయిన నిల్వ నిధి రిజర్వ్ బ్యాంకు వద్ద ఉండడం ఆరోగ్యకరమైన దేశ ఆర్థిక వ్యవస్థకు దోహద పడుతుందని అనేక మంది ఆర్థిక నిపుణులంటున్నారు. వీరు రిజర్వ్ బ్యాంక్ వాదనను సమర్థిస్తున్నారు.

పట్టిక-2: ఆర్‌బిఐ - నిల్వలు ఎలా సమకూరుతాయ్?

1) ఆర్‌బిఐ (ఆదాయ) సంపాదన
- ఎ) తనవద్ద ఉన్న ప్రభుత్వ బాండ్లను ఓపెన్ మార్కెట్లో చలామణీ చేసి సంపాయించే వడ్డీ
- బి) ప్రభుత్వం మార్కెట్ నుండి తీసుకునే రుణ వ్యవహారాలపై సంపాయించే రుసుము (ఫీజు)
- సి) విదేశీ మారకద్రవ్య ఆస్తుల నుండి వచ్చే రాబడి


2) ప్రభుత్వానికి పంచిన లాభం (డివిడెండ్) పోను మిగిలిన రిజర్వు సొమ్ము

3) కరెన్సీ అండ్ గోల్డ్ రీవాల్యుయేషన్ ద్వారా చేరిన రిజర్వు సొమ్ము (రీవాల్యుయేషన్ రిజర్వ్)

పట్టిక-3లో కొన్ని ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకుల పెట్టుబడుల నిల్వల నిష్పత్తులు (శాతం) చూడవచ్చు. అవి, నార్వే: 40 శాతం, రష్యా: 36 శాతం, మలేషియా: 30 శాతం, ఇండియా: 26.8 శాతం, స్విట్జర్లాండ్: 16 శాతం, ఇండోనేషియా: 12, ఫ్రాన్స్:10.7, జర్మనీ:8, అమెరికా:0.9, చైనా: 0.1 శాతాల్లో ఉన్నాయి.

36.17 లక్షల కోట్ల పెట్టుబడుల ఆస్తుల నుండి 26.8 శాతం అంటే 9.59 లక్షల కోట్ల నిల్వలను సాధించడానికి ఆర్‌బిఐ ఎంత నిబద్ధతతో, జాగురూకతతో వ్యవహరించి శ్రమించి ఉంటుందో ఊహించవచ్చు. దేశ ప్రజల హితవును, సంక్షేమాన్ని కాంక్షించే కేంద్ర

పట్టిక-3



బ్యాంకు నిల్వలను ఈనకాచి నక్కల పాలు చేయడం, అనాలోచిత, నియంతృత్వ, పొగరుమోతు దివాళాకోరు పాలక విధానాల స్వాహా సమర్పణలకు వదులుకోవలసిందేనా?

అప్పుడే 2019 పార్లమెంటు ఎన్నికల కోలాహలం మొదలైంది. ఒక పక్క 'మోడీ–షా' జోడీ ప్రచార శంఖారావం, మరోపక్క 'మాయ–అఖిలేష్' ద్వయం పొత్తు ప్రకటన దేశంలో ఎన్నికల రాజకీయాలను ప్రజల ముంగిటకు తెచ్చాయి. నరేంద్రమోడీ, 2019 ఎన్నికలకు, 2014 నాటి ఎన్నికల ప్రచార మోళీ ఎత్తుకున్నాడు. 2019లో బిజెపి, మోడీలకు కేంద్రంలో అధికారం దక్కకుండా చేయడమే తమ ధ్యేయం అని మాయ–అఖిలేష్ ద్వయం ప్రకటించారు. నియంతృత్వ, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల, మైనారిటీల సంక్షేమం గురించే తమ కలయిక అని వారు చెబుతున్నారు. ఇటువంటి పొత్తులు, పోటా – పోటీ నినాదాలు ప్రతీ ఎన్నికలముందు జరిగే తంతే!

చౌకీదార్, కాపలాదారు నేనెవరినీ వదలనని గర్జిస్తున్నాడు. అవును మరి! అయన ఆమ్ జనతాను, సాధారణ జనాన్ని చచ్చినా వదలడు. ఆయన వదిలిపెట్టేవాళ్లు వేరే ఉంటారు. వారు కొమ్ములు మొలిసినవాళ్లు. తమ కొమ్ములతో జనాన్ని కుమ్మే వాళ్లు. ఎంతగా కుమ్మినా ఇంకా ఇంకా కుమ్మాలనే నైజం గలవాళ్లు. చౌకీదార్ గారు భరతంపట్టే సంస్థలు, వ్యవస్థలు వేరే ఉంటాయి. అవి ప్రజల సంస్థలు. రాజ్యాంగబద్ధంగా ప్రజాసేవలకై ఏర్పాటైన వ్యవస్థలు. కానీ కాపలాదారుకు ఆ సంస్థలు ప్రజాసేవ చేయడం గిట్టదనుకుంటా! వాటిని కొమ్ములుగల వాళ్ల పొట్ట పూజకు, పాదసేవకు మళ్లించడం కాపలాదారుకు మక్కువనుకుంటా! ఎందుకంటే, వారి నిఘంటువులో ప్రజాసేవంటే అర్థం వేరే ఉంటుంది.

ఆయన అంటున్నాడు తననెవరూ అడ్డుకోలేరని, ఇప్పటివరకూ తాను చేసిందీ, జనం చూసిందీ కొంచమేనట. ఇక ముందుందట అసలు సిసలు పని, జనం తాటలొలిచి కొమ్ములు తిరిగిన మొనగాళ్లకు మేతగా వేసేపని చాలా మిగిలే ఉందట. ఆ పని చేయడానికి 2019లో తనకు మారోమారు పట్టం కట్టబెట్టమంటున్నాడు. అప్పుడు చుడండి నా తడాఖా అంటున్నాడు. అదే జరిగితే, అదే నిజమైతే బహుశా భారత ప్రజలకు రిజర్వు బ్యాంకు, రిజర్వు బ్యాంకులా మిగలకపోవచ్చు. అదొక ఒట్టిపోయిన గోవుగా మిగలొచ్చేమో! రాజ్యాంగం, న్యాయ, శాసన వ్యవస్థలు అడుగంటిపోవచ్చు. మోడీ మార్కు బలమైన ప్రభుత్వమంటే అదే కావచ్చని మనం ఖచ్చితంగా అనుకోవచ్చు.

భారతీయ జనతా పార్టీ ప్రధాన భాగస్వామిగా ఉన్న జాతీయ ప్రజాస్వామిక కూటమి (ఎన్‌డిఏ) 2014 లో కేంద్రంలో అధికారం చేజిక్కించుకున్న నాటి నుండి దేశ ప్రధాన మంత్రి పదవి నలంకరించిన నరేంద్రమోడీ ప్రజాస్వామిక విలువలను, పాలనా వ్యవస్థలను, పాలనా సాంప్రదాయాలను, రాజ్యాంగ స్ఫూర్తిని కాలదన్నుతూ, అనాలోచిత, ప్రజావ్యతిరేక, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాలను నియంతృత్వ ధోరణితో ఎలా అమలుచేస్తూ వస్తున్నాడో తెలుసుకోడానికి ఈ నాలుగున్నరేళ్ల 'ఎన్‌డిఏ' పాలనే నిలువెత్తు నిదర్శనం. ఒక్క మాటలో చెప్పాలంటే ఇంతటి దగాకోరు, దివాళాకోరు, నియంతృత్వ పోకడల ప్రభుత్వం 70 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో మరొకటి లేదు. మోడీ వంటి దేశ ప్రధానిని కూడా భారత దేశ ప్రజలు ఇంతవరకు చూసి ఉండరు.

దేశ యువతను, రైతులను మోసంచేస్తూ గుప్పెడు సన్నిహిత బడా వ్యాపారస్తులకు లబ్ది చేకూర్చడానికే దేశ ప్రధాని మోడీ పనిచేస్తున్నాడని, రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో దేశ ప్రజలను ముంచి, తెగబడి అనిల్ అంబానీకి వేలకోట్ల అయాచిత లబ్ది చేకూర్చిపెట్టిన 'చౌకీదార్ చోర్' అని ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ అనడం అసమంజసమేమీ కాదు. ఎన్ని పన్నాగాలు పన్ని ఈ చోరీని మోడీ ప్రభుత్వం కప్పిపుచ్చ ప్రయత్నిస్తున్నా అది పలు విధాల ఉబికుబికి బయట పడుతూనే ఉంది.

పెద్దనోట్ల రద్దు, ప్రణాళికా రహిత, అనాలోచిత ఏకీకృత 'జిఎస్‌టి' పన్ను వ్యవస్థ అమలు, సిబిఐ, ఆర్‌బిఐ, ఇత్యాది వ్యవస్థలపై 'ఎన్‌డిఏ' ప్రభుత్వ దాడి, అది కొనసాగిస్తున్న ప్రజావ్యతిరేక పాలనా పరంపరలో ఓ చిన్న భాగం మాత్రమే! వ్యవస్థల స్వతంత్ర నిర్వహణను, క్రమబద్ధ పని విధానాన్ని భగ్నం చేయడానికి కంకణం కట్టుకున్న మోడీ ప్రభుత్వం, ఇప్పుడు రిజర్వు బ్యాంకు నిల్వలపై కన్నేసింది. ఆ నిధులను కాజేసే పనిలో పడింది. ఈ నిల్వలను ప్రభుత్వం యథేచ్ఛగా వాడుకోవడానికి పన్నిన పన్నాగాన్ని అడ్డుకునే ధోరణి ప్రదర్శించిన మూలంగానే రిజర్వు బ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్ తన పదవి నుండి వైదొలగాల్సి వచ్చింది.

ప్రధాన మంత్రి మోడీ, విత్త మంత్రి అరుణ్ జైట్లీ దేశ ఆర్థిక వ్యవస్థ స్వతంత్ర భారత చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో బేషుగ్గా ఉందని అంటూనే రిజర్వ్ బ్యాంక్ మూలనిధిపై ప్రభుత్వానికి సర్వాధికారాలు ఉండాలని, అప్పుడే మరింతగా దేశ ప్రగతి సాధ్యమని వాదిస్తున్నారు. వాదించడమే కాదు, ఆగమేఘాల మీద కేంద్ర బ్యాంకు నిల్వల స్వాహా కార్యక్రమంలో లీనమైపోయారు. ఏదో ఓ మేరకైనా స్వతంత్ర విధానంతో నడుస్తున్న రిజర్వు బ్యాంకును తమ డూడూ బసవన్న డైరెక్టర్‌ను నియమించుకుని, బ్యాంకు నిర్వహణను తమ చెప్పు చేతల్లో పెట్టుకున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బ్రహ్మాండంగా వెలిగిపోతుంటే మరిప్పుడీ నిధుల అవసరమేమొచ్చింది? ఇన్ని దశాబ్దాలుగా ఏ ప్రభుత్వమూ చేయని పనికి మోడీ ప్రభుత్వం ఎందుకు తెగబడింది?

బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం సాధించుకున్న తరువాత అప్పటి దేశ నాయకత్వం ఉదారవాద పార్లమెంటరీ వ్యవస్థను, రాజ్యాంగాన్ని, పలు పాలనా విధానాలను, పాలనా అంగాలను, జవాబుదారీ వ్యవస్థలను నిర్మాణం చేసింది. తదనుగుణంగానే దేశ ఆర్థిక వ్యవస్థను కూడా మలిచింది. స్వాతంత్రపు తొలి నాళ్లలో ఒకింత సోషలిస్టు దినుసును కూడా కలిపి మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కొనసాగించింది. ఈ క్రమంలో

రూపుదిద్దుకున్నదే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ప్రపంచ దేశాల్లో ఎక్కడా, ఏ దేశంలోనూ కేంద్ర బ్యాంకును రిజర్వ్ బ్యాంకు అని పిలవడం కనిపించదు, ఒక్క భారతదేశంలోనే ఇటువంటి పేరుతో కేంద్ర బ్యాంకు నడుస్తోంది. దీని ప్రధాన పాత్ర విత్త నియంత్రణ (మానిటరీ రెగ్యులేషన్). అంతేగాక ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనైనప్పుడు తనవద్ద ఉన్న విత్త నిల్వల బలంతో దేశ ఆర్థిక పరిస్థితిని ప్రమాదపు అంచులకు చేరకుండా నిలువరించడం. 'ఆర్‌బిఐ' ప్రవేశికలో బ్యాంకు ప్రాథమిక విధి విధానాలను ఈ విధంగా ప్రస్తావించారు: బ్యాంకు నోట్ల వితరణను క్రమబద్ధీకరించడం, ద్రవ్య నిల్వలను కాపుడుకుంటూ దేశ ద్రవ్య స్థిరత్వాన్ని సాధించడం, మొత్తానికి డబ్బు చలామణీ, రుణ వితరణ వ్యవస్థలను అత్యంత మెరుగైన రీతిలో నిర్వహించడం.

దిగజారిన ప్రస్తుత భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఏ ఒక్క ప్రభుత్వమో కారణమనడానికి లేదు. ఈ స్థితికి కేవలం ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వ పాపాలే కారణమని అనలేం కూడా! అయితే రిజర్వు బ్యాంకు నిల్వలను స్వాహా చెయ్యాలనే సాహసాన్ని, ప్రమాదకర సాంప్రదాయాన్ని మోడీ ప్రభుత్వం అన్ని నియమాలను ఉల్లఘించి ప్రవేశపెట్టడం అత్యంత గర్హనీయం. రిజర్వు బ్యాంకు నిధులను కొల్లగొట్టే ప్రభుత్వ వ్యవహారం దేశానికి అత్యంత ప్రమాదకరం. ఈ చర్య దేశ ఆర్థిక వ్యవస్థకు రక్షక కవచం అంటూ లేకుండా చేస్తుంది. దేశ ప్రజల మనుగడను అత్యంత ప్రమాదపు అంచులకు నెట్టివేస్తుంది.

దేశ విత్త మంత్రి అరుణ్ జైట్లీ సుతి మెత్తగా మాట్లాడడంలో దిట్ట. మందుబిళ్లకు చెక్కెర పూత పూసినట్లు ఆయన ప్రజలపై జరిపే ఆర్థిక దాడులను తీపి కబుర్లుగా మలచి చెబుతుంటాడు. 2018 నవంబర్ 30న 'ఇండియాటుడే-టివి'తో జరిపిన బేటీలో జైట్లీ మాట్లాడుతూ 'వానాకాలానికి 'ఆర్‌బిఐ'కి ద్రవ్యం అవసరమే, కాదనం, అయితే వానల కోసం తరతరాలుగా జనం ఎదురు చూస్తున్నారు కదా! అది కూడా ఆలోచించాలి కదా!' అని రిజర్వు బ్యాంకు నిల్వ నిధులపై ప్రభుత్వ ఆలోచనలోని మర్మాన్ని మధురంగా వినిపించాడు. పార్లమెంటు సమావేశాల్లో దీన్నే పొడిగిస్తూ ప్రభుత్వం విత్త లోటును భర్తీ చేయడానికి రిజర్వు బ్యాంకు నిధులను వాడదల్చుకోలేదని, పేదరిక నిర్మూలనకు, ప్రభుత్వరంగ బ్యాంకుల పునః పెట్టుబడులకు మాత్రమే వాటిని ఉపయోగిస్తామని అన్నాడు. ప్రపంచంలో చాలా దేశాల కేంద్ర బ్యాంకులు కేవలం 8 శాతం నిల్వతోనూ, కొన్ని ఛాందస సాంప్రదాయ బ్యాంకులు 14 శాతం నిల్వతోనూ ఉండగా మన రిజర్వూ బ్యాంకుకు 28 శాతం నిల్వలున్నాయని, ఇది తెలివైన, మేలైన విధానం కాదని అయన వాదన.

రిజర్వు బ్యాంకు నిల్వలపై ఇరుపక్షాల మధ్య అంటే కేంద్ర ప్రభుత్వానికి రిజర్వు బ్యాంక్ యాజమాన్యానికి మధ్య తలెత్తిన వివాదం తారాస్థాయికి చేరింది. వింతేమిటంటే ఇక్కడ ఇరు పక్షాలుగా, ప్రత్యర్థులుగా కనిపిస్తున్న శక్తులు రెండూ వేరుకాదు, ఒకటే! రిజర్వు బ్యాంకు సర్వ స్వతంత్ర సంస్థేమీ కాదు. అది కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంస్థే! ఇక్కడ ప్రత్యర్థులుగా కన్పిస్తున్న శక్తులు రెండూ అస్వతంత్ర ఆర్థిక శక్తులే. ఒకటి ఆశ్రిత పెట్టుబడిదారుల కొమ్ముకాస్తూ వారి తక్షణ ప్రయోజనాలను నెరవేర్చే బాధ్యత కలిగి ఉంటే, రెండో పక్షం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి (ఫైనాన్స్ కేపిటల్) ప్రయోజనాలు ఈడేర్చే బాధ్యత కలిగి ఉంటుంది. మొత్తంగా చూస్తే భారతదేశ ఆర్థిక అస్వతంత్ర వ్యవస్థ భారతదేశ ప్రజలకు కాకుండా అంతర్జాతీయ పెట్టుబడికి జవాబుదారుగా, గులాముగా ఉంటుంది. ఇది నయా ఉదారవాద పరిధిలోనే కొట్టుమిట్టాడుతూ ఉంటుంది. అందుకే రిజర్వు బ్యాంకు నిర్వహణలోనూ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ నిర్వహణలోనూ నియమించబడే సలహాదారులూ, ఆర్థిక ప్రవీణులంతా ఖచ్చితంగా ఈ ఉదారవాద మూసలో నుండే వచ్చినవారై ఉంటారు, అలా ఉండితీరాలి.

ఎందుకయ్యా! నీకీ బాధ? రిజర్వు బ్యాంక్‌కి ఉన్న నిల్వలు ప్రభుత్వానికి అవసరమంటే నువ్వెందుకు అడ్డుకుంటున్నావు? అని పార్లమెంటరీ కమిటీలో ఒక సభ్యుడు రిజర్వు బ్యాంక్ గవర్నర్ ఉర్జిత్ పటేల్‌ను ప్రశ్నిస్తే ఆయన చెప్పిన సమాధానం ప్రస్తుతం బ్యాంకుకున్న (ట్రిపుల్ 'ఎ') రేటింగ్ పడిపోతుందని, అంతర్జాతీయ పెట్టుబడులకు విఘాతమని సమాధానమిచ్చాడు. గత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ రఘురాం రాజన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

ఉన్నత ఆదాయ వర్గాలపై , కార్పొరేట్ సంస్థలపై పన్నులు పెంచడం ద్వారానో, ఇతరత్రా నిధులు సమకూర్చుకుని ప్రభుత్వం ఖర్చుకు వాడుకునే బదులు, రిజర్వు బ్యాంకు నిల్వలను ప్రభుత్వం ఎందుకు జుర్రుకోవాలనుకుంటోంది? ఎందుకంటే ఉదారవాద ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ రూపందాల్చిన ద్రవ్యపెట్టుబడి పెట్టుబడిదారులపై పన్నులు పెంచడాన్ని, ద్రవ్యలోటును (ఫిస్కల్ డెఫిషిట్) ఒప్పుకోవు. ఇటువంటి స్థితిలో కేంద్ర ప్రభుత్వానికి వేరే మార్గాంతరం లేదు. ఇన్నాళ్లూ వాగాడంబర, మోసపూరిత వాగ్దానాలతో, అసత్య ప్రేలాపనలతో నెట్టుకుంటూ వచ్చిన ప్రభుత్వం, 2019 పార్లమెంటు ఎన్నికలు సమీపించే సరికి తన నాలుగేళ్ల పరిపాలనా బండారం, డొల్లతనం బయటపడి ఉక్కిరిబిక్కిరి అవుతోంది.

విదేశీ నల్లధనాన్ని రప్పించడం శుద్ధ సోదని తేలిపోయింది. పెద్దనోట్ల రద్దు (డిమోనిటైజేషన్) బుడగ పేలిపోయింది. 'జిఎస్‌టి' రాబడి చిక్కుల్లో పడింది. బ్యాంకుల మొండి బకాయిలు విశ్వరూపం దాల్చాయి. ఇప్పుడు కొత్తగా మోడీ గారి 'ముద్ర యోజన' ద్వారా ఇచ్చిన అప్పులు చాలా మట్టుకు తిరిగి వచ్చేవి కావని, ఇప్పుడున్న మొండి పద్దుల ఖాతాకు అదనంగా ఇంకో 11,000 కోట్లకు పైనే వచ్చి చేరేవేనని రిజర్వు బ్యాంకు తాజాగా ఎర్ర జెండా హెచ్చరిక చేసింది. 'ఐఎల్‌డఎఫ్‌ఎస్' వంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ కంపెనీలు బడా గుటాలా మోసపూరిత సంస్థలుగా మారిపోయి, బోర్డులు తిప్పేసి, లక్షల కోట్ల ప్రజాధనం దోచేశాయి. బ్యాంకులకు ఎగనామం పెట్టేశాయి. బ్యాంకులను వేల కోట్లకు ముంచి దేశం నుండి పారిపోయిన నీరవ్ మోడీలు, విజయ్ మాల్యాలు ఒకెత్తయితే, బ్యాంకులకు లక్షల కోట్లు ఎగనామం పెట్టిన వేలాది బడా బాబులు దేశంలోనే గూడుకట్టుకుని దిలాసాగా విలాసాలు చేసుకుంటున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల్లో అందినకాడికి దోచుకుని ఇప్పుడు ఫండ్స్ కరువని నిలిపివేసిన ప్రాజెక్టులు లెక్కకుమించే ఉన్నాయి.

'మేక్ ఇన్ ఇండియా' కేవలం 'మాకప్-ఇండియా'గా లేక 'మేకప్-ఇండియా'గా మిగిలిపోయింది. 2014 ఎన్నికల్లో ఈ కల్లబొల్లి ప్రభుత్వం దేశ ప్రజలకు చేసిన వాగ్దానాలు తీరకపోగా, ఇప్పుడు కొత్త వాగ్దానాలు చేస్తేనే గాని 2019 ఎన్నికల బరిలో రాణించదు. అందుకని ఆ పనిలో పడింది ప్రభుత్వం. కార్పొరేట్లకు పన్నులు పెంచితే ఎన్నికలకు కావలసిన అపార నిధులెవరిస్తారు? జనానికి తాయిలాల గారడీ చూపించకపోతే ఓట్లెవరేస్తారు? అడకత్తెరలో ఇరుక్కున్న మోడీ ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకు నిల్వ నిధులే పెద్ద దిక్కు. ఆ నిల్వలను స్వాహా చేసి ఎలాగైనా గట్టెక్కే ఆలోచనే రిజర్వు బ్యాంక్‌లో ముసలానికి కారణం. వీ

(రచయిత శ్రామిక నేస్తం సంపాదకులు)

ముంబై ట్రాన్స్‌పోర్టు కార్మికుల సమ్మె

ముంబైలో ట్రాన్స్‌పోర్టు కార్మికులు యాజమాన్యాలకు, వారి బెదిరింపులకు తలొగ్గకుండా సమ్మెచేసి తమ హక్కులను సాధించుకున్నారని అంటున్నారు **కె. సూర్యం**

భారతదేశంలో బొంబాయి నేడు ముంబై ఒక పెద్ద పారిశ్రామిక కేంద్రం, దేశంలోనే అత్యధిక జనసాంద్రత గలది. 2017 లెక్కల ప్రకారం 1 కోటి 84 లక్షలు. భారత కార్మికోద్యమ చరిత్రలో ముంబై కార్మిక వర్గ పోరాటాలు దేశ కార్మిక వర్గంలో పెద్ద కదలికను తీసుకురాగల్గినాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914-18 తర్వాత 1917లో రష్యన్ కార్మిక వర్గం రాజ్యస్థాపన, ప్రపంచ కార్మిక వర్గానికే విశ్వాసాన్ని ఇచ్చింది. "పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్పా" అన్న మార్క్స్ మాట అక్షర సత్యాలైనాయి. 1880లో ముంబై కాటన్ స్పిన్నింగ్, వీవింగ్ 1 లక్షా 35 వేల మంది సమ్మెచేసి అలవెన్స్ పెంచుకున్నారు. రాయల్ ఇండియన్ మరైన్ డాక్ యార్డులోని 4,175 మంది, బాంబే పోర్టు ట్రస్ట్ వర్క్‌షాప్‌లోని 3500 మంది, బాంబే పోర్టు ట్రాలీ క్లర్క్, కూలీలు 3,075 మంది బాంబే టైమ్స్ ఆఫ్ ఇండియా, ముంబై మున్సిపల్ వర్కర్స్, బాంబే పిఒ, బిఐఎస్ఎన్ కంపెనీ డాక్ యార్డుకు చెందిన 6 వేల మంది, ట్రామ్‌వేకో, వర్క్ షాప్ దాదర్ 1500 మంది పైగా కార్మికులు సమ్మెలు చేసి వేతన పెంపుదల ఇతరత్రా హక్కులను సాధించుకున్నారు. ఈ పోరాటాల ఫలితమే 1926 కార్మిక సంఘ నిర్మాణ చట్టాన్ని బ్రిటిష్ పాలకులు ఆమోదించవలసి వచ్చింది. భారత కార్మికోద్యమ చరిత్రలో ముంబై కార్మికుల చైతన్యం మరువలేనిది. కార్మిక నేత తిలక్‌ను అక్రమంగా విచారించి 6 సంవత్సరాల కారాగార శిక్ష విధింపును నిరసిస్తూ 1908 జులై 23 నుండి 28 వరకు 6 రోజులపాటు బొంబాయి నగరం కార్మిక సమ్మెలతో అతలాకుతలం అయింది. లక్షలాది కార్మికులు వీరోచిత పోరాటం చేసిన గడ్డ ముంబై.

ముంబై బెస్ట్ కార్మికులు ఏం కోరుతున్నారు?

బ్రీహాన్ ముంబై ఎలక్ట్రిక్ సప్లయ్, ట్రాన్స్ పోర్టు (బిఇఎస్‌టి) బెస్ట్ సంస్థ కింద 3200 బస్సులు గలవు. వీటిలో సుమారు 32 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ బెస్ట్ బస్సులు రోజుకు 30 లక్షల మంది ప్రజలను తమ గమ్యస్థానాలలోకి తీసుకపోతుంటాయి. భారత్‌లో గల పారిశ్రామిక ప్రాంతమైన ముంబై ఆర్థిక లావాదేవీలకూ, పరిశ్రమలకూ నిలయం. ప్రజలను గమ్యస్థానాలకు చేరవేయడంలో ఈ బస్ సర్వీస్ రంగం రెండవ స్థానంలో ఉంటుంది. బెస్ట్ వర్కర్స్ గత అనేక నెలల నుండి జీతభత్యాలు పెంచాలని, సకాలంలో వేతనాలు ఇవ్వాలని, కార్మిక బిల్లులను రీఫండ్ చేయాలని, 25 లక్షల లోన్స్ ఇవ్వాలని, ట్రాన్స్ పోర్టు లోటును భర్తీ చేయాలని, బ్రీహాన్ ముంబై కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ అనేక సార్లు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. బెస్ట్ కార్మికులు కామ్‌గార్ సంయుక్త క్రీత్ సమితితోపాటు ఇతర యూనియన్‌తో జరిపిన చర్చలకు పురోగతి లభించలేదు. బ్రీహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) మేయర్ విశ్వనాథ్ మహా దేశవర్ జరిపిన చర్చలు కూడా ఫలించక పోవడంతో కార్మికులు జనవరి 7 నుండి నిరవధిక సమ్మెకు పిలుపు ఇచ్చారు. బెస్ట్ సంస్థలో గల అన్ని కార్మిక సంఘాలు ఒకే తాటిపై వచ్చి బెస్ట్ సంయుక్త కామ్‌గర్ కీర్తి సమితి (బిఎస్‌కెకెఎస్) జాయింట్ యాక్షన్ కమిటీని నిర్మించింది. 2018 ఆగస్టు 1 నుండి కూడా కార్మిక వర్గం 'రిలే నిరాహార దీక్షల' ద్వారా నిరసన తెలియచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో సమ్మెకు దిగారు.

బెస్ట్ కార్మిక సమ్మెలో ముంబై అతలాకుతలం అయ్యింది. సగటు మనిషి ప్రయాణం భారంగా మారింది. ప్రైవేట్ వాహనాలు విపరీతంగా దండుకుంటున్న స్థితి నెలకొంది. బెస్ట్ సంస్థకు ప్రత్యేక బడ్జెట్ బి.ఎం.సి. ద్వారా కేటాయిస్తామని శివసేన అధినేత ఉద్ధవ్ థాకరే వాగ్దానం చేసి ఉన్నారు. కాని నేడు అలాంటి ప్రత్యేక బడ్జెట్ అందించకపోవడంతో సమస్యలకు కారణం అయ్యింది. ముంబై నగర వాసి పబ్లిక్ ఇంట్రెస్ట్ ఆఫ్ లిటిగేషన్ (పిఐఎల్) కింద ప్రజా వాజ్యాన్ని హైకోర్టులో దాఖలు చేయడంతో ముగ్గురితో కూడిన 'త్రిసభ్య' కమిటీని వేసి సమస్య పరిష్కరించాలని జస్టిస్ నరేష్ పటేల్, జస్టిస్ ఎన్.ఎం. జాంబర్ తీర్పు ఇస్తూ తక్షణమే నెగోషియేషన్ జరపాలని ఆదేశించారు. ఒక పక్క నెగోషియేషన్ పేరుతో కాలయాపన చేయడం మరోపక్క అత్యవసర సేవల కింద ట్రాన్స్‌పోర్టు వస్తుందని సమ్మెను నిషేధించే చర్యలకు దిగారు. కార్మికవర్గంపై ఎస్మా ప్రయోగానికై ప్రభుత్వం పూనుకుంది.

జీతభత్యాలు పెంచమంటే ఎస్మానా? 'ఎస్మా, గిస్మా, "జాన్ తే నహీ" అంటూ మొక్కవోని ధైర్యంతో సమ్మె పోరును సాగిస్తున్నారు. వారం రోజులు బెస్ట్ కార్మికులు ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తూ, పబ్లిక్ టాయిలెట్స్‌ను వాడుకుంటూ ఇంటి ముఖం కూడా చూడకుండా సమ్మెలో ఉన్నారు. బ్రీహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంఎస్) స్వీపర్ జీతం 22 వేలు చెల్లిస్తుంది. నిత్యమూ ప్రజలకు సేవలందిస్తు 10 గంటలకు పైగా చస్తూ బతుకుతూ, విపరీతమైన ట్రాఫిక్‌లో పనిచేస్తున్న బెస్టు కార్మికుల జీతం కేవలం 15 వేలు, ఇదెక్కడి న్యాయమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు?

2016లో భారత సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఒకే పనికి ఎక్కువ తక్కువ జీతం ఇవ్వరాదని తీర్పు ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు తీర్పును అమలు చేయడం లేదు. ముంబై నగరంలో ఇతర రంగాలలో అత్యధిక వేతనాలు ఇస్తున్నారు. ప్రభుత్వం బెస్ట్ కార్మికులకు మాత్రం అతి తక్కువ వేతనాలు ఇవ్వడం వల్ల నగరంలో జీవించడం కష్టంగా మారింది. జీతభత్యాలు తదితర వాటికై సమరశీలంగా పోరాడుతున్న కార్మికుల డిమాండ్లను ఆమోదించవలసి వచ్చింది.

హైకోర్టు డైరెక్షన్‌లో ఏర్పాటు కాబడిన హైపవర్ త్రిసభ్య కమిటీ యూనియన్ నేతలతో జరిగిన నెగోషియన్ (చర్చలు) ఫలించాయి. బెస్ట్ సంస్థకు ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా బడ్జెట్ కేటాయింపు, కార్మికుల జీతాలు ఒక్కొక్కరికి 6 నుండి 7 వేల వరకు అదనంగా

సైన్స్ కాంగ్రెస్‌లో మూఢత్వ ప్రచారం

***సైన్స్ కాంగ్రెస్‌ను శాస్త్రవేత్తల పేరుతో ప్రజలను తప్పదోవ పట్టించే విధంగా నిర్వహించారని అంటున్నారు* సంతోష్**

ప్రపంచంలోనే అతిపెద్దదైన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (ఐఎస్‌సి) పంజాబ్‌లోని జలందర్‌లో 106వ సైన్స్ సభలు జనవరి 3 నుంచి 7 వరకు 'ఫ్యూచర్ ఇండియా-సైన్స్ అండ్ టెక్నాలజీ' ఇతివృత్తంగా ఐదురోజులపాటు జరిగాయి. దేశ విదేశాలకు చెందిన 20 వేల మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఇందులో పలు దేశాల నోబెల్ అవార్డు గ్రహీతలు కూడా పాల్గొన్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏటా జనవరి 3న జరిగే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశం దేశ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడమే. గత ఏడాది ఐఎస్‌సి వేడుకలు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో జరగాల్సి ఉండగా చివరి నిమిషంలో రద్దయింది. దీంతో రెండు నెలల తరువాత మణిపూర్‌లో నిర్వహించారు. ఈసారి జలందర్‌లో జరిగిన 106వ సైన్స్ కాంగ్రెస్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు.

1914లో ఇద్దరు బ్రిటిష్ రసాయన శాస్త్రవేత్తలు ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్‌ను కోల్‌కతాలో ప్రారంభించి, అసియాటిక్ సొసైటీలో రెండు రోజులపాటు తొలి సమావేశాన్ని నిర్వహించడంతో మొదలైన సైన్స్ కాంగ్రెస్ సదస్సులు పలు విధాలుగా విస్తరించి అనుచానంగా కొనసాగుతున్నవి. దేశీయంగా శాస్త్ర, పరిశోధనారంగాన్ని మరింత పరిపుష్టం చేయడం, ముఖ్యంగా యువతలో సైన్స్‌పై ఆసక్తిని పెంచి, భావితరాల్లో శాస్త్రీయ స్పృహను పాదుకొల్పడం దీని లక్ష్యం. శాస్త్ర విజ్ఞాన వివేచన, శోధనలు కేవలం భౌతిక, జీవ శాస్త్రాలలో పనిచేసే శాస్త్రవేత్తల వ్యాపకాలు మాత్రమే కాదు. సామాజిక శాస్త్రాలలో పరిశోధనా పద్ధతులను సైతం శాస్త్ర విజ్ఞానం ప్రభావితం చేస్తోంది. వాటిపై ప్రభావశీల చర్చలను పురిగొల్పుతూ ఆ శాస్త్రాల పరిపూర్ణతకు దోహదం చేస్తోంది. అయితే సైన్స్ ప్రస్థానం సదా సుగమంగా, సరళంగా సాగలేదు. 18వ శతాబ్ది యూరోపియన్ ఆలోచనాపరులు వివేచనపై ఆధారపడ్డ సమాజాన్ని నిర్మించాలని స్వప్నించారు. హేతుబద్ధ ఆలోచనకు విశేషంగా దోహదం చేసిన శాస్త్ర విజ్ఞానాన్ని ఒక మౌలిక సత్యంగా, వివేచనాయుత సమాజానికి పునాదిగా భావించారు. మానవ వ్యవహారాలలో నిశ్చిత తత్వాన్ని పెంపొందించుకోవడానికి, భవష్యత్తు గురించి విశ్వసనీయ ఆధారాలతో ఒక కచ్చితమైన అంచనాకు రావడానికి శాస్త్ర విజ్ఞానమే ఆధునికులకు ఆసరా అయింది.

మోడీ నేతృత్వంలో బిజెపి సర్కారు వచ్చిన దగ్గర నుంచి ఈ సైన్స్ కాంగ్రెస్ సదస్సులు వరుసగా వివాదాస్పదమవుతున్నాయి. ఈ సారి అదే తంతు పునరావృతమైంది. గత బొంబాయి సైన్స్ సభల వలె ఈ సారి కొందరు కుహనా శాస్త్రవేత్తలు, మహాభారత్ సమయంలోను, గతంలో ప్రాచీన భారతంలో మానవ క్లోనింగ్, స్టెమ్‌సెల్స్ నుండి విమానయానం వరకు సర్వం అప్పటికే కనుగొనబడినవని, ఇవేమీ కొత్తగా ప్రస్తుత సైన్స్ విజయాలు కానేకావని తమదైన సంఘ పరివార్ భాషల్లో పత్రాలు సైతం సమర్పించారు. మరికొందరు 'శాస్త్రవేత్తలు' ఇంకొంచెం ముందుకెళ్లి న్యూటన్, ఐన్‌స్టీన్ సిద్ధాంతాలు తప్పుల తడకలని, వీటికంటే మెరుగైన అద్భుత విషయాలు ప్రాచీన భారతంలో కనుగొనబడ్డాయని ప్రకటించుకున్నారు.

ఆధునిక శాస్త్ర పరిశోధనలో మన విజయాలను ఎలుగెత్తి చాటడం భారత సైన్స్ కాంగ్రెస్ లక్ష్యం, విజ్ఞానశాస్త్ర చరిత్రలో జరిగిన పరిశోధనలూ ఇందులో భాగమే, ఈ మహాసభల వేదిక మీద అసత్య ప్రచారానికి అవకాశం కల్పించినందువల్ల భారత విజ్ఞాన శాస్త్రం అంటే రోత పుట్టించే పరిస్థితి ఏర్పడింది. గత నాలుగేళ్లుగా ఇదే వరస కొనసాగుతోంది. సాధారణంగా సైన్స్ కాంగ్రెస్‌లో అశాస్త్రీయ అంశాలను తిరస్కరిస్తారు. అసలు ప్రస్తావించడానికే అనుమతించదు. కానీ దేశ భవిష్యత్తును నిర్దేశించే స్థానంలో ఉన్న ప్రధానమంత్రి మొదలుకొని ఇతర నాయకులు అశాస్త్రీయ అంశాలను ప్రచారంలో పెట్టడం దారుణం. నిజానికి అసత్య ప్రచారం చేస్తూ అశాస్త్రీయ భావాలను శాస్త్ర సత్యాలుగా చలామణి చేయడానికి ప్రయత్నించే వారికి ఇలాంటి మహాసభల్లో అవకాశం ఇవ్వకూడదు.

హేతుదృష్టి శాస్త్రీయ వివేచన ద్వారానే నిర్దిష్ట దృక్పథాన్ని సంతరించుకోవడం సాధ్యమవుతుంది. మూఢత్వాన్ని అధిగమించడానికి వీలవుతుంది. సమాజ ఉన్నతికి సోపానమవుతుంది. 'మానవ సమాజాలను సంక్లిష్ట సమస్యల నుంచి విముక్తం చేసి నాగరికతా పురోగమనాన్ని సంభవం చేసిందీ, చేస్తోందీ శాస్త్ర విజ్ఞానమే (సైన్స్). విమర్శనాపూర్వక పరిశీలనలు, నిరంతర ప్రయోగాలతో సంపూర్ణ స్వేచ్ఛాయుత సమాజానికి సైన్స్ పునాదులు వేసింది. శాస్త్రీయ దృక్పథం లేదా స్ఫూర్తి మన జీవన విధానం కావాలి. మన ఆలోచనాక్రమం కావాలి. మన కార్యాచరణ కావాలి' అన్నారు భారత తొలి ప్రధాని నెహ్రూ. దేశంలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని ప్రోత్సహించడం, పెంపొందించడం లక్ష్యంగా ఏటా ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సదస్సులు నిర్వహిస్తున్నారు. జలందర్ సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ

పెంపుదల, పెండింగ్ బోనస్, గ్రాట్యుయిటీ చెల్లింపు బెస్ట్ స్టాఫ్ అందరికి క్వార్టర్ల కేటాయింపు తదితర 10 పాయింట్లను ప్రభుత్వం అంగీకరించడంతో జనవరి 1 మధ్యాహ్నం నుండి సమ్మె విరమణను యూనియన్ నేతలు వాదల్ బస్‌డిపోలో జరిగిన కార్మిక సభలో ప్రకటించారు. ఈ ఒప్పందం 2019 జనవరి నుండి అమలులోకి వస్తుంది. ఇది కార్మికుల విజయం. సమరశీలంగా తొమ్మిది రోజులు పోరాడి విజయం సాధించిన కార్మికవర్గానికి విప్లవ జేజేలు.

(రచయిత ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) వీ

ఇష్టాగోష్ఠిగా ప్రొ. థామస్ సి. సుదాఫ్ (2013 వైద్యశాస్త్ర నోబెల్ గ్రహీత), ప్రొ. అవ్‌రామ్ హెర్ష్‌కో (2004 కెమిస్ట్రీ నోబెల్ గ్రహీత). ప్రొ. ఎఫ్. డంకన్ ఎం. హల్డానే (2016 ఫిజిక్స్ నోబెల్ గ్రహీత)లతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ముందడుగు వేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు.

విచారించవలసిన విషయమేమిటంటే అభివృద్ధి చెందిన దేశాలు త్రీడీ ప్రింటింగ్, నానో, బయోటెక్నాలజీలోని సైన్స్ ఆవిష్కరణలతో ప్రజల జీవన విధానాన్ని సుఖవంతం చేసుకుపోతుంటే, మనదేశంలో మన బూజుపట్టిన అపాయకర మూఢనమ్మకాల్లో కూరుకుపోయాం. అశాస్త్రీయ నమ్మకాల్తో పరిశోధనలు చేయడం మాని, దేవాలయం కట్టాలా వద్దా, మహిళలకు ఆలయ ప్రవేశం కల్పించాలా వద్దా అనే చర్చలతో సంతృప్తి చెందుతున్నాం. ఇక స్కూల్, కాలేజీ పిల్లల్లో, జన బాహుళ్యంలో శాస్త్రీయ దృక్పథం (సైంటిఫిక్ టెంపర్) ఎప్పుడు వస్తుంది. సైన్స్ సభల్లో చర్చకు వచ్చిన ఈ అశాస్త్రీయ వాదనలు భారతీయులందరినీ సిగ్గుపడేలా చేశాయి. అంతర్జాతీయంగా మనదేశ పరువు పోయింది. సైన్స్‌ను ప్రజాజీవితంలో అంతర్భాగం చేయడమెలా అన్నది ఆలోచించాల్సిన చోట, సూడో సైన్స్‌కు క్రమంగా ప్రాధాన్యం హెచ్చడంతో ఈ సదస్సులు తన అసలు లక్ష్యాన్ని కోల్పోతున్నాయన్న బాధ సర్వత్రా వ్యక్తమవుతోంది. ప్రముఖ సైంటిస్టు ఆచార్య సిఎస్ఆర్ రావు, భారత ప్రధాని సైన్స్ సలహాదారుడు డా. విజయ రాఘవన్ సైన్స్ సదస్సులో ప్రవేశపెట్టిన అశాస్త్రీయ పత్రాలను, మూఢనమ్మకాలను ఖండించడం కొంత ఊరటనిచ్చింది. అర్ధశతాబ్ది క్రితంతో పోలిస్తే ఇప్పటి సమావేశాలు పూర్తిగా దిగజారిపోయాయని ప్రముఖ శాస్త్రవేత్త, సిసిఎంబి వ్యవస్థాపకులు, కీర్తిశేషులు పిఎం భార్గవ రెండేళ్ల కిందట చేసిన వ్యాఖ్య ఎంత వాస్తవమో అర్థమవుతోంది.

సైన్స్ కాంగ్రెస్ సదస్సులు నానాటికీ తిరునాళ్లను తలపిస్తున్నాయి. ఉద్దండులనుకున్నవారు సైతం వేదికనెక్కి ఉబుసుపోని కబుర్లు చెబుతున్నారు. ఆ వేదికపై మాట్లాడే ప్రతి మాటకూ శాస్త్రీయ ప్రాతిపదిక ఉండాలన్న కనీస స్పృహ లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జి.నాగేశ్వరరావు అంతక్రితం ఎన్ని సదస్సుల్లో పాల్గొన్నారో... ఏం మాట్లాడారో, అక్కడ ప్రతిపాదించిన అంశాలేమిటో ఎవరికీ తెలియవు. కానీ ఈ సారి ఆయన పేరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్మోగింది. కౌరవులు టెస్ట్‌ట్యూబ్ బేబీలనీ, మన పూర్వీకుల వద్ద గైడెడ్ మిస్సైళ్లు ఉండేవని, నేటి స్టెమ్ సెల్ సిద్ధాంతం లాగానే వేల ఏళ్ల క్రితం కౌరవులు వందమంది మూలకణం నుంచి జన్మించిన వారేనని సెలవిచ్చారు. రావణుడికి 24 రకాల విమానాలున్నాయని ఆయన సెలవిచ్చారు.

తమిళనాడుకు చెందిన కె.జి. కృష్ణన్ ఏకంగా ఈ శతాబ్దం నాదేనని ప్రకటించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు. న్యూటన్‌కు గురుత్వాకర్షణ గురించి తెలుసుగాని గురుత్వ వికర్షణ గురించి తెలియదని చెప్పుకొచ్చాడు. మానవ జీవితంపై అమిత ప్రభావం కలిగించే వికర్షణ శక్తి గురించిన జ్ఞానం తన సొంతమని ప్రకటించారు. అల్బర్ట్ ఐన్‌స్టీన్, ఐజాక్ న్యూటన్‌లు ప్రతిపాదించిన తరంగాలకు 'నరేంద్రమోడీ తరంగాల'ని నామకరణం చేశానని చెప్పారు. పంజాబ్ యూనివర్సిటీకి చెందిన మరో శాస్త్రవేత్త గత 25 ఏళ్లుగా తాను భారత్‌లో డైనోసార్ల పుట్టుక, వాటి ఉనికి గురించి పరిశోధిస్తున్నానని సదస్సులో తెలియజేశారు. సృష్టికర్త బ్రహ్మకు తెలియనిదంటూ ఉండదని, డైనోసార్ల గురించి వేదాల్లో ఆయన ప్రస్తావించారని తెలిపారు.

సాధారణ పరిస్థితుల్లో శాస్త్రవేత్తలకుండే వ్యక్తిగత విశ్వాసాలేమిటని ఎవరూ ప్రశ్నించరు. సైన్స్ కాంగ్రెస్ వంటి వేదిక లెక్కినప్పుడు ఆ విశ్వాసాల ఆధారంగా మాట్లాడితే నిలదీస్తారు. భిన్న అంశాలపై శాస్త్రవేత్తల అభిప్రాయాలేమిటో తెలుసుకుని తమ విజ్ఞానానికి పదును పెట్టుకోవాలని వచ్చేవారికి ఈ ధోరణి ఏమాత్రం దోహదపడేలా లేదు. ఇప్పుడే కాదు... గత నాలుగేళ్లుగా ఇదే వరస కొనసాగుతోంది. సైన్స్ సదస్సులు కాల్పనిక గాథలకు వేదికలైతే, అవి వినోద ప్రధానంగా మారితే అంతర్జాతీయంగా మనం నవ్వులపాలవుతాం. ముంబైలో 2015లో జరిగిన సైన్స్ కాంగ్రెస్‌కు ముఖ్య అతిథిగా వచ్చి ఆ తంతును గమనించాక నోబెల్ గ్రహీత వెంకటరామన్ రామకృష్ణన్ దాన్నంతటినీ ఒక సర్కస్‌గా అభివర్ణించారు. ఇకపై భారత సైన్స్ కాంగ్రెస్ సదస్సుల్లో తాను పాల్గొనబోనని ప్రకటించారు.

ప్రాచీన భారతంలో సైతం మానవుడు చుట్టూ ఉన్న ప్రకృతిని, ఆకాశాన్ని, గ్రహాలను, మానవ శరీరాన్ని, జీవం పుట్టుక గురించి ఉత్సుకతతో పరిశీలించేవాడు. వీనికి అనుగుణంగా కారణాలను పరిశీలించి తనదైన శైలిలో వివరణలు ఇచ్చేవాడు. కొందరు శాస్త్రవేత్తలు సైతం ప్రయోగాలు చేసి కొన్ని ఆవిష్కరణలను చేయగలిగారు. ఉదాహరణకు వివిధ గ్రహాలు, సూర్యునికి, భూమికి మధ్యనున్న దూరాన్ని లెక్కకట్టడం కానీ, రేఖా గణితాన్ని (జామెట్రీ), సున్నాను కనిపెట్టడంలో కానీ ఆర్యభట్ట, పాపులూరి మల్లన్న (తెలుగు శాస్త్రవేత్త), భాస్కరాచార్యుని వంటి వారి కృషిని, మానవ శరీర నిర్మాణాన్ని అధ్యయనం చేసి అనేక వైద్య ప్రక్రియలను ఆయుర్వేదాన్ని అభివృద్ధి చేసిన శుశ్రుతుని, చరకుని ప్రశ్నించడం లేదు. వీరికి శాస్త్రీయ పటిమ, కృషి భారతీయ నాగరికత అభివృద్ధికి చేసిన కృషి అదే సమయంలో వెల్లివిరిసిన గ్రీకు, ఈజిప్టు, బాబిలోనియా, చైనా, నోర్సు (స్కాండినేవియా) నాగరికతల్లో వృద్ధి చెందిన సైన్స్ ఆవిష్కరణలతో పోల్చదగినది. కానీ సమస్యల్లా ప్రస్తుతం హిందూ ఛాందసవాదులు పేర్కొంటున్నట్లు గ్రహాంతర యానానికి ఉపకరించే 'పుష్పక విమానాలు', కుంతీమాత గర్భం నుంచి వృద్ధి చేసిన 'స్టెమ్ సెల్ క్లోనింగ్', గణేష్ మొండానికి ఏనుగు తలకాయను అతికించే ప్లాస్టిక్ సర్జరీ ప్రాచీన భారతంలోనే ఆవిష్కరణలకు తార్కాణాలని, ఇవి నేటి అధునాతన సైన్స్ ఆవిష్కరణలకు మూలమని, వీటిని మిగిలిన ప్రపంచానికి తెలియజెప్పాలని వాదిస్తున్నారు.

ఇలాంటి కుహనా వాదనలను నిరాకరించడానికి అపారమైన శాస్త్రజ్ఞానం అవసరం లేదు. విజ్ఞాన శాస్త్రం క్రమానుగతంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతి తరం అంతకు ముందు తరం సాధించిన విజయాల ఆధారంగా ముందడుగు వేస్తుంది. అప్పుడప్పుడూ అద్భుత విజయాలు సాధిస్తుంది. ఉదాహరణకు మనకు కణాల స్వభావం ఏమిటో తెలుసు. కాని వీటిని చూడాలంటే సూక్ష్మదర్శిని (మైక్రోస్కోప్) అవసరమైంది. జీవిజన్యు స్వభావాన్ని తెలుసుకోవడానికి ఎక్స్‌రే స్పెక్ట్రోస్కోపీ అవసరమైంది. దీని ద్వారా డబుల్ హెలిక్స్ అంటే ఏమిటో తెలుతుంది. అలాగే విమానాలను తయారు చేయడానికి ముందు గాలి కన్నా బరువైన పదార్థాలను గాలిలో తేలేట్టు చేయడం ఎలా అనే విషయం అవగాహన చేసుకోవలసి ఉంటుంది. దశాబ్దాలపాటు ప్రయోగాలు చేస్తే తప్ప ఇలాంటి విషయాలు తెలియవు. మన ప్రాచీనులు ఇతర గ్రహాలను చేరుకోగలిగే అంతరిక్ష వాహనాలు తయారు చేశారని సైన్స్ కాంగ్రెస్‌లో అసత్యాలు చెప్పిన వారున్నారు. గ్రహాలకు చేరుకోవాలంటే సౌర కుటుంబం సూర్యుడి చుట్టూ తిరుగుతుందన్న విషయం తెలియాలి. ఈ విశ్వంలో భూగోళం చాలా చిన్న భాగం మాత్రమే అన్న అవగాహన ఉండాలి. వేదకాలంలో ఇలాంటి భావనల ఊసేలేదు.

అజ్ఞానం కన్నా తప్పుదోవపట్టిన జ్ఞానంతోనే అసలు ప్రమాదం. సైన్స్ వేరు, సైన్స్ ఫిక్షన్ వేరు. రచయితల ఊహాశాలిక అసమాన్యమైనది. వందేళ్లకో, వెయ్యేండ్లకో సంభవించే మార్పులను ఊహించి సృజించడం వారి అసమాన ప్రజ్ఞకు నిదర్శనం. కారెల్ కాపెక్, ఐజాక్ అసిమోవ్, అర్థర్ సి. క్లార్క్, ఎచ్.జి.వెల్స్ వంటి రచయితల సైన్స్ ఫిక్షన్‌లోని అనేకాంశాలు ఇవాళ విజ్ఞానశాస్త్ర రంగంలో నిజమై మనల్ని చకితుల్ని చేస్తున్నాయి. అయినంత మాత్రాన అదే సైన్స్ కాదు. ఊహకూ... పరిశీలన, పరిశోధన, ప్రయోగానికి మధ్య ఎంతో తేడా ఉంటుంది. వేదాల్లో ఉన్నది సైన్స్ ఫిక్షన్‌గా భావించవచ్చు గానీ సైన్స్‌గా నిర్ధారించలేం. మనం ఊహలకే పరిమితమైనామే తప్ప వాస్తవంలోకి రాలేదన్న వాస్తవాన్ని గుర్తించాలి.

భారతదేశం తన ఆలోచనలలోనూ, విధానాల్లోనూ, వ్యవహారణలోనూ సమూలమైన మార్పు సాధించినప్పుడే నూతన ఆవిష్కరణలు సాధ్యపడతాయని భౌతికశాస్త్ర నోబెల్ గ్రహీత డేవిడ్ గ్రాస్ ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. అందువలన ఇంజనీరింగ్, హ్యూమానిటీస్, కామర్స్.. ఏదైనప్పటికీ విద్యార్థులకు రియల్ సైన్స్ బోధించాలి. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి. సత్యం కోసం అన్వేషించడాన్ని ప్రోత్సహించాలి. అయితే పాలకుల వైఖరిలో సమూల మార్పు వస్తే తప్ప ఇది సాధ్యం కాదు. ఇవాళ మతాన్ని పాచికగా చేసుకొన్న పాలకుల కుటిలత్వం... శాస్త్రీయ వివేచనను ప్రోది చేయనీయదు. శాస్త్రీయ దీప్తి విస్తరించకుండా వారు అడ్డుపడుతున్నారు. ఈ క్రమంలోనే సైన్స్ కాంగ్రెస్‌లో పుక్కిటపురాణ గాథలను వల్లివేయిస్తున్నారు. ఈ ధోరణికి అడ్డుకట్ట పడాలి.

శాస్త్ర సాంకేతిక విజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో విజ్ఞానశాస్త్రం ఆసరాతో భవిష్యత్ భారతాన్ని తీర్చిదిద్దడమెలాగన్నది ఈ అయిదు రోజుల మహాసభల్లో ప్రధాన చర్చనీయాంశం అయింది. భారత ప్రభుత్వం విజ్ఞానశాస్త్ర వికాసానికి, విశిష్ట పరిశోధనల ద్వారా వినూత్న ఆవిష్కరణలకు అండదండలు అందించాల్సిన అవసరాన్ని చాటి చెబుతున్న సందర్భమిది. దేశాభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగానికి గల ప్రాధాన్యం ఎనలేనిది. ఆర్థిక వ్యవస్థలోని పలు పార్శ్వాలపై శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, నిరంతర పరిశోధనలు నూతన ఆవిష్కరణలు గణనీయమైన ప్రభావం చూపాయి. విజ్ఞానశాస్త్ర ఫలాలైన నూతన ఆవిష్కరణలు మానవ జీవితాన్ని సుఖమయం చేయాలి. నిత్యజీవితంలో ఎదుర్కొనే అనేక సమస్యలకు చక్కటి పరిష్కారాలను చూపాలి. పరిశోధనలకు, ఆవిష్కరణలకు అధిక ప్రాదాన్యత ఇచ్చిన పలుదేశాలు అభివృద్ధి చెందిన దేశాలుగా ఎదగడంతో పాటు అనతికాలంలోనే ప్రబల ఆర్థిక శక్తులుగా అవతరించాయి.

మనదేశంలో వివిధ పరిశోధన సంస్థల్లో జరుగుతున్న పరిశోధనలు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే వెనకబడి ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డి)పై పెడుతున్న ఖర్చు 1.14 లక్షల కోట్ల డాలర్ల పైమాటే. ఇందులో సింహభాగం (33.6 శాతం) అమెరికాదే. ఐరోపా సమాజం 24.5 శాతం, జపాన్, చైనాలు 12.6 శాతం ఖర్చు పెడుతున్నాయి. భారత్ వాటా కేవలం 2.1 శాతమే. ఇండియాలో పరిశోధకుల సంఖ్య తక్కువే. అమెరికాలో ప్రతి పది లక్షల మందికి 4,651 మంది పరిశోధకులుండగా, భారత్‌లో కేవలం 156 మంది ఉన్నారన్నది నిష్ఠుర సత్యం. నిధుల కేటాయింపూ అంతంత మాత్రమే. భారత్ తన స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో పరిశోధన-అభివృద్ధి కోసం కేటాయిస్తోంది కేవలం 0.8 శాతమే. మరోవైపు దక్షిణ కొరియా జిడిపిలో 4.3 శాతం, ఇజ్రాయెల్ 4.2 శాతం, అమెరికా 2.7శాతం, చైనా 2.04 శాతం ఇందుకోసం ఖర్చుపెడుతుండడం గమనార్హం. మనం సైన్స్ పరిశోధనా కార్యక్రమాలలో 160 దేశాలలో 66వ స్థానంలో ఉన్నాం. ఏడు వేల ఏండ్ల క్రితమే మనదేశం ఆవుల, ఏనుగుల మూత్రాన్ని విమానాలకు ఇంధనంగా వాడిందన్న అశాస్త్రీయ వాదనల నుండి బయటపడినప్పుడే మన విద్యార్థులను, యువ శాస్త్రవేత్తలను శాస్త్ర పరిశోధనలకు ప్రోత్సహించగలం. వైజ్ఞానిక నవ్య భారతం సాధించగలం.

మనదేశ యువతలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచే మార్గాలను అన్వేషించాలి. విమర్శనాత్మక ఆలోచనకు ఆస్కారమున్నప్పుడే ఆవిష్కరణలకూ, నవకల్పనలకూ అవకాశం ఉంటుంది. సైన్స్ అభివృద్ధి అంటే సమాజాన్ని వస్తుమయ ప్రపంచంగా, వినిమయ ప్రపంచంగా మార్చడం కాదనేది గుర్తించాలి. శాస్త్ర విజ్ఞానం పెట్టుబడులకు లాభాలు చేకూర్చే సాధనంగా మారకూడదు. సామాజిక విజ్ఞాన శాస్త్రాల పునాదిగా విజ్ఞానాభివృద్ధికి, మానవ వికాసానికి మార్గాలు వేయాలి. సైన్స్ ఆవిష్కరణలు, మార్కెట్‌లోకి వచ్చే కొత్త వస్తువులు కొన్ని వర్గాల సంపదను పెంచేదిగానూ, మారణాయుధాలను ఉత్పత్తి చేసేది గాను కాకుండా, ప్రజల ఈతిబాధలైన వ్యాధులు, పోషకాహారం, నిరుద్యోగం, గృహవసతి వంటి సమస్యలు తీర్చేదిగా సైన్స్ విధానాల రూపకల్పన, వాటి లక్ష్యాల నిర్ణయంలో ప్రజల భాగస్వామ్యం పెరగాలి.

నిర్హేతుకమైన వాదనలకు గౌరవ స్థానం కల్పిస్తే భావి తరాల వారికి నష్టం కలుగుతుంది. ఇలాంటి వాదనలకు మద్దతివ్వడం జాతీయతావాదంపట్ల విశ్వాసం ప్రకటించడానికి ఉపకరించవచ్చునేమో కాని ఇవి విషపూరితంగా, విఘాతం కలిగించేవిగా మిగులుతాయి. మన జాతీయ సైన్స్ కాంగ్రెస్ సభల్లో ఇలాంటి అసత్యాలకు స్థానం ఉండకూడదు. మన గత చరిత్ర గురించి నికరంగా అధ్యయనం చేయాలనుకుంటే ఆ పనిని నిరపేక్షంగా చేయాలి. ఈ అసత్య ప్రచారాలను చాలా వరకు శాస్త్రవేత్తలు, పండితులు ఎండగడ్తూనే ఉన్నారు. అత్యున్నత స్థానాల్లో ఉన్న ఇంకా అనేక మంది శాస్త్రవేత్తలు కూడా స్పందించడం అత్యవసరం.

నిజానికి ఇవాళ శాస్త్ర విజ్ఞాన పరిశోధనలకు స్వతంత్ర ప్రతిపత్తి లేదు. అవి రాజకీయ అవసరాలతో ప్రభావితమవుతుంటాయి. రాజకీయ ఆధిపత్యాలతో నియంత్రితమవుతుంటాయి. విచక్షణారహిత 'అభివృద్ధి' కార్యకలాపాలకు, సైనిక పాటవాన్ని పెంపొందించుకునే ప్రయత్నాలకు న్యాయబద్ధత కలిగించేందుకై ఆధునిక జాతి-రాజ్యాలు శాస్త్ర విజ్ఞానానికి అమిత ప్రాధాన్యమిస్తోన్నాయి. అధికోత్పత్తిని సాధించేందుకు అత్యాధునిక పెట్టుబడిదారీ సమాజాల వస్తుదాహాన్ని తీర్చేందుకు మార్కెట్‌కు శాస్త్ర విజ్ఞానం తోడ్పడింది. ప్రజలను అనేక విధాల నియంత్రించేందుకు అవసరమైన సాధనాలను తక్షణమే సమకూర్చుకోవడానికై ప్రస్తుత నిఘా యుగపు పాలక వర్గాలకు శాస్త్ర విజ్ఞానం ఎంతో ఆవశ్యకమైంది. ఈ పోకడలు సమాజం అభివృద్ధికి హానికరమైనవి. వీటిని ఎదుర్కోవడం అత్యావశ్యకం. దానికి రెండు దారులు లేవు. ఉన్నదొకటే దారి ప్రతిఘటించడం. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురయినా వెనుకాడకుండా నిజం మాట్లాడడం, హేతువాదులు, ప్రజాస్వామిక వాదులు అందరి చారిత్రక కర్తవ్యం ఇది. రాజకీయ అధికారం కోసం సాగే వికృత క్రీడలో భారత సమాజం మొద్దుబారి పోవడాన్ని అనుమతించకూడదు.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

మార్క్స్ వలసవాద వ్యతిరేకత మూలాలు

మార్క్స్ కూడ యూరప్ కేంద్ర ఆలోచనలే చేశాడనే విమర్శ నేపథ్యంలో ఆయన రచనల్లో వలసవాద వ్యతిరేకత అభివృద్ధిని సమీక్షిస్తున్నారు థియెరీ డ్రాపో

రావుల్ పీక్ దర్శకత్వం వహించిన యువ కారల్ మార్క్స్ సినిమాలో ఓ సన్నివేశం కనిపిస్తుంది. ఈ సన్నివేశంలో పియర్రీ జోసెఫ్ ప్రౌధాన్ ఉపన్యాసం అనంతరం జరిగే చర్చలో ఊరు పేరు తెలీని ఓ ఫ్రెంచి పౌరుడు జోక్యానికి సంబంధించిన సన్నివేశం అది. సదరు పౌరుడు ఫ్రెంచి వాసుడే అయినప్పటికీ ఆయన పూర్వీకులు ఆఫ్రికా నుండి వచ్చి స్థిరపడ్డారు. అప్పుడప్పుడే ఎదిగి వస్తున్న పారిశ్రామిక రంగం ధాటికి చేతివృత్తులు చితికిపోతున్న సమయం అది. ఈ ఉపన్యాసం వినటానికి గుమిగూడిన కార్మికుల కంటే భిన్నంగా, మంచి బట్టలు వేసుకుని, టోపీ పెట్టుకున్న ఈ పౌరుడు అప్పట్లో మంచి ఉపన్యాసకునిగా పేరుపొందిన ప్రౌధాన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రౌధాన్ కేవలం వృత్తి నిపుణులైన కార్మికుల విముక్తి గురించి మాత్రమే కాక అణగారిన వర్గంగా ఉన్న కార్మికుల విముక్తి గురించి, స్థానికులు, మరమ్మతులు చేసేవారు, ఖనిజాలు కరిగించేవారి విముక్తి గురించి కూడా మాట్లాడాలని సూచిస్తాడు. ఈ ఉపన్యాసం వినడానికి గుమిగూడిన వాళ్లల్లో మార్క్స్‌తో పాటు ఆయన జీవిత భాగస్వామి జెన్నీ కూడా ఉంటారు.

ఈ దృశ్యం గుర్తుండిపోయే దృశ్యం. ఇక్కడ ఫాక్టరీలో పనిచేసే కార్మికుల గురించి ఓ అభిప్రాయాన్ని ఏర్పర్చుకోవాలని ప్రౌధాన్‌కు ప్రబోధిస్తుంది మార్క్స్ కాదు. ప్రత్యక్షంగానో, వంశపారంపర్యంగానో వలసవాదంతో తమ జీవితాన్ని ముడివేసుకున్న ఓ నల్లజాతీయుడు ప్రబోధిస్తున్నాడు. జాతులుగా విభజించబడి, వసలవాద కంబంధ హస్తాల్లో మగ్గుతున్న కార్మికుల విషయాన్ని బహిరంగంగా చర్చించనప్పటికీ మర్మగర్భమైన ప్రస్తావన ఉంది. నల్లజాతీయుని పాత్రను ప్రవేశపెట్టడం ద్వారా దర్శకుడు మార్క్స్ అప్పట్లో బానిస జాతులపై ఆధిపత్యం కలిగిన, వలసవాదం నడుమ జీవిస్తున్నాడనీ, వలసవాదం గురించి ఆలోచిస్తున్నాడన్న విషయాన్ని వీక్షకులకు దృష్టికి తెస్తున్నాడు. ఈ విధంగా పెట్టుబడిదారీ దేశాలు వలసదేశాలపై ఆధిపత్యం కలిగి ఉండటం సంపన్న దేశాల్లో కార్మిక వర్గాన్ని ప్రభావితం చేసిందనటంలో సందేహం లేదు.

చరిత్రలో జరిగినట్లే సినిమాలో కూడా పారిస్ నివాసిగా ఉన్న మార్క్స్ అటు వలసవాదం గురించి గానీ ఇటు బానిసత్వం గానీ తనదైన రాజకీయ సైద్ధాంతిక దృక్పధాన్ని పెంపొందించుకోలేదు. అందువల్లనే ఈ దృశ్యంలో మార్క్స్ ప్రౌధాన్‌తో వాదనకు దిగిన నల్లజాతీయునితో సంభాషించడు. మార్క్స్ దృక్పథం నల్లజాతీయుని దృక్పథంతో పోసుగుతున్నప్పటికీ అతనితో కాక మార్క్స్ ద్వారా తీవ్ర విమర్శకు గురైన ప్రౌధాన్‌తో సంభాషిస్తాడు.

హైతీకి చెందిన ఈ దర్శకుడు మార్క్స్‌లో చూపించే ఈ లోపం కేవలం అదేదో వ్యక్తిగతచాపల్యంతో చూపించింది కాదు. మార్క్స్ 1843 – 45 మధ్య కాలో విల్లే లుమిరె ప్రాంతంలో కాఫీ షాపులు, సెలూన్లు, అల్పాహార కేంద్రాల్లో కనిపించే కార్మికులు వారికున్న రాజకీయ దృక్పధానికి ప్రాతినిధ్యం వహించేదిగానే అప్పట్లో ప్రౌధాన్ మొదలు లూయిస్ బ్లాంక్, పియర్రీ లెరోక్స్ వంటి ఫ్రాన్స్‌కు చెందిన ప్రఖ్యాత సోషలిస్టుల రాజకీయ దృక్పధం బానిసత్వానికి అనుకూలంగా లేకపోయినప్పటికీ ఆయా పెట్టుబడిదారీ దేశాలు దేశీయంగా ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలు పరిష్కరించుకోవటానికీ, వలస దేశాల్లో సోషలిజం నిర్మాణానికి వలసవాదమే మార్గమని భావిస్తూ 1840 దశకంలో వలసవాదాన్ని సమర్థించారు. అణచివేతకు గురవుతున్న అల్జీరియా లేదా గౌడెలోక్ విముక్తి కోసం పోరాడటం ఈ సోషలిస్టుల దృష్టిలో రాజకీయ ప్రాధాన్యతకు నోచుకోలేదు. మార్క్స్ తన కమ్యూనిస్టు ప్రణాళికలోనూ, ఆర్థిక తాత్వికాంశాల చిత్తు ప్రతిలోనూ పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసే బాధ్యత కార్మికవర్గపు భుజస్కంధాలపై ఉందని నొక్కి చెప్పినప్పటికీ ఆయా దేశాల్లో వలసవాద వ్యతిరేక పోరాటం కూడా ఇందులో భాగమేనని సంపన్న దేశాల కార్మికవర్గం అప్పటికింకా భావించలేదు.

మార్క్స్ పారిస్ నుండి లండన్ వచ్చాక పరిస్థితులు మారాయి. సరికొత్త కార్మికవర్గ సంస్కృతితో మార్క్స్ మమేకమయ్యాడు. ప్రత్యేకించి ఛార్టిస్ట్ ఉద్యమంలో తీవ్రవాద స్రవంతికి చెందిన నాయకుడు రచయిత ఎర్నెస్ట్ జోన్స్‌తో మార్క్స్‌కు కలిగిన పరిచయం మార్క్స్ యొక్క ప్రాపంచిక దృక్పధాన్ని విస్తృతపర్చటంలో ఎంతగానో ఉపయోగపడింది.

తిరుగుబాటు కేంద్రంగా లండన్

ఫ్రాన్స్‌లో అధికారానికి వచ్చిన మితవాద ప్రభుత్వం మార్క్స్‌ను పారిస్ నుండి బహిష్కరించటంతో లండన్ పయనమయ్యాడు మార్క్స్. 1849 చివర్లో మార్క్స్ లండన్ చేరేనాటికి యూరప్‌లో 1840దశకం నాటి విప్లవ ధూళి ఇంకా సద్దుమణగలేదు. ఇంగ్లాండ్ చరిత్రలో కార్మికవర్గం నాయకత్వంలో సాగిన మొట్టమొదటి ప్రజా ఉద్యమం చార్టిస్ట్ ఉద్యమం. మార్క్స్ లండన్ చేరటానికి సరిగ్గా ఓ సంవత్సరం ముందు చార్టిస్ట్ ఉద్యమంలో తీవ్రవాద స్రవంతి ఇంగ్లీష్ కాలువకు ఉత్తర దిక్కున ఉన్న ప్రజల విముక్తి కోసం ప్రయత్నించింది.

తూర్పు లండన్‌లో 1848 జూన్‌లో ఎర్నెస్ట్ జోన్స్ స్వేచ్ఛ కోసం సాగే పోరాటం ఐర్లాండ్ నుండి మొదలవుకావాలని ధీరోధాత్తమైన ఉపన్యాసం చేశాడు. బ్రిటిష్ పాలన కాడి నుండి ఐర్లాండ్‌ను విముక్తి చేయాలని పిలుపునిచ్చాడు. దాంతో ఇంగ్లాండ్ ప్రభుత్వం జోన్స్‌ను అరెస్టు చేసింది. రెండేళ్ల ఏకాంత కారాగారవాసానికి పంపింది. తర్వాత రాజధానిలోనే సాయుధ తిరుగుబాటుతో జోన్స్‌ను జైలు నుండి తప్పించటం కోసం, ప్రభుత్వాన్ని కూలదోసి గణతంత్ర స్థాపన కోసం చార్టిస్ట్ రాడికల్స్ ప్రయత్నం చేశారు.

ఈ కుట్రలో పాల్గొన్న వారిలో ఐర్లాండ్ స్వాతంత్ర్యోదమ యోధులు విలియం డౌలింగ్, థామస్ ఫే, నల్లజాతికి చెందిన చార్టిస్ట్ నేత, వృత్తి రీత్యా దర్జీ అయిన విలియం కఫెలు ఉన్నారు.కఫె వెస్టిండీస్ నుండి

వచ్చిన బానిస కొడుకు. ఈ కుట్ర యత్నం అట్లాంటిక్ సముద్రతీర దేశాలను పెద్దఎత్తున ప్రభావితం చేసింది. ఈ ప్రయత్నం విజవంతమై ఉండే కొద్దిమంది కార్మికులు పట్టణ ప్రాంతాల్లో తిరుగుబాట్లు జయప్రదం చేసే సాంప్రదాయాన్ని పునరుద్ధరించబడేది. ఆ కాలంలో సముద్ర తీరం వెంబడి ఉన్న దేశాల్లో జరిగిన ఇటువంటి ప్రయత్నాలను చరిత్రకారుడు పీటర్ లైన్‌బాగ్ మరియు మార్కస్ రెడికర్లు అనేక తలల పాము అనే తమ రచనలో గ్రంథస్థం చేశారు.

థేమ్స్ నదిలో మార్క్స్ ప్రయాణం ప్రారంభమయ్యే నాటికి ఈ కుట్రను ఇంగ్లాండ్ ప్రభుత్వం గుర్తించటం, దాన్ని భగ్నం చేయటం రెండూ జరిగిపోయాయి. జోన్స్ మరో సంవత్సరం పాటు ఖైదుకాబడ్డాడు. కఫె, డౌలింగ్, ఫేలతో పాటు మరో ముగ్గురు కుట్రదారులు జీవితకాల ప్రవాస శిక్షను అనుభవిస్తూ ఆస్ట్రేలియా చేరారు. చార్టిస్ట్ ఉద్యమం బలహీనపడింది. అయితే ఈ ఉద్యమంలోని విప్లవాత్మక రాజకీయ స్రవంతి మాత్రం సజీవంగానే మిగిలింది.

ఈ చార్టిస్ట్ వామపక్షానికి నాయకుడిగా ఉన్న సౌహార్ద్ర ప్రతినిధి జార్జి జులియన్ మాజీ నావికుడు. ఆయన నాయకత్వంలో మొదలైన పత్రిక ద్వారా చార్టిస్టు ఉద్యమాన్ని బతికించి కొనసాగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇంగ్లాండ్ విప్లవ విఫల యత్నం నుండి నేర్చుకున్న పాఠాలతో హార్నీ చార్టిస్టు ఉద్యమాన్ని సోషలిజం లక్ష్యంగా పని చేసే స్వతంత్ర కార్మికవర్గ ఉద్యమంగా పునరుజ్జీవింపచేసే ప్రయత్నంలో నిమగ్నమయ్యాడు. చార్టర్‌తో పాటు అదనంగా అన్నది ఈ వామపక్ష స్రవంతి నినాదం.

లండన్ కేంద్రంగా ఉన్న ప్రవాస జర్మన్లతో సంబంధాలు కోల్పోయిన మార్క్స్ హార్నీ విప్లవ పత్రికకు దగ్గరయ్యాడు. 1850లో హార్నీ బృందంతో జతకట్టాడు అదే సంవత్సరం నవంబరులో హార్నీ సంపాదకత్వంలో ది రెడ్ రిపబ్లికన్ పత్రిక కమ్యూనిస్టు ప్రణాళిక ఆంగ్ల ప్రతిని ప్రచురించింది. ఇదే సమయంలో ఎర్నెస్ట్ జోన్స్ ఖైదు నుండి విడుదలయ్యాడు. జోన్స్ కూడా తన చార్టిస్టు ఉద్యమాన్ని పున:ప్రారంభించే క్రమంలో హార్నీతో జతకడతాడు. అక్కడే మార్క్స్‌కు జోన్స్‌కు పరిచయం అయ్యింది.

మార్క్స్, జోన్స్

1850లో జత కలిసే నాటికి జోన్స్‌కు, మార్క్స్‌కు 32 ఏళ్ల వయసే. జన్మతా ఇద్దరూ జర్మనులే. జర్మన్‌లో నివశిస్తున్న బ్రిటిష్ కులీనవర్గంలో పుట్టి పాఠశాల విద్యాభ్యాసాన్ని బెర్లిన్‌లోనే పూర్తి చేసుకున్న జోన్స్ మార్క్స్‌తో జర్మన్ భాషలో ధారాళంగా సంభాషించగలగటమే కాక ఇద్దరూ ఒకే సంస్కృతికి చెందిన వారు కావటంతో వారి పరిచయం అనతికాలంలోనే గాఢమైన స్నేహంగా పెనవేసుకుపోయింది. వారిద్దరి రాజకీయాలు కూడా ఒక్కటే అయ్యాయి.

జోన్స్ వాగ్ధాటికి మార్క్స్ ముగ్ధుడయ్యాడు. 1850–51 మధ్యకాలంలో అనేకసార్లు జోన్స్ ఉపన్యాసాలు వినటానికి వెళ్లేవాడు మార్క్స్. ఈ కాలంలో జోన్స్ చార్టిస్టు ఉద్యమాన్ని పున:ప్రారంభించే క్రమంలో ఇంగ్లాండ్ అంతటా పర్యటించాడు. మార్క్స్ మాటల్లో " అప్పట్లో జోన్స్ ప్రతిభావంతుడు, నికరమైన వైఖరి కలిగినవాడు. చార్టిస్టు ఉద్యమం యొక్క శక్తివంతమైన ప్రతినిధి."ఈ లక్షణాలతో సహజంగానే చార్టిస్టు ఉద్యమంలో జోన్స్ నాయకత్వ స్థానానికి ఎదిగాడు. నోట్స్ టు ది పీపుల్ పేరుతో జోన్స్ తన స్వంత పత్రికను ప్రారంభించాలని నిర్ణయించటంతో 1851లో మార్క్స్ తన రచనా సహకారాన్ని అందించటానికి సిద్ధమయ్యాడు.

అప్పట్లో మార్క్స్ ప్రధాన జీవనాధారం కోసం న్యూయార్క్ డైలీ ట్రిబ్యూన్‌కు విలేకరిగా పని చేస్తున్నాడు. తన భావాలను నేరుగా ఇంగ్లాండ్ కార్మికోద్యమానికి చేరవేయటానికి మార్క్స్‌కు చార్టిస్ట్ పత్రికలు ప్రధాన సాధనాలుగా పని చేశాయి. 1848లో ఫ్రాన్స్‌లో జరిగిన విప్లవోద్యమంపై రెండు వ్యాసాలు ది నోట్స్‌కు రాశాడు మార్క్స్. మరో ఆరు వ్యాసాలు జోన్స్‌తో కలిసి రాశాడు. అదనంగా తర్వాత కాలంలో ఎంగెల్స్‌తో పరిచయం కావటంతో 1851–52లో జోన్స్ సంపాదకత్వంలో వెలువడుతున్న పత్రికలో ఆర్థిక అంశాలకు సంబంధించిన రచనల్లో మార్క్స్ ప్రత్యక్ష పర్యవేక్షకుడిగా ఉన్నాడు. మార్గదర్శకుడిగా వ్యవహరించాడు. ఆ పత్రికలో ప్రచురించేవాటిల్లో మూడింట రెండు వంతులు ఈ ఆర్థికాంశాలకు సంబంధించినవే ఉండేవి.

మార్క్స్ ఈ నూతన మేధో ప్రపంచంతో ఆ స్థాయిలో లీనం కావటం అటు చార్టిస్టు రాజకీయాలతో పాటు సామ్రాజ్యవాద వ్యతిరేక రాజకీయాల గురించి మార్క్స్, చార్టిస్టు ఉద్యమం ఇరువురూ ఒకరి నుండి ఒకరు నేర్చుకుని తమ అవగాహనను మెరుగుపర్చుకోవటానికి అవకాశం దొరికింది.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చార్టిజం

రచయితగా, రాజకీయ కార్యకర్తగా జోన్స్‌తో సాగించిన ప్రయాణంలో మార్క్స్ సుదీర్ఘ పోరాటాలు, వలసవాద వ్యతిరేక చరిత్ర కలిగిన కార్మికోద్యమంతో మమేకమయ్యాడు. ఈ ప్రతిఘటనా పోరాటాలు 17వ శతాబ్దంలోనే డిగ్గర్లు మరియు లెవలర్లుతో మొదలై 18వ శతాబ్దంలో పైన్, జాకోబిన్ ప్రతిఘటనలు గుండా ప్రయాణించాయి. 1850లో ఈ చార్టిస్టు ఉద్యమంలో ఈ పోరాట సాంప్రదాయానికి జోన్స్ తిరుగులేని ప్రతినిధి అని నిస్సందేహంగా చెప్పొచ్చు. జోన్స్ వ్యక్తం చేసిన వలసవాద వ్యతిరేకతే 1848లో ఆయన్ను జైలుకు పంపింది. జైలు గోడల మధ్య ఈ వలసవాద వ్యతిరేకత మరింత రాటుదేలింది.

"నూతన ప్రపంచం : ఓ ప్రజాతంత్ర గేయం" పేరుతో జోన్స్ ఈ జైలు గోడల నడుమ నుండే గేయాలు రాయటం మొదలు పెట్టాడు. ఈ గేయంతోనే ది నోట్స్ పత్రిక తొలి సంచిక మొదలైంది. ఆ గేయమే జోన్‌కు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టింది. బ్రిటిష్ ఆక్రమిత భారతదేశంలో మొదలయ్యే విప్లవంతో ప్రపంచ విప్లవోద్యమ ప్రస్థానం మొదలవుతుందని జోన్ ఆ గేయంలో ఆకాంక్షిస్తాడు. ఎక్కడైతే ...

ప్రజాహక్కుల ప్రతిఘటనోద్యమం సుడులు తిరుగుతుందో,
సిపాయిలు దళాలకు దళాలు తిరబడతారో,
అంతిమంగా తమ మాతృభూమిని గుర్తు చేసుకుంటారో

వలసవాదం నుండి విముక్తి పొందే విప్లవ క్రమం భారతదేశం నుండి ఆఫ్రికా దేశాలకు విస్తరిస్తుంది. బానిసత్వపు దుష్కృత్యాలకు దీటైన సమాధానమిచ్చే విధంగా హైతీ విప్లవకారులు

దిగువన దక్షిణాదిన మబ్బులు మందుతున్నాయి,
నాలుగువేల సంవత్సరాల క్షోభకు రూపం ఇచ్చినట్లుగా,
చరిత్రలో ఎప్పుడు ఏపేరుతో తల్చుకున్నా,
మూర్లు, ఆఫ్రిట్‌లు, ఇథియోప్‌లు, నీగ్రోలు...అందరూ బానిసలే
...
ఓ నా మిత్రులారా, వారి ప్రతీకారాన్ని అక్షర సాధ్యం చేయటానికి,
వారి వెనక ఓగే గడియార స్థంభంలా మనం నిలబడి ఉందాం.

చివరకు ఆఫ్రికా విప్లవం దక్షిణ, మధ్య అమెరికాలను కమ్మేస్తుంది. ఈ దేశాల్లో తిరుగుబాటుదార్లు పరాజితులైన దేశీయ ప్రజల తరపున

నిలిచి శతాబ్దాల స్పెయిన్ సామ్రాజ్యానికి చరమగీతం పాడతారు.

నవ్వులు విరజిమ్ము మెక్సికో... గట్టిగా చప్పట్లు కొట్టు పెరు
ఓ ముసలి మోనెట్జుమా... నిశీధిని బద్దలు కొట్టు
సూర్యకిరణాల కోసం ఎదురు చూస్తున్న సోదరులారా
మసకబారిన దీపాల్లో చమురు నింపండి, మళ్లీ వెలిగిద్దాం
ఆ వెలుగులో పిజ్జారో కళాఖండాలు కనుల పండువగా చూడొచ్చు

విప్లవ భావాలకు కేంద్రంగా ఉన్న సమకాలీన లండన్‌లో సరశీలుర అనుభవాల వెలుగుతో జోన్స్ చార్టిస్ ఉద్యమం అంతిమ విజయం సాధించాలంటే వలసల విముక్తి ఉద్యమంతో గొంతు కలపక తప్పదని అర్థం చేసుకున్నాడు. కార్మికవర్గమంటే ప్రపంచ కార్మికవర్గం, బహుళజాతుల కార్మికవర్గం. అయితే ఈ 1848-49 నాటి విప్లవ పోరాటాలు పరాజయం పాలవటం, చార్టిస్టు ఉద్యమం పట్ల నెలకొన్న నిర్లక్ష్యం యూరప్‌లో నూతన పోరాటాలకు తెరతీసింది. 1850 దశకంలో ప్రపంచ విప్లవ క్రమానికి శ్రీకారం చుట్టేది సంపన్న దేశాల్లోని కార్మికులు కాదనీ, వలస దేశాల్లో అణచివేతకు గురవుతున్న ప్రజలేనని గుర్తించాడు.

మార్క్స్‌కు అంతకు మునుపెన్నడూ ఇంత ఖచ్చితమైన వలసవాద వ్యతిరేక భావాలు కలిగిన వ్యక్తి తారసపడలేదు. ది నోట్స్ పత్రికలో సహ రచయితగా గుర్తింపు పొందినప్పటికీ మార్క్స్ చదివేవాడుగానూ ఉన్న జోన్స్ మదిలో ఆవిష్కృతమవుతున్న నూతన ప్రపంచాన్నిగానీ, "మన వలసలు" శీర్షికన వచ్చే జోన్స్ రచననలను గానీ చదవటం ఏ ఒక్కరోజూ మానలేదు మార్క్స్. ఈ సంపాదక వైఖరిని జోన్స్ 1852లో ప్రారంభించిన పీపుల్స్ పేపర్‌లో కూడా కొనసాగించాడు. ది నోట్స్ స్థానంలో పీపుల్స్ పేపర్ చార్టిస్టు ఉద్యమ వాణిగా గుర్తింపు పొందింది. కొత్తగా ప్రారంభమైన పత్రికతో కూడా మార్క్స్ తన వ్యాసంగాన్ని కొనసాగించాడు. పీపుల్స్ పేపర్‌లో మార్క్స్ మొత్తం 25 వరకు వ్యాసాలు రాశారు. అందులో కొన్ని న్యూయార్క్ డైలీ ట్రిబ్యూన్ లో అచ్చయిన వ్యాసాలను పునర్ముద్రించారు. "మేము సుస్పష్టంగా యూరోపియన్ ప్రజాస్వామ్య ప్రయోజనాల గురించి పరిశీలించాము. మన దేశాల ఆధీనంలో ఉన్న వలస దేశాల్లో జరిగే పోరాటాలనే చూడండి. వాటిని మనవిగా భావించండి" అని ప్రారంభ సంచికలో పీపుల్స్ పేపర్ పత్రిక ఇంగ్లాండ్ కార్మికవర్గానికి ఇచ్చిన పిలుపులో తన వలసవాద వ్యతిరేక వైఖరిని స్పష్టం చేసింది. బ్రిటిష్ ఆధిపత్యంలో ఉన్న వలసలను విముక్తి చేయటంతో పాటే సంపన్నదేశాల్లో కార్మికవర్గం విముక్తి సాధ్యమవుతుందన్న అవగాహనను ప్రకటించింది.

జోన్స్‌కు మార్క్స్ ఏమి చెప్పి ఉండొచ్చు, వాళ్లిద్దరూ ఏమి మాట్లాడుకు ఉండొచ్చు అన్న ఉత్సుకత మనకు అనివార్యంగా ఉంటుంది. పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదం ప్రగతిశీలమైనదనీ, వెనకబడిన సమాజాలను బూర్జువా నాగరికత దిశగా నడిపిస్తుందన్న ఆశాభావాన్ని మార్క్స్, ఏంగెల్స్‌లు నాలుగేళ్ల క్రితం అచ్చయిన కమ్యూనిస్టు ప్రణాళికలో వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు దీంతో పూర్తిగా విభేధించే వ్యక్తితో కలిసి పని చేస్తున్నాడు మార్క్స్. ఈ పరిస్థితులు మార్క్స్‌ను అనివార్యంగా విమర్శించేలా చేశాయి. ఈ విమర్శ హెగెలియన్ తరహా విమర్శ. అంటే విమర్శ యావత్తు ప్రాతిపదికపై ఎక్కుపెట్టబడుతుంది. తద్వారా వాస్తవాన్ని గతితార్కికంగా వెలుగులోకి తేవాల్సి వస్తుంది.

ఈ విధంగా మార్క్స్ యొక్క సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్పథంపై జోన్స్ సహచర్యపు గతితార్కిక ప్రభావం న్యూయార్క్ ట్రిబ్యూన్‌కు 1852లో రాసిన ఓ వ్యాసంలో ప్రస్ఫుటమైంది. దీని శీర్షిక " చార్టిస్టులు". ఈ వ్యాసంలో శ్రీలంకలో బ్రిటిష్ వాళ్ల దుష్కృత్యాలను ఎండగడుతున్న జోన్స్ ఉపన్యాసాల నుండి కొన్ని భాగాలను మార్క్స్ స్వీకరిస్తాడు. ఒక ఏడాది తర్వాత భారతదేశంలో జరిగే పరిణామాలపై దృష్టి సారిస్తాడు మార్క్స్. ఈ రచనలు గమనిస్తే మార్క్స్ కూడా చార్టిస్టు ఉద్యమ మేధావులతో కలసిపోయినట్లు, వారిలో భాగమయ్యాడన్న అభిప్రాయం కలుగుతుంది.

వలసవాద వ్యతిరేక కార్యక్రమం

1852లో ఈస్టిండియా కంపెనీకి భారతదేశంలో వాణిజ్యం చేసే కాల పరిమితి పొడించే బిల్లు గురించి జరిగిన చర్చలో భాగంగా పార్లమెంట్ సభ్యులు ఈస్టిండియా కంపెనీ భారతదేశాన్ని ఎలా పరిపాలిస్తుందో వివరిస్తారు. దాంతో తమ దృష్టిని భారతదేశ పరిణామాల వైపు మళ్లిస్తారు మార్క్స్ మరియు జోన్స్. వారి రాజకీయాలతో పాటే వారి రచనా వ్యాసంగం కూడా.

జోన్స్ మొదట్లో పీపుల్స్ పేపర్‌లో రాసిన వ్యాఖ్యానపరంపరలో భారతదేశంలో ఇంగ్లాండ్ వలస పాలన కేవలం చట్టం పేరుతో బ్రిటిష్ ప్రభుత్వం స్థానికులపై సాగిస్తున్న నియంతృత్వమేనని ఘాటుగా విమర్శించాడు. 1853లో ప్రచురించబడిన ఈ వ్యాఖ్యాన పరంపరలో జోన్స్ భారతదేశాన్ని దశాబ్దాల తరబడి ఇంగ్లాండ్ ఆటవిక పాలనకు కేంద్రంగా మారిన "తూర్పుతీరపు ఐర్లాండ్"గా పేర్కొంటాడు. ఐర్లాండ్ లాగానే భారతదేశం కూడా పురోగమించటానికి బదులు కడగండ్ల పాలైంది. అప్పటికి సామ్రాజ్యవాదం గురించి ప్రాచ్య దేశాల్లో జరుగుతున్న చర్చలో వలసవాదాన్ని వ్యతిరేకించటానికి బదులు ఈ వలసవాదంలో బ్రిటిష్ రాజ్య క్రూరత్వాన్ని మాత్రమే చర్చించటం చార్టిస్టు ఉద్యమ స్వభావంగా ఉండేది.

అయితే జోన్స్ మాత్రం తాను "నూతన ప్రపంచం" గేయంలో ఆవిష్కరించిన అవగాహనకు అనుగుణంగా తన చార్టిస్టు సహచరుల దృక్పధానికి భిన్నంగా ఓ అడుగు ముందుకు వేసి భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా ముందుకు తెచ్చాడు. స్థానిక సైన్యం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి జాతీయ విమోచన పోరాటానికి నాంది పలుకుతారని ఆశించాడు. తర్వాతి వ్యాసంలో జోన్స్ భారతదేశంలో కార్మికుల దోపిడీకి వలసవాదానికి మధ్య ఉన్న సంబంధాన్ని వెలుగులోకి తెస్తూ భారతదేశంలో వర్గపోరాటం స్వాతంత్ర్య సాధనతోనే సాధ్యమవుతుందని వ్యాఖ్యానించాడు.

మరోవైపున మార్క్స్ కూడా అటువంటి విశ్లేషణ దిశగానే ప్రయాణిస్తున్నాడు. ప్రణాళికలో వ్యక్తం చేసిన అవగాహననుండి పురోగమించి మార్క్స్ తన ట్రిబ్యూన్ వ్యాసాల్లో బ్రిటిష్ సామ్రాజ్యవాదం భారతదేశంలో అభివృద్ధికి బాటలు వేయలేదనీ, ఫలితంగా భారతదేశమూ, నాగకరిత బ్రిటిష్ పాలన కాలంలో మరణశయ్యపైకి చేరిందని వ్యాఖ్యానిస్తాడు. మార్క్స్ కూడా భారతదేశాన్ని గురించి చర్చించేటప్పుడు " తూర్పు తీరపు ఐర్లాండ్" అన్న జోన్స్ పదబంధాన్ని ఉపయోగిస్తాడు. ఈ విషయాలు పరిశీలిస్తే మార్క్స్, జోన్స్‌ల సైద్ధాంతిక అనుబంధం ఎంతగా పరిఢవిల్లిందో అర్థమవుతుంది.

1852లో ట్రిబ్యూన్ కోసం " భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన భావి పర్యవసానాలు" అని రాసిన ప్రసిద్ధ వ్యాసంలో భారతదేశంలో బ్రిటిష్ పరిపాలనను విమర్శిస్తూ "బూర్జువా నాగరికతలో దాగి ఉన్న రాక్షసత్వానికి" ఉదాహరణ అంటారు. ఈ విమర్శనాత్మక కోణం కూడా చార్టిస్టు ఉద్యమ అవగాహనకు అనుగుణంగానే ఉంటుంది. అదే వ్యాసంలో భారత దేశ విముక్తి వలసపీడితుల విమోచనోద్యమం ద్వారాగానీ, లేదా బ్రిటన్‌లో జరిగే తిరుగుబాటు ద్వారాగానీ

సాధ్యమవుతుందని అంచనా వేస్తాడు. ఇది నూతన వలసవాద వ్యతిరేక పరిభాషలో భాగమే. మార్క్స్ అవగాహనలో ఇది మౌలికమార్పు. ఎందుకంటే మొదటిసారిగా వలస దేశాల ప్రజల్లో సామాజిక మార్పు కోసం విప్లవాత్మక జోక్యానికి అవకాశం ఉందన్న కోణాన్ని మార్క్స్ గ్రహించటం జోన్స్‌లో కలిగిన సైద్ధాంతిక సహచర్యం వల్లనే.

1854లో జోన్స్ ప్రారంభించిన క్షేత్రస్థాయి కార్మికుల సమీకరణ ప్రయత్నాన్ని మార్క్స్ సమర్థించాడు. జోన్స్ మొదలు పెట్టిన ఈ ప్రయత్నమే మాంచెస్టర్‌లో జాతీయ కార్మిక సభ ఏర్పాటుకు దారితీసింది. దీన్నే కార్మిక పార్లమెంట్ అని పిలిచేవారు. 1856లో పీపుల్స్ పేపర్ నాల్గో వార్షికోత్సవం సందర్భంగా జోన్స్ ఏర్పాటు చేసిన విందుకు హాజరైన మార్క్స్ ప్రారంభోపన్యాసం చేశాడు. ఏంగెల్స్‌తో ప్రస్తావించినట్లు ఈ విందు సమావేశంలో ప్రారంభోపన్యాసం చార్టిస్టు ఉద్యమంలో తన స్థానాన్ని సంఘటితం చేసుకునే దిశలో ఉంది. అదే పోరాట పటిమతో వీధిపోరాటాల్లో ప్రవేశించిన మార్క్స్ చార్టిస్ట్ జాన్ ఫ్రాస్ట్‌కు మద్దతుగా జరిగిన నిరసన ప్రదర్శనలో పాల్గొంటాడు. ఫ్రాస్ట్ శిక్షను అనుభవించి విడుదలైన సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఈ విధంగా భారతదేశంలో వలసవాద వ్యతిరేక ఉద్యమం విజృంభించే సమయానికి మార్క్స్ జీవితంలో చార్టిస్ట్ కార్యశీలత కొనసాగుతూనే వచ్చింది.

భారతదేశ భూతం

1857 వసంతరుతువు నాటికి భారతదేశంలో మొదలైన సిపాయి తిరుగుబాట్లు గురించిన వార్తలు బ్రిటన్ చేరటం మొదలైంది. వెంకటనే మార్క్స్, జోన్స్‌లు ఈ పరిణామాల పట్ల దృష్టి సారించారు. నాలుగేళ్ల క్రితం సైద్ధాంతికంగా వారిరువురూ ఊహించిన పరిణామాలు నేడు కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయి. దీంతో ఈ పరిణామాలను నిశితంగా పరిశీలించటం మొదలుపెట్టారు.

బ్రిటిష్ పత్రికలు తిరుగుబాటుదార్లును తూలనాడుతూ వ్యాఖ్యానాలు ప్రచురిస్తే జోన్స్, మార్క్స్ వేర్వేరు దారుల గుండా ప్రయాణించినా ప్రధాన స్రవంతి మీడియా కంటే భిన్నమైన వ్యాఖ్యానాన్ని ప్రజల ముందుంచారు. మొదటి నుండీ వీరిద్దరూ బ్రిటిష్ పాలనలో భారతీయులు అనుభవిస్తున్న కష్టనష్టాల గురించి ఆవేదన చెందారు. భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన పద్ధతులను తీవ్రంగా నిందించారు. ఈ తిరుగుబాటు విశాలమైన జాతీయ విముక్తి ఉద్యమంగా రూపాంతరం చెందుతుందన్న అంచనాను ఇరువురూ వ్యక్తం చేస్తారు. వలస ప్రజల స్వయం కృషి, రాజకీయ తర్కం రానున్న కాలంలో జరగనున్న పరిణామాలకు దిశా నిర్దేశం చేయనున్నాయని అంచనావేశారు. ఈ తిరుగుబాటు యూరప్‌ను వెంటాడనున్న సరికొత్త భూతంగా మారుతుందని మార్క్స్, జోన్స్‌లు ఇద్దరూ అభిప్రాయపడ్డారు. భారతదేశంలో రూపుదిద్దుకుంటున్న ఈ సంక్షోభం యూరోపియన్ దేశాల్లో కార్మికోద్యమానికి సరికొత్త అవకాశాన్ని అందించనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. "భారతదేశం మన మంచి మిత్రురాలు కాబోతోంది" అని ఏంగెల్స్‌కు రాసిన లేఖలో మార్క్స్ ఉత్సాహంగా ప్రస్తావిస్తాడు.

1857 వేసవి, వర్షరుతువుల్లో జోన్స్ భారతదేశంలో జరిగిన తిరుగుబాటు గురించి చార్టిస్టు ఉద్యమ కోణం సామ్రాజ్యవాదానికి సమాధానం అన్న కోణంలో విశ్లేషిస్తాడు. ఈ అవగాహన మూలాలు క్రైస్తవ మత అవగాహనలో ఉన్నాయి. చరిత్రలో జరిగిన తప్పులను వర్తమానం సరిదిద్దుతుందని క్రైస్తవం నమ్ముతుంది. 1857 ఆగస్టు 4న రాసిన వ్యాసంలో జోన్స్ " దేశాల మధ్య ఉన్న అంతరాలకు ప్రతీకారం తీర్చుకుంటుంది" అంటూ భారతదేశంలో జరుగుతున్న పరిణామాలు " ప్రతీకార చర్యకు సరైన ఉదాహరణ"గా ప్రస్తావించారు. భారతదేశంలో జరిగిన పరిణామాలను పోలండ్, హంగరీ, ఇటలీల్లో జరిగిన విముక్తి ఉద్యమాలతో పోల్చారు.

ఓ వారం తర్వాత " భారతీయ తిరుగుబాటు" శీర్షికన ట్రిబ్యూన్‌లో రాసిన వ్యాసంలో భారతదేశంలో సాగుతున్న తిరుగుబాటు గతితార్కికమైనదనీ, పశ్చిమ యూరప్ దేశాలు అధిగమించి వచ్చిన పరిణామాత్మక సామాజిక గతిశీలత మార్గంలో ప్రవేశించిందనీ వ్యాఖ్యానించాడు. అప్పటి వరకు ప్రాచ్య దేశాల గురించి మార్క్స్ కలిగి ఉన్న అభిప్రాయానికి ఇది పూర్తిగా భిన్నమైనది. ఈ వ్యాసంలో మార్క్స్,

"మానవజాతి చరిత్రలో ప్రతీకారం అన్న భావన ఉంది. చారిత్రక ప్రతీకారం సూత్రమేమంటే దీన్ని నష్టపోయిన వారికంటే నష్టపర్చిన వారే ఎక్కువగా ఉపయోగిస్తారు. ఫ్రెంచి నియంతృత్వం మీద తొలి బాణం సంధించింది కులీనవర్గం. రైతాంగం కాదు. భారతీయ తిరుగుబాటును ప్రారంభించింది బ్రిటిష్ పాలనలో దివాళాతీసి, నగ్నదోపిడీకి గురైన రైతులు కాదు. బ్రిటిష్ పాలనలో ఉద్యోగాలు పొంది, యూనిఫారం ధరించి బ్రిటిష్ ప్రభుత్వంచే పోషించబడిన సైనికులు". అని వ్యాఖ్యానించారు.

జోన్స్ పదప్రయోగం మార్క్స్ రచనల్లో ఎలా ప్రవేశిస్తుందన్నది ఆశ్చర్యకరమైన సంగతి. భారత దేశంలో తిరుగుబాటు సందర్భం రుజువు చేసినట్లు మార్స్ మదిలో చార్టిస్టు భావజాలం ఎంతగా వేళ్లూనుకుపోయిందో అర్థమవుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉన్న భారతదేశంలో ఉవ్వెత్తున ఎగిసిన తిరుగుబాటు జ్వాల వెలుగులో మార్క్స్ తన అవగాహనను మార్చుకుని తన చారిత్రక భౌతికవాద దృక్పథంతో వలసవాదాన్ని వ్యాఖ్యానించాడు.

చూడటానికి జోన్స్ సైద్ధాంతిక ఆలోచనను మార్క్స్ అవలంబించినట్లు తన చారిత్రక భౌతికవాద దృక్పథాన్ని పరిపుష్టం చేసినట్లు కనిపిస్తుంది. ఈ అవగాహనే మార్క్స్ జీవితకాల సహచరుని మాటల్లో సంపన్న దేశాల కార్మికవర్గం, వలస దేశాల కార్మికవర్గం మధ్య వైరుధ్యం లేదనీ, వలస దేశాల్లో చోటుచేసుకుంటున్న విముక్తి ఉద్యమాలు వెలుగులో సామ్రాజ్యవాదం పట్ల తల్లకిందులుగా ఉన్న అవగాహనను నిటారుగా నిలబెట్టింది.

అప్పటికే జోన్స్ కార్మికవర్గానికి ఓటు హక్కు సాధించే లక్ష్యంతో ప్రగతిశీల బూర్జువా శిబిరంతో ఎన్నికల సంకీర్ణం ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించాడు. ఈ ప్రయత్నం పట్ల మార్క్స్ నిరాశ చెందాడు. దాంతో తాత్కాలికంగా 1858లో జోన్స్ నుండి వేరుపడ్డాడు మార్క్స్. అయితే ఈ నైరాశ్యం రాజకీయపరమైనది. ఓ రచయిత, విమర్శకుడుగా జోన్స్ పట్ల మార్క్స్‌కున్న గౌరవం అభిమానం ఏ మాత్రం చెక్కుచెదరలేదు. భారతదేశంలో పరిణామాల పట్ల ఇద్దరి అవగాహనలో ఉన్న ఏకాత్మకత కొనసాగుతూనే ఉంది.

లండన్‌లో ఉన్న మార్క్స్‌కు 1850 దశకం చార్టిస్టు దశకంగా కనిపిస్తుంది. ఈ దశాబ్దంలోనే జోన్స్-మార్క్స్‌ల భాగస్వామ్యంలో చార్టిస్టు ఉద్యమంలో పాత్రధారిగా మార్క్స్ రాజకీయ అవగాహన వికసించింది. ఆ దశాబ్దం తర్వాత జోన్స్ అనుసరించే రాజకీయ వ్యూహంతో మార్క్స్ విబేధించి ఉండొచ్చు. కానీ ఈ సహచర్యం మార్క్స్‌ను సైద్ధాంతికంగా మార్చింది. కేవలం జోన్స్ సహచర్యం కారణంగానే మార్క్స్ తన రాజకీయ జీవితాన్ని మార్చిన వలసవాద వ్యతిరేక బాటపట్టాడు.

(అనువాదం: కొండూరి వీరయ్య, కాపు ప్రశాంత్) వీ

చైనా-శాస్త్రీయ అధ్యయనం : మరికొన్ని వివరణలు

- ఎం. కృష్ణ ఆదిత్య

'చైనా సోషల్ సామ్రాజ్యవాద దేశమే' అన్న శీర్షికతో 'వీక్షణం' నవంబర్ 2018 సంచికలో లంకా పాపిరెడ్డి గారు రాసిన చర్చావ్యాసం సందర్భంగా వివరణ ఇది. ఒక 'రాజకీయార్థిక, సామాజిక పత్రిక'గా ఉన్న 'వీక్షణం' పాఠకులకు ఆసక్తిదాయకమైన, రాజకీయార్థికంలో అవసరమైన, క్లిష్టమైన, వివాదాస్పదమైన విషయం ఇది. కేవలం పాపిరెడ్డిగారికి సమాధానమే కాదు. పిడివాదం, ఊహాజనిత సోషలిజం కాక, శాస్త్రీయ సోషలిజం ఏమిటో స్పష్టత కావాలి. అందువల్ల సమగ్రంగా కాకపోయినా, కొన్ని విషయాలను వివరంగానే ఇక్కడ చర్చించడమైనది.

వారి వ్యాసంలో రెండు అంశాలున్నాయి. మొదటిది- పాపిరెడ్డిగారి శీర్షికలోని విషయం చాలా పెద్దది. ఆ విషయంపై ప్రస్తుత చర్చలో భాగంగానే వీక్షణంలో కొన్ని అభిప్రాయాలు వ్యక్తమైనాయి. ఉదాహరణకు, ఆగస్టు 2018 సంచికలో ఒక లేఖ, సమీర్ అమీన్ చైనా గురించి చెప్పిన విషయాలూ (అక్టోబర్ 2018 సంచికలో) ఉన్నాయి. ఆయన వాటిలోని అంశాలని కూడా పరిగణనలోకి తీసుకోవలసింది. ఎందుకంటే వారి వ్యాసం పరిధి అది. అలాకాక ఆయన 'చైనా పరిణామం-శాస్త్రీయ అధ్యయనం' శీర్షికతో, ఆ పరిమిత పరిధిలో ఉన్న నా చర్చా వ్యాసాన్ని (వీక్షణం, జూన్ 2018) మాత్రమే విశ్లేషించారు. ఈ రెండిటి పరిధుల్లోనే మౌలిక తేడా ఉంది. నా చర్చా వ్యాసం చైనాలో ప్రజాస్వామిక ప్రక్రియ, సొంత ఆస్తిగా భూమి ఉందా లేదా, సోషలిజంలో మార్కెట్ వ్యవస్థకి సంబంధించి (మావో) సిద్ధాంతాల క్లుప్త పరిచయం- ఈ విషయాలకి మాత్రమే పరిమితం. ఆయా విషయాలపై 'సమగ్ర అధ్యయనం అవసరం, ఇవి తేలిగ్గా నిర్ధారించేవికావు అని నొక్కి చెప్పడానికే క్లుప్తంగా' రాసిన వ్యాఖ్య అని నా వ్యాస పరిధిని పేర్కొనడం జరిగింది. అయినా పాపిరెడ్డిగారు తమ విస్తృత పరిధిలో నా వ్యాసంపై జోరుగా విమర్శ చేసేశారు. దానికి సంబంధించిన క్లుప్తమైన వివరణ ఇవ్వడం నా బాధ్యత.

రెండోది- వారి శీర్షికలోనే ప్రకటించిన అభిప్రాయం; ఇది చిరకాలంగా అనేక ఎంఎల్ శ్రేణుల్లో ఉన్నదే; ఇందులో కొత్తేమీ లేదు. అయితే అలాంటి నిర్ధారణకి రావడానికి వారు వక్రీకరణలపై, దురవగాహనపై ఆధారపడ్డారు. ఇదీ ఆయా వర్గాల్లో పాత పద్ధతే. అమెరికా అగ్రరాజ్యపు వ్యూహాలకు లొంగకుండా, స్వతంత్రంగా 135 కోట్ల జనాభాతో నేటికీ దృఢంగా నిలబడిన ప్రజా చైనాదేశం ఎలా ముందుకు సాగుతున్నది; ఆ దేశము, 9 కోట్లమంది సభ్యత్వంగల చైనా పార్టీ ఏమి చెప్తున్నాయి- అన్నదాన్ని లోతుగా పరిశీలించకుండా, పూర్వ నిశ్చితాభిప్రాయాలతో, కొద్దిమంది పిడివాదులు (వీరిలో కొందరు మావోవాదులమంటారు) ఇలా బల్లగుద్దుతున్నారు. కోట్లాది ప్రజల భవితవ్యాన్ని తీర్చిదిద్దుతున్నదేశాన్ని, పార్టీని లోతుగా చూడకుండానే కాదనే 'మార్క్సిస్టు నామధేయ ఫండమెంటలిజం' ఒకటి గత కొన్ని దశాబ్దాలుగా చలామణీలో ఉన్నది. దీనికి భిన్నంగా 'చైనా పరిణామాలు-శాస్త్రీయ అధ్యయనం' శీర్షికతో, దానికి దోహదపడే లక్ష్యంతో రాసిన పరిమిత వ్యాఖ్య నాది.

ఆ లక్ష్యంతో 'ఎవరు ఏ నిర్ధారణకు వచ్చినా, గమనంలోకి తీసుకోవలసిన అంశాలివి'? అని చెప్పి, కొన్ని మౌలిక ఆర్థిక సూత్రాలను, వాటిని మావో వివరించిన తీరును, 'శాస్త్రీయ సోషలిజం' అవగాహన ప్రాతిపదికను, సోషలిస్టు నిర్మాణంలో ప్రయోగాలను నా చర్చా వ్యాసంలో చాల క్లుప్తంగా ప్రస్తావించాను. చైనా సోషల్ సామ్రాజ్యవాదం కాదు. ఈ అభిప్రాయాన్ని సమగ్రంగా వివరించడానికి అప్పుడైనా, ఇప్పుడైనా చిరువ్యాసంలో సాధ్యంకాదు. దానికి ప్రత్యేకంగా బహుముఖమైన, సమగ్ర విశ్లేషణ అవసరం. అయినా దానికి దోహదం చేసే రీతిలో – పాపిరెడ్డిగారు నావ్యాసంపై బల్లగుద్ది చెప్పిన – కొన్ని విషయాలను పరిశీలించుదాం.

చైనాలో వర్గపోరాటం గురించి చైనా పార్టీ రిపోర్టులో ఏమి ఉంది?

'సోషలిజంలో కూడా సరుకు ఉత్పత్తి, మార్కెట్ వ్యవస్థ ఉంటుందని గుర్తుకు ఉంది గానీ, అప్పుడు వర్గాలు కూడా ఉంటాయని మాత్రం గుర్తుకులేదు. అవసరం రీత్యా మర్చిపోయారా?' అని ప్రశ్నిస్తూ, పాపిరెడ్డి ఇంకా ఇలా రాశారు: 'ఇప్పుడు చైనాలో అధికారంలో ఉన్నవారు – 12వ పార్టీ మహాసభలో (1982) – ఇక చైనాలో దోపిడీవర్గాలు లేవు, వర్గ పోరాటానికి కాలంచెల్లిందని తేల్చివేశారు'.

పాపిరెడ్డిగారి విశ్లేషణ-విమర్శ పద్ధతులను పాఠకులు అర్థం చేసుకోవడానికి పై వాక్యాలు తోడ్పడతాయి. అయితే, చైనా పార్టీ 12వ మహాసభను ప్రస్తావించి వారు ఒక మంచిపని చేశారు. సోషలిజంలో సరుకు ఉత్పత్తి, విలువసూత్రం, మార్కెట్ వ్యవస్థలగురించిన (మావో) 'సిద్ధాంత' వివరణ నా వ్యాసంలోని ముఖ్యాంశం, సగభాగం (9వ పాయింటు). ఆ భాగం ముగింపు పేరాలో ఇలా ఉంది: 'రష్యాలో సోషలిజం చాలా పరిణతి చెంది, వర్గరహిత కమ్యూనిజం వలె రూపొందుతున్నదన్న అతివాద అంచనావేసి, పొరపాటు చేసినట్టు స్టాలిన్ కాలం చివరిలో గుర్తించబడింది. రష్యాలోని ఆ పొరపాటుని మావో కాలంలోనే చైనాపార్టీ గుర్తించింది'.

చైనాలో వర్గరహిత సమాజం ఏర్పడలేదని, అలా అనుకుంటే 'అతివాదం, పొరపాటూ' అవుతుందని చైనా పార్టీ భావించిందని నా వ్యాసంలో ఉంది. పాపిరెడ్డిగారు దాన్ని గుర్తించకుండా, 'అవసరం రీత్యా మరిచిపోయారా' అనడం తగనిపని. అలాగే 1982నాటి 12వ చైనాపార్టీ మహాసభ రిపోర్టులో ఉన్నదాన్ని వారు తప్పుగా చిత్రించి తేల్చివేశారు. 'సాంస్కృతిక విప్లవంలో కొన్ని ఘటనలు అతిగా జరిగి ఉండవచ్చు' అని పాపిరెడ్డిగారు తమ ముగింపులో పేర్కొన్నారు. అలా అతిగా జరిగిన వాటిలో ఒకటి వర్గపోరాటం, దాన్ని గురించిన అవగాహన. వీటి గురించి 'సరైన అవగాహన అవసరం' అంటూ, మహాసభ రిపోర్టులో దాని గురించి ఇలా చర్చించారు: శత్రువుతో ఉన్న వైరుధ్యాలను, ప్రజల మధ్య వైరుధ్యాలను వేరుచేసి చూడాలని; 'వర్గపోరాటం పరిధిని విస్తరించే సాంస్కృతిక విప్లవకాలపు తప్పుని మళ్లీ చేయకూడద'ని పేర్కొన్నారు. ''కొన్ని పరిమితులకు లోబడి, ఇంకా చాలాకాలంవరకూ వర్గపోరాటం ఇకముందు కూడా కొనసాగుతుంది; కొన్ని పరిస్థితులలో ఇంకా పదునెక్కి తీవ్రం కావచ్చును కూడా..'

'ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక, సాంస్కృతిక, ఇంకా ఇతర సామాజిక రంగాల్లో సోషలిస్టు వ్యవస్థను దెబ్బ తీయడానికీ, లేదా కూల్చివేయడానికీ వివిధ ఛాయలుగల శత్రుపూరిత శక్తులు ఇప్పటికీ ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఈ శక్తులకి వ్యతిరేకంగా ప్రజలు సాగించే పోరాట రూపంలో ప్రస్తుత దశలో ఈ వర్గపోరాటం ఉంటుంది'అని రిపోర్టులో ఉంది. 'అయితే, నేటి మన సమాజంలోని వైరుధ్యాల్లో చాలావాటికి వర్గపోరాట స్వభావంలేదు; వర్గపోరాటం 'ప్రధాన వైరుధ్యంగా' ఇంకా ఉండదు' అని వివరించారు. 'శత్రుశక్తులు' దేశంలోపలా, వెలుపలా కూడా ఉన్నాయని పేర్కొన్నారు. 'మన సమాజంలోనూ, పార్టీలోనూ కూడా కొందరు పతనంకాకుండాను, కొద్దిమంది దోపిడీ శక్తులు, శత్రుపూరిత శక్తులు తలెత్తకుండాను సర్వత్రా నివారించడం ఇప్పటికింకా సాధ్యం కాదు. కాబట్టి సుదీర్ఘ పోరాటానికై మానసికంగా సంసిద్ధం కావాలి. వీటిపట్ల మార్క్సిస్టు వర్గదృక్పథంతో వ్యవహరించాలి. ప్రస్తుత దశలో చైనాలో వర్గపోరాట సమస్య గురించి కేంద్రకమిటీ మౌలికసూత్రం ఇదీ' అంటూ చైనా పార్టీ వైఖరిని ఆ రిపోర్టులో వివరించారు. చైనాలో వర్గ పోరాటం ఇకముందూ కొనసాగుతుంది, తీవ్రం కావచ్చుకూడా. అయితే వర్గపోరాటం 'ప్రధాన వైరుధ్యం'గా ఉండదు– ఇదీ చైనాపార్టీ రిపోర్టులో ఈ సమస్యపై వివరణ సారాంశం. దీన్నంతా చూడకుండా, చెప్పకుండా, చైనా నాయకత్వం 'వర్గపోరాటానికి కాలం చెల్లిందని తేల్చేశారు' అని పాపిరెడ్డిగారు ఒక్కముక్కలో కొట్టిపడేశారు. ఇలాంటి ఘోరమైన వక్రీకరణ తగదు; ఇలాంటివి వారి వ్యాసంలో ఇంకా ఉన్నాయి. పాఠకులు ఇలాంటి రచనలపట్ల జాగ్రత్త వహించాలి. ఇలాంటి పద్ధతులతో రాస్తే వారి నిర్ధారణలకు విలువేముంటుంది?

చైనాలో సోషలిస్టు మార్కెటు ఆర్థికవ్యవస్థ

'సోషలిస్టు సమాజంలో సరుకుల ఉత్పత్తి, మార్కెట్ వ్యవస్థలు ఉంటాయని మార్క్సిస్టులు అయిన వారందరికీ తెలుసు. ఈ విషయం కృష్ణకి తెలవదా, లేక తెలిసినా ఒక లేని సమస్యతో పోరాడుతున్నట్లు నటిస్తూ, అసలు సమస్యను కప్పిపుచ్చాలని చూస్తున్నారా' అని పాపిరెడ్డి ప్రశ్నించారు. 'సోషలిజంలో సరుకుల ఉత్పత్తి ఉండదని ఎవరో అన్నట్లు గాలిలో ఒక బొమ్మగీసి దానితో యుద్ధం చేశారు' అని అన్నారు. సోషలిజంలో సరుకు ఉత్పత్తి క్రమం, దానిదిశ ఏ వైపుకు..సరుకుల ఉత్పత్తి వ్యవస్థపై ఎవరి నియంత్రణ అయినా ఉండాలా వద్దా అనేది అసలు విషయం (ఇది శాశ్వతంగా ఉంటుందా). ఈ విషయంలో కృష్ణ ఆదిత్య పూర్తిగా మౌనం పాటించారు' అని వ్యాఖ్యానించారు.

'డెంగ్ సియావో పింగ్ హైబ్రిడ్ రివిజనిజాన్ని రూపొందించారు' అంటూ, ఉత్పత్తి వ్యవస్థపై ఎటువంటి నియంత్రణ ఉండొద్దు అనేది పెట్టుబడిదారీ మార్గీయుల వాదన. అయితే వాళ్లు ఈ విషయాన్ని తిన్నగా చెప్పరు. కంట్రోలు ఉండాలంటూ పేరుకు చెపుతూనే, ప్రభుత్వ నియంత్రణను బలహీనపరుస్తారు' అని రాసారు.

ఈ విషయాలపై శాస్త్రీయ అవగాహన అవసరం; మార్కెట్ సిద్ధాంతం మొదలగు వాటిగురించి మావో జరిపిన సిద్ధాంతచర్చ అధ్యయనం దానికి తోడ్పడుతుంది అని కొన్ని విషయాలు నా చిరు వ్యాసంలో వివరించాను. అసలు విషయాలపట్ల 'పూర్తిగా మౌనం' పాటించారు అనడం వాస్తవ విరుద్ధం. ఎవరైనా మరోసారి పరిశీలించవచ్చును. సోషలిజంలో మార్కెట్ వ్యవస్థగురించి 'మార్క్సిస్టులు అయిన వారందరికీ తెలుసు. ఈ విషయం కృష్ణకి తెలవదా? అన్నారు. ఈ ధోరణిలోనే మరికొన్ని వ్యాఖ్యలు చేశారు.

పాపిరెడ్డిగారు సర్వజ్ఞులైన మార్క్సిస్టులు కావచ్చును. కానీ అందరూ కాదు, నేనూ కాదు. మార్క్సిస్టులైనవారు కూడా చాలా విషయాలను సిద్ధాంతం, ఆచరణల నిరంతర అధ్యయనం, పరిశీలనల ద్వారా నేర్చుకోవడం అవసరమౌతుంది. ఆ ప్రయత్నంలో భాగమే నా వ్యాఖ్య. 'మార్క్సిస్టులు అయిన వారందరికీ తెల్సు' అని వారు బల్లగుద్దుతున్నారు. కానీ నిజానికి సోషలిజం ఏమిటి? మార్కెటు ఏమిటి? అని మౌలికంగానే ఆ భావనను చాలమంది ప్రశ్నించారు. దశాబ్దాలుగా? నేటికీ దాన్ని కొందరు వ్యతిరేకిస్తున్నారు. పాపిరెడ్డిగారు ఆ భావనని అంగీకరిస్తూనే, చైనాలో అమలుని ప్రశ్నిస్తున్నారా? దీన్ని వారు స్పష్టం చేయాలి. అందరికీ తెల్సిన విషయమైతే రష్యా అనుభవాలతో స్టాలిన్, తదితర ఆర్థికవేత్తలు ప్రత్యేకంగా దానిగురించి ఒక పుస్తకం (ఎకనామిక్ ప్రాబ్లెమ్స్ ఆఫ్ సోషలిజం ఇన్ యుఎస్ఎస్ఆర్ 1951) రాసి అంతగా చర్చించాల్సిన అవసరమేలేదు. అందరికీ తెలిసినదే అయితే దానిపై మళ్లీ మావో 1958లో ఒక సమీక్ష (క్రిటిక్) రాయాల్సిన పనిలేదు. 'రాజకీయ ఆర్థికశాస్త్రం–పాఠ్యపుస్తకం' పేరుతో సోవియట్ కమ్యూనిస్టులు (స్టాలిన్ ఆధ్వర్యంలో) మరొక పుస్తకంలోనూ వీటిని చర్చించారు. ఆ పుస్తకాన్ని చర్చించి, 1961–62లో మావో 'రీడింగ్ నోట్స్'ని రాశారు. చైనా సాంస్కృతిక విప్లవకాలంలో 1969లో అది వెలుగుచూసింది. ఈ విషయాలను 'పైస్థాయి కమిటీలన్నీ అధ్యయనం చేయాలనీ, చైనాలోని వాస్తవ పరిస్థితులతో కలిపి చూడాలనీ మావో ఆ రచన ప్రారంభంలో నొక్కిచెప్పారు' అని నా వ్యాసంలో ఎత్తి చూపెట్టాను. అంతేకాక 'రష్యాతో విభేదిస్తూనే, కొన్ని ఆర్థిక నియమాలను గుర్తిస్తూ మావో రచించారు. ఇవన్నీ మావో ఆలోచనా విధానంలో భాగంగా, మార్క్సిజం–లెనినిజం కొనసాగింపుగా అధ్యయనం చేయాల్సినవే' అని నా వ్యాసంలో రాశాను. అన్నీ తెల్సు, అందరికీ తెల్సు అనే ధోరణి నేర్చుకునేతత్వానికి విరుద్ధం. అది పిడివాద లక్షణం. పాపిరెడ్డిగారు అలాంటి ధోరణితోనే రాశారు. ఈ విషయంలో కూడా నా వ్యాసంలో ఉన్నవాటిని కూడా లేవని రాసి వక్రీకరణలకి పాల్పడుతున్నారు.

ఈ విషయాలన్నీ సంక్లిష్టమైన సిద్ధాంత విషయాలు. వాటిపట్ల కొట్టిపారేసే ధోరణి తగదు. స్టాలిన్, మావోల కాలంలోనే కాదు. ఈ విషయంలో సిద్ధాంతం–ఆచరణలు ఈనాటికీ అధ్యయనం చేయాల్సినవే. మరోసారి పైన పేర్కొన్న స్టాలిన్, మావోల రచనల అధ్యయనం అవసరం. నా వ్యాసం అలాంటి అధ్యయనానికీ పరిచయమూ, దోహదకారీ; మరోసారి పాఠకులు దాన్ని జాగ్రత్తగా చదివితే ఉపయోగం ఉంటుంది. అన్నీ తెల్సు, అందరికీ తెల్సు అన్న పిడివాదానికి శాస్త్రీయ సోషలిజంలో స్థానంలేదు.

ఈ సమస్య గురించి మావో, డెంగ్‌ల వివరణలు

'హైబ్రిడ్ రివిజనిజాన్ని' రూపొందించారని పాపిరెడ్డిగారు ఆరోపిస్తున్న డెంగ్ సియావో పింగ్ అపూర్వమైన స్పష్టతతో ఈ విషయాలను వివరించారు, అన్వయించారు. వాటిని అంగీకరించనివారు సైతం వాటిని నిశితంగా అధ్యయనం చేస్తారు. ఇతర దేశాల్లో. కాగా 'మనదేశంలో చాలామంది కమ్యూనిస్టులకు, అభ్యుదయవాదులకు ఆదర్శవాద, ఊహాజనిత సోషలిజమే ఒంటబట్టింది. వారికి ఎంగెల్స్ నొక్కి చెప్పిన 'శాస్త్రీయ సోషలిజం' అంతగా తెలియదు, పట్టదు. అందుకే అశాస్త్రీయ మైన అవగాహనతో విమర్శలు చేస్తుంటారు' అని నా వ్యాసంలో ఉంది. పాపిరెడ్డిగారు 'మార్క్సిస్టులందరికీ తెల్సు' అంటూ ఏమి చెప్పినా, పాఠకులు గమనించాల్సిన విషయాలివి. మావో ఏమన్నారో నా వ్యాసంలో ఇలా పేర్కొన్నాను: 'సరకుల ఉత్పత్తి వ్యవస్థ అనగానే మనలో కొందరికి

చిగ్రెత్తుతుంది; అది పెట్టుబడిదారీ విధానమే అని భావిస్తాం. కానీ కోట్లాది రైతుల సంఘీభావాన్ని సమీకరించుకోగలగాలంటే, పట్టణాలకు–గ్రామాలకు, పరిశ్రమలకు–వ్యవసాయానికి మధ్య ఆర్థిక సంబంధాన్ని గట్టిపరచాలంటే, సరకుల ఉత్పత్తి వ్యవస్థని కొంతకాలం ఉంచాల్సిందేనని బోధపడుతుంది. పట్టణాలతో అలాంటి బంధం మాత్రమే రైతాంగానికి ఆమోదయోగ్యంగా ఉంటుంది' అంటారు మావో. ఈ పుస్తకాన్ని 'పైస్థాయి కమిటీలన్నీ అధ్యయనం చేయాలని, చైనాలోని వాస్తవ పరిస్థితులతో కలిపి చూడాలని' మావో ఆ రచన ప్రారంభంలో నొక్కిచెప్పారు.

కాబట్టి, అన్నీ తెల్సు, అందరికీ తెల్సు, ఇదంతా రివిజనిజం అన్న అభిప్రాయం సరికాదు. దిశ ఏవైపుకు? నియంత్రణ ఉండాలా వద్దా? శాశ్వతమా? ఈ అసలు విషయాల పట్ల 'పూర్తిగా మౌనం పాటించారు' అన్నారు. పాపిరెడ్డిగారి ప్రశ్నలకు జవాబులు నా వ్యాసంలోనే ఉన్నాయి. మరొకసారి చదివితే కనిపిస్తాయి– వారికైనా, మరెవరికైనా. నేను దాటవేసిందీ, 'పూర్తిగా మౌనం' వహించిందీ ఏమీ లేదు.

చైనాలో అనుసరిస్తున్నది 'స్వేచ్ఛా మార్కెట్ పద్ధతి' కాదు. దాన్ని 'సోషలిస్టు మార్కెట్ ఎకానమీ' అంటారు. దానికే 'సోషలిస్టు ప్లాన్డ్ కమోడిటీ ఎకానమీ' అనే పేరు కూడా ఉంది. 'పబ్లిక్ ఓనర్‌షిప్' పైచేయిగా ఉండే వ్యవస్థ అది. 'రాజ్యం మార్కెటుని రెగ్యులేటు చేస్తుంది; మార్కెట్ ఎంటర్‌ప్రైజెస్‌ని గైడ్ చేస్తుంది' – అన్నది దాని ప్రాతిపదిక. ఆ విధంగా ప్లానింగు, మార్కెట్ మేళవించబడుతాయి. ఈ అవగాహనను చైనా పార్టీ డాక్యుమెంట్లలో చూడవచ్చును' – అని నా వ్యాసంలో పేర్కొన్నాను.

పై మార్క్సిస్ట్ సిద్ధాంతం, అభిప్రాయాలు ఒక్క సారిగా ఏర్పడినవి కాదు. వాటికి చాలా కాలం పట్టింది. సిద్ధాంతాల అధ్యయనం, అన్వయం, అమలు, అనేక ప్రయోగాల తర్వాత ఇవి రూపొందినాయి. వీటిగురించి స్టాలిన్ మావోలు వివరించారు. వాటి కొనసాగింపుగా విప్లవం తర్వాత సోషలిస్టు 'నిర్మాణానికి' అవసరమైన ఈ సిద్ధాంతాన్ని డెంగ్ అభివృద్ధి చేశారు. చైనాలో సోషలిజాన్ని అర్థం చేసుకోడానికివి చాలా అవసరం.

మావో ఆలోచనలను కూడా దశాబ్దాలుగా చాలామంది అంగీకరించ లేదు– మన దేశంలోనూ, అంతర్జాతీయంగా కూడా. వాటిపై చాలా వివాదం సాగింది. ఈనాడు కూడా 'మార్క్సిస్టులందరూ' అంగీకరించరు. కాదనేవారూ ఉన్నారు. అలాగే డెంగ్ ఆలోచనలు కూడా. వివాదం ఈనాటికీ ఉంది. అన్నీ తెల్సు అని కానీ, అది రివిజనిజం అని కానీ కొట్టిపారేయడం సరికాదు. అసలు వారేమి చెప్తున్నారు, ఆచరణలో ఏమి జరుగుతున్నది అని జాగ్రత్తగా అధ్యయనం చేయటం అవసరం.

'కొత్తవైన ఆర్థిక రూపాలను సృష్టించుకోవాల్సి వస్తుంది' : మావో

మార్కెటు సూత్రాలు ఏ దిశలో ఉన్నాయి? ఎంతకాలం? శాశ్వతమా? అని ప్రశ్నలు సంధించారు పాపిరెడ్డిగారు. వాటి జవాబుల కోసం ఈ సిద్ధాంతాన్ని అధ్యయనం చేయాలి. మావో చెప్పిన విషయాలను క్లుప్తంగా పరిచయం చేసిన నా వ్యాసం దానికి దోహదం చేస్తుంది.

'సరకుల వ్యవస్థను, విలువసూత్రాన్ని, అవి బూర్జువా స్వభావం కలవే అయినా, వాటిని మన ఇష్టానుసారం రద్దుచేయలేము – అంటారు మావో : 'కమ్యూనిస్టు స్వర్గంలోకి ఒక్క అంగలో వెళ్లలేము, క్రమక్రమం గానే వెళ్లగలం. పీపుల్స్ కమ్యూన్‌లు ఉన్నా, అక్కడ సరుకుల వినిమయాన్ని, విలువ సూత్రాన్ని వినియోగించాల్సి వస్తుంది; సోషలిస్టు పరిణామ క్రమానికి అవి తోడ్పడుతాయి' అంటారు – అని వ్యాసంలో పేర్కొన్నాను.

ఈ 'హైబ్రిడ్' ఎందుకు? 'సోషలిస్టు ఆర్థికానికి సంబంధించిన 'రెడీమేడ్' అంశాలేవీ లేనందున, 'కొత్తవైన సోషలిస్టు ఆర్థిక రూపాలను సృష్టించాల్సి ఉంటుందని', ఈ క్రమాన్నీ అ–ఆ ల నుంచి మొదలు పెట్టాల్సి వస్తుందని. నిస్సందేహంగా ఇది 'జటిలమైన, సంక్లిష్టమైన, ఇంతకుముందెన్నడూలేని కర్తవ్యంగా' ఉంటుందని మావో చెప్పారు. సోవియట్ యూనియన్ నుంచి నేర్చుకుని మనం మెరుగుపరుచుకోవాలని, మన వ్యవహారాలని చెడగొట్టుకునే 'చైనీస్ మార్క్సిజం' పనిచేయదని అది చూపెడుతుందని మావో అంటారు. రష్యా ఆర్థిక నియమాలను రద్దు చేయగలుగుతుందని, కొత్త వాటిని సృష్టించుకోగల్గుతుందని భావిస్తే– అది పూర్తిగా అసత్యం–అని చెప్తారు మావో–' అని మావో అభిప్రాయాన్ని ఉటంకించాను. అన్నీ తెల్సు, అందరికీ తెల్సు అనే పిడివాద ధోరణికి విరుద్ధం మావో చెప్పిన ఈ అభిప్రాయాలు. రష్యాకన్నా చైనా రైతాంగ ప్రధాన దేశం కాబట్టి చైనాలో మార్కెట్ పాత్ర మరింతగా ఉంటుందని మావో నొక్కిచెప్పారు. ఈ సూత్రాలను విస్మరించడం వల్ల చైనాలో (ఆర్థికంగా) 'తుఫానులు' ఏర్పడినాయని, అనేక 'వైఫల్యాలు' ఎదురైనాయని మావో చెప్పారు. 'పుస్తక పఠనం దృష్ట్యా చూసినప్పుడు చైనా ఆర్థికవేత్తలు మార్క్సిస్టు–లెనినిస్టులే. కానీ ఆర్థిక ఆచరణ ఎదురయ్యేసరికి వారి మార్క్సిజం–లెనినిజం పస ఏమిటో బయటపడుతుంది' అని మావో అంటారు. ప్రయోగాల అవసరం గుర్తిస్తారు అని వ్యాసంలో పేర్కొన్నాను.

ఎంతకాలం? శాశ్వతమా? వీటికి మావో జవాబు

ఎంతకాలం? శాశ్వతమా? అన్న పాపిరెడ్డిగారి ప్రశ్నలకు సమాధానం మావో మాటల్లోనే నా వ్యాసంలో ఉంది: 'సోషలిస్టు యుగంలో మనం సరకుల వ్యవస్థని సంపూర్ణ వికసన దశవరకూ అభివృద్ధి చేయాలి.. యుద్ధాన్ని దశాబ్దాలపాటు సాగించాం... తైవాన్ విముక్తి కోసం ఇప్పటికీ ఓపిగ్గా ఎదురు చూస్తున్నాం...అలాగే సోషలిజం పరిణతికోసమూ ఎదురు చూడాల్సి వస్తుంది. మరీ త్వరగా విజయాలు వచ్చేస్తాయని ఆశించవద్దు' అంటారు మావో. చైనాలో సోషలిజం ప్రాథమిక దశలోనే ఉంది అని డెంగ్ సూత్రీకరించింది ఈ అవగాహనతోనే. 'మానవుని ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా ఉంటాయని' – అని కూడా మావో నొక్కిచెప్పారు. ఈ పరిణామ క్రమానికి 'అనేక దశాబ్దాలు, ఒకటి రెండు శతాబ్దాలు కూడా' పట్టవచ్చునని మావో మరో సందర్భంలో చెప్పారు.

మావో తన అభిప్రాయాల్ని కొన్నిటిని తర్వాత మార్చుకొన్నారు. రష్యా చేదు అనుభవాల దృష్ట్యా వీటిలో రివిజనిజం ఉందేమోనని సందేహించారు. డెంగ్ సిద్ధాంతాల్ని రివిజనిజం అన్నారు. 'సాంస్కృతిక విప్లవం' పిలుపునిచ్చారు. కానీ దాని ఆటుపోట్లు, చేదు అనుభవాలను చూశాక, దాన్ని మళ్లీ మావోతో సహా చైనా పార్టీ సమీక్షించింది. 'సాంస్కృతిక విప్లవా'నికి మావో, చౌఎన్ లైలు బ్రేకులు వేశారు. మావో కాలంలోనే చౌఎన్ లైతో విలియమ్ హింటన్ చేసిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో (1977 ప్రచురణ) లో వాటి వివరాలు చూడవచ్చును. డెంగ్ పట్ల తన వైఖరిని, నిర్ణయాలను మావో దిద్దుకున్నారు.

అలాంటి సమీక్షల ఫలితంగానే 1968–69లో బాధ్యతల నుంచి తప్పించబడిన డెంగ్‌ని 1973లో మావో పోలిట్ బ్యూరో స్థాయి సంఘ సభ్యుడిగా మళ్లీ తీసుకున్నారు. అదే ఏడు డిసెంబరులో డెంగ్‌ని పార్టీ ఉపాధ్యక్షునిగా తీసుకొన్నారు. అంతకు ముందు దశాబ్దాల పాటు డెంగ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మావో చైర్మన్‌గా కీలక బాధ్యతలను నిర్వహించారు. 1973–74 తర్వాత డెంగ్‌కి ప్రభుత్వ నిర్వహణ, ఆర్థిక వ్యవహారాల కీలక బాధ్యతలను అప్పగించారు–చౌ కి కేన్సరు కారణంగా.

ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రతినిధిగా డెంగ్ 1974లో కీలకమైన ఉపన్యాసం ఇచ్చారు. ఇవన్నీ మావో చైర్మన్ గా ఉన్న రోజుల్లోనే. డెంగ్‌ది హైబ్రిడ్ రివిజనిజం అన్నారు పాపిరెడ్డిగారు. కాగా, మావోయే ఒక దశలో పై విధంగా తన పొరపాట్లను గుర్తించి దిద్దుకొన్నారు. అంతకు ముందు కూడా మావో ఆత్మవిమర్శ చేసుకొన్నారు. అలాంటి మంచి లక్షణాలను నేర్చుకోకుండా పిడివాదాన్ని మాత్రం అనుసరించే వారు మావో వాదులుగా చెప్పుకొంటున్నారు, బల్లగుద్దుతున్నారు. అలాంటివారు మనదేశంలో పుష్కలంగా ఉన్నారు. ముఖ్యంగా ఎం.ఎల్. గ్రూపుల అనుచరుల్లో. వారిలో వేలాదిమందికి ఆచరణతో, అనుభవాలతో పనిలేదు. అయినా చింత చచ్చినా పులుపు చావలేదన్నట్టు పిడివాదం మాత్రం మిగిలిపోయింది. నేటి చైనాను గుడ్డిగా, అదేపనిగా వ్యతిరేకించడమే విప్లవకృషిగా భావిస్తున్నారు కొందరు. విప్లవోద్యమం ఎదుర్కొంటున్న ముఖ్యమైన అవరోధాల్లో ఈ పిడివాదం ఒకటి. సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా మళ్లీ అధ్యయనం చేయడం, ఆచరణతో కలిపి పరిశీలించుకోవడం, ఆత్మవిమర్శ ద్వారా సరిచేసుకోవడం దానికి విరుగుడు. మరోమార్గంలేదు.

'సరుకుల ఉత్పత్తి వ్యవస్థపై ఎటువంటి నియంత్రణ ఉండొద్దు అనేది పెట్టుబడిదారీ మార్గీయుల వాదన' అని అంటూ; 'చైనా ప్రైవేటురంగం విశ్వరూపం' గురించి చెప్తూ కొన్ని గణాంకాలు ఇచ్చారు. ఇలాంటి గణాంకాలలో, వాటి విశ్లేషణలో చాలా చిక్కులుంటాయి. వీటిలోనూ ఉన్నాయి. వాటిని అర్థం చేసుకోవడానికి 'నిపుణులు' తలలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఇదంతా కేవలం ఆర్థికవిషయం కాదు; రాజకీయార్థిక కోణంతో చూడాల్సిన, చాలా సంక్లిష్టతతో కూడిన విషయం. ఒక్క వాస్తవాన్ని పరిశీలించండి; చైనా ప్రపంచ వాణిజ్య సంస్థలో (డబ్ల్యుటిఒ) 2001లో చేరింది. కానీ చైనాను 'మార్కెటు ఆర్థిక వ్యవస్థ'గల దేశంగా అమెరికా, యూరోపియన్ యూనియన్ నేటికీ గుర్తించడం లేదు. చైనా ఆర్థికవ్యవస్థలో, ముఖ్యంగా మార్కెట్‌పై ప్రభుత్వ నియంత్రణ, ప్రభుత్వ రంగ ప్రాబల్యం దీనికి ముఖ్య కారణంగా చూపెడుతున్నారు. అమెరికా ప్రభుత్వ వాణిజ్య శాఖ తాజాగా 2017 అక్టోబర్‌లో దీనిపై వివరమైన నివేదికను ఇచ్చింది. డిసెంబర్‌లో డబ్ల్యుటిఒ ముందు తన అభ్యంతరాలను సమర్పించింది. ఈ సమస్యపై 2018 జూన్‌లో చైనా ఒక శ్వేతపత్రం విడుదల చేసింది. వీటిని పరిశీలిస్తే అవగాహనకు తోడ్పడతాయి.

రష్యాతో పోలికలు అప్రస్తుతం

రష్యాను అగ్రరాజ్యంగా గుర్తిస్తూ 130–140 దేశాలు, 1980–90 లలో ఐరాసలో ఓటు చేసాయన్న వాస్తవాన్ని ఒక లేఖలో ఎత్తి చూపారు (వీక్షణం, ఆగస్టు 2018). అలాంటి పరిస్థితి చైనాకు లేదు. అలాగే చైనాను సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దేశాలు మార్కెట్ ఆర్థిక వ్యవస్థగా కూడా గుర్తించడం లేదు అని పైన గమనించాము. ఇలా బయటి దేశాలన్నీ చైనా గురించి ఏమనుకుంటున్నాయో పట్టని కొద్దిమంది పిడివాదులు మాత్రమే వారు సోషల్ సామ్రాజ్యవాదులని భావిస్తున్నారు. తాము చెప్పిందే వేదం అని భావిస్తున్నారు. వాస్తవిక కోణంతో మళ్లీ పరిశీలించాలి. వాస్తవాలతో, అనుభవాలతో పనిలేనిది మార్క్సిజం కాజాలదు. అది పిడివాదమే అవుతుంది.

భూమి ప్రభుత్వ ఆస్తిగా ఉండడం మౌలిక విషయం

'చైనాలో భూమి ప్రభుత్వ ఆస్తిగా ఉందని చెప్పడం అవకాశవాదం తప్ప మరేమీకాదు' అని పాపిరెడ్డిగారు ఏమేమో రాశారు. 'భూమి ప్రభుత్వ ఆస్తిగా ఉంటే చాలు, అది సోషలిజమే అవుతుందనుకోవడం చిన్న పిల్లల అమాయకత్వమే అవుతుంది' అని వ్యాఖ్యానించారు. 1931లో జన్మించిన మార్క్సిస్టు మేధావి సమీర్ అమీన్ చిన్న పిల్లవాడూ కాదు, అమాయకుడూ కాదు (2018లో మరణించారు). ఆయన ఏమన్నారో చూడండి: 'సమకాలీన చైనాను మనం పెట్టుబడిదారీ అని సూత్రీకరించజాలం. ఎందుకుంటే భూమిని సరుకుగా మార్చడం అన్న ప్రాతిపదికపైనే పెట్టుబడిదారీ మార్గం ఉంటుంది.' ప్రస్తుత చర్చలో ఇదొక ముఖ్యాంశం. చైనా పాలకులు భూమిని ప్రయివేటు ఆస్తిగా పునరుద్ధరించారు, అని వీక్షణం ఏప్రిల్ 2018 సంపాదకీయంలో మళ్లీ రాయడంతోనే ఈ వరస చర్చ మొదలైంది. ఈ విషయాలపై ప్రఖ్యాత మార్క్సిస్టు సిద్ధాంత కర్త సమీర్ అమీన్ చేసినది శాస్త్రీయమైన విశ్లేషణ (వీక్షణం అక్టోబర్ 2018 సంచికలో దానిపై మంచి పరిచయం వ్యాసం ప్రచురించారు.) అది చాలా విలువైనది. మరోసారి ఆ వ్యాసాన్ని చదవడం ఉపయోగకరం. అదే ఈ సమస్యపై ప్రస్తుతానికి క్లుప్తమైన సమాధానంగా ఉపయోగపడుతుంది. కమ్యూన్ల రద్దు ఎందుకు? అని ప్రశ్నించారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచడానికి, లేకపోతే పెరుగుతున్న జనాభాకి, వారి కోర్కెలకు సరిపోయేవి కావు.

సహకార సంస్థలను విచ్ఛిన్నం చేశారు. సోషలిస్టు ఉత్పత్తి సంబంధాలను నాశనం చేస్తున్నారు అని రాశారు. సోవియెట్ రష్యాతో, వారి పతనంతో పోల్చారు. 'ప్రాథమిక దశలో ఉన్న చైనా మాదిరి సోషలిజం' అనేక కొత్త ప్రయోగాలతో, రాజకీయార్థిక ఎత్తుగడలతో కూడి ఉన్నది. అందులో దేశ, విదేశ ప్రైవేటు పెట్టుబడిని అనుమతిస్తూ, నియంత్రిస్తున్నారు. వీటికి సంబంధించి చాలా వివరాలు, విషయాలు ఉన్నాయి. రష్యాతో పోలికలు సరికాదు. ఇవన్నీ అంత తేలికగా లేవు. దేనికైనా ముద్రలు వేయడం తేలిక, శాస్త్రీయ పరిశీలన సంక్లిష్టమైనది. అందుకే 'చైనాలో సోషలిజం లేదు' అని గట్టిగా వాదించే 'మంత్లీ రివ్యూ' (ప్రసిద్ధ అమెరికన్ వామపక్ష మాసపత్రిక) సంపాదకుడు జాన్ బెల్లమీ ఫాస్టర్ – 'మా అభిప్రాయంలో మార్పులేదు' అంటూనే, ఈ మధ్య ఒక ఇంటర్వ్యూలో (ఫ్రంట్‌లైన్, పక్షపత్రిక, 19-1-2018) ఇలా అన్నారు. చైనా పట్ల అవగాహన కష్టమే. సోషలిజమా, పెట్టుబడిదారీయా? ఇదంతా ఎక్కడికి దారితీస్తున్నది? ఇది ఎవరికైనా తెల్సును అని నేననుకోను. అందువల్ల చైనా నమూనాని, దాని నిర్దిష్టతలను అర్థం చేసుకోవడం వైపుగా 'మంత్లీ రివ్యూ' షిఫ్ట్ తీసుకున్నది. ఆ నమూనా అనేక వైరుధ్యాలతో, 'వైరుధ్యాలలో వైరుధ్యాలతో ఉన్నది.' అందుకని వాటిని అర్థం చేసుకోవడం మీదకి మా పరిశీలనను మళ్లించాము. మా వైఖరిలో 'ఈ షిఫ్ట్' ఉంది అన్నారు. ఆయన చెప్పినది అందరూ గమనించాల్సిన ముఖ్యాంశం. పై విషయాల పట్ల వివరించాల్సినవి ఇంకా చాలా ఉన్నాయి. కానీ ఇక్కడ స్థలం చాలదు. ఇది సందర్భమూ కాదు.

తమ వక్రీకరణలతోనే అయినా ఈ చర్చకు దోహదం చేసిన పాపిరెడ్డిగారికి కృతజ్ఞతలు. అంతకుమించి ఈ చర్చకు అవకాశం ఇస్తున్న వీక్షణం సంపాదకులకు విశేష అభినందనలు. వీ

వచ్చే సంచికలలో...

- వంద జవాబులు - వెయ్యి సందేహాలు - లంకా పాపిరెడ్డి

మావో జయంతి జరపబోతే అరెస్టు

***చైనాలో మావో జయంతిని జరపబోయిన విద్యార్థి నాయకుణ్ని అరెస్టు చేసిన కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం కమ్యూనిజాన్ని ఏ మేరకు అమలు చేస్తున్నదని ప్రశ్నిస్తున్నారు* పీపుల్స్ రివ్యూ వెబ్‌డెస్క్**

చైనాలోని పెకింగ్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 2018 డిసెంబర్ 26న జనచైనా నిర్మాత, ప్రపంచ కమ్యూనిస్టు మేధావి మావోసేటుంగ్ 125వ జయంతిని జరుపతలపెట్టినందుకు విద్యార్థి నాయకుడు క్విజాన్ జుఆన్‌ను చైనా రక్షణ బలగాలు అరెస్టు చేశాయి. ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి, సాంస్కృతిక విప్లవం ద్వారా కమ్యూనిస్టు సమాజం దీర్ఘకాలం ఏ ఆటుపోట్లు లేకుండా మనుగడ సాగించాలని దృఢంగా నమ్మి జీవితాంతం పోరాడిన మహానేత జయంతిని కమ్యూనిస్టు చైనా నాయకత్వం వ్యతిరేకించడం ఏమిటి? అవును! నేతి బీరకాయలో నేయి ఎంతో ప్రస్తుతం చైనా కమ్యూనిస్టు పార్టీలో 'కమ్యూనిజం' అంతేమరి. ప్రస్తుత చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ నాయకత్వాన చైనా అతిపెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాకే 'వాణిజ్యం'లో సవాల్‌గా నిలిచింది.

పాతతరం విప్లవ నాయకులకు మొక్కుబడి నివాళులర్పించి చేతులు దులుపుకొని ఆ తరం నాయకులను ప్రస్తుతం కనుమరుగు చేసే తమ సొంత వ్యక్తి ఆరాధన ప్రయత్నాలు విస్తృతంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పెకింగ్ విశ్వవిద్యాలయంలో 'మార్క్సిస్టు అధ్యయన వేదిక' ఆధ్వర్యాన జనచైనా నేత మావో 125వ జన్మదినాన్ని జరుపడానికి విద్యార్థి నేత క్విజాన్ జుఆన్ ఏర్పాట్లు చేస్తుండగా అతనితో పాటు కొందరు విద్యార్థుల్ని, కార్మిక నాయకుల్ని చైనా రక్షణ బలగాలు అరెస్టు చేయడంతో ప్రపంచం విస్తుపోయే పరిస్థితి వచ్చింది.

పెకింగ్ విశ్వవిద్యాలయానికి, ఆ విద్యాలయ మాజీ విద్యార్థులకు ఘనమైన చరిత్ర ఉంది. 1960 దశకంలో పార్టీలో అన్యవర్గ ధోరణులు వ్యాప్తిచెందే దశలో సాంస్కృతిక విప్లవాన్ని నడిపినప్పుడు, 1989లో డెంగ్ ముఠాకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలోనూ పెకింగ్ విద్యార్థుల పాత్ర చరిత్ర పుటల్లో లిఖించబడ్డది. దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా, రాజ్య అణచివేతలకు వ్యతిరేకంగా సాగిన పలు ఉద్యమాల్లో ఈ పెకింగ్ విశ్వవిద్యాలయం ముందు వరుసలో ఉన్నది.

గత కొంతకాలంగా సాగుతున్న కార్మిక ఉద్యమంలో క్వి చురుకైన పాత్ర పోషిస్తున్నాడు. జాసిక్ టెక్నాలజీ అనే కంపెనీలో కార్మికవర్గం దేశంలో కమ్యూనిస్టు పార్టీ అవకాశవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నది. దక్షిణ రాష్ట్రమైన గువాంగ్‌డంగ్ ప్రాంతంలో జాసిక్ టెక్నాలజీ ఫ్యాక్టరీలోని కార్మిక సంఘం వెనుక పెకింగ్ విద్యార్థులు దృఢంగా నిలబడ్డారు.

జాసిక్ కార్మికవర్గ ఉద్యమంపై చైనా ప్రభుత్వం విచక్షణా రహితంగా విరుచుకుపడింది. దేశ, విదేశీ పెట్టుబడిదారుల సూచనల మేరకు పలువురు విద్యార్థులను, కార్మికులను అరెస్టు చేశారు. పెకింగ్ విశ్వవిద్యాలయం మీద చైనా సెక్యూరిటీ విరుచుకుపడిన సందర్భంగా ప్రపంచ దేశాల్లోని విప్లవ కమ్యూనిస్టులు తీవ్రంగా విమర్శించారు. నవంబర్ 2018 వరకు చైనా చాలా వరకు కార్మికోద్యమాన్ని అణచివేసింది. పెద్ద ఎత్తున విద్యార్థులను, కార్మికులను అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలోనే సోషలిజం, సమానత్వం, ప్రజా విముక్తి కోసం పేదలు, విద్యార్థులు ఉద్యమం సాగిస్తూనే ఉన్నారు.

చైనా ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి మావో స్వంత పట్టణానికి ఆయన 125వ జయంతి సందర్భంగా నివాళులర్పించడానికి పెద్ద సంఖ్యలో విప్లవ కమ్యూనిస్టులు, విద్యార్థులు, ప్రజా కార్యకర్తలు చేరుకున్నారు.

క్వి, ఇతర విద్యార్థుల అరెస్టులు దేశమంతా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న జింగ్ విధానాలకు వ్యతిరేకంగా అలజడి రేపుతున్నాయి. ఇది మెల్లమెల్లగా దేశ, విదేశీ పెట్టుబడిదారీ వర్గాలకు, సామ్రాజ్యవాద శక్తులకు సవాల్‌గా మారింది. క్వి అరెస్టును వివిధ ప్రాంతాల కార్మికులు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తుండగా పెకింగ్ విద్యార్థులు అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

1960 దశకంలో లీ షావ్‌చీ, డెంగ్ సియావోపింగ్‌లకు వ్యతిరేకంగా ఆనాటి ప్రజా విముక్త సైన్యంతో యువకులు, విద్యార్థులు మావో అనుచరుడు లిన్‌పియావో ఆధ్వర్యాన సాగి వాళ్లను పదవీచ్యుతులను చేసి సోషలిజం పునరుద్ధరణకు సాగిన సాంస్కృతిక విప్లవం అంతటి దశకు ఈనాటి కార్మికోద్యమం ఇంకా చేరలేదు.

కాని ప్రస్తుతం వివిధ విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో ఉద్యమిస్తున్న మార్క్సిస్టు కేంద్రాలు డెంగిస్టులను, వాళ్ల కార్పొరేట్ బూట్లునాకే తిరోగమన రీతులను ఎండగడుతున్నాయి. చిన్న చిన్న పోరాటాలుగా ఉద్యమాన్ని నిర్మిస్తున్నాయి. ద్రవ్య పెట్టుబడికి ధారాదత్తం చేస్తున్న జీ జింపింగ్ ముఠాకు వ్యతిరేకంగా ఈ చిన్న చిన్న ఉద్యమాలు బలపడుతున్నాయి. మావోను పక్కనపెట్టి తన వ్యక్తిత్వాన్ని పెంచుకోజూస్తున్న జింపింగ్‌కు ఈ ఉద్యమం సవాల్‌గా నిలబడుతున్నది.

మావోతో సహా లక్షలాదిమంది చైనా విముక్తి కోసం పోరాడినట్లు ప్రస్తుత నిర్మాణయుతమైన విప్లవ కమ్యూనిస్టు ఉద్యమం చైనా కమ్యూనిస్టు పార్టీలో చక్రవర్తులుగా తయారై సామ్రాజ్యవాదానికి ఊడిగం చేస్తున్న జీ జింపింగ్ మూఠాను గద్దెదింపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. మావో, లక్షలాది మంది కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాడి సాధించుకున్న సోషలిస్టు వ్యవస్థ త్వరలోనే పునరుద్ధరించబడుతుంది.

(స్వేచ్ఛానువాదం ఎనిశెట్టి శంకర్) వీ

పెట్టుబడిదారీ ఉత్పత్తి-శ్రమదోపిడీ-మార్కెట్ సంక్షోభం - 5

***పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో శ్రమదోపిడీ జరిగే పద్ధతిని వివరిస్తున్నారు* రమేష్ పట్నాయక్**

(గత సంచిక తరువాయి భాగం...)

భావనల క్రోడీకరణ

పెట్టుబడిదారీ వ్యవస్థపై కార్ల్‌మార్క్స్ చేసిన విశ్లేషణలో అత్యంత ప్రధానమైనది 'అదనపు విలువ' సిద్ధాంతం, దానితో కూడుకుని ఉన్న లాభం రేటు. తత్సంబంధమైన విషయాలను క్లుప్తంగా వివరించడానికి ఇక్కడ ప్రయత్నిద్దాం. ఏదేని విషయాన్ని క్లుప్తంగా చేప్పడానికి, లేదా సరళంగా చెప్పడానికి ప్రయత్నించినపుడు అది అసమగ్రంగా ఉండే ప్రమాదమే ఎక్కువ. ప్రస్తుత సందర్భంలో కూడా ఆ ప్రమాదం ఉంది. అయినా వీలయినంతవరకు మౌలిక భావం చెడకుండా ప్రయత్నిద్దాం. అంతేకాదు 'పెట్టుబడిదారీ దోపిడీ – ఆర్థిక సంక్షోభం' అన్న ప్రధాన పాఠం చదివితేనే ఇక్కడ ముక్తసరిగా ప్రస్తావించిన విషయాలు అర్థమవుతాయి.

మనం ప్రధాన పాఠంలో తీసుకున్న ఉదాహరణనే మరలా పరిశీలిద్దాం. మన ఉదాహరణలో స్థావర పెట్టుబడి, టర్నోవర్ పెట్టుబడి అనే పదాలు ఉపయోగించాము. లాభం రేటు చర్చించడానికి మనం కొన్ని కొత్త భావనలను పరిచయం చేసుకోవాలి. అవి మొత్తం ఎనిమిది భావనలు: 1) స్థావర పెట్టబడి – టర్నోవర్ పెట్టుబడి – తరుగుదల; 2) ముడిసరుకులు – సహాయక సరుకులు; 3) ఉత్పత్తి కారకాలు; 4) అదనపు విలువ; 5) పరివర్తనశీల పెట్టుబడి; 6) పరివర్తన రహిత పెట్టుబడి; 7) లాభం రేటు; 8) ఆర్గానిక్ కాంపోజిషన్. వీటిని మనం ఒకదానితో మరొకటి పొరబడకూడదు. మన ఉదాహరణలో ఈ విషయాలను నిర్దిష్ట పరిమాణాలలోనూ, అదే సందర్భంలో సాధారణ సూత్రీకరణలుగానూ పరిశీలిద్దాం. ఈ భావనలను అర్థం చేసుకున్న తర్వాత మనం ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు, పాదార్థిక నిర్మాణం , ఉపరితల నిర్మాణం, ఉత్పత్తి శక్తుల తిరుగుబాటు, విప్లవ సంక్షోభం వంటి విషయాలను పరిశీలిద్దాం.

ప్రధాన పాఠంలో చెప్పుకున్న ఉదాహరణలో పెట్టుబడిదారుడు కోటి రూపాయల పెట్టుబడితో పరిశ్రమ స్థాపనకు సిద్ధమయ్యాడు. అద్దెకు భూమి తీసుకుని అందులో 50 లక్షలు ఖర్చుచేసి భవనాలు కట్టి యంత్రాలు కొనుగోలు చేసి పరిశ్రమ స్థాపించాడు. 44.5 లక్షలు పెట్టి ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకులు (ముడి సరుకులు, సహాయ సరుకులు) కొనుగోలు చేశాడు. ఇప్పుడు కార్మికులకు 5 లక్షలు వేతనం ఇచ్చి పనిచేయమన్నాడు. ఒక నెల చివరికి వారు ఉత్పత్తి చేసిన సరకులు 55 లక్షల రూపాయలకు అమ్ముడుపోయాయి. అయితే అదే సందర్భంలో భవనాలు, యంత్రాలలో 0.5 లక్షల విలువైన తరుగు కనిపించింది. ఆ తరుగుదలను పూడ్చడానికి అంతే విలువైన 'తరుగుదల పరిహారం ఖర్చులు' చేశాడు. తరుగుదల పరిహారం ఖర్చులనే క్లుప్తంగా 'తరుగుదల' అంటారు. (ఉత్పత్తి 55 – ఖర్చు (44.5+5+0.5) = 5 లక్షలు స్థూల లాభం వచ్చింది. ఇందులో భూమికి భాటకం, పెట్టుబడికి వడ్డీ, వ్యాపారికి రిబేటు, ప్రభుత్వానికి పన్ను, వ్యవస్థాపకుడికి లాభం అనే పంపకాలు జరుగుతాయని మనం గమనించాం. లాభాల పంపకం ఎవరెవరి మధ్య ఏఏ శాతాలలో జరుగుతుంది అన్న విషయంపై ఇక్కడ మనకు శ్రద్ధలేదు. స్థూల లాభం 5 లక్షలు శ్రమదోపిడి నుంచే వచ్చిందని మనం వ్యాసం ప్రధాన పాఠంలో విశ్లేషించుకున్నాం. ఇక్కడ మనం పైన సూచించిన ఎనిమిది అంశాలను పరిశీలిద్దాం.

1) స్థావర పెట్టుబడి – టర్నోవర్ పెట్టుబడి – తరుగుదల: భవనాల నిర్మాణానికి, యంత్రాల కొనుగోలుకు 50 లక్షల రూపాయలు ఖర్చు చేశాడు. ఇదే స్థావర పెట్టుబడి. ఇక టర్నోవర్ పెట్టుబడిలో ముడిసరుకులు, సహాయక సరుకులు, తరుగుదల పరిహార విలువలు, కార్మికుల వేతనాలు ఉంటాయి. వీటి మొత్తం 50 లక్షలు అని మనకు తెలుసు. ఉత్పత్తి క్రమంలో భవనాలలో, యంత్రాలలో తరుగుదల ఏర్పడుతుంది. ఈ తరుగుదలను పూరించడానికే టర్నోవర్ పెట్టుబడిలో 0.5 లక్షల రూపాయలను పెట్టుబడిదారుడు తరుగుదల పరిహార విలువలుగా కేటాయించుకుంటాడు. ఈ 0.5 లక్షల రూపాయలు ఖర్చు చేసి స్థావర పెట్టుబడిలో ఏర్పడిన తరుగుదలను పూర్తిచేస్తాడు. ఫలితంగా ఉత్పత్తి ప్రక్రియ పూర్తి అయ్యేసరికి స్థావర పెట్టుబడి 50 లక్షల రూపాయలలో మార్పు ఉండదు. టర్నోవర్ పెట్టుబడి 50 లక్షల రూపాయలు (ముడిసరుకులు, సహాయ సరుకులు, తరుగు పరిహార విలువలు, వేతనాలు) ఖర్చయిపోతాయి.

2) ముడిసరుకులు . సహాయ సరుకులు: మన ఉదాహరణలో ముడిసరుకులు + నీరు, విద్యుత్, రవాణా వంటి సహాయ సరుకులు 44.5 లక్షలు. ముడిసరుకులను సహాయ సరుకులను కలిపే ముడిసరుకులు అని వ్యవహరిస్తాం. ఈ ముడిసరుకులు ఉత్పత్తి క్రమంతో రూపం మార్పు చెందించబడతాయి లేదా ఖర్చయిపోతాయి. కాని, వీటి విలువలో ఎటువంటి మార్పు ఉండదు. ముడిసరుకుల విలువలు ఉత్పత్తి అయిన సరుకులకు మార్పు లేకుండా, ఎటువంటి పెరుగుదల లేకుండా చేరుతాయి.

ఉత్పత్తి అయిన సరుకులు 55 లక్షల రూపాయలకు అమ్ముడు పోయాయి. అంటే ఆ సరుకులలో 55 లక్షల రూపాయల విలువ ఉన్నట్టే కదా. సరుకులకు ఈ 55 లక్షల రూపాయల విలువ ఎక్కడి

నుంచి వచ్చింది? ఉత్పత్తి క్రమంలో ముడిసరుకులు ఖర్చయి పోయాయి. వాటి విలువ తయారీ సరుకులకు కలిసింది. అంటే తయారీ సరుకుల విలువ 55 లక్షల రూపాయలలో ముడిసరుకుల విలువ 44.5 లక్షల రూపాయలు ఉంది. అలాగే, ఉత్పత్తి క్రమంలో యంత్రాలు, భవనాలలో తరుగుదల ఏర్పడింది. ఈ తరుగుదల విలువ 0.54 లక్షలు. ఈ విలువలు కూడా తయారైన సరుకులకు చేరాయి. అంటే తయారైన 55 లక్షల రూపాయల విలువలలో 44.5 లక్షల రూపాయల ముడిసరుకుల విలువ 0.5 లక్షల రూపాయల తరుగుదల విలువలు ఉన్నాయి. ఈ మొత్తం 45 లక్షల విలువలు కార్మికులు శ్రమ చేయడానికి ముందు కూడా ఉన్నాయి. ఇవి తయారైన సరుకుకు చేరాయి. ఈ 45 లక్షల రూపాయల విలువలకు కార్మికుల 10 లక్షల విలువైన శ్రమను కలిపారు. అందుకే తయారైన సరుకులు 55 లక్షలకు అమ్ముడు పోయాయి. ఈ విషయాలను ప్రధాన పాఠంలో మరింత వివరంగా పరిశీలిద్దాం.

3) ఉత్పత్తి కారకాలు: భవనాలు, యంత్రాలు, ముడిసరుకులు, సహాయ సరుకుల, తరుగుదల పరిహార విలువలు, శ్రమశక్తి మొత్తాన్ని ఉత్పత్తి కారకాలు అంటారు.

4) అదనపు విలువ: పై ఉదాహరణలో 100 మంది కార్మికులు ఒక నెల బతికి బట్టకట్టడానికి 5 లక్షల రూపాయల విలువైన సరుకులు కావాలి. అంటే 100 మంది కార్మికుల శ్రమశక్తి విలువ 5 లక్షల రూపాయలన్నమాట. కాగా ఆ కార్మికులు 10 లక్షల విలువైన శ్రమ చేశారు. మానవ శ్రమశక్తికున్న సృజనాత్మకత ఇది. 5 లక్షల విలువైన శ్రమశక్తి తనను తాను పునరుత్పత్తి చేసుకోవడమే గాక అదనంగా 5 లక్షల విలువలను సృష్టించింది. ఇదే అదనపు విలువ సృష్టి.

మన ఉదాహరణలో 100 మంది కార్మికులు నెల రోజుల జీవనాధారాల విలువ 5 లక్షల రూపాయలు అని చెప్పుకున్నాం. అంటే కార్మిక కుటుంబాలు నెల రోజులు బతకడానికి, పనిచేయడానికి అవసరమైన తిండి తీర్థాల ఖర్చు 5 లక్షల రూపాయలు. వీరు నెల రోజులు పనిచేస్తే 10 లక్షల రూపాయల విలువలు సృష్టిస్తారు. 5 లక్షల రూపాయల విలువలు ఖర్చుచేసి 10 లక్షల విలువలు ఉత్పత్తి చేస్తారు. అంటే మొదటి రెండు వారాలలో వారి శ్రమశక్తి విలువలను పునరుత్పత్తి చేస్తారు. మిగిలిన రెండు వారాలలో అదనపు విలువ సృష్టిస్తారు. మరొక విధంగా చెప్పుకోవచ్చు. కార్మికుడు ఒక రోజులో 8 గంటలు పని చేస్తాడనుకుంటే అందులో మొదటి 4 గంటలు శ్రమశక్తి పునరుత్పత్తికి ఖర్చవుతుంది. మిగిలిన నాలుగు గంటలు అదనపు విలువ ఉత్పత్తి అవుతుంది. ఈ అదనపు విలువ కూడా కార్మికుడు ఉత్పత్తి చేసిందే. అయితే పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు పెట్టుబడిదారీ వర్గం చేతిలో ఉంటాయి కాబట్టి ఈ అదనపు విలువ పెట్టుబడిదారుని పరమవుతుంది. కార్మికుడు అభివృద్ధి చెందే అవకాశం ఉండదు. పెట్టుబడి మాత్రం వృద్ధిచెందుతూ ఉంటుంది. కార్మికుడు శ్రమచేసే మొదటి నాలుగు గంటలను అంటే శ్రమశక్తిని పునరుత్పత్తి చేసే శ్రమను అవసర శ్రమ అని అదనంగా ఉత్పత్తిచేసే తరువాత నాలుగు గంటల శ్రమను అదనపు శ్రమ అని మార్క్స్ వివరిస్తాడు. ఈ అదనపు శ్రమ నుంచి ఉత్పత్తి అయ్యే అదనపు విలువే ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారుడి లాభానికి ఆధారం. లాభమే పెట్టుబడి పెరగడానికి కారణం, పెట్టుబడి పుట్టింది కూడా ప్రకృతి వనరుల కబ్జా, అదనపు శ్రమ దోపిడీ నుంచే.

ఉదాహరణకు కార్మికుని ఒక పనిదినంలోఓ అవసర శ్రమ 4 గంటలు, అదనపు శ్రమ 4 గంటలు అని చెప్పుకున్నాం గాని, ప్రతి సందర్భంలో ఈ రెండు శ్రమలు సమానంగా ఉండాలనే నిబంధన ఏదీ లేదు. అయితే అదనపు శ్రమ ఎక్కువగా ఉండే పరిశ్రమలలో కార్మికుడు ఎక్కువ దోపిడీకి గురవుతాడు. పెట్టుబడిదారుడికి ఎక్కువ లాభాలు వస్తాయి. ఎక్కువ మంది పెట్టుబడిదారులు ఆ రంగాలకు జరుగుతారు. ఈ క్రమాన్ని గాని లేదా దాని ఫలితాలను గాని మనం ఇక్కడ చర్చించడం లేదు.

5) పరివర్తనశీల పెట్టుబడి: ఉత్పత్తి క్రమంలో 5 లక్షల విలువైన శ్రమశక్తి 10 లక్షల విలువలను సృష్టించింది. అందుకే శ్రమశక్తిపై చేసిన ఖర్చు పరివర్తనశీల పెట్టుబడిగా భావించబడుతుంది. ఇది మన ఉదాహరణలో 5 లక్షల రూపాయలు. మరొక రకంగా చెప్పాలంటే వేతనాల బిల్లు.

6) పరివర్తన రహిత పెట్టుబడి: ఉత్పత్తి ప్రారంభానికి ముందు స్థావర పెట్టుబడి (ఎ=50ల) + ముడిసరుకులు (బి=44.5ల) + తరుగుదల పరిహారవిలువలు (సి=0.5ల) ఉన్నాయి. తరుగుదలను దృష్టిలో తీసుకుంటాం కాబట్టి, స్థావర పెట్టుబడిలో ఉత్పత్తి చివరికి మార్పులేదని చెప్పవచ్చు. ముడిసరుకుల విలువలు, తరుగుదల పరిహార విలువలు తయారైన సరుకులకు విలువలో ఎటువంటి మార్పు లేకుండా బదలాయించబడతాయి. ఈ మూడు విలువలలో మార్పు ఉండదు కాబట్టి వీటి మొత్తాన్ని (ఎ+బి+సి) పరివర్తన రహిత పెట్టుబడి అంటారు. మన ఉదాహరణలో ఇది 50 + 45.5 + 0.5 = 95 లక్షల రూపాయలు.

అంటే నెల రోజుల ఉత్పత్తి ప్రక్రియ తరువాత ఉత్పత్తికి ముందు ఉన్న వేతనాలు కాని 95 లక్షల రూపాయల విలువలలో 50 లక్షల విలువలు స్థావర పెట్టుబడిగా పునరుద్ధరించబడగా, 45 లక్షల విలువ తయారీ సరుకులకు మార్పు లేకుండా బదలాయించబడుతుంది. విలువలో ఎటువంటి పెరుగుదల లేకుండా, అంటే విలువలో ఎటువంటి పరివర్తన లేకుండా ఈ పెట్టుబడి తిరిగి ప్రదర్శితమవుతుంది. అందుకే ఈ 95 లక్షలు పరివర్తన రహిత పెట్టుబడిగా. కాగా, ఇంతకు ముందు చెప్పుకున్నట్లు కార్మిక శ్రమశక్తిపై పెట్టిన ఖర్చు 5 లక్షలు మరి 5 లక్షల అదనపు విలువలను సృష్టిస్తుంది, లాభాలకు, పెట్టుబడి సంచయానికి ప్రాతిపదిక అవుతుంది. అందుకే అది పరివర్తనశీల పెట్టుబడి.

7) లాభం రేటు: పెట్టుబడిదారుడు ఒక కోటి రూపాయలు పెట్టుబడితో జనవరి 1న పరిశ్రమ ప్రారంభించాడు. స్థావర పెట్టుబడి 50 లక్షలు, భవనాల, యంత్రాల రూపంలో ఉంది. చేతిలో టర్నోవర్ పెట్టుబడి 50 లక్షలు క్యాష్ ఉంది. టర్నోవర్ పెట్టుబడిలో 45 లక్షల రూపాయలతో ముడిసరుకులు, సహాయ సరుకులు, తరుగుదల పరిహార విలువలు కొనుగోలు చేశాడు. 100 మంది కార్మికుల శ్రమశక్తి కొరకు 5 లక్షల వేతనాలు చెల్లించాడు. ఒక నెలకాలం ఉత్పత్తి జరిగింది. ముడిసరుకులు, తరుగుదల విలువలు, వేతనాలు ఖర్చు అయిపోయాయి. 55 లక్షల విలువగలిగిన తయారీ సరుకులు ఉత్పత్తి అయినాయి. వాటిని అమ్మివేశాడు. జనవరి 31న చూసుకున్నాడు. స్థావర పెట్టుబడి యథాతథంగా ఉంది. 50 లక్షల టర్నోవర్ పెట్టుబడి స్థానంలో 55 లక్షలు క్యాష్ ఉంది. ఇందులో ఫిబ్రవరి నెల కొరకు 50 లక్షలు టర్నోవర్

పెట్టుబడిగా (ముడిసరుకులు + తరుగుదల + వేతనాలు) కేటాయించాడు. 5 లక్షల లాభం మిగిలింది. అంటే స్థావర పెట్టుబడి 50 లక్షలు పునరుద్ధరించబడింది. టర్నోవర్ పెట్టుబడి 50 లక్షలు తిరిగి పునరుత్పత్తి అయింది. మొత్తంపై పెట్టుబడి ఒక కోటి రూపాయలు కళ్లముందే ఉంది. ఆ పైన 5 లక్షలు లాభం వచ్చింది. ఇలా ప్రతినెలా 5 లక్షలు లాభం వచ్చింది. సంవత్సరం చివరినాటికి (31 డిసెంబర్) 60 లక్షలు స్థూల లాభం వచ్చింది. సాంవత్సరిక లాభం రేటు లేదా లాభ శాతం = (లాభం ÷ పెట్టుబడి) × 100 = (60 లక్షలు ÷ 100 లక్షలు) × 100 = 60 శాతం లాభం రేటు గణించడానికి మనం 100 లక్షలు (ఒక కోటి) రూపాయల ప్రారంభ పెట్టుబడిని, 60 లక్షలు (నెలకు 5 లక్షల చొప్పున 5 × 12)గా సంవత్సరం పొడుగునా వచ్చిన లాభాన్ని లెక్కలోనికి తీసుకున్నాం. లాభం రేటు 60 శాతం అని తేలింది.

టర్నోవర్ కాలం, టర్నోవర్ సంఖ్య, లాభం రేటు:

మొదటి ఉదాహరణ: పైన ఇచ్చిన ఉదాహరణలో ఒక నెల కాలంలో ముడిసరుకులన్నీ ఖర్చయిపోయి సరుకులు తయారవుతున్నాయి. ఈ పరిశ్రమ టర్నోవర్ కాలం ఒక నెల అన్నమాట. అంటే ముడిసరుకు ఒక నెల కాలంలో తయారీ సరుకుగా మారిపోతుంది. ప్రతినెలా 100 మంది కార్మికులు పనిచేస్తారు, ప్రతినెలా 5 లక్షల రూపాయల చొప్పున సంవత్సరానికి ఒక కోటి రూపాయల పెట్టుబడిపై 60 లక్షలు లాభం వస్తుంది.

రెండవ ఉదాహరణ: కొన్ని పరిశ్రమలలో, అక్కడ ఉత్పత్తిజరిగే సరుకు లక్షణాన్ని బట్టి ముడిసరుకు తయారీ సరుకుగా మారడానికి 4 నెలలు పట్టవచ్చు. అక్కడ టర్నోవర్ కాలం 4 నెలలు అన్నమాట. సంవత్సరానికి 3 టర్నోవర్లు అవుతాయి. అంటే 45 లక్షల ఉత్పత్తి పూర్వ విలువలపై నాలుగవ వంతు కార్మికులు (మొదటి పరిశ్రమలో 100 మంది కార్మికులైతే ఈ పరిశ్రమలో 25 మంది కార్మికులు) 4 నెలల పాటు పనిచేసి 55 లక్షల సరుకులు ఉత్పత్తి చేస్తారు. ఇక్కడ కూడా వేతన బిల్లు 4 నెలలకు కలిపి 5 లక్షలే. 4 నెలలకు స్థూల లాభం 5 లక్షలే. (అంటే ఉదాహరణలో కూడా అవసరపు శ్రమ, అదనపు శ్రమ సమానంగా ఉన్నాయని పరిగణిస్తున్నామన్నమాట.) మొత్తం సాంవత్సరిక లాభం = 5 లక్షల రూపాయలు × 3 టర్నోవర్లు = 15 లక్షలు. టర్నోవర్ల సంఖ్య 12 నుండి 3కు తగ్గితే, లాభం కూడా 60 లక్షల నుంచి 15 లక్షలకు తగ్గింది. టర్నోవర్ కాలం పెరిగితే టర్నోవర్ల సంఖ్య తగ్గుతుంది. టర్నోవర్ల సంఖ్య తగ్గితే లాభం తగ్గుతుంది. నిజానికి సంవత్సరంలో టర్నోవర్ల సంఖ్య తగ్గడమంటే ఒక నెలలో పనిచేసే కార్మికుల సంఖ్య తగ్గడమే. కార్మికుల సంఖ్య తగ్గడమంటే, వారు సృష్టించే అదనపు విలువ తగ్గడం, ఫలితంగా లాభం తగ్గడం. అందుకే పరిశ్రమలు టర్నోవర్ కాలం తగ్గించుకోవడానికి, టర్నోవర్ల సంఖ్య పెంచుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటాయి. స్థావర పెట్టుబడిలో మార్పు లేకుండా మరింత ముడిసరుకును ఉత్పాదకాలుగా మార్చడానికై పని విభజనను వీలైనంతవరకు మెరుగుపరుస్తాయి, అవసరమైనంతమేరకు కార్మికుల సంఖ్యను పెంచుతాయి.

మూడవ ఉదాహరణ: స్థావర పెట్టుబడి (50 లక్షలు) లో మార్పు లేకుండా, టర్నోవర్ కాలంలో (ఒక నెల) మార్పులేకుండా కార్మికులను 20 శాతం పెంచి, మరి 20 శాతం ముడిసరుకులను తయారీ సరుకులుగా మార్చగలిగితే వచ్చే లాభాన్ని గణిద్దాం. ముడిసరుకులలో, తరుగుదలలో 20 శాతం పెంపు అంటే (45 లక్షల ÷ 100) × (100+20) = 54 లక్షల రూపాయలు. పరివర్తన రహిత పెట్టుబడి 50 + 54 = 104 లక్షలు. కార్మికుల సంఖ్య 20 శాతం పెంపు అంటే 100 × 120/100 = 120 మంది కార్మికులు. వారికి వేతనాలు 5 లక్షలు × 120/100 = 6 లక్షలు. మొత్తం టర్నోవర్ ఖర్చు 54 + 6 లక్షలు = 60 లక్షలు. వేతనం 6 లక్షలు కాబట్టి, అవసరపు శ్రమ అదనపు శ్రమ సమానమని భావిస్తున్నాం కాబట్టి కార్మికుల ఉత్పత్తి పూర్వ విలువలకు చేర్చేది 12 లక్షలు. ఉత్పత్తుల విలువ 54 + 12 = 66 లక్షలు. లాభం 66 – 60 = 6 లక్షలు. ఒక టర్నోవర్‌లో లాభం 6 లక్షలు. సంవత్సరానికి 12 టర్నోవర్లు. సాంవత్సరిక లాభం 6 × 12 = 72 లక్షలు. అదే పరిశ్రమలో స్థావర పెట్టుబడిని మార్చకుండా, టర్నోవర్ కాలాన్ని మార్చకుండా, కార్మికుల సంఖ్యను పెంచి ఉత్పత్తిని పెంచడం వలన లాభం 60 లక్షల రూపాయల నుంచి 72 లక్షల రూపాయలకు పెరిగింది. కార్మికుల సంఖ్య 20 శాతం పెరిగితే లాభం కూడా 20 శాతం పెరిగింది. (12÷60 ×100 = 20 శాతం) ఈ ఉదాహరణ నుంచి మనకు అర్థమయ్యేది ఏమంటే స్థావర పెట్టుబడి పెంచకుండా కార్మికుల సంఖ్య పెంచగలిగితే లాభం పెరుగుతుంది. కార్మికుల సంఖ్యను టర్నోవర్ల సంఖ్య పెంచడం ద్వారా సాధించినా, నిర్వహణా సామర్థ్యాలను పెంచడం ద్వారా సాధించినా, లాభం, లాభం రేటు పెరుగుతాయి. కార్మికులను పెంచగలిగే గరిష్ట పరిమితి యంత్రా సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. కార్మికుల సంఖ్యను కార్మికుల పనిని తగ్గించడానికి కాక మరింత ముడిసరుకును ఉత్పత్తిగా మార్చడానికి పెంచుతారనేది తెలిసిన విషయమే. అందుకే ఆ ఫ్యాక్టరీలో యంత్రాల సామర్థ్యం కార్మికుల గరిష్ట సంఖ్యకు పరిమితిగా ఉంటుంది.

8) పెట్టుబడి విభాగాల పొందిక – ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ క్యాపిటల్: పెట్టుబడిని అర్థం చేసుకోవడంలో 'ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ క్యాపిటల్' అన్న భావన చాలా ప్రధానమైనది. శ్రమయేతర ఉత్పత్తి కారకాలు (భవనాలు, యంత్రాలు, తరుగుదల పరిహార విలువలు, ముడిసరుకు, సహాయ సరుకులు) పరివర్తన రహిత పెట్టుబడి కాగా, శ్రమశక్తి పరివర్తనశీల పెట్టుబడి అని మనం చెప్పుకున్నాం. మనం పైన మూడు ఉదాహరణలు చూశాం. అందులో మొదటి, మూడవ ఉదాహరణలను ఇక్కడ తారతమ్యంగా పరిశీలిద్దాం. మొదటి ఉదాహరణ కంటే మూడవ ఉదాహరణలో ఎక్కువ లాభం వచ్చిన విషయం గుర్తుంచుకుందాం. కాపిటల్ ఆర్గానిక్ కాంపోజిషన్‌ను పరివర్తన రహిత పెట్టుబడి (ఉత్పత్తి కారకాలకి) సికి, పరివర్తనశీల పెట్టుబడికి (శ్రమశక్తి విలువకు) వికి ఉన్న నిష్పత్తి సి/వితో సూచిస్తారు. ఈ నిష్పత్తి తక్కువగా ఉంటే లాభాలు ఎక్కువగా ఉంటాయి. ఈ నిష్పత్తి ఎక్కువగా ఉంటే లాభాలు తక్కువగా ఉంటాయి. మొదటి ఉదాహరణలో ఒక నెలలో పరివర్తన రహిత పెట్టుబడి సి = 95 లక్షలు, కాగా పరివర్తనశీల పెట్టుబడి 5 లక్షల రూపాయలు. సి/వి = 95 ÷ 5 = 19. అయితే, మూడవ ఉదాహరణలో ఒక నెలలో పరివర్తన రహిత పెట్టుబడి సి = 104 లక్షలు, కాగా పరివర్తనశీల పెట్టుబడి 6 లక్షల రూపాయలు. సి/వి = 104 ÷ 6 = 17.33. క్రోడీకరించి చెప్పుకుంటే, మొదటి ఉదాహరణలో ఆర్గానిక్ కాంపోజిషన్

సి/వి = 19 కాగా, రెండవ ఉదాహరణలో సి/వి = 17.33. మొదటి ఉదాహరణ కంటే రెండవ ఉదాహరణలో ఆర్గానిక్ కాంపోజిషన్ తక్కువ, కావున లాభం రేటు ఎక్కువ. ఆర్గానిక్ కాంపోజిషన్ (సి/వి) నిజానికి ప్రాథమిక పరిశ్రమలలో (వ్యవసాయ రంగం, గనులు మొదలగునవి)÷ తక్కువగా ఉంటుంది. అక్కడ లాభం రేటు ఎక్కువ రావాలి. అయితే అక్కడ అదనపు విలువ ఎక్కువ ఉత్పత్తి అయినా మోనోపలి పరిస్థితుల కారణంగా ఆ విలువలు వ్యాపారులకు లేదా సెకండరీ రంగానికి తరలిపోయిన సందర్భాలే ఎక్కువ. అందుకే వ్యవసాయంలో లాభం కనిపించదు.

ఉత్పత్తి సంబంధాలు: ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం పెట్టుబడి దారులకుండడం, వారు ఉత్పాదక శ్రమ చేయకపోవడం, ఉత్పాదక శ్రమచేసే కార్మికులకు ఉత్పత్తి సాధనాలపై ఎటువంటి యాజమాన్యం లేకపోవడం పెట్టుబడిదారీ వ్యవస్థ విధానం. క్లుప్తంగా చెప్పుకోవాలంటే, ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం ఉన్నవారు ఉత్పాదక శ్రమ చేయకపోవడం, ఉత్పాదక శ్రమచేసేవారికి ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం లేకపోవడం పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధం, ఆయా వర్గాలకు ఉత్పత్తి సాధనాలతో ఉన్న సంబంధాలనే ఉత్పత్తి సంబంధాలు అంటారు.

ఉత్పత్తి శక్తులు: ఉత్పత్తి సాధనాలు, ఉత్పత్తిదారులైన కార్మికులను కలిపి ఉత్పత్తి శక్తులు అంటారు. ఉత్పత్తి సాధనాలలోకి భూములు, పరిశ్రమలు, ముడిసరుకులు, సహాయ సరుకులు, తరుగుదల పరిహార విలువలు వస్తాయి. మరొక రకంగా చెప్పాలంటే కార్మికులు, వారు ఏ ఉత్పత్తి సాధనాలపై పనిచేస్తారో అవి కలిపి ఉత్పత్తి శక్తులుగా పిలువబడతాయి. ఉత్పత్తి సాధనాలలో భాగమైన యంత్రాలు అభివృద్ధి చెందుతూ ఉంటాయి. వాటిపై పనిచేసే కార్మికులు సంఖ్యలోనూ, నైపుణ్యాలలోనూ, జ్ఞాన స్థాయిలోనూ, చైతన్య స్థాయిలోనూ అభివృద్ధి చెందుతూ ఉంటారు. అంటే ఉత్పత్తి సాధనాలు, వాటిపై పనిచేసే ఉత్పత్తికారులు అభివృద్ధి చెందుతూ ఉంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతూ ఉంటాయి. ఈ ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ఆటంకం ఏర్పడినప్పుడే మనం వ్యవస్థ సంక్షోభంలో పడిందని అంటాం.

పాదార్థిక, ఉపరితల నిర్మాణాలు: సమాజం అంటే ఆర్థిక (ఉత్పత్తి సంబంధాలు), రాజకీయ, సాంస్కృతిక రంగాల మేళవింపు. వీటిలో ఆర్థిక ఉత్పత్తి సంబంధాల రంగం పాదార్థకమైనది. దానికి ముందు వెనుకలుగా రాజకీయ, సాంస్కృతిక రంగాలు కదులుతూ ఉంటాయి. ఆ కారణంగానే, ఉత్పత్తి సంబంధాలను పాదార్థిక నిర్మాణం అని, రాజకీయ (వర్గ పాలన), సాంస్కృతిక (వర్గ సంస్కృతి) రంగాలను ఉపరితల నిర్మాణం అని అంటారు. ఈ రెండు నిర్మాణాల మధ్య ఒక గతితార్కికమైన సంబంధం ఉంటుంది. అవి పరస్పర ప్రభావం కలిగి ఉంటాయి. గతితార్కికమైన సంబంధం అంటే సరిసమానమైన సంబంధం కాదు. పాదార్థికమైన ఉత్పత్తి సంబంధాలకు ఒకరకమైన ప్రాధాన్యత ఉంటుంది. పెట్టుబడి ఉత్పత్తి సంబంధాలు, పెట్టుబడి ఉత్పత్తి, పెట్టుబడి సంచయం ఒక స్థాయికి అభివృద్ధి చెందకుండా, పెట్టుబడిదారీ సాంస్కృతిక విలువల పుట్టుకగాని, అలాగే కార్మికవర్గ పోరాటాలు ఒక చారిత్రక సత్యంగా మారకుండా శాస్త్రీయ సోషలిస్టు భావజాలం పుట్టడం గాని సాధ్యమయ్యేవి కావు. ఉత్పత్తి సంబంధాలు, వర్గాల ఉనికి రాజకీయ, సాంస్కృతిక రంగాలకు భౌతిక ఆధారంగా ఉంటాయి. అంతవరకే. అంతేగాని ఉత్పత్తి సంబంధాలను మార్చేస్తే సర్వస్వం మారిపోతుందని మార్క్స్ ఎప్పుడూ చెప్పలేదు. అలా చెప్పినవాడు మార్క్సిస్టు కాదు.

ఉత్పత్తి శక్తుల తిరుగుబాటు – కార్మిక వర్గ విప్లవం: పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు విస్తరిస్తూ ఉంటాయి. అంతేకాక, ఉత్పత్తిదారులైన కార్మికులు సంఖ్యారీత్యా, చైతన్యరీత్యా వృద్ధిచెందుతూ ఉంటారు. అంటే మొత్తంపై ఉత్పత్తి శక్తులు వృద్ధిచెందుతూ ఉంటాయి. అయితే, ఉత్పత్తి సంబంధాలలో మార్పు ఉండదు. ఒకానొక స్థితికి వచ్చేసరికి ఉత్పత్తి శక్తుల మరింత అభివృద్ధికి, ఉనికిలో ఉన్న పెట్టుబడి ఉత్పత్తి సంబంధాలు అడ్డుగా నిలుస్తాయి. ఈ పరిస్థితులలో ఉత్పత్తి శక్తులు ఉత్పత్తి సంబంధాలపై తిరుగుబాటు చేస్తాయి. ఉత్పత్తి శక్తులలో చైతన్యవంతమైన భాగం సజీవ శ్రమయే, ఉత్పత్తిదారులైన కార్మికులే. అందుకే మనకు ఉత్పత్తి శక్తుల తిరుగుబాటు కార్మికవర్గ పోరాటాలుగా కనిపిస్తాయి. వివిధ స్థాయిలలో అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో రైతుల పోరాటాలు, వివిధ ప్రజా విభాగాల పోరాటాలు కూడా ఉత్పత్తి శక్తుల తిరుగుబాటు రూపాలే. ఈ పరిస్థితి విప్లవ యుగానికి సంకేతం. అందుకే ప్రస్తుతకాలం లెనిన్ చెప్పినట్లు కార్మికవర్గ విప్లవాల యుగం. (సామ్రాజ్యవాదం, యుద్ధం, కార్మిక వర్గాల విప్లవ యుగం).

విప్లవ యుగంలో విప్లవాలు ప్రతిక్షణం రావు. విప్లవ యుగంలో విప్లవ సంక్షోభాలు అనేకమార్లు వస్తాయి. కాని ప్రతి విప్లవ సంక్షోభం వెంటనే విప్లవం కానేరదు. ఆపైన విప్లవం సద్యోజనితమైనది కాదు. అది మానవజాతి అత్యున్నత చైతన్యవంతమైన చర్య. అందుకు విప్లవ పార్టీ అవసరం. విప్లవాన్ని వివరించడం గాని లేదా విప్లవ పార్టీని వివరించడం గాని ఈ వ్యాస పరిమితిలో లేదు. ఉత్పత్తి శక్తులకు, ఉత్పత్తి సంబంధాలకు మధ్య వైరుధ్యం విప్లవానికి ప్రాతిపదిక వేస్తుందని చెప్పడమే ప్రస్తుత ఉద్దేశం. విప్లవం ప్రస్తుతమున్న ఉత్పత్తి సంబంధాల స్థానంలో చారిత్రకంగా అవసరమైన, సాధ్యమైన కొత్త ఉత్పత్తి సంబంధాలను ఏర్పరుస్తుంది. ఆ కొత్త ఉత్పత్తి సంబంధాలు, ఉత్పత్తి శక్తులను వాటితో పాటు ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, నైతిక, సాహిత్య కళారంగాలలో, పర్యావరణ రంగంలో సమాజాన్ని ప్రస్తుత సంక్షోభం నుండి విముక్తి చేయడానికి ప్రాతిపదికలు కల్పిస్తాయి. ముందుకు తీసుకువెళతాయి. కార్మిక వర్గం కుల, మత, లింగ, ప్రాంత, భాషాపరమైన అణచివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను తన పోరాటంలో అంతర్భాగంగా చూడాలి, అట్టి పోరాటాల నిర్వహణకు చొరవ చూపాలి. మధ్యతరగతి వర్గం కార్మిక వర్గం తరపుననే నిలబడాలి. పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టిస్తున్న ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, నైతిక, పర్యావరణ విధ్వంసానికి కార్మిక వర్గ విప్లవమే పరిష్కారం.

(అయిపోయింది)

(రచయిత విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు) వీ

అగ్రిగోల్డ్ బాధితుల ఆందోళన

అగ్రిగోల్డ్ బాధితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జనవరి 3న ర్యాలీలు నిర్వహించి కలెక్టరేట్‌ల వద్ద బైఠాయించారు. రాష్ట్ర కన్వీనర్ అప్పిరెడ్డి ఆధ్వర్యంలో బాధితులు గుంటూరు కలెక్టరేట్‌ను ముట్టడించారు. అగ్రిగోల్డ్‌కు సంబంధించిన వేల కోట్ల ఆస్తులను కాజేయాలని చూసినా, అక్రమ క్రయ విక్రయాలు నిర్వహించినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. 19.7 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం చలించడం లేదని అన్నారు.

వయ్యా సామేలు మృతి

ప్రముఖ కవి, రచయిత, గాయకుడు, తెలంగాణ సాయుధ పోరాటంలో బాల కొరియర్‌గా పనిచేసిన వయ్యా సామేలు(79) మృతిచెందారు. గత కొంతకాలంగా కాన్సర్‌తో బాధపడుతున్న ఆయన జనవరి 10న జగద్గిరిగుట్టలోని స్వగృహంలో కన్నుమూశారు. ఆయన స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా దేవరుప్పల. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజా గాయకుడిగా పేరుపొందిన రాజారామానికి ఆయన స్వంత తమ్ముడు. అన్న ప్రోద్బలంతో బాల్యంలోనే రైతాంగ పోరాటానికి మద్దతుగా నిలిచి కొరియర్‌గా పనిచేశారు. అభ్యుదయ రచయితల సంఘం నగర అధ్యక్షుడిగా ఉన్నారు. వయ్యారి పాటలు, జనగర్జన, గళగర్జన, ప్రజావాణి నాబాని, పోరుగీతం, హరితహారం, ప్రజాకంటకులు అనే పుస్తకాలు రాశారు.

మొదలి నాగభూషణశర్మ మృతి

రంగస్థల నటుడు, రచయిత, దర్శకుడు, పరిశోధకుడు మొదలి నాగభూషణశర్మ(84) మృతిచెందారు. చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, గుంటూరు జిల్లా తెనాలి నాజరుపేటలోని తన స్వస్థలంలో జనవరి 16న మరణించారు. నాగభూషణశర్మ 1935 జూలై 24న నరసరావుపేటలో జన్మించారు. ధూళిపేటలో ప్రాథమిక విద్య, అమెరికాలోని ఇల్లినాయిస్ యూనివర్సిటీలో ఎంఎఫ్ఏ, భాషా శాస్త్రంలో పిఎచ్‌డి డిప్లమో పొందారు. అమెరికా నాటక రంగంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పిఎచ్‌డి పట్టా పొందారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా 18 ఏళ్లు పనిచేశారు. ఆయన తొలి రచన 'అన్వేషణ'ను నాటక రూపంలో రాశారు. 1954-74 వరకు చిన్నలు, పెద్దలు, వీలునామా, రాజదండం వంటి ఎన్నో నాటకాలను రచించారు. 64 జానపద కళల పుట్టు ఆయన ఏడు దశాబ్దాలపాటు రంగస్థల నటుడిగా, రచయితగా, దర్శకుడిగా, అనువాదకుడిగా, ఆచార్యుడిగా, పరిశోధకుడిగా కృషిచేశారు.

అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ ఎపిలో నిరసనలు

అమరుల బంధుమిత్రుల సంఘం ఉమ్మడి రాష్ట్ర సహాయ కార్యదర్శి భవాని, చైతన్య మహిళా సంఘం సభ్యులు అన్నపూర్ణ, అనూషాలను అరెస్టు చేయడాన్ని, ప్రజా సంఘాల సభ్యులపై అక్రమ కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 20న గుంటూరులోని యుటిఎఫ్ హాల్‌లో అమరుల బంధుమిత్రుల సంఘం, చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. సభలో వక్తలు ప్రజల పక్షం వహించి ప్రభుత్వ అవినీతి, నిర్బంధ విధానాలను వ్యతిరేకిస్తున్నందుకే ప్రజాస్వామిక వాదుల్ని 'అర్బన్ నక్సల్స్' పేరుతో ప్రభుత్వాలు అక్రమంగా నిర్బంధిస్తున్నారన్నారు. అక్రమంగా నిర్బంధించిన వారిపై మోపిన కేసులను ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతిశీల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, చిత్తూరు జిల్లా కన్వీనర్ ఆంజనేయులు, ప్రజా కళామండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయ్‌ల అక్రమ అరెస్టులకు నిరసనగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జనవరి 24న విజయవాడలోని లెనిన్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు.

సైన్స్ కాంగ్రెస్‌లో అశాస్త్రీయ భావాలు

పంజాబ్‌లో జరిగిన 106 సైన్స్ కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టిన అశాస్త్రీయ భావాలను తాము ఖండిస్తున్నట్లు బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జనవరి 9న విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సైన్స్ కాంగ్రెస్ అశాస్త్రీయమైన పేపర్లను ప్రవేశపెట్టడం, ప్రకటనలు చేయడం, రాముడు, కృష్ణుడి అస్త్ర, శస్త్రాలను మిసైల్ టెక్నాలజీతో పోల్చడం సరికాదన్నారు. ఊహాజనిత అంశాలను సైన్స్ నిరూపించిన అంశాలతో పోల్చొద్దన్నారు. న్యూటన్ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ సిద్ధాంతాలను తప్పు పట్టడం అశాస్త్రీయమన్నారు. ఈ సమావేశంలో సిసిఎంబి మాజీ డైరెక్టర్ ప్రొ. సి.ఎచ్. మోహన్‌రావు, శాస్త్రవేత్త చందన చక్రవర్తి, సైన్స్ ప్రచారకులు డా. కె. కృష్ణకుమారి, సొసైటీ రాష్ట్ర కన్వీనర్ ఆర్. గంగాధర్ మాట్లాడారు.

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నాగిరెడ్డి జనవరి 1న షెడ్యూల్ విడుదల చేశారు. 1.50 మంది ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలు మూడు విడతలుగా జనవరి 21, 25, 30 జరుగనున్నాయి. ఎన్నికలు జరిగిన రోజే కౌంటింగ్ ఫలితాలు వెల్లడిస్తామన్నారు. తెలంగాణలో మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసిన గ్రామ పంచాయతీల్లో 769 సర్పంచ్ పదవులు, 10,654 వార్డు సభ్యుల పదవులు ఏకగ్రీవమయ్యాయి.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోరుతూ నిరసనలు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చాలని ప్రత్యేక హోదా సాధన సమితి, కమ్యూనిస్టు పార్టీలు జనవరి 3న నిర్వహించిన ధర్నా ఉద్రిక్తంగా మారింది. 'ప్రత్యేక హోదా ప్రకటించాలి.. విభజన హామీలు నెరవేర్చాలి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆందోళనకారుల పార్లమెంట్ ముట్టడి యత్నాన్ని పోలీసులు లాఠీచార్జి చేసి అడ్డుకున్నారు. దీంతో పలువురికి గాయాలయ్యాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్ రోడ్డులో జరిగిన ఈ ధర్నాలో సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, ఎపి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోను ధర్నాలు, రాస్తారోకోలు చేశారు.

ఎపిలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల ధర్నా

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కృష్ణా జిల్లా గుడివాడలో గుడివాడ మున్సిపల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు జనవరి 24న ధర్నా నిర్వహించారు. గుడివాడ అభివృద్ధికి తాము పూర్తిగా సహకరించాలనే ఉద్దేశంతో 279 జీఓకు కట్టుబడి పనిచేస్తున్నామని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు. ఈ జీఓ వల్ల నేడు కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,. 30 రోజులు కష్టపడి పనిచేసిన తమకు జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్టర్‌కు సంబంధించిన వ్యక్తి రోజుకు నాలుగుసార్లు మస్టరుకు రావాలని, ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీఓను రద్దుచేసి జీఓ 151ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు తమ సమస్యలను పరిష్కరించకపోతే పనులు చేయకుండా బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో అధ్యక్ష, కార్యదర్శులు మాదుగుల రేణుశివకుమార్, వడ్డాది శ్రీను, ఇతర కార్మికులు పాల్గొన్నారు. వీ

మృణాల్ సేన్ మృతి

ప్రముఖ బెంగాలీ దర్శకుడు, దాదాసాహెబ్ పాల్కే పురస్కార గ్రహీత, పద్మభూషణ్ మృణాల్ సేన్(95) డిసెంబర్ 29న కోల్‌కతాలో మృతిచెందారు. ఆయన బంగ్లాదేశ్‌లోని ఫరిద్‌పూర్‌లో 1923 మే 14న జన్మించారు. కోల్‌కతా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తిచేశారు. ఆయన బెంగాలీ చిత్రం 'రాజ్ భోరే' (1955)లో దర్శకుడిగా పరిచయమయ్యారు. 60 ఏళ్ల సినీ జీవితంలో 30కి పైగా సినిమాలకు దర్శకత్వం వహించారు. కొన్ని డ్యాక్యుమెంటరీలు కూడా తీశారు. తెలుగులో ఉత్తమ చిత్రంగా 1977లో జాతీయ పురస్కారం అందుకున్న 'ఒక ఊరి కథ'కి ఆయనే దర్శకుడు. 1989లో తీసిన 'ఏక్ దిన్ అచానక్', 1991లో 'మహాపృధ్వి' సినిమాలలో అప్పటి సామాజిక విలువలను, వ్యవస్థను ఘాటుగా ప్రశ్నించారు. బెంగాల్లో నక్సలైట్ ఉద్యమాన్ని ప్రభుత్వం అణచివేయడంపై మృణాల్ సేన్ ధైర్యంగా మాట్లాడారు.

కేరళలో కొనసాగుతున్న ఆందోళనలు

ఇద్దరు మహిళలు పోలీసుల సహాయంతో శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడంపై 'శబరిమల కర్మ సమితి' జనవరి 3న బంద్ పిలుపునిచ్చింది. దీనికి బిజెపి మద్దతివ్వగా కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ 'బ్లాక్ డే'గా ప్రకటించి నిరసనలో పాల్గొంది. హిందూ సంస్థల ఆందోళనను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఇదే సందర్భంలో సిపిఐ, సిపిఎం కార్యకర్తలు రాళ్లదాడి చేయడంతో చంద్రన్ అనే వ్యక్తి మృతిచెందాడు. కమ్యూనిస్టు పార్టీల కార్యలయాలపై నిరసన కారులు రాళ్ల దాడిచేశారు. ఈ ఘర్షణల్లో 100 మందికి పైగా గాయపడ్డారు.

సాహిత్యకారులపై దేశద్రోహం, విద్యార్థులపై రాజద్రోహం కేసు

పౌరసత్వ బిల్లును వ్యతిరేకిస్తూ వ్యాఖ్యలు చేసినందుకు అసోంకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత హిరెన్ గొహైన్, సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త అఖిల్ గొగొయ్, సీనియర్ పాత్రికేయుడు మంజిత్ మహంతలపైనా గువాహటి పోలీసులు దేశద్రోహం కింద కేసు నమోదు చేశారు. ఒక కార్యక్రమంలో బిల్లుకు వ్యతిరేకంగా వీరు మాట్లాడినందుకు దేశద్రోహం సంబంధిత సెక్షన్ల కింద కేసు పెట్టినట్లు గువాహటి పోలీసు కమిషనర్ దీపక్‌కుమార్ జనవరి 10న విలేఖరులకు తెలిపారు. ఈ ముగ్గురు 'నాగరిక సమాజ్' అనే పౌర సంస్థలో పనిచేస్తున్నారు. జెఎన్‌యు విద్యార్థి సంఘం నాయకులు కన్నయ్య కుమార్, ఉమర్ ఖాలిద్, అనిర్బన్ భట్టాచార్యలపై రాజద్రోహం కేసు నమోదైంది. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు జనవరి 14న స్థానిక సిటీ కోర్టులో చార్జిశీట్ దాఖలు చేశారు. కశ్మీర్‌కు చెందిన విద్యార్థులు అఖిబ్ హుస్సేన్, ఉమర్ గుల్, రెయా రసోల్, బషీర్ భట్, బషారత్‌లపైనా అఫ్జల్ గురును ఉరితీసిన సందర్భంగా దేశానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారనే ఆరోపణలతో 2016 ఫిబ్రవరి 9న రాజద్రోహం కేసు నమోదు చేశారు.

సిబిఐ అధికారుల బదిలీలు

సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మను తిరిగి నియమిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పు ఇచ్చిన రెండు రోజుల్లోనే ప్రధాని నేతృత్వంలోని ఉన్నతాధికార కమిటీ అలోక్ వర్మను సిబిఐ నుంచి తప్పించాలని 2-1 మెజారిటీతో నిర్ణయించింది. సిబిఐ అదనపు డైరెక్టర్ అస్థానాను, ఆయనతో పాటు మరో ముగ్గురు సీనియర్ అధికారులు జాయింట్ డైరెక్టర్ అరుణ్ కుమార్ శర్మ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ మనీశ్ కుమార్ సిన్హా, ఎస్‌పి జయంత్ నాయక్‌నవాడేలపై కూడా బదిలీచేసింది. దీంతో పాటు సిబిఐలో వారి ఉద్యోగ కాలపరిమితిని కుదించివేసి వారిని వివిధ విభాగాలను బదిలీ చేస్తూ కేంద్రం జనవరి 12న ఉత్తర్వులు జారీచేసింది. ఉన్నతాధికార కమిటీ నిర్ణయం వెలువడిన వెంటనే హోంశాఖ ఆయన్ను అగ్నిమాపక శాఖ డిజిగా నియమించింది. తాత్కాలిక డైరెక్టర్‌గా పనిచేసిన నాగేశ్వర్‌రావును తిరిగి డైరెక్టర్‌గా నియమించింది.

106వ సైన్స్ కాంగ్రెస్

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (ఐఎస్‌సి) పంజాబ్‌లోని జలంధర్‌లో 106వ సైన్స్ సభలు జనవరి 3 నుంచి 7 వరకు 'ఫ్యూచర్ ఇండియా–సైన్స్ అండ్ టెక్నాలజీ' ఇతివృత్తంగా జరిగాయి. దేశ విదేశాలకు చెందిన 20 వేల మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సైన్స్ కాంగ్రెస్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. అల్బర్ట్ ఐన్‌స్టీన్, న్యూటన్ సిద్ధాంతాల్లో అన్ని తప్పులున్నాయని సైన్స్ కాంగ్రెస్‌లో భారత శాస్త్రవేత్తలు పేపర్లు ప్రవేశపెట్టారు. మూలకణ పరిశోధనను వేల ఏళ్ల క్రితమే ప్రాచీన హిందువులు కనుగొన్నారని, పరిశోధనలు చేశారని ఓ హిందూ గ్రంథాన్ని రుజువుగా పేర్కొన్నారు. రామాయణంలో 24 రకాల విమానాల తయారీ పద్ధతులు ఉన్నాయని, దానికి సంబంధించిన నెట్‌వర్క్ ల్యాండింగ్ స్ట్రిప్స్ శ్రీలంకలో ఉన్నాయన్నారు. ఈ శాస్త్రవేత్తల అభిప్రాయాలపై భారత సైంటిఫిక్ కాంగ్రెస్ అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

కార్మికుల సార్వత్రిక సమ్మె

కేంద్రం ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు జనవరి 8, 9 తేదీల్లో సమ్మెకు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా వ్యవస్థీకృత, అసంఘటిత రంగాలకు చెందిన టెలికం, వైద్య, విద్య, బొగ్గు, ఉక్కు, విద్యుత్, బ్యాంకింగ్, బీమా, రవాణాలతో పాటు ఇతర రంగాలకు చెందిన దాదాపు 20 కోట్ల మంది ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ బిఎంఎస్ మినహా సమ్మెకు పిలుపునిచ్చిన 10 ప్రధాన కేంద్ర కార్మిక సంఘాలు పెట్టిన 12 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తిరస్కరించి. మోడీ ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చించకుండా సంస్కరణలను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోందని కార్మిక సంఘాల నేతలు విమర్శించారు.

అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్

అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. జనవరి 8న 124వ రాజ్యాంగ సవరణ బిల్లు 2019 లోక్‌సభ ఆమోదించగా 9న రాజ్యసభ ఆమోదించింది. ఈ రిజర్వేషన్ల వల్ల ప్రధానంగా రాజ్‌పుత్‌లు, భూమిహార్లు, బనియాలు, జాట్‌లు, గుజ్జర్లు, బ్రాహ్మణులు, మరాఠాలు, కాపులు, కమ్మలు, రెడ్లు, పటేల్లు తదితర అగ్రవర్ణాల్లోని పేదలు అలాగే క్రైస్తవులు, ముస్లింలు కూడా లబ్ధిపొందే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే ఈ రిజర్వేషన్లు అమలవుతాయి. ఈ రిజర్వేషన్ పొందే అర్హతకు ఆస్తి పరిమితి విధించారు. వార్షిక ఆదాయం 8 లక్షల లోపు, 5 ఎకరాల్లోపు సాగు భూమి, 1000 చదరపు అడుగుల్లోపు సొంత ఇల్లు, 100 గజాలలోపు నివాస స్థలం నోటిఫైడ్ మున్సిపాల్టీ పరిధిలో, 200 గజాలలోపు స్థలం నాన్ నోటిఫైడ్ ఏరియాలో ఉన్నావారికి రిజర్వేషన్లు వర్తిస్తాయి.

పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు

బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌కు చెందిన ముస్లిమేతర వలసదారులకు భారత ప్రభుత్వం పౌరసత్వం ఇచ్చేందుకు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభ జనవరి 8న ఆమోదించింది. మూడు పొరుగు దేశాల నుంచి వచ్చి ఆరేళ్లుగా భారత్‌లో నివసిస్తున్న హిందువులు, జైనులు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలకు ఎటువంటి పత్రాలు లేకున్నా భారత పౌరులుగా గుర్తించడానికి ఈ బిల్లు వీలుకల్పిస్తుంది. 12 ఏళ్లుగా ఉన్న కాలపరిమితిని 6 ఏళ్లకు కుదించారు. వివాదాస్పద పౌరసత్వ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈశాన్య రాష్ట్రమైన అసోంలో ర్యాలీలు, నిరసనలు, బంద్‌లు చేపట్టారు. దీంతో జనజీవితం స్తంభించింది. నిరసన కారులు జాతీయ హైవేలను దిగ్బంధించారు. వాహనాల అద్దాలను పగులగొట్టారు. రైలు పట్టాలపై బైఠాయించారు. దాదాపు 100 సంస్థలు బంద్‌కు మద్దతు ఇవ్వడంతో అసోంతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో ప్రభుత్వ కార్యకలాపాలు ఒక మేరకు స్తంభించాయి. వీ

అమెరికా షట్‌డౌన్

అమెరికా, మెక్సికో సరిహద్దు గోడ నిర్మాణం విషయంలో డెమోక్రాట్లు వ్యతిరేకించడంతో డిసెంబర్ 28 నుంచి ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించి పోయాయి. సరిహద్దు గోడ నిర్మాణానికి 5.7 బిలియన్ల డాలర్ల నిధులు కేటాయించాలన్న అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదనను డెమోక్రాట్లు వ్యతిరేకించారు. దీంతో ట్రంప్ ద్రవ్య వినియమ బిల్లుపై సంతకం పెట్టేందుకు నిరాకరించారు. అంత మొత్తం గోడ కోసం కేటాయించడం వల్ల పన్నులు కడుతున్న ఎంతోమంది డబ్బు వృథా అవుతుందని, గోడకట్టాలనే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డెమోక్రాట్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ప్రజల నుండి తీవ్ర ఒత్తిడి నేపథ్యంలో షట్‌డౌన్‌కు తాత్కాలికంగా తెరపడింది.

బంగ్లాదేశ్ ఎన్నికలు

బంగ్లాదేశ్‌లోని 299 పార్లమెంట్ సీట్లకు డిసెంబర్ 30న ఓటింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో అధికార అవామీలీగ్ పార్టీ 288 స్థానాలను గెలుచుకుంది. పార్టీ అధ్యక్షురాలు, ప్రధాని షేక్ హసీనా నాలుగోసారి ప్రధానిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ప్రధాని షేక్ హసీనాకు 2.29 లక్షల ఓట్లు రాగా ఆమె ప్రత్యర్థికి కేవలం 123 ఓట్లు మాత్రమే వచ్చాయి. ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బిఎస్‌పి) కేవలం 8 స్థానాలలోనే విజయం సాధించింది.

కాంగో అధ్యక్షుడిగా ఫెలిక్స్

కాంగోలో జనవరి 10న అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఫెలిక్స్ త్సిషెకెది గెలుపొందారు. ఈ ఎన్నికల్లో ఆయనకు 34 శాతం ఓట్లు వచ్చాయి. పాలకపార్టీ నేత అభ్యర్థి ఎమ్మాన్యుయేల్ రమజాని షెదారికి 23 శాతం ఓట్లు వచ్చాయి. మాజీ ప్రతిపక్ష నేత ఎటిన్నె కుమారుడైన ఫెలిక్స్‌కు 38 శాతం ఓట్లు వచ్చాయి. అయినా కూడా ప్రతిపక్ష నేత ఫెలిక్స్ త్సిషెకెదినే అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

వెనిజులాలో రాజకీయ సంక్షోభం

వెనిజులా అధ్యక్షుడిగా యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనిజులా (యుఎస్‌పివి) నేతగా జనవరి 10న నికోలస్ మదురో రెండోసారి ఎన్నికయ్యారు. మరో ఆరేండ్ల పాటు ఆయన పదవిలో కొనసాగుతారు. వెనిజులాపై అమెరికా ఆర్థిక ఆంక్షల నేపథ్యంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టలేకపోయారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అయితే మదురోకు సైన్యం మద్దతు అలాగే క్యూబాతో పాటు పలు లాటిన్ అమెరికా దేశాలు మద్దతు కూడా ఉండడంతో అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మదురోను గద్దె దించేందుకు అమెరికా తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రతిపక్ష పార్టీలు మదురోను అధ్యక్షుడిగా గుర్తించడం లేదంటూ నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. సైన్యంలోని నేషనల్ గార్డ్స్ నేత జువాన్ గుయైడో జనవరి 23న తాను తాత్కాలిక అధ్యక్షుడంటూ ప్రకటించుకున్నారు. ప్రతిపక్ష నేతనే వెనిజులా అధ్యక్షుడిగా గుర్తిస్తామంటూ అమెరికా ప్రకటించింది. ఈ ప్రకటన నేపథ్యంలో వెనిజులాలో తీవ్ర రాజకీయ సంక్షోభం ఏర్పడింది. అమెరికా తమ దేశ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందని, దేశాన్ని అస్థిరతకు గురిచేసేందుకు కుట్ర పన్నుతోందని, దీన్ని ప్రజలందరూ తిప్పికొట్టాలని మదురో దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. వెనిజులాలో ఆహారం, మందుల కొరత కారణంగా గత మూడేళ్లలో దాదాపు ఇరవై లక్షల మందికి పైగా ఇతర దేశాలకు వలస వెళ్లారని ఐక్యరాజ్య సమితి తెలిపింది.

సూడాన్‌లో నిరసనలు

సూడాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దేశంలో నిత్యావసర వస్తువులు, చమురు ధరల పెంపును నిరసిస్తూ ప్రజలు డిసెంబర్ రెండవ వారం నుంచి ఆందోళన చేపట్టారు. ధరలను నియంత్రించడంలో విఫలమైన అధ్యక్షుడు ఒమర్ అల్ బషీర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులపై సైన్యం తీవ్ర అణచివేతకు పూనుకున్నది. ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలభై మందికి పైగా చనిపోయారు. ఆరు వందల మందికి పైగా గాయపడ్డారు. వెయ్యి మందిని అరెస్టు చేశారు. సూడాన్‌లో హక్కుల ఉల్లంఘన ఘటనలు పెరిగిపోవడంతో అంతర్జాతీయ న్యాయస్థానంలో అధ్యక్షుడిపై పలు కేసులు నమోదు చేశారు.

అర్జెంటీనాలో నిరసనలు

అర్జెంటీనాలో ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళన ప్రకటించారు. ఉదారవాద విధానాల్లో భాగంగా పలు ప్రజాసేవల రేట్లను విపరీతంగా పెంచేసిన ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు నిరసన చేపట్టారు. అర్జెంటీనా అధ్యక్షుడు మాక్రికి వ్యతిరేకంగా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో ప్రజలు భారీ నిరసన ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహించారు. సంపన్నులపై పన్నులు విధించకుండా పేదలపై పెద్ద ఎత్తున భారాలు మోపుతున్నారంటూ నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా రవాణా ఛార్జీలను 40 శాతం, విద్యుత్ ఛార్జీలను 55 శాతం పెంచుతూ మాక్రి ప్రభుత్వం డిసెంబర్ 26న ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే బడ్జెట్ లోటు తగ్గించాలన్న అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ షరతులకు తలొగ్గి పొదుపు చర్యల పేరుతో పేదలకు ఉద్దేశించిన సబ్సిడీలపై కోతలు పెడుతున్నది.

గ్రీస్ ఉపాధ్యాయుల సమ్మె

గ్రీస్ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సంఘాలు సమ్మె చేశాయి. జనవరి 17న తరగతులను బహిష్కరించి రాజధాని ఏథెన్స్ నగర వీధుల్లో నిరసన ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే ముప్పై వేల మంది ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మూడు వేల మందికి పైగా ఉపాధ్యాయులు, ఇతర సంఘాలు పాల్గొన్నాయి.

గట్టెక్కిన బ్రిటన్ ప్రధాని థెరెసా మే

యురోపియన్ యూనియన్ (ఇయు) నుంచి వైదొలగేందుకు కుదుర్చుకున్న ఒప్పందంపై బ్రిటన్ ప్రధాని థెరెసా మే ప్రవేశపెట్టిన బ్రెగ్జిట్ బిల్లును బ్రిటన్ పార్లమెంట్ తిరస్కరించింది. జనవరి 16న ప్రవేశపెట్టిన బ్రెగ్జిట్ తీర్మానానికి వ్యతిరేకంగా 432 మంది సభ్యులు ఓటు వేయగా, అనుకూలంగా 202 మంది ఓటు వేశారు. దీంతో 230 ఓట్ల తేడాతో బ్రెగ్జిట్ ఒప్పందాన్ని బ్రిటన్ పార్లమెంట్ తిరస్కరించింది. బ్రెగ్జిట్ బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్ష లేబర్ పార్టీ థెరెసా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. జనవరి 17న బ్రిటన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మొత్తం 325 మంది పార్లమెంట్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా మే ప్రభుత్వంపై విశ్వాసం ఉందని 306 మంది ఓటు వేశారు.

మధ్యధరా సముద్రంలో పడవ ప్రమాదం

లిబియా, మొరాకోల నుంచి పొట్టకూటి కోసం ఉత్తర ఆఫ్రికా నుంచి యూరప్‌కు బయలుదేరిన పడవలు మధ్యధరా సముద్రంలో మునిగిపోయాయి. జనవరి 20 జరిగిన ఈ ప్రమాదంలో 169 మంది మునిగిపోయారు. నిత్యం కరువు, అంతర్యుద్ధాలతో దుర్భర పరిస్థితుల నుంచి తమను తాము కాపాడుకునేందుకు అత్యంత భయానకమైన పడవ ప్రయాణాలలో వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మృతుల్లో మహిళలు, పిల్లలు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారు.

అఫ్ఘనిస్తాన్‌లో పోలీసులపై దాడి

అఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లో జనవరి 21న పోలీసు శిక్షణా కేంద్రం, సైనిక స్థావరంపై తాలిబన్లు మెరుపు దాడులు చేశారు. ఈ దాడిలో సైనికులు, పోలీసులు సహా దాదాపు 190 మంది మరణించారు. వార్డాక్ ప్రావిన్స్ మైదాన్ షహర్‌లోని సైనిక శిబిరం, దాని పక్కనే ఉన్న పోలీసు శిక్షణా శిబిరాన్ని కేంద్రంగా డిటోనేటర్లు, కారు బాంబులతో దాడి చేశారు. వీ

అసహజ మరణాల సూచి

సంకలనం: ఎస్. వెంకటేష్

మరణం ఎప్పుడయినా విషాద సూచకమే. మృతుల బంధువులకూ, మిత్రులకూ విచారకరమే కాని అందులోనూ మరణించిన మనిషి నిండు జీవితం గడిపి వయోభారంతోనే మరణిస్తే దాన్ని సహజ మరణంగా అంగీకరించి ఊరట పడవచ్చు. సగటు ఆయు ప్రమాణంలో సగం కూడా అనుభవించక ముందే మరణిస్తున్నారు. ఈ అసహజ మరణాలకు లెక్కలేనన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాలున్నాయి. మన పక్కనే మనతోనే ఉండే మనుషులు అర్ధాంతరంగా అసహజంగా అకాలంగా అదృశ్యమైపోతున్నారు. ఇటువంటి అసహజ మరణాలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి సామాజిక సంక్షోభానికి, సమాజం దిగజారుడుకు ఒక చిహ్నం. మన రాష్ట్రంలో సాలీనా ఈ రకంగా చనిపోతున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని అంచనా. నిజానికి అసహజ మరణాలన్నీ అసహజ మరణాలుగా నమోదు కావడం లేదు గనుక ఈ సంఖ్య వాస్తవంలో ఒక భాగం మాత్రమే కావచ్చు. పత్రికలలో అచ్చయిన ఇటువంటి ఘటనలన్నిటినీ ఒక్కచోట నమోదు చేయాలని భావిస్తున్నాం. ఈ శీర్షిక ప్రతి నెల ఉంటుంది. అయితే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఇక్కడ రిపోర్ట్ కాకపోవచ్చు. కొన్నయినా మనల్ని ఆలోచింపజేస్తే, మనం మనచుట్టూ ఉన్న మనుషుల కోసం ఇంకాస్త బాధ్యతగాను, జాగ్రత్తగాను వ్యవహరిస్తూ మొత్తంగా పరిష్కారాలవైపు వెళ్లడానికి ఏమయినా తోడ్పడితే ఈ శీర్షిక విజయవంతమైనట్లే.

(డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 31, 2018 వరకు తెలంగాణలోని 10 జిల్లాలు (876), ఆంధ్రప్రదేశ్‌లోని 12 జిల్లాలలో (811) అసహజ మరణాల పాలైన వారి సంఖ్య 1687)

జిల్లా	ఆకలి	ఆత్మహత్యలు				చికిత్స అందక, అనారోగ్యం			గుర్తు తెలియని		హత్యలు		ప్రమాదాలు				పోలీసు కాల్పుల్లో		పోలీసులు, సైన్యం	మిస్సింగ్/ లాకప్ మరణాలు	ప్రకృతి వైపరీత్యాలు
		వ్యవసాయ రంగం	చేనేత రంగం	ఇతరాలు									పనిచేసే స్థలంలో	కరెంట్	రహదారి	ఇతరాలు	ఉద్యమ కారులు	ఇతరులు			
				స్త్రీ	పు.	స్త్రీ	పు.	పి.	స్త్రీ	పు.	స్త్రీ	పు.									
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)	(20)	(21)	(22)
ఆదిలాబాద్	1	2	-	14	18	6	3	4	3	3	2	3	-	1	26	32	-	-	-	3	-
హైదరాబాద్	-	-	-	14	10	7	8	4	4	5	6	7	3	6	25	17	-	-	-	-	-
కరీంనగర్	-	3	2	9	11	2	4	2	3	3	4	6	2	4	18	22	-	-	-	-	2
ఖమ్మం	-	2	-	8	10	2	9	-	-	1	2	-	-	2	29	6	-	-	-	-	9
మహబూబ్‌నగర్	-	-	1	2	4	4	4	3	3	3	5	5	6	6	42	1	-	-	-	-	-
మెదక్	-	9	2	3	2	6	2	1	3	2	5	4	9	13	12	19	-	-	-	2	1
నల్గొండ	-	4	-	6	4	2	2	1	4	6	3	3	2	6	22	18	-	-	-	-	1
నిజామాబాద్	-	2	-	4	6	2	3	2	1	2	1	3	-	3	13	17	-	-	-	-	1
వరంగల్	-	9	2	3	3	2	3	1	2	2	5	4	5	12	9	22	-	-	-	3	1
వికారాబాద్	-	2	-	2	4	1	2	-	1	2	1	3	4	3	12	9	-	-	-	-	-
తెలంగాణ	**1**	**33**	**7**	**65**	**72**	**34**	**40**	**18**	**24**	**29**	**34**	**38**	**31**	**56**	**208**	**163**	**-**	**-**	**-**	**8**	**15**
అనంతపురం	-	5	2	8	24	4	3	6	-	5	8	3	25	7	55	-	-	-	-	-	-
చిత్తూరు	-	-	-	2	3	1	3	-	-	-	3	3	5	1	13	13	-	-	-	-	-
కడప	-	-	-	3	9	-	-	-	-	1	2	-	-	1	7	12	-	-	-	-	-
గుంటూరు	-	-	-	4	6	2	3	2	3	4	3	3	-	4	19	13	-	-	-	-	2
కృష్ణా	-	-	-	3	6	4	6	3	3	4	1	2	1	3	17	16	-	-	-	-	1
కర్నూలు	-	2	-	4	6	1	2	-	2	4	3	4	2	4	26	19	-	-	-	-	-
తూర్పు గోదావరి	-	2	-	4	3	7	4	3	-	3	4	3	4	2	30	24	1	-	-	3	-
ప్రకాశం	-	-	-	2	4	1	2	-	1	3	1	2	-	2	14	11	-	-	-	-	1
శ్రీకాకుళం											వివరాలు అందలేదు										
పశ్చిమ గోదావరి	-	-	-	3	4	2	2	-	1	1	2	1	-	3	14	12	-	-	-	-	2
నెల్లూరు	-	-	-	4	3	2	4	2	1	2	2	3	2	2	18	13	-	-	-	-	-
విజయనగరం	-	-	-	2	2	4	6	3	-	-	1	2	-	3	12	14	-	-	-	-	3
విశాఖపట్నం	-	-	-	9	9	-	-	-	-	1	-	-	2	1	19	10	-	-	-	7	2
ఆంధ్రప్రదేశ్	**-**	**9**	**2**	**48**	**79**	**28**	**35**	**19**	**11**	**28**	**30**	**26**	**41**	**33**	**244**	**156**	**1**	**-**	**-**	**10**	**11**

VEEKSHANAM Telugu Monthly Journal of Political Economy and Society - 211 - February 2019 ● **ISSN 2231-6892**
● RNI Regn.No.APTEL/2003/11482 ● Published on 27/1/2019 ● Postal Regn. No. HD/1100/2017-19

Date of Posting : 29th, 30th

Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at Charitha Impressions, Azamabad, Hyderabad - 500 020
and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao